Subrahmanya Sarma, V.

లోకచరిత్రము

Rajahmundry, 1913

Record no. 768

Subrahmanya Sarma, V.

Lōkacaritramu

Rajahmundry, 1913

Record no. 768

Subrahmanya Sarma, V.
లోకచరిత్రము : నవీన కాలపు చరిత్ర / by V. Subrahmanya Sarma.-
Rajahmundry : Telugu Lutheran Publishing Committee, 1913.
v. <3 > ;21 cm.
Record no. 768

Subrahmanya Sarma, V.
Lōkacaritramu : navīna kālapu caritra / by V. Subrahmanya
Sarma.- Rajahmundry : Telugu Lutheran Publishing Committee, 1913.
v. <3 > ;21 cm.
Record no. 768

లోకచరిత్రము.

III భాగము.

నవీన కాలపు చరిత్ర.

—:0:—

WORLD HISTORY.

PART III.

MODERN HISTORY

COMPILED AND TRANSLATED

UNDER THE SUPERVISION OF

REV. H. HARMS

BY

V. SUBRAHMANYA SARMA, B.A.,L.T.,

Headmaster of H. E. L. M. Training School, Nayudupeta.

PUBLISHED BY THE TELUGU LUTHERAN PUBLISHING COMMITTEE.

SOLD AT ITS DEPOTS AT NAYUDUPETA, GUNTUR, AND RAJAHMUNDRY.

RAJAHMUNDRY.

PRINTED AT THE BRAUN INDUSTRIAL MISSION PRINTERY;

1913.

లోకచరిత్రము.

III భాగము.

నవీన కాలపు చరిత్ర.

———:0:———

WORLD HISTORY.

PART III.

MODERN HISTORY

COMPILED AND TRANSLATED

UNDER THE SUPERVISION OF

REV. H. HARMS

BY

V. SUBRAHMANYA SARMA, B.A., L.T.,

Headmaster of H. E. L. M. Training School, Nayudupeta.

PUBLISHED BY THE TELUGU LUTHERAN PUBLISHING COMMITTEE.

SOLD AT ITS DEPOTS AT NAYUDUPETA, GUNTUR, AND RAJAHMUNDRY.

RAJAHMUNDRY.

PRINTED AT THE BRAUN INDUSTRIAL MISSION PRINTERY,

1913.

ప్రస్తుత కాల చరిత్ర

పదునాఱవ శతాబ్దారంభమునుండి యిప్పటికాలము వఱకు.

అధ్యాయము.

I

SECTION I.

పీఠిక.

మధ్యకాల చరిత్ర యెప్పుడు ముగిసినదియు, ప్రస్తుతకాల చరిత్ర యెప్పుడు ఆరంభించినదియు చెప్పుట కష్టము.

మధ్యకాల చరిత్రయొక్క ముగింపుకాలమునుగూర్చి పలువురు పలువిధములుగా చెప్పుచున్నారు. కొందఱు కాన్‌స్టాంటినోపిలు తురకల చేతఁబడి తూర్పురాజ్యము నశించుటతో మధ్యకాల చరిత్ర ముగియుచున్నదని చెప్పుచున్నారు. అయిన నీ సంగతి యూరోపుఖండమున కంతటికి అంత గొప్ప విషయము కాదు. మఱి కొందఱు అమెరికా ఖండము క్రొత్తగా కనిపట్టఁబడుటతో మధ్యకాల చరిత్రముగింపని చెప్పుదురు. ఇది గొప్ప విషయమైనను నావికాసంబంధమయిన పరిశీలనలలో నిదియు సాధారణమైన విషయమని చెప్పవలెను. మఱి కొందఱు మధ్యకాలము 15వ శతాబ్దముతో ముగియుచున్నదనియు చెప్పుదురు. ఇది కారణ రహితమయి యుండుటవలన అసమ్మతముగ యున్నది.

2. కావున ఒక విషయమును మధ్యకాలమునకు ముగింపుగను ప్రస్తుతకాలమునకు ఆరంభముగను భావించుటకంటె 15వ శతాబ్దపు వెనుకటికాలమును 16వ శతాబ్దపు మొదటికాలమును మార్పుకాలముగా తీసికొనుట యుక్తముగా నున్నది. ఈ నడిమికాలము మధ్యకాలమునకును, ప్రస్తుతకాలమునకును నడిమి వంతెనగానున్నది. ఈ మార్పుకాలమునందు తూర్పురాజ్యనాశనము, అమెరికా ఖండము కనిపట్టఁబడుట ఆఫ్రికా ఖండమును చుట్టివచ్చుట. ముద్రాక్షరముల యేర్పాటు. విద్యా సంబంధమయిన పునర్వృద్ధి. తుపాకిమందు ఏర్పాటు. జమిందారులక్షీణత సర్వాధికారమును తామే వహించిన రాజుల ప్రభుత్వము మొదలగు గొప్ప విషయములును మార్పులను జరిగినవి.

SECTION II.

తూర్పు రాజ్యముయొక్క క్షీణత:—

తూర్పు దేశముయొక్క స్థితి.

4. పదునేనవ శతాబ్దత మధ్య కాలమున బైజాంషియము రాజ్యమును కాన్‌స్టాంటైన్ పెలియోలాగసు పాలించుచుండెను. అయిన నీరాజ్య మాకాలమునందు కాన్‌స్టాంటైను పట్టణమునను, ఆ పట్టణము చుట్టును గొన్ని మయిళ్లవఱకును మాత్రముండెను. కాన్‌స్టాంటైన్ వెనుకటి చక్రవర్తులయొక్క చెడ్డ ప్రవర్తనములవలనను, మత సంబంధమైన మూర్ఖవాదములవలనను, నా యూరి వారి యన్యాయములవలనను, రాజ్య మీగతికి వచ్చినది. ఇట్టి స్థితిలోనుండుటంబట్టి యది తురుష్కులచేతిలో సులభముగాఁ జిక్కెను.

ఓట్టొమాన్ టర్కుల చరిత్రము.

5. ఈ ఓట్టొమాను తురుష్కులయొక్క బలము చిన్నాసియాయం దారంభించినది. దానిని ఓట్టొమానను తురుష్కుఁడు స్థాపించెను. అతఁడు మొదటఁ బురాతన ఫ్రిగియా, బితినియా రాజ్యముల పొలిమేరలోనుండు నొక చిన్న కొండజిల్లా కధిపతియై యుండెను. అతఁడు దన రాజ్యమును, గ్రమ క్రమముగా వృద్ధిపఱచి దానిని చిన్నాసియాలో బలమైన రాజ్యమునుగాఁజేసెను. ఈ వంశస్థులు వెనుకఁ జాలవేగముగా నభివృద్ధిచెందిరి. చిన్నాసియాలో మాత్రముగాక వారు 14వ శతాబ్దమునఁ గ్రమముగఁ బడమటితట్టు వ్యాపించి హెల్లస్పాంటును దాఁటి ఎడ్రియానోపిలును దమ ముఖ్యపట్టణముగాఁ జేసికొని క్రమముగా బైజాంషియము రాజ్యమునుండి, త్రేసు,

క్రీ. ము. 1451

మకదొనియా, సర్వియా, దక్షిణపు గ్రీసు అను దేశములను జయించిరి. కడపట రెండవ మహమ్మదు సింహాసనమెక్కి కాన్‌స్టాంటినోపిలును బట్టవలెనని కోఁతి పట్టు పట్టెను.

కాన్‌స్టాంటినోపుల్ ముట్టడి.

6. మూడు లక్షల సైన్యముతోడను బలవంతమైన సముద్రపు సైన్యముతోడను నతఁడు కాన్‌స్టాంటినోపులును ముట్టడి వేసెను. అప్పుడు చక్రవర్తిగానుండిన కాన్‌స్టాంటైన్ పెలియోలాగసు ధైర్యముతోఁ

బోరాడి 53 దినములు తన పట్టణమును రక్షించెను. కడపట 1453వ సం॥ మే నెల తే 29 దిని దురుష్కులు గోడలను ఫిరంగులతోఁ బగులఁగొట్టి యా పట్టణమును బట్టుకొనిరి. చక్రవర్తియైన కాన్‌స్టాంటైను యుద్ధభూమియందుఁ జచ్చెను. ఇంతటితో బైజాంషియము రాజ్యము ముగిసెను.

SECTION III.

నౌకా సంబంధమైన క్రొత్త విషయములను గనిపెట్టుట.

7. మన మిప్పుడు పదునేడవ శతాబ్దమునందుఁ గనిపెట్టఁబడిన క్రొత్త దేశములను గూర్చియు, వానివలన వ్యాపారమునకుఁ గలిగిన లాభములను గూర్చియు, గొంత మట్టునకుఁ దెలిసికొనవలెను. మధ్యకాలమునందును బురాతన కాలమునందును జరిత్ర విషయమునందు మనకు యూరోపు, పడమటి ఆసియా, ఉత్తరపు అఫ్రికా—వీనిని గూర్చి తెలిసియుండినదే కాని అమెరికాను గూర్చిగాని లోకమునందు మిగిలిన భాగములను గూర్చిగాని యేమియుఁ దెలియకుండెను. పదునేనవ శతాబ్దమునందీ నవీనదేశము లేవిధమునఁ గనిపెట్టఁబడెనో మన మిప్పుడు తెలిసికొనవలెను.

దిక్సూచిని కనిపెట్టుట.

8. కాంతము యొక్క శక్తుల జ్ఞానము దూరదేశ సముద్రప్రయాణములకును, క్రొత్త దేశమును కనుఁగొనుటకును అవసరమైయుండెను. దిగ్దర్శక యంత్రమును జోయాయను ఇటలీ దేశస్థుఁడు కనిపెట్టెనని చెప్పఁబడియున్నది. అయినను, ఈ యంత్ర మీకాలమునకు రెండు నూఱుల సంవత్సరములకుముందే తెలియఁబడియుండెనని నిదర్శనము లున్నవి. అప్పుడు కనిపెట్టఁబడినను దిగ్దర్శక యంత్రమును సముద్ర ప్రయాణములయందుఁ బదునేనవ శతాబ్దమునకుముందు వాడినట్టు కానము.

పోర్చుగల్ రాజైన హెన్రి.

9. పోర్చుగీసువారు తమ యువరాజైన హెన్రీయొక్క ప్రోత్సాహమువలన, ఈ దూరదేశ సముద్ర ప్రయాణములుచేసి నవీన దేశములను గనిపెట్టిన వారిలో మొదటి వారు. అతఁడు సెంటువిన్సెంటు అగ్రమునకుఁ బోయి యక్కడ సాగ్రిసను పట్టణమున విడిది

స్థలము నేర్పఱచుకొని యొక నక్షత్ర శాలను గట్టి తన చుట్టు ననేక జ్యోతిశ్శాస్త్రజ్ఞులను, నౌకా శాస్త్రజ్ఞుల నుంచుకొని విద్యను వృద్ధిచేసెను. వీరితో నతఁడు కొన్ని గొప్పపనులనుగూర్చి యాలోచించెను. అతఁడు ముఖ్యముగా ఆఫ్రికాఖండమును జుట్టుకొని యిండియా దేశమునకుఁ బోవలెనని ప్రయత్నించెను.

పోర్చుగీసువారు ఆఫ్రికా ఖండము కనిపెట్టుట.

10. ఆ కాలమునందు ఆఫ్రికాఖండములోఁ దెలియఁబడియుండిన మిగుల దక్షిణభాగము నాన్ అనెడి యగ్రము. హెన్రీయొక్క యుద్యోగస్థులు దానిని గడపటఁ జుట్టి బొజడార్ అనెడి యగ్రమును గనుఁగొనిరి. ఈ భయంకరమైన యగ్రమును జుట్టిన తరువాత నుష్ణమండలమును జేరి యా ప్రదేశములవలని వట్టి భయమును పోఁగొట్టుకొనిరి. సెనీగలు నదిని దాఁటి బ్లాంకో యగ్రమునుండి డీవర్డి యగ్రమువఱకును ఆఫ్రికాఖండపు రేవును బరిశీలించిరి. మఱియు వారు డీవర్డి యగ్రమును అజోర్సు దీవిని కనిపెట్టిరి. హెన్రీయువరాజు 1463 ‒ వ సంవత్సరమునఁ జనిపోవుటకు నాలుగు నెలలకుముందు పోర్చుగీసువారు భూమధ్యరేఖకు 5 డిగ్రీల దూరమువఱకుఁ గనిపెట్టియుండిరి.

11. నవీన దేశములను గనిపెట్టుకోరిక హెన్రీయువరాజు చనిపోవుటతోఁగూడ క్షీణించినది. అయిన నాకోరిక తిరిగి యతని మనుమఁడైన రెండవ జానువలన వృద్ధిఁబొందినది. అతని కాలమందు, పోర్చుగీసువారు భూమధ్యరేఖను దాఁటిరి. 1484 వ సం॥ న పోర్చుగీసువారి యోడ యొకటి భూమధ్యరేఖకు దక్షిణముగ 1500 మైళ్లు ప్రయాణము చేసినది. మఱియు గిని దేశపురేవునందు నవీన నివాసస్థలము లేర్పఱచఁబడినవి.

12. పోర్చుగీసువారు ఆఫ్రికాకు దక్షిణముగాఁ జుట్టుకొని పోయినయెడల హిందూదేశమునకుఁ జేరవచ్చునని తలఁచిరి. 1487 వ సం॥ న బర్తలోమ్యూడయసను పోర్చుగీసు నౌకాయాత్ర సేయువాఁడు ఆఫ్రికాయొక్క దక్షిణాగ్రమగు గుడ్ హోపు అగ్రమును దాఁటిపోయెను. అతని వెనుక వాస్కోడిగామాయను నతఁడదే మార్గమున వెళ్లి హిందూదేశములో మలయాళదేశమందలి కళ్లికోట పట్టణమును 1498 వ సం॥

మే నెలలోఁ జేరెను. ఈ విధముగా నిండియాకు సముద్రమార్గము కనుఁగొనఁబడినది.

అమెరికా కనిపెట్టుటకు హేతువు.

13. హిందూ దేశమునకు సముద్ర మార్గమునఁ బోవలెనను వేడి తలంపు అమెరికాను కొలంబసు కనిపెట్టుటకుఁ గారణమాయెను.

కొలంబస్ యొక్క యుద్దేశము.

14. పోర్చుగీసువారు నవీన దేశములను గనిపెట్టుటవలన, కొలంబసునకుఁగూడ నవీన దేశములం గనిపెట్టుటయందుఁబూనికయు, ఉత్సాహమును గలిగినది. అతఁడు అమెరికాఖండమును, గనిపెట్టవలెనని పూనినవాఁడు కాఁడు. అతఁడు ముఖ్యముగా బంగారును వాసన ద్రవ్యములును ఎక్కడ విశేషముగా దొరకునో యా హిందూదేశమును గనిపెట్టవలెనని ప్రయత్నించెను. పోర్చుగీసువారు ఆఫ్రికాను జుట్టుకొనివచ్చునట్టి హిందూదేశపు మార్గమును గనిపెట్టఁ బ్రయత్నించుచుండిరని యతఁడెఱుఁగును. కొలంబసు తాను అట్లాంటిక్కు సముద్రములోఁ బడమటి దిక్కుగఁ బ్రయాణము చేసిన యెడల, హిందూదేశము మఱింత సులభముగాఁ జేర వచ్చునని తలఁచెను.

తూర్పుదీవులయందు పోర్చుగీసువారు.

15. పోర్చుగీసువారిండియాలో గెలిచిన గెలుపులు స్పెయిను దేశస్థులమెరికాలో గెలిచిన వానికంటెఁ దక్కువ కావు. అల్బూకర్కు అను నాయన గోవాను 15॥వ. సం॥ న గెలిచి దానిని పోర్చుగీసువారికి ముఖ్యస్థానముగఁ జేసెను. అయినను పోర్చుగీసువారు రాజ్యమును సంపాదింపవలెనని విశేషము కోరినవారు కారు. వారు వ్యాపారమునకుఁ దగిన కొన్ని రేవులను గట్టి యంతటితోఁ దృప్తినొందిరి. ఆ రేవులనుండి పూర్వము వెనీషియులు యూరోపునకు, మధ్యధరాసముద్రము మూలమునఁ బంపించుచుండిన సామగ్రులను బంపుచుండిరి.

16. ఆఫ్రికాను జుట్టివచ్చుటచేత యూరోపుఖండ వ్యాపారమునకుఁ గ్రొత్త కాలము కలిగెను. ఇదివఱలో మధ్యధరాసముద్రమువలనే యుండిన వ్యాపార మిప్పుడు, అట్లాంటిక్కు సముద్రమున కావల

వ్యాపించెను. పడమటి యూరోపుఖండవాసు లందఱీవ్యాపారమునకుఁ బూనిరి. పోర్చుగీసువారు తమ సరకులను లిస్బను పట్టణమున కావలికి తీసికొనిపోయి వ్యాపారము చేయరైరి. ఆ పట్టణమున కితర దేశస్థులు వచ్చి సరకులు కొనిపోయి దూరదేశములయం దమ్ముచుండిరి. ఈ వ్యాపారమునం దధికముగా డచ్చివారు పూనియుండి కడపట దానివలన విశేషలాభమును బొంది పోర్చుగీసువారిని వారి వ్యాపారస్థలమునుండి తఱుమఁగొట్టి తా మక్కడఁ జేరుకొనిరి.

ఇంగ్లీషువారు కూడ చేసినపని.

17. ఈ గొప్ప సముద్ర వ్యాపార ప్రయత్నములయం దింగ్లండుదేశ మూరక యుండలేదు. 1497 వ సం॥ న ఏడవ హెన్రీ (HENRY VII) రాజ్యకాలమున సబాస్టియన్ కాబట్టు దొర లాబ్రడారు రేవుచుట్టును బ్రయాణముచేసి యిప్పుడు సంఘీభవించిన రాజ్యము (United States) లని పిలువఁబడు దేశమును జూచివచ్చెను. అతని ప్రయాణమువలన విశేషలాభము లేకున్నను, ఉత్తరమెరికాయం దింగ్లీషువారి కేర్పడిన హక్కు అతని ప్రయాణము మూలమునఁ గలిగినది.

భూవలయము చుట్టు నౌకాయాత్ర.

18. ఆకాలమునందు వ్యాపారము బహు శీఘ్రముగ వృద్ధిపొందినది. మాగెల్లాను అను నతఁడు ప్రపంచముచుట్టు తిరిగివచ్చుటచేత నావ్యాపారము మఱింత వృద్ధి చెందినది. అప్పటినుండి జనులు క్రొత్త దేశములను గనిపెట్టుటను మాని ప్రాంత విషయములను జక్కఁగా గ్రహింపఁజూచిరి. యూరోపు ఖండపు యుద్ధనావలు బ్రహ్మాండములైనవి. చేతిపనులు వృద్ధిపొందినవి. పూర్వము పేదరాజ్యములుగా నుండినవి యిప్పుడు భాగ్యవంతములైనవి. రాజులు వ్యాపారము ధనమునకు మూలమని యెఱిఁగి వ్యాపారమును వృద్ధిపొందించిరి.

SECTION IV.

విద్యాభివృద్ధి.

విద్యను మరల స్థాపించుట కనువగల సందర్భములు.

19. నవీన దేశములను గనిపెట్టవలెనని యూరోపియనులు పూనియుండు కాలముననె విద్యాపునర్వృద్ధియను మనస్సంబంధమైన వృద్ధియు గలిగినది. మధ్యకాలము

యొక్క కడపటికాలమునం దీ పునర్వృద్ధికారంభము కలిగినదని మన మెఱుఁగుదుము. కాన్స్టాంటినోపిలు తురకలచేతఁ బట్టుపడుటకుఁ జాలకాలమునకుముందు లాటిన్, గ్రీకు విద్యల నభ్యసింపవలెనను కోరిక క్రమముగ వృద్ధిపొందుచుండెను. మఱియు కాన్స్టాంటినోపిలు పడుటచే ననేకులైన గ్రీకుపండితులు ఇటలీ మొదలగు పడమటి యూరోపుఖండమందుఁ దమతోడఁ దమ విద్యాధనమును దీసికొనివచ్చి చేరిరి. మఱియుఁ బండితులగువారిచే నచ్చటచ్చట దాఁపఁబడి యలక్ష్యముచేయఁబడిన పురాతన వ్రాఁత గ్రంథములను వెతకసాగిరి. వారి ప్రయత్నములు విఫలములుగాక వారి కష్టములకుఁ దగినట్టనేకములగు శ్రేష్ఠములైన లాటిన్ గ్రీకు గ్రంథములు దొరకినవి. ఈ పండితులయొక్క యిట్టి ప్రయత్నములవలననే యచ్చువేయుట మొదలగు వానియందు జనులు పూనుకొన నారంభించిరి.

అచ్చుయొక్క యుత్పత్తి మీఁదగల వాదము.

20. అచ్చువేయు శాస్త్ర మన్నిశాస్త్రముల మూలకారణమును దెలియఁబఱుపఁగలిగినను, అది పుట్టిన విధ మెట్టిదో అదెక్కడఁ బుట్టినదో మన మేమియు నెఱుఁగము. దీనినిగూర్చి హార్లెం, మెంట్జు, స్ట్రాసుబర్గు అను మూడు పట్టణములకు వివాదము కలిగినది. ఆయాపట్టణముల వారు తామే కనిపెట్టిరని వివాదమాడిరి. కొయ్యయం దక్షరములను జెక్కి లారెన్సుకాస్టరు అచ్చువేయుచుండెను. అక్షరములను వేఱువేఱుగాఁ జేసి మెంట్జునందు యోహాను గూటనుబర్గు అను నాయన అచ్చువేసెను. స్ట్రాసుబర్గునకుఁ జేరిన షేఫరు అను నాయన లోహముతో నక్షరములను జేసి మొదట నచ్చువేసెను.

SECTION V.

Decline of Feudalism.

ఫ్రాన్సుదేశమునందుగల మాన్యములిచ్చు పద్ధతి.

21. పదునేనవ శతాబ్దాంత్యమునను, పదునాఱవ శతాబ్దారంభమునను, యూరోపియను ప్రభువుల బలము చాల తుడిగినది కాని తుదముట్టఁబోలేదు. ఫ్రాన్సునం దట్టివారిబలము పదునొకండవ లూయిచేతఁ జక్కఁగా నణఁచివేయఁబడినది. అయినను నక్కడ

కొంతమట్టున నుండినది. ఫ్రాన్సునందు రాజ్యసంబంధమైన కలహములు జరిగినప్పుడు మఱలవారు లేచిరి గాని రిచ్చిలియో మంత్రి కాలమున తుద ముట్ట నణచివేయఁబడిరి.

ఇంగ్లాండు స్పెయినుదేశములందుగూడ మాన్యము లిచ్చు పద్ధతి.

22. ఆదేశప్రకారము స్పెయినుదేశమునందును, వారి బలము మిక్కిలి తక్కువైయుండి, ఐదవ చార్లసు అతని కొడుకైన రెండవ ఫిలిప్పు కాలమున నశించినది. ఇంగ్లండునందలి ఘనులు, యూరోపుఖండమునందలి యితర దేశములయందువలె నంత బలవంతులై యెప్పుడు నుండలేదు. కావుననే జాన్ అను, రాజు కాలమున వారు జనులతోఁగూడి యందఱికిని సంబంధపడిన స్వతంత్రత మొదలగు హక్కులకుఁగాను బోరాడిరి. నాల్గవ యెడ్వర్డు కాలమున వార్విక్కు ప్రభువును మూడవ రిచ్చర్డు కాలమున బక్కింగుహాము ప్రభువును గడపటికాలపుఘనులలోని వారినిగాఁ జెప్పవచ్చును.

తుపాకిమందు కనిపెట్టుటవల్ల ఫలము.

23. ఈ ప్రభువుల యధికారముయొక్క క్షీణతకు ఫిరంగిమందు ముఖ్యకారణములలో నొకటి. దానిని వాడుటవలన యుద్ధముల రీతి మాఱినది. ఏలయనిన, వారి యాయుధములుగాని, వారి కవచములుగాని, మందమైన గోడలు గలిగిన వారి కోటలుగాని, ఫిరంగి దెబ్బకు నిలువలేకపోయినవి.

కనిపెట్టిన కాలము.

24. ఈ ఫిరంగిమందును గనిపెట్టినవాఁడు పదమూఁడవ శతాబ్దమున రోజరు బేకను అని అందఱు చెప్పినను, అది యంతకుముందే యుద్ధములయందు వాడఁబడుచుండిన దనుట నిజము. దానిని మూరులు అను తురకలు అంతకుముందే వాడుచుండిరి.

SECTION VI.

గొప్ప రాజ్యముల పుట్టుక.

25. పోయిన యధ్యాయమునందు యూరోపుఖండమందలి ప్రభువులందఱు వారి రాజ్యములతో నశించిరని చదివియుంటిమి. దానివలన

దేశాధిపతులు నిరంకుశాధికారులై బలమునందు హెచ్చిరి. ఇది ప్రస్తుత కాలముయొక్క ఆరంభమునం దెక్కుడను గానఁబడుచున్నది.

రాజుయొక్క నిరంకుశ ప్రభుత్వమునకు కారణము.

26. ఘనులయొక్క పోరాటమువలన వారి కాలమునందు రాజులయొక్క నిరంకుశ ప్రభుత్వమునకు వీలులేకుండెను. ఆ గొప్ప ఘనులందఱు నోడఁగొట్టఁబడిన తరువాత రాజులు రాజ్యములోని యధికారమంతయుఁ దమ చేతులలోనికిఁ దీసికొనఁబూనిరి. కాఁబట్టి ప్రస్తుత కాలమునందుఁ గొన్ని విషయములలో నభివృద్ధికనఁబడినను మఱికొన్ని విషయములందు మాత్రము ఈ కాలము మధ్యకాలముకంటెఁ జెడినదై యుండెను. ఆకాలమునందు చట్టములు చక్కఁగా నెఱవేర్పఁబడుచుండెను. రాజ్యమునందల్లరులు అణఁగియుండెను. అయిన నాకాలమునందు రాజ్య సంబంధమయిన స్వాతంత్ర్యము చాలఁ దగ్గిపోయెను. మఱియు రాజ్యములన్నియు నిరంకుశ ప్రభువులచేతఁ బడిపోయెను.

రాజుకు గలిగిన సేనాధికారమువల్ల కలిగిన ఫలము.

27. ఇది యేల కలిగినదన నింతకుముందు కాలమువలెఁగాక యిప్పటి కాలమందు రాజ్యములోని సైన్యమంతయు రాజుచేత నుండెను. ఇంతకు ముందు రాజుల కెప్పుడైన సైన్యములు కావలసి యుండిన యెడల తమ క్రింది ఘనులనుండి వానిని వారు పొందవలసిన వారై యుండిరి. ఒక్కొక్కసారి ఘనుల కిష్టము లేకుండినప్పుడు వారు సైన్యముల నీయకుండిరి. యిప్పుడట్లుకాక యెప్పుడును రాజుచేత నొక్క గొప్ప సైన్యము అతని జీతములో నుండుటవలన నా సైన్య మతనికి మంచి బలమయ్యెను.

ఈ సైన్యముల బలము చేతనే రాజులు యూరోపుఖండము కడ నఱకును జనులకుండు స్వాతంత్ర్యములను బడఁగొట్టఁ గలిగిరి.

జనులయొక్క స్వాతంత్ర్యములను విడుచుట.

28. జనులు తమ స్వాతంత్ర్యమును అడుగకయే యిచ్చివేసిరి. ఏలయన నాకాలమునందు జనులు రాజు రాజ్యమొక్కటే యనియు రాజ విశ్వాసమే దేశాభిమాన మనియుఁ దలఁచిరి. ఇట్టి విశ్వాస మంచిదే కాని

యిది వారికిఁ జాల చెడుపు చేసినది. ఇట్లు సులభముగా వదలుకొనిన స్వాతంత్ర్యమును మరలఁ బొందుటకుఁ జాలయుద్ధములు జరిగినవి.

జరిగిన యుద్ధముల స్వభావము.

29. రాజు లీవిధముగ సంపాదించిన నిరంకుశాధికారమువలన తమ సొంత కార్యములను గూర్చి యనేకయుద్ధములు చేసిరి. ఆయుద్ధములయందు రాజ్యములలోని జనులకుఁ గొంచెముకూడ సంబంధములేకయుండెను. మఱియు నాయుద్ధములు రాజకుటుంబముల వృద్ధ్యర్థమై చేయఁబడినవి. ఈ విధముగాఁ జరిత్రయందు ముఖ్యభాగము రాజులతోడను, వారిసభ్యులతోను సంబంధపడక జనాంగకారమునకు మాత్రము ముఖ్యముగా సంబంధపడియుండినను ఈ కాలమునందు గొప్పరాజులయొక్క చర్యలే చరిత్రయందు ముఖ్యవిషయములై యుండినవిగాన రాజుల చరిత్రను మనము మానుటకులేదు.

అన్ని రాజ్యములు ఒకటే స్థితిలో నుండవలసిన పద్ధతి.

30. ఈ విషయములను జక్కఁగా గ్రహించునట్లయిన యూరోపు ఖండ చరిత్రయందు మిక్కిలి ముఖ్యమయిన సమానాధికారమనఁబడు (Balance of Power) విషయముయొక్క సారాంశమును జక్కఁగా గ్రహింపఁగలుగుదుము. దేశములయొక్క బలమంతయు కొంతమంది రాజుల చేతఁ జిక్కినప్పుడు, వారిలో నొకఁడు తన బంధువులయిన రాజులయొక్క సాహాయ్యమును మిగిలిన రాజులఁ బడఁద్రొక్క వచ్చును. ఈ సమానాధికారమనఁబడు యుక్తి వలన రాజు లందఱును ఒకరిని మఱియొకరు మించకుండునట్లు బలము దేశమందంతటను సమానమయి వ్యాపించియుండెను. కావున యూరోపు ఖండమునందు దేశము లొండొంటికి మిక్కిలి చిక్కని సంబంధము లేర్పడినవి. దేశములయొక్క ఈ సంబంధము యూరోపు ఖండముయొక్క రాజ్యపద్ధతి" యనఁబడుచున్నది

CHAPTER II (రెండవ యధ్యాయము)

SECTION I.

చక్రవర్తియైన యైదవ చార్లసుకాలము.

31. ప్రస్తుత కాలము యొక్క యారంభమున స్పెయిను దేశ

మన్ని దేశములలో ముఖ్యమయినదయి యుండెను.

స్పెయిను వారి అధికారముయొక్క వృద్ధి.

ఆది మధ్యకాలమునందుఁ జాలకాలము వఱకు సముద్రమునకు పిరనీసు కొండలకును మధ్యనుండి యంతకంటె ముందునకు రాక దానిలోపలి యుద్ధములతోఁ బూనియుండెను. నీషు ద్వీపకల్పమంతయు ననేకములయిన స్వతంత్ర రాజ్యములుగా భాగింప బడియుండుటఁబట్టి ఈ కాలమునందు స్పెయినును ఒక రాజ్యమని చెప్పుటకుఁగూడ లేదు. మఱియు మూరులు తమ బలము తగ్గినను గ్రనడాయను పటణమును గట్టిగాఁ దమవశమున నుంచుకొనిరి. అయినను ఆరగాను ప్రభువయిన ఫర్డినాండు కాస్టైలు రాణియైన యిజబెల్లాను పెండ్లి చేసుకొనుటచే రెండు పెద్ద రాజ్యము లొకటిగాఁ జేర్పఁబడినవి. అటు వెనుక నీయిరువురు నొకటిగాఁగూడి మూరులతో యుద్ధమాడి వారి పట్టణమయిన గ్రనడాను 1491 వ సం॥ న బట్టుకొనిరి. 1512 వ సం॥ రమున ఫర్డినాండు నావరు రాజ్యమును జయించి పోర్చుగలు దేశమును తప్ప స్పానిషు పర్యాయ ద్వీపమునంతయు నొకరాజ్యముగాఁజేసెను. 1516 వ సం॥ న వారి మనమఁడైన యైదవ చార్లసు స్పెయిను దేశమున కంతటికిఁ బ్రభువాయెను.

అయిదవ చార్లసు యొక్క స్థితి.

32. ఐదవ చార్లసు 1500 వ సం॥ న గెంటు అను నూరిలోఁ బుట్టెను. అతఁడు జర్మను చక్రవర్తియయిన మాక్సిమిలియను కొడుకును, ఆస్ట్రియా దేశమునకుఁ బ్రభువునైన ఫిలిప్పునకును, స్పెయిను ప్రభువులయిన ఫర్డినాండు ఇజబెల్లా అను వారికిని బుట్టిన యోహాన్నాకును బుట్టినవాఁడు. అనఁగా, చక్రవర్తియైన మాక్సిమిలియ నతనికిఁ దండ్రిని గన్న తాతయు, ఫర్డినాండు తల్లిని గన్న తాతయుననుట. పదునేనవ యేట నతనికిఁ దన తండ్రిని గన్న యవ్వయును బర్గండికి రాణియునైన మరియ మూలమున ఫ్లాండర్సు దేశము లభించినది. 1516వ సం॥ న తన తల్లియైన యోహాన్నాను గన్న ఫర్డినాండు ప్రభువు మూలమున స్పెయినును సంపాదించెను. ఆకాలమునందు స్పెయిను రాజ్యమునకు నేపిల్సు, సిసిలి, సర్డినియా, అమెరికాఖండమునందు కొలంబసు మూలమున దొరకిన స్థలములు చేరియుండెను. 1519వ సం॥ న నతని

తాతయైన మాక్సిమిలియను చనిపోవుటచే నతఁడు ఆస్ట్రియాకును, హాప్సుబర్గు సంతతివారికిఁ జేరిన యితర రాష్ట్రములకును రాజయ్యెను.

అతఁడు చక్రవర్తిగా చేయఁబడుట.

33. మాక్సిమిలియను చనిపోవుటవలన చార్లసు కతని రాజ్యములు మాత్రము వచ్చినవి. అయినను చక్రవర్తి యధికారము మాత్ర మింకను గలిగినది గాదు.

ఆ కాలమునఁ జక్రవర్తులొక్కొక్కరును జర్మను రాజ్యప్రభువుల చేత నియమింపఁబడవలసి యుండిరి. కావున 1519వ సం॥ న మాక్సిమిలియను చనిపోవుటచేత ప్రభువులొకరిని జక్రవర్తిగా నియమింపవలెనని యుండిరి. ఫ్రాన్సుకు రాజయిన ఫ్రాన్సిసును, ఇంగ్లండుదేశమునకు రాజయిన యెనిమిదవ హెన్రీయు, ఆస్ట్రియా జర్మనీల ప్రభువయిన యైదవ చార్లసు నీయుద్యోగముగావలెనని కోరిన వారు. కడపట నైదవ చార్లసు చక్రవర్తిగా నియమింపఁబడెను. అతఁడు 1520వ సం॥ న అయిక్సు అను నూరి యొద్ద చారల్మానను బిరుదుతోఁ జక్రవర్తి పట్టాభిషేకము చేసికొనెను. అతఁడప్పుడిరువదేండ్ల ప్రాయముగలవాఁడై యుండియు, అలెగ్జాండరుగాని, లేక ఔగుస్తుగాని పాలించిన రాజ్యముకంటె విస్తారమయిన రాజ్యమును బాలించెను.

రాజ్య కాలమందు సంభవించిన రెండు సంగతులు.

34. ఐదవ చార్లసుకాలమున రెండు ముఖ్య విషయములు జరిగినవి. అవి ప్రొటెస్టెంటు మతోత్పత్తియు, సమానాధికారమును నిలుపుటకు ఫ్రాన్సు దేశపు ప్రభువైన ఫ్రాన్సిసునకును నైదవ చార్లసునకును జరిగిన యుద్ధములు.

కథోలిక్కు సంఘము యొక్క స్థితి.

35. పదునాఱవ శతాబ్దారంభమునఁ బడమటి యూరోపునందలి దేశస్థులందఱు రోమనుకథోలిక్కు సంఘముతో సంబంధపడియుండిరి. మధ్యకాలమునందు వెనుకటి భాగమునఁ గొందఱక్కడక్కడ మత సంబంధములయిన వాదములును, కలహములును జరుపుచుండిరి. పండ్రెండవ శతాబ్దమున ఫ్రాన్సులో దక్షిణ భాగమందు అల్బిజినీలను నొక తెగవారు మత విషయములయందును, ఆత్మసంబంధమయిన విషయ

ములయందును పోపుల కధికారములేదని యేర్పఱచిరి. ఆదేవిధమయిన యభిప్రాయములు 14వ శతాబ్దమున నింగ్లండునందు విక్లిఫ్ అను నాతని చేతను 15వ శతాబ్దమున బొహిమియాలో హస్స అను వాతని చేతను ప్రకటింపఁబడినవి. అయిన నీకలహములన్నియుఁ గొన్ని చోట్లను గొంత కాలమె జరిగినవి గనుక, అట్లు కలహించిన వారిని భిన్నమతావలంబకులని పేరుపెట్టి కాల్చి చంపి కలహముల నాపివేసిరి.

క్షీణదశకు మొదలు.

36. అట్లుండియుఁ బదునాఱవ శతాబ్దారంభమున మత విషయములయందు గొప్పవాదములు జరిగినవి. అన్ని దిక్కులయందు రోమనుసంఘమునం దనేక దురభ్యాసము లున్నవని తప్పులు కనిపెట్టిరి. మఱియు రాజ్య విషయములయందు పోపులు ప్రవేశించుట యధికప్రసంగమనియు జెప్పిరి. మఱియు ననేకులు రోమనుసంఘమందు వాడుకలోనుండు ననేకములయిన యాచారములును, సిద్ధాంతములును బైబిలునకు విరోధముగా నున్నవని తలంప సాగిరి.

ప్రొటెస్టెంటు మతము యొక్క యున్నత స్థితి.

37. ఇట్టి సమయమున నొక యల్ప విషయమువలన నొక వాదము జరిగి యూరోపు ఖండము కడవఱకు నిప్పువలె వ్యాపించినది. పదియవ లీయో పోపైనపుడు తన బొక్కసమునందుఁ దన పూర్వుల యధికప్రసంగ కార్యములవలన నొక కాసుకూడ లేక పోఁగా, అతఁడు డబ్బును మఱల సంపాదించుట కెన్నో యుక్తులను బన్నెను. వానిలో ముఖ్యముగా నతఁడు పాపక్షమాపకములైన శ్రీముఖముల ననేకముల నమ్మసాగెను. వారు ఈ శ్రీముఖముల నమ్ముటకు నుత్తరువు పొందిన డామినికను సన్యాసులు ఆ శ్రీముఖముల టెట్జెల్ అను ఒకని చేతికిచ్చి వాని నమ్ముమనిరి. అతఁడీ విషయమునందు మిక్కిలి యన్యాయము తోడను, అత్యాశతోడను నడుచుకొనెను. ఆ పని ఔగుస్తినీ సన్యాసులకు గొప్ప తప్పుగాఁ గనఁబడెను.

లూథరు ప్రథమ దర్శనము.

38. వీరిలో నొకఁడును, విట్టెన్బర్గు సర్వకలాశాలయందు దైవశాస్త్రోపాధ్యాయుఁడునైన మార్టిన్ లూథరను నాయన టెట్జెలును ఖండింప మొదలు పెట్టెను. ఈ వ్యాపారమును నిలుపునట్లు మెగ్డిబర్గు ముఖ్యా

ధ్యక్షునిం బ్రార్థించి, భంగపడి యతఁడు శ్రీముఖములను 99 వాక్యముల మూలముగా బుద్ధికిని సంఘబోధనమునకును విరుద్ధమని ఖండించి జనుల శరణుఁజొచ్చెను.

లూథరుయొక్క అభివృద్ధి.

39. ఇది 1517వ సం॥ న జరిగినది. జర్మనీయం దనేకులు రాజులును, ఘనులును, అతని ప్రక్కఁజేరిరి. ఏల యనిన వారు తమ రాజ్య ధనమునందుఁ జాలాభాగమును ఇటలీదేశముయొక్క కట్టడముల యలంకారముకొఱకు వెచ్చింపఁబడుటను జూచి యోర్వలేకపోయిరి. పోపునకుఁ జేరిన వారివాదము తమ బలమునకు లోఁబడి పోవునని తలంచి యెంతకైనను కానిమ్మని లూథరున కెదుటి కక్షవారుగా నిలిచిరి. పోపైన పదియవ లీయో యిదెంత యని తలఁచి లూథరు చేసిన ఖండనలన్నియు విశ్వాసమునకుఁ బాత్రములు కానివనియు, భక్తిలేమివలనఁ గలిగినవనియు నొక యుత్తరువు పంపెను. అందుమీఁదట లూథరు రోమను సంఘము మీఁద బహిరంగమైన యుద్ధమునకుఁ బూని పోపుగారు సెలవిచ్చిన యుత్తరువును జించి కాల్చివేసెను.

దిద్దుబాటుయొక్క వ్యాపకము.

40. అంతటితో జర్మనీ దేశమంతయు నల్లకల్లోలమయ్యెను. సాక్సనీ ప్రభువైన ఫ్రెడరిక్కు, దిద్దఁబడిన యేర్పాటులకు లోఁబడిన వారిలో మొదటివాఁడు. మఱి కొందఱు జర్మను ప్రభువు లదే ప్రకారము చేసిరి. వారెవరుగాని మతసంబంధపుఁ గష్టముల వలన నందుఁ జేరిన వారు కారు. తమ యొక్క వేఱు విధంబులయిన తలంపులతో నా పనిని జేసిరి.

వరమ్సు పట్టణమందు భోజనము.

41. అందుమీఁదట పదియవ లీయో యిఁక నూరకయుండిన గార్యము చెడునని తలఁచి క్రొత్తగా నేర్పడిన సిద్ధాంతము వ్యాపింపకుండునట్లాపుటకు మార్గము వెదకెను. ఐదవ చార్లసు చక్రవర్తిగా నియమింపఁబడిన తోడనే తనకుఁ గలిగిన కష్టము నతనితోనే చెప్పుకొనెను. అంతట నాచక్రవర్తి జర్మను దేశమునకువచ్చి యీ విషయములను విచారించి వరమ్సు అను నూరియొద్ద నొక సభను జేర్చెను. లూథ రాసభకు

1522వ సం॥ న పిలిపింపఁబడెను. తన యప్పటి యభిప్రాయమును మార్చుకొనుమని చెప్పఁబడెను గాని అతఁడు వినఁడాయెను. అతని నాసభనుండి గౌరవముతోఁ బంపివేసినను, ఐదవ చార్లసు తనవలన నైనంత మట్టునకు భిన్నమతము నిలుపునట్లు వాగ్దత్తము చేసెను.

దానియొక్క ఫలము.

42. అట్లు చేసియుఁ గ్రొత్త సిద్ధాంతములు త్వరలో వ్యాపించి పలురూపములతో ఫ్రాన్సు, స్విట్జర్లండు, ఇంగ్లండు, స్కాట్లండు, స్కాండినేవియా యను దేశములయందుఁ గనబడెను. మొత్తమునకు ట్యూటానిక్కు జాతివారందఱును క్రొత్త సిద్ధాంతమునకు లోఁబడినట్లును, లాటిను జాతి వారందఱును ప్రాఁత సిద్ధాంతములోనున్నట్లును జెప్పనగును.

ప్రాటస్టంటను పేరునకు మూలము.

43. 1529వ సం॥ న స్పైర్సు అను నూరియం దొక సభ జరిగి ఈ క్రొత్త సిద్ధాంతము నాపుటకుఁ జూచిరి. ఈ సభయందుఁ, గ్రొత్తమార్పులు మఱియొక సర్వసామాన్య సభ కూడు వఱకును జరుగ గూడదని యేర్పాటు అయినది. ఈ యుత్తరువును, లూథరును అతని స్నేహితులును ఖండించిరి కావున వారు ప్రాటెస్టంటులు లేక ఖండించిన వారని పిలువఁబడిరి.

ఫ్రాన్సిస్‌తోడి స్పర్థ.

44. ఫ్రాన్సు దేశపు రాజగు మొదటి ఫ్రాన్సిసునకును ఐదవ చార్లసు చక్రవర్తికిని నాలుగు యుద్ధములు జరిగినవి. ఆ నాలుగింటియందును, ఫ్రాన్సిసు సమానాధికారమును నిలుపఁ జూచెను. అతఁడు ముఖ్యముగా ఐదవ చార్లసు మూలమున ఆస్ట్రియా దేశపు బలము క్రమముగా హెచ్చుటను జూచి భయపడెను.

మొదటి యుద్ధమునందలి సంగతులు.

45. మొదటి యుద్ధము ముఖ్యముగా నిటలీయందు జరిగినది. దానిలో ముఖ్యమయినది పేవియాయొద్ద 1525వ. సంవత్సరమున జరిగిన యుద్ధము. దానియందు ఫ్రాన్సిసు బొత్తిగా నోడఁగొట్టఁబడి చెఱపట్టుకొనఁబడి యొక సంవత్సరము మాడ్రిడు పట్టణమున చెఱలోనుండెను. అటు వెనుక బర్గండీ రాజ్యములో తనకు హక్కులేద

నియు, ఇటలీలోఁ దన కేమియు భాగములేదనియు తన యిరువురు కొడుకులను దాకట్టుగాఁబెట్టెదననియు, ఒడంబడికచేసికొని విడుదల పొందెను.

రెండవ యుద్ధము.

46. ఫ్రాన్సిసురాజు ఈ వాగ్దత్తము జరుపఁగోరి వానిని జేయలేదు. తప్పించుకొనిన వెనుక వాగ్దత్త ప్రకారము నడుచుకొనలేదు ఈ కారణము వలన యుద్ధమునకు మఱల నారంభము కలిగినది. ఈ తూరి ఇంగ్లండు దేశపు రాజయిన యెనిమిదవ హెన్రీయు, పోపును ఫ్రాన్సిసుతోఁగూడఁ జేరిరి. ఫ్రెంచి సైన్యము ఇటలీమీఁద దండెత్తి పలుమాఱోడిపోయెను. అందుమీఁదట ఫ్రాన్సిసు ఒడంబడిక చేసికొనవలసి వచ్చెను. అదియునుగాక జెర్మనీయందు జరుగుచుండిన మత సంబంధపుఁ గలహములను బట్టి చార్లసు అక్కడికిఁ బోవలసి యుండి యొడంబడికగోరెను. ఈ యొడంబడిక 1529వ సం॥ న కాంబ్రేయను నూరియొద్ద జరిగెను. దానివలన ఫ్రాన్సిసు చాలానష్టపడెను.

మూఁడు నాలుగు యుద్ధములు.

47. మూఁడవ యుద్ధము 1536వ సం॥ న నారంభించెను. మూఁడేండ్లలోపల నిరుకక్షులవారును నలసిపోయిరి. కావున వారు పోపుమధ్యస్థత మీఁద 1538వ సం॥ న నొక యొడంబడిక చేసికొని యుద్ధమును నిలిపిరి. కొంతకాలము కూడ గాక ముందె మఱలఁ గలహము వేసికొనిరి. ఈ తూరి ఫ్రాన్సిసు తురుష్కపు సుల్తాను తోడను మఱి కొందఱు జెర్మన్ ప్రాటెస్టెంట్లతోను జేరెను. ఐదవ చార్లసు, ఇంగ్లీషురాజయిన యెనిమిదవ హెన్రీతోఁజేరెను ఫ్రెంచిరాజు ఐదవ చార్లసును సెరిపోల్సు అను నూరియొద్ద నోడించెను.

ప్రాటస్టంటు రాజులతోడి యుద్ధము.

48. అట్లుండియు ఫ్రెంచిదేశమును ఇంగ్లీషువారొక ప్రక్కనుఁ స్పెయిను దేశస్థు లొకప్రక్కను ముట్టడించిరి. అటు వెనుక నాగొప్ప రాజులిరువురును క్రెస్పి దగ్గఱ 1544వ సం॥ న నొడంబడిక చేసికొనిరి. దీనికిఁ బిమ్మట మూఁడేండ్లకు చార్లసు చక్రవర్తియొక్క సమకాలికులైన యెనిమిదవ హెన్రియు, మొదటి ఫ్రాన్సిసును జచ్చిరి.

1531వ సం॥ న జెర్మనీలోని ప్రాటెస్టంటు రాజులందఱు స్మాల్కాల్డు నొద్దఁ దమ యాన్యోన్యరక్షణకొఱకు నొకటిగా గూడి కూటము నొకదానిని నేర్పఱచిరి. వారితో నైదవ చార్లసు యుద్ధమునకు మఱలెను.

1545వ సం॥ న ట్రెంటు సభయనెడి యొక సభ ప్రాటెస్టెంట్లకు విరోధముగా జరిగెను. యుద్ధము మొదలుపెట్టినపుడే ప్రాటెస్టెంటు ప్రభువులలో మిక్కిలి ముఖ్యుడును, సాక్సనీదేశపు రాజునైన మారిసు అను నాయన ప్రాటెస్టెంట్లను వదలి చార్లసు ప్రక్కనఁ జేరెను. అటు మీఁదట ప్రాటెస్టెంటు లోడిపోఁగా వారి కూటము చెదిరి పోయెను.

మారిసుయొక్క ద్రోహచింత విశదపెట్టుట.

49. అటు మీఁదటఁ జక్రవర్తికి జాలధైర్యము నుత్సాహమును గలుగ అతఁడు మిగుల దుష్టుఁడాయెను. అతని యధిక గర్వమును చూచి కాతోలిక్కు రాజులును ప్రాటెస్టెంట్లును అతని మీఁదికి లేఁగిరి. ఇటీవల జయముల నతని కిచ్చిన సాక్సను రాజైన మారిసు కూడ చక్రవర్తిని వదలి ప్రాటెస్టెంట్లలో మఱలఁ జేరి రాజ్యము కడవఱకు నంపతికి మత సంబంధపు స్వాతంత్ర్యము లిచ్చుటకు రాజును నిర్బంధపఱచఁ దీర్చుకొనెను. అతఁడు ఫ్రాన్సుదేశపు రాజయిన రెండవ హెన్రితోఁ జేరి 1552వ సం॥ న జక్రవర్తి మీఁదికి యుద్ధమునకుఁ బూనెను.

ప్రాటెస్టంటు మతము యొక్క జయము.

50. అంతట చక్రవర్తి జయముల నింతకుముందు నెంత వేగముతోఁ బొందెనో యంత వేగమున నపజయములను బొంది, పాస్సావు అను నూరియొద్ద ప్రాటెస్టెంట్లకు వారి యిష్టప్రకారము దేవుని పూజించుటకు నొప్పుకొనునట్లు ఒడంబడిక వ్రాసియిచ్చెను. మూఁడేండ్లైన తరువాత ఆగ్సుబర్గునందు జరిగిన సభవారి తీర్పు ప్రకారము పైని పెస్సావు నొద్ద జరిగిన యేర్పాటు స్థిరమాయెను. ఈ విధముగ జెర్మనీలో దిద్దుబాటు స్థిరపడెను.

51. చార్లసునకు అటు వెనుక కష్టముల మీఁద కష్టములు కలిగెను. తన పూర్వశత్రువైన ఫ్రాన్సిసు కుమారుఁడు

చక్రవర్తికి కలిగిన కష్టములు.

రెండవ హెన్రి తండ్రివలెనే చక్రవర్తితోఁ బ్రబలములయిన యుద్ధములు పెట్టుకొని చక్రవర్తి రాజ్యమును బలహీనమగునటుల చేయసాగెను. ఆగ్స్బర్గు నొద్ద ప్రాటెస్టెంట్లకు చార్లసు ఇచ్చిన మత సంబంధమయిన స్వాతంత్ర్యమునుగూర్చి. పోపునకు చాల కోపము గలిగి అతఁడు రెండవ హెన్రితోఁ జేరెను.

చార్లసు రాజ్యము విడిచి పెట్టుట.

52. స్థితిగతు లిట్లుండు సమయమున దినదినమునకుఁ దన బలము తగ్గిపోవుట చేతనో మఱియే కారణము చేతనో చక్రవర్తి తన ప్రభుత్వమును చాలించుకొన నిశ్చయించుకొనెను. ఆ మేర కతఁడు 1556వ సం॥ న స్పేయినును సిసిలీని తన కొడుకైన రెండవ ఫిలిప్పునకును చక్రవర్తిత్వమును తన తమ్ముఁడయిన ఫ్రెడరిక్కునకు నిచ్చి సాన్ యూస్తాయను నూరియందలి మఠములోఁ జేరెను. అచ్చట రెండేండ్లుండి 1558వ సం॥ న మృతుఁడాయెను.

అతనియొక్క నడవడిక.

53. చార్లసు చక్రవర్తి తన కాలపు రాజులవలె నంత చెడ్డవాఁడు కాడని చెప్పవచ్చునే కాని యతని నంతమంచి వాఁడని చెప్పుట తప్పు. అతఁ డెవరితోను అధికముగా మాటలాడఁడు. అతఁడు నవ్వు మొగము తోడఁ గనఁబడుటయరుదు. కొన్ని విషయములం దతఁడు దీర్ఘాలోచన గలవాఁడు. అతఁడు మిక్కిలి స్వప్రయోజనపరుఁడును తన మేలును తనవారి మేలును మాత్రము కోరిన వాఁడునై యుండెను. అతఁడు తన కాలమందు చాల జయములను బొందెను; గాని కడపట నతని యేర్పాటులన్నియు వ్యర్థములాయెను. దానికిఁ గారణము చెప్పుట కష్టము కాదు. అతఁడు తన కాల స్వభావమును గ్రహించిన వాఁడు కాఁడు. మధ్య కాలపు వీరులలో నతఁడు కడపటి వాఁడని మనము చెప్పవచ్చును. అయినను మధ్యకాలము వెళ్లిపోయి, విద్యయందును, మత, విషయము నందును వృద్ధికాలము వచ్చెను. కనుక నా వృద్ధిని చార్లసు ఆపలేక పోయెను.

SECTION II.

England under Henry VIII.

ఇంగ్లండు రాజ్యము. ఎనిమిదవ హెన్రి పాలనము.

ఏడవ హెన్రి రాజ్యమునకు రాఁగానే జరిగిన సంగతులు.

54. 1509వ సం॥ న ట్యూడర్ వంశపు రాజులలో మొదటివాఁడైన యేడవ హెన్రి (Henry VII) చనిపోయెను. అతని వెనుక అతని కొడుకు ఎనిమిదవ హెన్రి (Henry VIII) యను పేరితో సింహాసన మెక్కెను. అప్పు డతనికిఁ బదునెనిమి దేండ్లు. అతఁడు రూపవంతుఁడును, విలాసపరుఁడును, విద్యావంతుఁడునై యుండెను. సింహాసన మెక్కిన తోడనే యతఁడు గతించిన తన యన్నయొక్క భార్యయు, ఐదవ చార్లసునకు మేనత్తయునైన అరగానునకుఁ జేరిన కాతెరీనను పెండ్లాడెను.

ఇంగ్లండునకును ఇతర దేశములకును గల సంబంధము.

55. తమ సమకాలికులును ఫ్రాన్సు, జర్మను దేశముల ప్రభువులునైన ఫ్రాన్సిసును ఐదవ చార్లసును తన సాహాయ్యమును గోరినగాన ఈ రాజు త్వరలో యూరోపు ఖండపు రాజ్యసంబంధమయిన వ్యవహారములలోఁ బ్రవేశించెను. కావున ఎనిమిదవ హెన్రి చక్రవర్తి పక్షముచేరి, యొకటి రెండు మాఱులు ఫ్రాన్సు మీఁద దండెత్తెను. అయినను నిశ్చయముగాఁ జూడఁబోయిన ఇంగ్లండు దేశము యూరోపు ఖండమునందు గొప్పపనుల నేవి నేని సాధింపలేదు. హెన్రికాలమునందు జరిగిన గొప్ప పనులన్నియు ఇంగ్లండునందు జరిగినవి కాని బయట జరిగినవి కావు.

కార్డినల్ ఊల్సియొక్క గొప్ప స్థితి.

56. ఈ రాజు రాజ్యకాలపు మొదటి యిరువదేండ్లలో మిక్కిలి ముఖ్యుఁడు కార్డినలు ఊల్సియను వాఁడు. ఊల్సి ఒక కసాయి వాని కొడుకు. చిన్నపుడు చాలా సూక్ష్మబుద్ధిగలవాఁడుగాఁ గనఁబడినందున, అతని తండ్రి యతనిని క్రైస్తవమత సంబంధమయిన యుద్యోగమునందుఁ జేర్చుట కతనికి మంచి విద్య నేర్పెను. అతఁడు మొదట రాచనగరునందుఁ బురోహితుఁడుగాఁ జేరెను. త్వరలో

రాజుయొక్క ప్రియ సేవకుఁడయ్యెను. తరువాత నతఁడు యార్కునకు ముఖ్యాధ్యక్షుఁడుగను, అటు తరువాత ఇంగ్లండుయొక్క ముఖ్యమయిన బొక్కసదారుఁడుగను, కడపట రాజునకు ముఖ్యమంత్రిగను నయ్యెను.

రాజును మత సంఘమును.

57. ఈ రాజుయొక్క రాజ్యకాలపు మొదటి భాగములో లూథరుయొక్క దిద్దఁబడిన సిద్ధాంతములు యూరోపునందు వ్యాపింప నారంభించెను. ఈ కాలమున ఇంగ్లీషువారు మంచి రోమన్ కాతొలిక్కు సంఘపువారై యుండిరి. మఱియు హెన్రి రాజు లూథరు సిద్ధాంతమును ఖండించుచు నొక గ్రంథమును వ్రాసి ప్రసిద్ధించెను. దానివలన పోపు కూడ సంతోషపడి యతనికి మత రక్షకుఁడను బిరుదునిచ్చెను, అయినను హెన్రి రోమను కాతొలిక్కు రక్షకుఁడుగాఁ జాలాకాల ముండలేదు; త్వరలో నతనికిని పోపునకును విరోధము కలిగెను.

౮వ హెన్రియొక్క భార్య కష్టములకు ఆరంభము.

58. ఎనిమిదవ హెన్రి తన భార్యయైన కాతెరీన్ ఆఫ్ ఆరగన్‌తో పదునెనిమిదేండ్లు నివాసముచేసిన తరువాత ఆమె తన యన్న భార్యయై యుండుటవలన నామెను పెండ్లి చేసికొనినది, తన మనస్సాక్ష్యమునకు విరోధముగనున్నట్లు చెప్పుకొనెను. రాణిగారి దగ్గర పరిచారకురాలై యుండిన ఆనిబోలిను అను నందగత్తెయైన పసిదానిని మోహించెను. ఇప్పుడతఁడు కాతెరీన్‌తోడి పెండ్లిని రద్దుచేయించి ఆ పిల్లను పెండ్లిచేసికొనఁ జూచెను. దీని నిమిత్తమై యతఁడు పోపు నుత్తరువు నడిగెను.

కాతొలిక్కు ప్రధాన గురువునకును ఊల్సికిని గల వ్యవహారము.

59. హెన్రి కోరికను గూర్చి పోపున కేమియుఁ దోఁచలేదు. కూడదని చెప్పిన హెన్రికిఁ గోపమువచ్చునట్లుండెను. కూడునన్న చక్రవర్తికి కోపమువచ్చునట్లుండెను. ఈ వ్యవహారము చాల సంవత్సరములవఱకు జరిగినది కాని హెన్రి యిష్టప్రకారము ఏర్పాటు కాలేదు. ఈ పనియందుఁ జాలనక్కఱతోఁ బనిచేయలేదని ఊల్సిపై రాజునకుఁ గోపము కలిగెను. అతనిని అతని యుద్యోగమునుండి త్రోసివేసి యతనికుండు ధనధాన్యాదులను

గైకొనెను ఈ దుఃఖముతో నతఁడు 1530వ సం॥ న మృతినొందెను. మృతి నొందు కాలమున నతఁడు ,,నేను రాజును గొలిచినంత భక్తితో దేవునిని గొలిచియుండిన ఆయన నన్నీగతియందు వదలియుండఁడు'' అని చెప్పెను.

హెన్రియొక్క తిన్ననైన విధము.

60. పెండ్లినిరద్దుచేయు విషయమై పోపుతో మఱి రెండేండ్లు వ్యవహారము జరిగినది. ఇరుకక్షులవారును కుట్రయుక్తులను విశేషముగాఁ బన్నిరి. కడపట 1533వ సం॥ జనువరియందు హెన్రి ఆనిబోలీనును రహస్యముగాఁ బెండ్లాడెను. అటు వెనుక త్వరలో కాంటర్బరి ముఖ్యాధ్యక్షుఁడు కాతెరీనుతోడి పెండ్లి అక్రమమనియు, ఆనిబోలీనుతోడి పెండ్లి న్యాయమనియు తీర్పుచేసెను. 1533వ సం॥ న ఆనిబోలీను రాణిగాఁ బట్టాభిషేకము చేయఁబడెను. ఆ సంవత్సరమునందే యెలిజబెత్తు రాణి పుట్టినది.

అతని నడవడిక మీఁద న్యాయ సభవారి తీర్పు.

61. ఈ విషయమై యాకాలపు చరిత్రకారకులు హెన్రియందు మిక్కిలి తప్పులున్నట్లు వ్రాసియున్నారు. దాని కేమియు సందేహములేదు. అయినను సీక్లీవలి చరిత్రకారకులు కొందఱతనియం దేమి తప్పు లేదనియు జనులను దృష్టి బఱచుట కట్లు చేసెననియుఁ జెప్పియున్నారు.

ఇంగ్లీషు వారికిని కాతొలిక్కు గురువులకును గల వ్యవహారము.

62. ఇంగ్లీషువారికిని కాతొలిక్కు సంఘమునకును నుండిన సంబంధ మెట్టిదై యుండినదన ఇదివఱకు ఇంగ్లండులో జరిగిన దిద్దుబాటంతయు పోపున కాదేశమున నధికారములేదని మాత్రమే. తక్కిన విషయములయందు నా దేశస్థులు సంఘముయొక్క యేర్పాటును మించిపోలేదు. వారికి కాతొలిక్కు మతమునుండి తిరుగఁబడుటకుఁ గొంచెముకూడ నిష్టములేకుండెను. ఈ విషయమును 1534వ సం॥ న పార్లమెంటు సభవారు స్థిరపఱచిరి. ఇట్లుండియు, త్వరలో కలహము జరిగినది. 1534వ సం॥ న పోపు ఎనిమిదవ హెన్రిని సంఘమునుండి వెలివేసెను.

63. అంతట హెన్రి పోపునకు తగిన శాంతిచేయవలెనని యెంచి యింగ్లండునందు పోపు అధికారమును రద్దు చేసెను. మఱియు నందఱిని కాతెరీన్‌తోడి పెండ్లి తప్పనియు ఆమె బిడ్డలు సింహాసనమెక్క నర్హులు కాని వారలనియు ఒప్పుకొనునట్లు ప్రమాణముచేసెను. అదే సంవత్సరమునందు పార్లమెంటు సభవారు మత విషయములయందు రాజె యందఱికంటెఁ బయి యధికారియనియు పోపున కధికారము లేదనియు తీర్చిరి. ఈ తీర్పు ప్రకారము నడుచుకొనని వారును దానిని ఒప్పుకొనని వారును రాజ ద్రోహులుగా నెంచఁబడి దండింపఁబడిరి.

హెన్రి చేసిన పని.

64. పైని చెప్పఁబడిన తీర్పు జరుగుటచే కాతొలిక్కులు చాల నిర్బంధపెట్టఁబడిరి. కాబట్టి కాతొలిక్కులు రాజును మత విషయమునందు రాజునుగా నెంచలేదు. మొదట కొందఱు సన్యాసులు మాత్రము చంపఁబడిరి. అటు వెనుక అధ్యక్షుఁడైన ఫిషరును, ఊల్సికి వెనుక బొక్కసదారై యుండిన తామస్ మూరు మొదలగు గొప్పవారందఱు చంపఁబడిరి.

కాతొలిక్కుల పీడింపు.

65. అనిబోలీన్‌తోడి సౌఖ్యమును హెన్రి చాల కాలమనుభవింపలేదు. పెండ్లియయిన మూఁడేండ్లలోపల ఆమె మీఁద మిక్కిలి చెడ్డ నేరములు మోపి యామెను బహిరంగమైన న్యాయస్థలమున విచారించి 1536వ సం॥ న తల తీయించెను.

అనిబోలీన గతి.

66. ఇదివఱకు హెన్రి రోమను సంఘమునుండి సంబంధమును మానుకొనినట్లు చెప్పుకొనినను అతఁడు రోమను సిద్ధాంతముల ననేకముల మిక్కిలి కఠినమైన చట్టములచేతఁ గాపాడెను. అయిన నిప్పుడతఁడు ఆరాధనమును లూథరు సిద్ధాంతప్రకారము జరుపుటకుఁ గొన్ని యేర్పాటులను జేయఁజూచెను. మఱియు నతఁడు రాజ్యమునం దేర్పడి యుండిన యనేక మఠములను గొట్టివేయఁజూచెను. ఈ క్రూరుఁడయిన రాజు 645 మఠములను, 2,374 ప్రార్థనాస్థలములను, 90 బళ్లను, 110 వైద్యశాలలను, నాశనము చేసి వాని పోషణార్థమై యుండిన నేలలను

మత సంబంధమయిన మార్పులు.

గొన్నిఁటిని దానే తీసికొని మఱి కొన్నిఁటిని దన స్నేహితులకు నిచ్చివేసెను. ప్రాటెస్టెంటులును కాతొలిక్కులును, ఇరుకక్షివారును యేదో యొక కారణముచేతఁ జంపఁబడుచుండిరి. కాబట్టి యింగ్లండునం దీ కాలమున రాజ్యమత మేదని చెప్పుటకు కష్టమైయుండెను.

67. అనిబోలీనను ఉరితీసిన మఱునాఁడు హెన్రి జేన్ సీమోరు అనునామెను పెండ్లాడెను. మరుసంవత్సరమే యామె చనిపోయినందున ఏనిఆఫ్ క్లీవ్సు అను జెర్మన్ రాణిని పెండ్లి చేసికొనెను. ఆమె చూచుటకు బాగుగ లేకుండుటచేత నామెతోడి పెండ్లిని రద్దుచేయించెను. అటు వెనుకాయన కాతెరీన్ హోవర్డు అను నామెను పెండ్లాడెను. ఆమె పెండ్లికి ముందును వెనుకను వ్యభిచారము చేసినట్లు విని ఆమెనుగూడ తలతీయించెను. కడపట నతఁడు గతించిన లాటిమర్ ప్రభువుయొక్క భార్యయైన కాతెరీన్ పార్ అను నామెను పెండ్లాడెను. ఆమె బుద్ధిమంతురాలై రాజాయిష్ట ప్రకారము నడచుకొని రాజు చనిపోయిన వెనుక నైదేండ్లుండెను.

హెన్రి రాజు మరల పెండ్లి చేసికొనుట.

68. ఎనిమిదవ హెన్రి 1547వ సం॥ న జనిపోయెను అతనికప్పు డేబదియాఱేండ్లు. చరిత్రకారకు లందఱతనిని పశ్చాత్తాపములేని క్రూరుఁడని చెప్పియున్నారు. వాల్టరు రాలి యను నాకాలపు చరిత్రకారకుఁడు „లోకములో దయాశూన్యుఁడయిన యొక రాజు చరిత్ర గనఁబడక పోయినట్లయిన నితనిని చూచి వ్రాయవచ్చు" నని వ్రాసియున్నాఁడు. ఇంకొకఁడు „లోకములో బహు కళత్ర సంప్రదాయము నిలిచిపోయినది మొదలు ఏ రాజుగాని యింతమంది భార్యలను పనికిరాని వారినిగాఁ దిరస్కరింపలేదు" అని చెప్పియున్నాఁడు.

ఎనిమిదవ హెన్రీ మరణము.

69. అయిన నిట్టివలి చరిత్రకారకులు కొందఱు ఆకాలములో జరిగిన సంగతులనుబట్టి చూడ నతఁడు చేసినదంత తప్పుగాఁ దోఁచదనియు, అతఁడుచేసిన దుష్కార్యములన్నియు నాకాలమునం దవశ్యమైయుండెననియు చెప్పియున్నారు.

ఆయన చరిత్రను గూర్చిన అభిప్రాయము.

అతని ప్రభుత్వమువలని లాభములు.

70. హెన్రివలనఁ గలిగిన కీడంతయు గొప్పవారికిఁ గలిగినది. సామాన్యజను లతని పరిపాలనమున సుఖము ననుభవించిరి. రాజ్యమునందు పన్నులు చాలా మట్టునకు తగ్గింపఁబడినవి. అతఁడు పార్లమెంటు సభను రాజ్యమునందు బలముగలదానినిగాఁ జేసెను. ఆ సభ యతఁడు చెప్పిన పనులన్నిఁటిని విధేయతతోఁ జేసినను అది దాని బలము అప్పుడే యెఱిఁగి వెనుకటి కాలమున రాజులగర్వమును నణపగలిగినదై యతని ప్రభుత్వమును మిక్కిలి చక్కఁగా నెఱిఁగినది. కావున నతనియం దన్ని తప్పులుండినను అతని ప్రభుత్వమునం దింగ్లండు దేశము చాల వృద్ధిపొందినది.

SECTION III.

Rise of the Dutch Republic.

నదర్లాండు దేశముయొక్క విస్తీర్ణము.

71. నెదర్‌లాండనుపేరు ఇప్పుడు హాలండురాజ్యమునకు ఇయ్యఁబడియున్నది. పదునాఱవ శతాబ్దమునందా పేరు ఇప్పటి హాలండు, బెల్జియమ్ దేశమునకుండెను. ఈ దేశమును చార్లసు (Charles V) చక్రవర్తి స్పెయిను దేశమునకు రాజైన తన కొడుకు రెండవ ఫిలిప్పున కిచ్చెను.

జనుల యభిప్రాయములు.

72. ఈ కాలమున నీ దేశము ఆ దేశస్థులయొక్క పాటుపడునట్టి స్వభావమువలనను, బుద్ధి సూక్ష్మతవలనను, మిగుల వృద్ధిజెందిన స్థితిలోనుండెను. ఆ దేశస్థులు మిక్కిలి ధైర్యశాలురైన నావికులును యూరోపుఖండములోపల మిక్కిలి చాతుర్యవంతులైన పనికాండ్రునై యుండిరి. వారు స్వాతంత్ర్యమునందు మిక్కిలి ప్రీతిగలవారయి యుండిరి. వారిప్పుడు మతోద్ధారణసంబంధమయిన మూలసూత్రములను శ్రద్ధతో ననుసరించిరి.

ఫిలిప్పుయొక్క గుణము.

73. ఈ కడపటి విషయము రెండవ ఫిలిప్పు మనస్సునకుఁ జాల విరోధము గలిగించెను. ఇతఁడు చార్లసువలె మిక్కిలి మతాభిమానము గలవాఁడగుటయే కాక, అతనికంటె నధికముగా మత సంబంధముయిన వెఱ్ఱితనము

గలవాఁడుగా నుండెను. అతఁడు విశేషముగా మాటలాడని వాఁడును, కోపమును బయటికిఁ జూపని వాఁడునై యుండెను. మఱియు నతఁడు కుట్రయుక్తులు పన్నుటయందు గొప్పవాఁడు. కావున నెప్పుడును దన నగరునందుఁ గూర్చుండి కుట్రయుక్తులు పన్నుచుండును. అందువలన నిప్పు డతఁడు నెదర్లాండు దేశమునందు వ్యాపించియుండెడి యవిశ్వాసము నే విధముగా నాపవచ్చు నని యాలోచించుచుండెను. ఏలన ఆ యవిశ్వాసమును దుదముట్టఁ గొట్టివేయకుండిన రెండు రాజ్యములును వేఱుపడుట అనఁగా నెదర్లాండు దేశము తన్ను నుండి వేఱుపడుట నిశ్చయ మనియు నతఁ డెఱిఁగెను.

కలఁకల కారంభము.

74. రాజు ఫిలిప్పు తన యిష్టప్రకారము రాజ్యము చేయుటకు నిశ్చయించుకొనె ననియు, తమ వారితోఁ గలసి పాలించుట లే దనియు, నెదర్లాండు దేశస్థు లెఱిఁగిరి. మఱియు రాజు మతసంబంధమయిన పీడలకొఱకు ఇన్‌క్విసిషను న్యాయస్థానముల నేర్పఱచుటచేత వారి కోపము మఱింత హెచ్చినది. జనులందఱును వెఱ్ఱికోపము గల వారై పైకి లేఁగి రమారమి 400 దేవస్థానములను బాడుచేసిరి. ఈ నడతలవలన రాజునకుఁ గోపము కలుగుటచే ఆల్వా ప్రభు వను నొక క్రూరుని నాయల్లరి నణఁచుటకుఁ బంపెను. అప్పు డనేకసంవత్సరములవఱకు మిక్కిలి క్రూరకృత్యములు జరిగినవి. ఆల్వా యిష్టము వచ్చినట్లు జనులను గొందఱిని చెఱసాలలో నుంచి మఱి కొందఱిని బీడించి యింకఁ గొందఱిని జంపించెను. ఆఱు నెలలలోపల నతఁడు దేశములో నున్న వారి నందఱిని జంపించెను.

ఆరంజి ప్రభువైన విల్లియము.

75. ఇటువంటి కష్టస్థితిలో నుండునపుడు ఆరంజి దేశపుఁ బ్రభువైన విల్లియము ఆఫ్ నాసావు అను నతఁడు వారిని కష్టస్థితినుండి రక్షించుటకుఁ బూనుకొనెను. అతఁడు ప్రాటెస్టెంటు శాఖకుఁ జేరిన వాఁడు. ఇప్పు డతఁడు జెర్మనీనుండి యొక సైన్యమును నెదర్లాండులోనికి నడిపించెను. అయినను ముఖ్యబలము గల పట్టణములన్నియు

స్పానియ దేశస్థుల యాధీన్యములో నుండుటచేత నతఁ డేమియుఁ జేయ లేకపోయెను. బ్రిల్లు పట్టణముయొక్క యాక్రమణము అతని మొదటి గెలుపు. అటువెనుక హాలండు జిల్లాలోని జనులు విల్లియం అఫ్ ఆరంజిక్రిందఁ జేరుకొని స్పానియ దేశముయొక్క స్వాధీనతనుండి తప్పించుకొనిరి. అందువెనుక జీలండులోని వారు నట్లే చేసిరి. ఈ ప్రకార మనేకపట్టణము లతనికి స్వాధీనము లయిపోయినవి. హార్లెం పట్టణమును స్పానియ దేశస్థులు పట్టుకొన రాఁగా, దానిని బహుసామర్థ్యముతో నతఁడు కాచెను. అటుపైని ఆల్వా ప్రభువునకుఁ బని చేయుట యశక్య మని తోఁచుటచేఁ దన్నుఁ బనిలోనుండి మరలించి పిలుచునట్లు ప్రార్థించెను.

యుద్ధముయొక్క చర్య.

76. రాజు ఆల్వా ప్రభువును వాని యిష్టప్రకారము మరలించి రప్పించి, యతని యుద్యోగమున రెక్వెసీన్సు అను నాయకుని నియోగించెను. ఇతఁడు కొంచెము మెత్తని వాఁడని చెప్పవచ్చును. యుద్ధ మింకను జరుగుచుండినది. స్పెయిను దేశస్థులచేత రక్షింపఁబడుచుండిన వైడను పట్టణము డచ్చివారి వశమై పోవుటచేత స్పెయిను దేశస్థులకు గొప్ప నష్టము సంభవించినది. అయినను వారి బల మింకను దగ్గినది కాదు. అంతట డచ్చివారు బెదరి తమ దేశప్రభుత్వమును ఇంగ్లండు దేశపు రాణియైన యెలిజబెత్తునకు నిచ్చెద మని చెప్పిరి. ఆమె యొప్పుకొన లేదు. యుద్ధము బహుక్రూరముగా జరుగుచుండెను.

విల్లియము చనిపోయిన తరువాతి సంగతులు.

77. ఇంతలో రెక్వెసీన్సు చచ్చెను. స్పెయిను దేశపు సిపాయులు ఆంట్వెర్పు పట్టణమందుఁ గ్రూరకృత్యములు చేయఁగా డచ్చి జిల్లాలన్నియు నొకటిగాఁ గూడి గెంటు అను నూరి యొద్ద నొక యొడంబడిక చేసికొనినవి. దాని ప్రకారముగా ఆరెంజి దేశముయొక్క ప్రభువైన విల్లియ మన్ని జిల్లాలకు ముఖ్యాధిపతి యాయెను. ఆ యేర్పాటు 1579వ సం॥ నందు స్థిరపడినది. అపు డేడు జిల్లాలు జనపరిపాలనప్రభుత్వము నేర్పాటు చేసికొని విల్లియమును ముఖ్యాధిపతినిగాఁ జేసికొనినవి.

విల్లియముయొక్క హత్య.

78. విల్లియమును జంపు వారికి బహుమతి యిచ్చునట్లు స్పెయిను దేశపు రాజయిన రెండవ ఫిలిప్పు చాటించియుండెను. ఆ చాటించుట మేర క్రవఁడో యొక క్రూరుఁ డారెంజి దేశపు రాజయిన విల్లియమును జంపివేసెను. దానివలన డచ్చిదేశము వారికి నష్టము గలిగినది. విల్లియము కొడుకయిన మారీసును దమ ప్రభువునుగా వారు నియమించుకొనిరి. అతఁడు స్పెయిను దేశస్థులతోఁ దన తండ్రివలెనే పోరాడి నిండఁ బ్రసిద్ధికెక్కెను. స్పెయిను దేశపు సేనానాయకుఁడయిన పార్మా ప్రభువు ఆంట్వెర్పు పట్టణమును బట్టుకొనెను. అది డచ్చివారికిఁ జాల గొప్ప దెబ్బ యని చెప్పవలెను. ఈ సమయమున ఇంగ్లండు దేశపు రాణియైన యెలిజబెత్తు డచ్చివారికి సాహాయ్యము చేయఁ దీర్చుకొనియుండెను. లీస్టరు ప్రభు వాఱువేల సైనికులతో వచ్చి జట్ఫెన యొద్ద స్పెయిను దేశస్థుల నోడించెను. ఆ యుద్ధమునందు సిడ్ని యను పేరు గల యింగ్లీషు కవి మృతుఁ డయ్యెను.

డచ్చివారి మొండితనము.

79. ఈ క్రూరయుద్ధ మింతటితో నిలువలేదు. ఇరు కక్షులవారును బట్టణములను బట్టుకొనుచుండిరి. కడపట స్పెయిను దేశపు సేనానాయకుండు నెదర్లాండును లోఁబఱచుకొనుట కష్ట మని చెప్పెను. నెదర్లాండువారు కడపటివఱకు నోర్పుతోఁ బోరిరి. అంతటితో స్పెయిను దేశపు రాజుయొక్క గర్వ మణఁగి డచ్చివారియొక్క స్వాతంత్ర్యము నొప్పుకొనెను. కడపట ఫ్రెంచివారును, ఇంగ్లీషువారును జేరి మధ్యస్థము చేసి పదేండ్లవఱకును స్పెయిను దేశపు రాజునకును డచ్చివారికిని సమాధానము గలిగించిరి.

ముగింపు

80. ఈ విధముగా ముప్పదియేడు సంవత్సరములు యుద్ధము జరిగిన పిదప డచ్చివారు తమ స్వాతంత్ర్యమును సంపాదించుకొనిరి. అయినను, అట్టి స్వాతంత్ర్యము 1648వ సంవత్సరమునందు జరిగిన వెస్ట్ఫేలియా యొడంబడికవఱకు సరిగా నొప్పుకొనఁబడలేదు. ఈ యుద్ధకాలమునఁదు డచ్చివారు చాల ద్రవ్యవంతులయి తూర్పు హిందూదేశపు దీవులలో ననేకములను జయించి యూరోపుఖండమున మొదటి నావికు లయిరి.

SECTION IV.

ఫ్రాన్సుదేశములో రాజ్యమతసంబంధములయిన కలహములు.

అధ్యాయములోని విషయములు.

81. పదునాఱవ శతాబ్దముయొక్క వెనుకటి భాగమునందు కతోలిక్కులకును, ప్రాటెస్టెంటు వారికిని జరిగిన యుద్ధములా దేశపుఁ జరిత్రయందు ముఖ్యాంశములై యున్నవి.

మొదటి ఫ్రాన్సిసు 1547వ సంవత్సరమున మృతినొందఁగా నతని కొడుకైన రెండవ హెన్రి రాజయ్యెను. అతఁడు పంద్రెండేండ్లు రాజ్యముచేసిన తరువాతఁ దన కూఁతురునకును, స్పెయిను దేశపు రాజగు రెండవ ఫిలిప్పునకును పెండ్లి కాలమునందు జరుగు వేడుకలలో నకస్మాత్తుగా మృతిపొందెను. అటువెనుక నతని కొడుకు రెండవ ఫ్రాన్సిసు పదునాఱేండ్ల వయసు గల వాఁడై రాజయ్యెను. మఱియు నతఁడు రోగిగా నుండెను. సేనాధిపతియైన ఫ్రాన్సిసును, రాణిగారి మేనమామయయిన లోరేను ప్రభువును, ఆ పసి రాజునకు రక్షణకర్తలై (Guardians) యుండి రాచ కార్యములను జూచుకొనుచువచ్చిరి.

ఇతఁడు పదునేడు మాసములు మాత్రమే రాజ్యము చేసి కాలధర్మము నొందెను. ఇతఁడు చనిపోఁగానే యితని పసి భార్య ఫ్రాన్సును విడిచి స్కాట్లండునకుఁ బోయెను. అతఁడు చనిపోయిన వెనుక రెండవ హెన్రి కొడుకయిన మఱియొకఁడు తొమ్మిదవ చార్లసు అను పేరితో రాజయ్యెను. అతఁడు ఎనిమిదేండ్ల వయస్సు గలవాఁడయి యున్నందున నతని తల్లియయిన కాతెరీన్ డిమెడీసి యను నామె యతనికి బదులు రాజ్యాధికారమును జరిగించుచుండెను.

ఫ్రాన్సువారి ప్రాటెస్టెంటు మతము.

82. ప్రాటెస్టెంటు మతము ఫ్రాన్సుదేశమునందుఁ జక్కఁగా వ్యాపించినది. అయినను ఫ్రాన్సు దేశములోని ప్రాటెస్టెంటు వారు జాన్ కాల్వినను నొక ఫ్రెంచి దేశపు మతోద్ధారకుని వెంబడించిరి గాని లూథరు సభకుఁ జేరిన వారు కారు. అతని బోధనము

రోమను సభాసిద్ధాంతములకు విరుద్ధముగా నుండెను. కాల్విను సభ వారు ఫ్రాన్సు దేశములో మిక్కిలి ప్రబలిరి. వారు హ్యూగోనాటు లని పిలువఁబడిరి. వారు మొదట ఫ్రాన్సిసువలనను, అతని వెనుక రాజ్యము చేసిన రెండవ హెన్రి, రెండవ ఫ్రాన్సిసు అను రాజులవలనను జాలఁ బీడింపఁబడిరి.

ఈ యుద్ధముల స్వభావము.

83. ఈ హింసలు ఫ్రాన్సు దేశమునందు 1562వ సం॥మున నారంభింపఁబడిన గొప్ప యుద్ధములకుఁ గారణము లయినవి. ఈ యుద్ధములు మతసంబంధమయిన కారణములచేతనే కాక కొంత మందికున్న రాజ్యసంబంధమయిన దురాశలచేతను గూడఁ గలిగినవి. కావున నీ యుద్ధముయొక్క స్వభావమునుగూర్చి పొరపాటుపడఁగూడదు.

ముఖ్యుల తగవులు.

84. ఫ్రాన్సిసు రాజ్యకాలమునందు రాజుగారి తల్లియయిన కాతెరీన్ డిమేడీసియును, మేనమామలయిన గైజులును రాజ్యమును బాలించిరి. దీనివలన రాజవంశమునకుఁ జేరిన బోర్బోను ప్రభువులకుఁ జూపోపమి కలిగెను. వారిలో నొకఁడు నావరు దేశమునకుఁ బ్రభువుగాను, మఱియొకఁడు కాండీ దేశమునకుఁ బ్రభువుగాను నుండిరి. ఈ యిరువురు ఘనులకును రాజ్యాధికారము కొంచెము కూడ నియ్యఁబడనందున వారు మిక్కిలి చూపోపమి గలవారయిరి. కాండీ ప్రభువు ప్రాటెస్టెంటు మతము నవలంబించి హ్యూగోనాటులతోఁ జేరుకొనెను. వానిని జూచి కాల్లెనీ యను సేనాధిపతియు, మఱికొందఱు ఘనులును నట్లు చేసిరి.

యుద్ధములోని సంగతులు.

85. 1562వ సంవత్సరమునం దొక విషయము జరిగి ఫ్రాన్సు దేశమునందు రాజ్యవిషయమయిన గొప్ప యుద్ధము గలుగఁజేసినది. కాంపెను జిల్లాలో వాసీ యను పట్టణమార్గముగా గైజు ప్రభువు తన సైన్యముతోఁ గూడఁ బ్రయాణము చేయుచుండఁగాఁ గొందఱు ప్రాటెస్టెంటువారు పశువుల కొట్టములలో నొక దానియందుఁ గీర్తనములు పాడుకొనుచుండిరి. అతనితోడ వచ్చిన వారట్లు పాడుచుండిన వారిని దూషిం

ఛిరి. ఆ దూషణము తుదకు గొప్ప కలహములకుఁ గారణమయి యరువది మంది ప్రాటెస్టెంటువారు చంపఁబడిరి. ఇది యుద్ధమునకుఁ గారణమయినది. ఒక సంవత్సరమువఱకుఁ గలహములు, హత్యలు నెడతెగకుండ జరుగుచుండినవి. కడపట 1568వ సం॥మున నొక యొడంబడిక ప్రకారము యుద్ధము కొంత కాలమువఱకును లేకుండెను. అయినను 1567వ సం॥మున మరల యుద్ధ మారంభింపఁబడి 1570వ సం॥ వఱకు జరిగి సెంటు జెర్మనీ యను నూరియొద్ద జరిగిన యొడంబడికవలన నిలిచిపోయినది.

పెండ్లి.

86. ఈ యుద్ధముయొక్క వెనుకటి కాలమున ప్రాటెస్టెంటు వారి తట్టు నావరు దేశపు రాజును బోర్బోను వంశస్థుఁడునైన హెన్రి ముఖ్యుఁడయి చాల సాహాయ్యము చేసెను. ఇంతకు ముందు జరిగిన యొడంబడికను స్థిరపఱచుటకు నావరు దేశపు రాజు ఫ్రాన్సు దేశపు రాజు చెల్లెలయిన మార్గరెట్టు అను నామెను పెండ్లిచేసికొనెను. దీనివలన నందఱును సంతోషించిరి. ప్రాటెస్టెంటువారును, కాతోలిక్కులును ఇరు తెగల వారును బెండ్లికిఁ బోయి చూచిరి.

హెచ్చరిక.

87. ఈ పెండ్లి జరిగిన వెంటనే ఒక ప్రమాదకరమయిన హత్య జరిగినది. దానికిఁ గారణములును, దానికి సంబంధించిన విషయములు ఏవనఁగా:—

అంతఃకలహములు.

88. ఫ్రాన్సు దేశపు రాజయిన తొమ్మిదవ చార్లసు దేహదార్ఢ్యము గాని, మనోదార్ఢ్యము గాని లేనివాఁడగుటచే రాజ్యములోని యధికారమంతయు నతని తల్లియయిన కాతెరీన్ డి మెడీసిచేత నుండెను. ప్రాటెస్టెంటు ప్రభువులతో నతఁడు తన కేమియు నధికారము నీయలేదని మొఱపెట్టుకొనఁగా, కొలనీ ప్రభు వతనికి మంచి మాటలు చెప్పి యోదార్చి సాహాయ్యము చేసెద నని చెప్పెను. మఱియు రాజు రాజ్యప్రభుత్వమును దన స్వాధీనము చేసికొని, తల్లిని, సహోదరుని నధికారము లేని వారినిగాఁ జేయుటకుఁ బ్రయత్నించెను. ఆ సంగతి వారికివురును

దెలిసికొని కొలనీ ప్రభువును జయింపఁ బ్రయత్నించిరి గాని వారి ప్రయత్నము కొనసాగని దయ్యెను. ఈ సంగతి ప్రాటెస్టెంటు వారికిఁ దెలిసినతోడనే వారు రాణిగారు, ఆమె కొడుకైన హెన్రి యను వీరిమీఁది పగఁ దీర్చుకొనుటకుఁ బ్రయత్నించిరి.

హత్యకుఁ జేసిన యేర్పాటులు.

89. ఇట్టి తరుణమందు కాతెరీను రాణి తన స్నేహితులను కూటముగాఁ జేర్చి బర్తలోమ్యు పండుగవాఁడు సాయంకాలమున ప్రాటెస్టెంటు వారిని జంపునట్లు తీర్పుకొనినది. ఆగష్టు 23వ తేది సాయంకాలము కాతెరీను రాణి తన స్నేహితులతోఁ గూడ రాజునొద్దకు వెళ్లి ప్రాటెస్టెంటువారు రాజవంశము వారినందఱిని నిర్మూలము చేయఁ దీర్మానించుకొని యున్నారనియు, తక్షణమే క్రమమయిన పని చేయకుండిన వారనుకొనినంత పని జరుగుననియు, ప్రాటెస్టెంటువారి నందఱిని నిర్మూలము చేయుట యావశ్యకమనియుఁ జెప్పి యా యుత్తరువు నంగీకరింపుమని రాజు నడిగినది. రాజు మొట్టమొదట నొప్పుకొనకుండెను గాని కడపట నిర్బంధముమీఁద నొప్పుకొనెను.

బర్తలోమ్యు జననము.

90. ఆగష్టు నెల 23వ తేది రాత్రి బర్తలోమ్యు హత్య యని చరిత్రయందుఁ జెప్పఁబడిన యీ భయంకరమయిన హత్య జరిగినది. తెల్లవాఱఁగానే రెండు గంటలకు గంట కొట్టఁబడినది. అన్ని యేర్పాటులును ముందే చేయఁబడియుండినవి. ఆ పనికిఁ బూనుకొనిన వారు తమ యెడమ చేతిమీఁద నొక గుడ్డ పేలికను, తమ టోపియందొక తెల్ల సిలువను గుఱుతుగాఁ బెట్టుకొనిరి. పారిసు పట్టణమంతయు హత్యతో నిండిపోయెను. ప్రాటెస్టెంటు వారు గంటయొక్క ధ్వనిని వారి యొఱపులను విని వీధులలోనికి రాఁగా వీధులలోనే చంపఁబడిరి. అట్లు చంపఁబడిన వారినుండి కొలనీ ప్రభువును నావరు ప్రభువైన హెన్రియును దప్పించుకొనిరి. ఇట్లు మూడు దినములు జరిగిన తరువాత పారిసు పట్టణమంతయు నిశ్శబ్దమాయెను. ఆ రాత్రి యా పట్టణమునందుఁ బదివేల మంది చచ్చిరఁట. రాజుగారి యుత్తరువుమీఁదఁ జుట్టుపట్ల జిల్లాలయందు నలువదియయిదువేల మంది చంపఁబడిరఁట.

91. కాతెరీను రాణియు, ఆమె కొడుకు హెన్రియు నందఱు నీ దెబ్బతో లోఁబడిపోదు రనియు, అంతటితో నీ
హ్యూగోనాటుల చర్య. యుద్ధము ముగిసిపోవు ననియుఁ దలఁచిరి. కాని, హ్యూగోనాటులు పైకి లేఁగి యుద్ధమును ముందటి కంటెఁ గ్రూరముగా జరిపి యొక సంవత్సరము కాఁగానే దానిని నిలిపిరి. ఈ హత్య జరిగిన రెండేండ్లకుఁ దొమ్మిదవ చార్లసు చనిపోయెను. (1574).

92. అతని సహోదరుఁడును, కాతెరీను రాణియొక్క మూడవ కుమారుఁడు నైన హెన్రి, రాజయ్యెను. అతఁడు
మూడవ హెన్రి. పరిపాలించిన పదునేను సంవత్సరములు, తాఱుమాఱులును, భయంకరములయిన హత్యలును జరిగినవి. తుద కతఁడు 1589వ సంవత్సరమున నొకని చేతఁ జంపఁబడెను. న వలాయి వంశమునకుఁ జేరిన రాజు లంతటితో ముగిసిరి.

93. అటువెనుక నావరు దేశపుఁ బ్రభువైన హెన్రి నాలవ హెన్రి యని పేరు పెట్టుకొని సింహాసన మెక్కెను.
నావరు ప్రభువైన హెన్రి రాజగుట. అయిన నతఁడు రాజుగా నొప్పుకొనఁబడుటకు ముందు విశేషకలహములు జరిగినవి. కడపట నతఁడు తన శత్రువులను ఆర్కు అను నూరియొద్దను, అయిర్రీ యను నూరియొద్దను నోడించి కడపటఁ దాను కతొలిక్కు మతము నవలంబించెను.

94. బోర్బోను వంశమునకుఁ జేరిన మొదటి రాజయిన నాలుగవ హెన్రి 1594వ సంవత్సరమునఁ బట్టాభిషేకము
మతసంబంధమయిన తగవుల ముగింపు. చేసికొనెను. అతఁడు మొదట రాజ్యములోని మతసంబంధమయిన కలహములను నిలుపఁ బూనుకొనెను. దానికొఱ కతఁడు 1598వ సంవత్సరమున నాంటీసు ఉత్తరు వను ప్రసిద్ధమయిన యుత్తరువు నొకదాని నేర్పాటు చేసెను. ప్రొటెస్టెంటువారు దాని ప్రకారము తమ యిష్టము వచ్చినట్టు లారాధనము చేయింపవచ్చు ననియు, వారు కూడ నుద్యోగమున కర్హు లనియు, పార్లమెంటు సభయం దన్ని మతముల వా రుండవచ్చు

ననియుఁ, దమలోఁ దాము మతవిషయమయిన పన్నుల విధింపవచ్చు ననియు, నేర్పాటులు జరిగినవి. ఈ యేర్పాటువలనఁ బైని జెప్పిన యుద్ధములు నిలిచిపోయెను.

95. నాలుగవ హెన్రియొక్క ప్రభుత్వము ఫ్రాన్సు దేశమునకుఁ జాల మంచిదయి యుండెను. వ్యవసాయము
నాలుగవ హెన్రి ప్రభుత్వము. వృద్ధిపొందెను. వ్యాపారము ముందటి స్థితికి వచ్చెను. చేతిపనులు వృద్ధిపొందినవి. అన్యాయ్యములయిన పన్నులు కొట్టివేయఁబడినవి.

96. అట్లుండియు నతఁ డన్యాయముగా 1610వ సం॥మున నొకనిచేతఁ జంపఁబడెను. మేనెల 14వ తేదియం
అతని మరణము. దతఁడు బజారు వీధిని దన బండిలోఁ బోవుచుండఁగా రావాయాకు అను నతఁడు బండిమీఁద నెక్కి రాజును రెండు పోట్లు పొడిచి చంపెను.

SECTION V.

The reign of Queen Elizabeth.

97. ఎలిజబెత్తురాణి ప్రభుత్వము ఇంగ్లీషువారి చరిత్రయందు మిక్కిలి ప్రసిద్ధమయినది. ఆమె కాలమునందు
కాలముయొక్క లక్షణము. దేశ మన్నివిషయములయందు వృద్ధిపొందినది. షేక్స్పియరు, స్పెన్సరు మొదలగు గొప్ప కవులామె కాలములో నుండిన వారు. మఱియు నామె రాజ్యతంత్రములయందు మొదటిదయి యుండెను.

98. ఎలిజబెత్తు రాణి యెనిమిదవ హెన్రి రాజునకు ఆనిబోలీనువలనఁ బుట్టినది. ఆమె 1558వ సం॥మున నిఱు
ఎలిజబెత్తు రాణి. వదియైదవ యేఁట సింహాసన మెక్కినది.

ఎనిమిదవ హెన్రి చనిపోయిన తరువాతను ఎలిజబెత్తు పాలించుటకు ముందుగా నిరువురు రాజులు ప్రభుత్వము చేసిరి. వారిలో నెనిమిదవ హెన్రికి జేన్సీమోరువలనఁ బుట్టిన యాఱవ యెడ్వర్డు రాజు ఆఱేండ్లు రాజ్యమును పాలించెను. అతఁడు పదేండ్లవాఁడయి యున్నప్పుడు తండ్రి చనిపోవుటచేత, కొంతకాలము సోమర్సెట్టు ప్రభువు

సంరక్షణ క్రిందను మఱి కొంత కాలము వారిక్క ప్రభువు సంరక్షణ క్రిందను నుండి పదునాఱవ యేఁట మృతిపొందెను. ఆయనకుఁ బిమ్మట నెనిమిదవ హెన్రికి కాతెరీనువలనఁ బుట్టిన మేరీరాణి సింహాసన మెక్కెను. ఆమె అయి దేండ్లు రాజ్యము చేసినది. ఎడ్వర్డు రాజుగా నున్నప్పుడు ప్రాటెస్టెంటు మతము రాజ్యమతముగా నుండెను. మేరీరాణి కాతోలిక్కు రాణియయినందున ప్రాటెస్టెంటు చట్టములన్నిఁటిని గొట్టివేసి ప్రాటెస్టెంటు వారిని హింసింప నారంభించెను. ఆమె మఱింత తన బలము నధికముచేసికొనుటకు స్పెయిను దేశపు రాజయిన రెండవ ఫిలిప్పును బెండ్లియాడెను. మేరీరాణి 1558వ సంవత్సరమున మృతి నొందెను.

ఆమె హక్కు.

99. ఎలిజబెత్తురాణియొక్క హక్కును కాతోలిక్కు లంగీకరింపరైరి. వారు స్కాట్లాండుదేశపు రాణియయిన మేరీని రాణినిగా నియమింప నెంచిరి.

ఎలిజబెత్తు నడత.

100. కాఁబట్టి ఎలిజబెత్తురాణి తన దేశమునందు ప్రాటెస్టెంటు మతము నుద్ధరించుటకును ఆ మతమునం దభిమానము గల యన్యదేశస్థులకు సాహాయ్యము చేయుటకును దీర్మానించుకొనెను. ఆ తీర్పు మేరకు నామె సింహాసన మెక్కినతోడనే దేశమునందు మతవిషయములకును రాజ్య విషయములకును దానే యధికారి యని యందఱు ప్రమాణము చేయువల సిన దనియు రాజ్యస్థులు ప్రాటెస్టెంటు మతము తప్ప వేఱు మత మవలంబింపఁగూడ దనియు రెండు చట్టముల నేర్పఱచెను. ఆ చట్టములవలన ననేకులు కాతోలిక్కులు మరణమొందిరి.

ప్యూరిటనులు.

101. ఈ కాలమునందె ప్యూరిటను లను క్రొత్తమతస్థులు పుట్టిరి. మేరీరాణి చేయు హింసల కోర్వలేక పాఱిపోయిన ప్రాటెస్టెంటు వా రనేకులు ఎలిజబెత్తురాణి సింహాసన మెక్కినతోడనే మఱల వచ్చి చేరిరి. కొంతకాలమువఱకు వా రందఱితోఁ గలసిమెలసి యుండిరి గాని ఎలిజబెత్తురాణియొక్క యధికారము నొప్పుకొనునట్లు నిర్బంధింపఁబడఁగానే వారు వేఱుగాఁ జీలిపోయిరి. వా రారాధనవిష

యము నిర్మలమయిన రీతి నవలంబింపవలె నని చెప్పిరి. గనుక వారు ప్యూరిటను లని పిలువఁబడిరి.

స్కాట్లండు దేశపు రాణి యైన మేరీ.

102. స్కాట్లాండు దేశపు రాణియయిన మేరీ 1561వ సంవత్సరమున స్కాట్లండునకు మరల వచ్చెను. తన దేశస్థులతోడ నే డేండ్లు పోరాడి ఎలిజబెత్తురాణిని శరణుజొచ్చెను. ఎలిజబెత్తు ఆమెను బదునెనిమి దేండ్లు చెఱలో నుంచెను.

అంతఃకలహములు.

103. ఈ కాలమున రాజ్యములోని కాతోలిక్కులు మేరీని రాణినిగాఁ జేయఁ బ్రయత్నించి కలహించిరి. కాఁబట్టి యెలిజబెత్తునకు ననేకకష్టములు గలిగినవి. కాఁబట్టి తనకు విరోధముగా నెవరయినను రహస్యాలోచనలు చేసినట్టయిన రాజద్రోహులుగాఁ దలంపఁబడి చంపఁబడుదు రని చట్ట మొకటి యేర్పఱచెను. బాబింగ్టను అను నతఁడు ఎలిజబెత్తును జంపి మేరీసి రాణినిఁగాఁ జేయఁ బ్రయత్నించుటచేఁ బైని జెప్పిన చట్టము ప్రకారము మేరీరాణి యపంధి యయ్యెను. కాఁబట్టి యామె విచారింపఁబడి 1587వ సంవత్సరమున మరణదండనమునకు విధింపఁబడెను.

అర్మడా యుద్ధము.

104. యూరోపులోని కాతోలిక్కురాజు లెలిజబెత్తురాణి ననేకవిధములఁ దొందరపెట్టుటకుఁ బూనుకొనిరి. వారిలో ముఖ్యుఁడయిన స్పెయిను దేశపు రాజు ఇంగ్లండు దేశముమీఁద దండెత్తుటకై యార్మడా యని ప్రసిద్ధి వహించిన గొప్ప సైన్యమును బంపెను. అయినను ఇంగ్లీషువారా సైన్యమును బొత్తిగా నోడఁగొట్టి తఱిమివేసిరి.

ఆ యుద్ధముయొక్క ఫలము.

105. ఈ జయము ఇంగ్లీషువారు పొందినప్పటికిని యూరోపుఖండమునందలి ప్రాటెస్టెంటు వారందఱును తాము జయమును బొందినట్లుగా భావించిరి. మఱియు నా జయమువలన డచ్చివారి స్వాతంత్ర్యము స్థిరపడినది. ఫ్రాన్సులోని హ్యూగోనాటులకు ధైర్యము గలిగినది. ఇంతవఱకును స్పెయిను రాజ్యమున కుండిన గౌరవము తగ్గిపోయినది.

ఈ జయము పొందిన వెనుకటి సంవత్సరములు ఇంగ్లాండు దేశమునకు మంచి కాలమయి యుండెను. ఇంగ్లీషువారి యధికారము ప్రపంచమంతయు వ్యాపించెను. ఇంగ్లీషువారు కొంద అమెరికాఖండమందుఁ గొన్ని చోటులను క్రొత్తగా నేర్పఱచుకొని యచటికిఁ బోయి చేరిరి.

ఇంగ్లీషు వారి వ్యాపారము.

106. ఆ కాలమున నింగ్లండు దేశమునుండి కంబళ్లు, గుడ్డలు, తగరము, సీసము, ఇతరదేశములకుఁ బంపఁబడుచుండినవి. పూర్వకాలమునం దీ సామగ్రులన్నియు హేమ్సు పట్టణపుఁ బనులవారాలమునఁ దీసికొనిపోఁబడుచుండినవి. ఎలిజబెత్తు రాణి కాలమునందు సొంత పడవ లుపయోగింపఁబడినవి. బర్మింగ్‌హాము షెఫీల్డు అను (Birmingham and Sheffield) పట్టణములయం దినుపసామగ్రులు విశేషముగాఁ జేయఁబడుచుండినవి. మాంచెస్టరు పట్టణమునందు విశేషముగా వస్త్రములు నేయఁబడుచుండినవి. మఱియు నెదర్లాండు దేశమందలి మత సంబంధమయిన బాధలచేత మేలయిన పనివాండ్రందఱును నక్కడనుండి పాఱివచ్చి యింగ్లండుదేశమునందుఁ గ్రొత్త పనుల నేర్పఱచుకొనిరి.

ఎలిజబెత్తురాణి ప్రభుత్వము.

107. ఎలిజబెత్తురాణి రాజ్యము చేసిన నలువదియయిదు సంవత్సరములలోపల నామె రాజ్యము వ్యాపారమునందును ప్రభుత్వరీతియందును మొదటి రాజ్య మయినది. దానివలన నామెను మిక్కిలి గొప్ప రాణి యని చెప్పవలెను. అయినను, ఆమె గుణములయందు గొప్పతనమును, తక్కువతనమును గనఁబడుచుండెను. ఆమె సమయమునకుఁ దగినట్లు కొందఱిని లంచ మిచ్చి లోఁబఱచుకొనెను. మఱి కొందఱిని చిక్కులలోఁ బెట్టి లోఁబఱచుకొనెను. ఇంకఁ గొందఱిని మోసపుచ్చి లోఁబఱచుకొనెను. ఇదిగాక యామె మిక్కిలి డంబము గలదియు, స్తోత్రప్రియురాలునై యుండెను అయిన నామెయందు రాజగుణములుండినవి. ఆమె చేసినదంతయు రాజ్యముకొఱకుఁ జేసినదే కాని స్వలాభముకొఱకు దేనిని గాని చేయలేదు. రాజ్యమునందుఁ గలహ

ములు లేకయు, నితరదేశములవలనఁ దొందరలు లేకయు, నుండునట్లు చేయవలెనని యామె ముఖ్యోద్దేశము. ఆమె రాజ్యము చేసిన కాలమునం దింగ్లండు దేశమునకుఁ గలిగిన గొప్పతనము ఆమెవలనఁ గలిగినదియే కాని మఱి యెవరివలనను గలిగినది కాదు.

అధ్యాయము III.

పదునేడవ శతాబ్దమునందలి గొప్ప విషయములు.

Section I.

ఇంగ్లండు దేశమునందు స్టూవర్టు వంశస్థుల ప్రభుత్వము.

ఎలిజబెత్తురాణి ట్యూడరు వంశపు వారిలోఁ గడపటిది. ఆమె 1603వ సంవత్సరమునఁ జనిపోఁగా స్కాట్లండు దేశపు రాణియయిన మేరీ కొడుకగు నాఱవ జేమ్సు ఇంగ్లండు దేశపు మొదటి జేమ్సు అను పేరితో సింహాసన మెక్కెను. ఇతఁడు స్టూవర్టు వంశములో మొదటి వాఁడు.

ఇతని కాలమునందు, అనఁగా నీ వంశపు రాజులు పాలించిన కాలమునందు జనులకును, నిరంకుశముగాను అన్యాయముగాను రాజ్యమును బాలించుచుండిన రాజులకును గలిగిన పోరాటములే ముఖ్యవిషయములు. ట్యూడరు వంశస్థులు నిరంకుశాధికారము గలవారయి యుండినను జ్ఞానముతోను బలముతోను రాజ్యమును బరిపాలించుచుండిరి. అట్లు కాక యీ స్టూవర్టు వంశమునకుఁ జేరిన మొదటి జేమ్సు గాని అతని వెనుకటి వారు గాని యెనిమిదవ హెన్రివలెనైనను, ఆయన కూఁతురయిన యెలిజబెత్తు రాణివలెనైనను బుద్ధిమంతులు గారు. మఱియుఁ గాలము కూడ నప్పటికంటె నిప్పుడు మాఱిపోయినది. జనులు ముందటివలెఁ గాక రాజ్యప్రభుత్వమునందు విశేషాధికారమును గోరిరి. ఈ విషయమును మొదటి జేమ్సు తెలిసికొనలేక తన యధికారమును, ప్రభుత్వమును దేవునివలనఁ గలిగిన వనియు ఆ కారణమువలనఁ దానే చట్టములకును లోఁబడవలసినది లే దనియుఁ జెప్పుకొనెను. ఇట్లు చెప్పుకొనుచు నతఁడు మిక్కిలి యన్యాయముయిన పనులను జేయుచుండెను. పార్లమెంటు మెంబర్లను కారణము లేకయే చెఱలో నుంచెను. జను

లకు నేరములు లేకయే యపరాధములు వేయుచు వారియొద్దనుండి బలవంతముగా నప్పులు తీయుచు వారిని సకలవిధములఁ బీడింప నారంభించెను. అయినను పార్లమెంటు వారికిఁ గొన్ని లాభములు గలిగినవి. వారు తమ యంగీకారము లేక రాజుయొక్క యధికారము చెల్ల దనియు, రాజులు పన్నులు విధింపఁగూడ దనియుఁ జెప్పిరి. కడపట జేమ్సు రాజు రాజ్యవిషయములయందుఁ బ్రవేశించుటకు వారి కధికారము లేదని చెప్పఁగా పార్లమెంటువారు తాము స్వతంత్రాధికారము గల వారనియును, అన్ని విషయములలోను వారి యధికారమును బొందవలయుననియు నొక్కొక్కనికిని పార్లమెంటు సభ వారికి మాటాడ నధికారము గల దనియు, పార్లమెంటు సభయం దుండెడి యే సభికుఁడైనను ఆ సభ వారి యంగీకారము (అధికారము) లేక చెఱసాలలో నుంచఁబడఁగూడ దనియు నేర్పాటు చేసిరి.

జేమ్సురాజు పరిపాలన చేసిన కాలమందు ముఖ్యవిషయము లేవియు జరుగలేదు. అతఁడు చాలఁ బిఱికి గనుక నితరదేశములతో యుద్ధము పెట్టుకొనక తన కాలమునంతయు నెమ్మదిగాఁ గడపెను. కావుననే యీ రాజు పరిపాలనమం దింగ్లండుదేశము వ్యాపారమునందును ఇతరవిషయములయందును మిగుల వృద్ధి నొందినది. ఈ రాజు కాలమునందు జనులు సముద్రయాత్రను, వ్యాపారమును ముఖ్యముగాఁ జేయ నారంభించి మిక్కిలి ధనము గలిగి తెలివి గల వా రయిరి.

జేమ్సురాజు వికృతస్వరూపుఁడును, బలహీనుఁడును మూర్ఖుఁడును, గర్విష్ఠుఁడు నయి యుండెను. అతఁడు చక్కఁగాఁ జదువుకొనిన వాఁడు. అతఁడు 1625వ సం॥ మునందు మృతి నొందెను.

అటువెనుక నతని కొడుకయిన మొదటి చార్లసు సింహాసన మెక్కెను. అతఁడు తండ్రికంటె మూర్ఖుఁడు.

ఇతఁడు సింహాసన మెక్కిన కాలమందు నింగ్లండునకును స్పెయిను దేశమునకును యుద్ధ మొక్కటి జరుగుచుండెను. దానికిఁ గావలసిన వ్యయములు పార్లమెంటు వా రంగీకరింప మనిరి. అటుమీఁదట రాజు దేశములోని జనుల మీఁద నన్యాయమయిన పన్నులు వేసి డబ్బు సంపాదించెను.

దేశమంతయుఁ గలహములతో నిండిపోయెను. రాజు తన యిష్ట ప్రకారము పన్నులు వేసి తన కార్యమును జరుపుకొనుచుండినయెడల తమ యధికారమునుండి రాజు తప్పించుకొను నని పార్లమెంటువా రెంచి యతని కార్యములను నిలుపఁజూచిరి. మఱియు నతఁడు తన కిష్టము వచ్చిన వారిని దన యిష్ట మున్నంత కాలము చెఱసాలలో నుంచుట తప్పని చెప్పిరి. ఆదికాలమం దుండిన యధికారములను జక్కఁగాఁ బరిశీలించి పిటిషన్ ఆఫ్ రైట్సు (Petition of Rights) అను నేర్పాటుల పట్టీయందుఁ దమ యభిప్రాయమును దేటపఱచిరి. చాలఁ గష్టముతో నా యేర్పాటులను చార్లసు ఒప్పుకొనెను. అయినను, పార్లమెంటువారితోఁ ద్వరగా జగడమాడి వారిని దఱిమివేసి మఱల పార్లమెంటక్కఱలే దని చెప్పెను.

కొన్ని సంవత్సరములవఱకు చార్లసురాజు తన కిష్టము వచ్చినట్లు పన్నులు విధించుచుఁ దన కెదురు తిరిగిన వారిని జెయిలులో నుంచుచు రాజ్యపుఁజట్టముల నతిక్రమించుచు నిరంకుశప్రభువై రాజ్యమును బాలించెను. ఇట్టి కష్టస్థితి నింగ్లీషువా రెంత కాల మోర్చియుండఁ గలిగిరో మనము చెప్పఁజాలము. త్వరలోనే రాజులకును, జనులకును యుద్ధము గలుగునట్లు తటస్థించెను. ఇంగ్లీషు సంఘము వారి యారాధనమును స్కాట్లండుదేశపు వారిని నవలంబింపుఁ డని తొందఱపెట్టఁగా వారు రాజు మీఁదికి యుద్ధమునకుఁ దిరిగిరి. అంతట చార్లసురాజు పార్లమెంటు వారిని బిలిపించెను.

1640సం॥ మందు లాంగ్ పార్లమెంటు అని పిలువఁబడిన సభ జరిగినది. ఆ సభ వారు చార్లసుయొక్క యధికారమును బడఁగొట్టి గతించిన పదునొకండు సంవత్సరములలో జరిగిన యన్యాయములను నిలుపఁజూచిరి. రా జట్టి స్థితిలో వారి నెదిరించుట తప్పని యెంచి వారికి లోఁబడుటకుఁ దీర్మానించుకొనెను. ట్రయాన్యువల్ అను చట్ట ప్రకారము రాజు పార్లమెంటు సభను మూ డేండ్ల కొక తూరియైనను బిలువవలె నని యొప్పడెను. స్ట్రాఫోర్డు ప్రభువును, లాడ్ ప్రభువును, రాజుయొక్క దుర్నీతికిఁ గారణభూతులుగా నెంచఁబడి శిరచ్ఛేదనము చేయఁబడిరి. స్టార్ చేంబరు న్యాయసభ కొట్టివేయఁబడినది. కడ

పట పార్లమెంటు సభను ఆ సభ వారి యంగీకారము లేక నిలిపివేయఁ గూడ దని యేర్పాటు చేసిరి.

1641వ సంవత్సరపు నవంబరు నెలలోపల రాజుయొక్క దుర్మార్గములన్నియుఁ దొలఁగిపోయినట్లు కనఁబడెను. అప్పటికిని పార్లమెంటునందలి ముఖ్యులు రాజును నమ్మలేక ముందువలె నతఁడు దుర్మార్గములోఁ బ్రవేశింపకుండునట్లు చేయఁజూచిరి. వారీవిధమున నొక మనవి వ్రాసి దానియందు రాజుయొక్క దుర్నయములన్నింటిని జూపిరి.

జనులకు రాజునందుఁ గలిగిన యపనమ్మిక ప్రకారము రాజు 1642వ సంవత్సరమునందుఁ దనకు విరోధులయిన వారిలో నయిదుగురు ముఖ్యులను బట్టుకొనఁజూచెను. రాజు వారిని తన స్వాధీనము చేయు మని పార్లమెంటు నడిగెను. పార్లమెంటు అట్లు చేయ ననెను. అందుమీఁద రాజు నేరుగాఁ దనయొక్క బలముతో పార్లమెంటుండు చోటునకు వెళ్లెను. వా రైదుగురు తప్పించుకొని పాటిపోయిరి. అంతట పార్లమెంటు వారికి రాజుమీఁద మిక్కిలి కోపము కలిగినది. రాజు వారి కోపమునకు వెఱచి యార్కునకుఁ బాటిపోయెను. అటువెనుకఁ గొన్ని నెలలవఱకు మాటలు జరిగినవి కాని యిరు కక్షుల వారును గొంత కూడ లొంగ లేదు. కడపట పార్లమెంటు రాజును సైన్యాధిపత్యమున నుండి తొలఁగింపఁ జూచిరి గాని రాజు సమ్మతింపఁ డయ్యెను అంతటితో యుద్ధ మారంభ మాయెను

రాజు తట్టు ఘనులును, మతసంబంధోద్యోగము గల వారును, పల్లెటూళ్లలో నివసించు పెద్దమనుష్యులును జేరియుండిరి. పార్లమెంటు వారి ప్రక్కను వ్యాపారస్థులును, పట్టణములలోని యంగళ్లవారును, కాఁపులును, కొందఱు యుద్ధవీరులును, కొందఱు ఘనులును జేరిరి.

1642 సంవత్సరమునందు ఆగష్టునెల 26 తేది యుద్ధ మారంభింపఁబడెను. ఎడ్జిహిల్ అను నూరియొద్ద నిరు కక్షుల వారును సంధించిరి. జయ మెవరితట్టునఁ గలిగినది చెప్పుటకు సాధ్యము కాకయున్నను రాజు తన ముఖ్యపట్టణమయిన లండనునకు రాఁగలిగెను. అతఁ డక్కడ నుండి అక్సుఫోర్డునకు వెళ్లి మరల పార్లమెంటు వారితో సమాధానపడఁ

జూచెను గాని ఫల మేమియు లేకపోయెను. ఆ రేండ్లు యుద్ధము జరిగిన పిమ్మట పార్లమెంటువారు జయమును బొందిరి.

పార్లమెంటువారితట్టు మొదట ఎస్సెక్సు ప్రభువు సేనానాయకుఁడయి యుండెను. త్వరలో నతనికంటె గొప్పవాఁడయిన క్రామ్‌వెల్ ముందునకు వచ్చెను. ఎడ్జివాలు యుద్ధమునందు నతఁ డేక సేనానాయకుఁడయి యుండెను. అప్పు డతనికి నలువది యేండ్లుండును. అది వఱ కతఁడు హంటింగ్డను గ్రామమునందు నివాసము చేయుచుండెను.

క్రామ్‌వెల్ ఎడ్జిహిల్ యుద్ధమునందుఁ జిన్నగుఱ్ఱపు రౌతుల పటాలమునకు నధిపతిగా నుండి యటువెనుక కర్నలయ్యెను. అతఁడు తన సైన్యమును బాగుగా శిక్షలో నుంచి కడతేర్చెను. (యుద్ధసన్నద్ధులను జేసెను). రెండు మూఁడేండ్లయిన తరువాత సైన్యము మఱల క్రొత్త యేర్పాటులలో నుంచఁబడినది. సర్ తామస్ ఫెయిర్‌ఫాక్సు సేనానాయకుఁడుగా నియమింపఁబడినను, క్రామ్‌వెల్ నిజమయిన సేనానాయకుఁడై యుండెను. అతని క్రింది సైనికులు ధైర్యశాలులును, దైవభక్తి గల వారునై యుండిరి. వారు యుద్ధకాలమునందుఁ బ్రార్థనలఁ జెల్లించుచుండిరి. యుద్ధమునకుఁ బోవునపుడు కీర్తనములు పాడుకొనుచు వెళ్లి నీతిరహితులయిన రాజసైనికులనుఁ బొట్టువలెఁ జెదఱఁగొట్టిరి. 1645వ సంవత్సరమునందు నేస్‌బీయొద్ద జరిగిన యుద్ధము కడపటి యుద్ధ మని చెప్పవలెను. ఏల యనిన రాజునకును రాజు సైన్యమునకు నంతటితో బలము తగ్గిపోయినది.

ఇంతలో ప్యూరిటనులు రెండు కక్షుల వా రయిరి. వారిలో నొకరయిన ప్రెస్‌బిటీరియనులు రాజు నధికారము తగ్గించినఁ జాలు నని చెప్పిరి. (ఎంచిరి.) మఱి యొక కక్షుఁ జేరిన సైన్యాధిపతులు రాజప్రభుత్వ మక్కఱలే దని కోరిరి. వెనుకటి వారిలో క్రామ్‌వెల్ ముఖ్యుఁడు. నేస్‌బియొద్ద రా జోడఁగొట్టఁబడిన తర్వాత రాజు స్కాటుల శరణు జొచ్చెను. అయినను, వా రతనిని పార్లమెంటువారి స్వాధీనము చేసిరి. క్రామ్‌వెల్ అతనిని బట్టి చెఱయందుంచెను.

అటు వెనుక రాజునకును, ఈ యిరు కక్షుల వారికిని, దీర్ఘమయిన మధ్యస్థత జరిగిన తర్వాతఁ బార్లమెంటువారు రాజుతో సంధిచేసికొనిరి.

దీనిని విని సైన్యాధిపతులందఱు చాల భయపడి క్రామ్వెల్ మూలమునఁ దమ విరోధులను పార్లమెంటునుండి త్రోసివేయఁ బ్రయత్నించిరి. ఈ పనికొఱకు కర్నల్ ప్రైడు అను సేనానాయకుఁడు పార్లమెంటు సభామందిరము తలుపునొద్ద నిలుచుండి తమకుఁ గాని వారినందఱిని నూరుగుఱు కంటె నెక్కువగానే లోపలికిఁ బోనియ్యలేదు. లోపల 50 లేక 60 మెంబర్లు మాత్రమే యుండిరి. వారు చార్లస్సు రాజును విచారించుటకు న్యాయసభ యొకటి యేర్పాటు చేసిరి. 1649వ సంవత్సరమున జనువరి నెల 20 తేదియందు పార్లమెంటువారు రాజును విచారణచేయఁబూనిరి. రాజు తన్ను విచారించుటకు వారి కధికారము లే దని చెప్పెను. అయినను, వారు జనువరి నెల 27వ తేదియందు రాజును క్రూరప్రభువును గాను, రాజద్రోహినిగాను, ఘాతుకునిగాను, రాజ్యశత్రువును గాను, నిర్ణయించి యతని తల తీయునట్లుత్తరువు చేసిరి.

ఈ శిక్ష జనువరి నెల 30వ తేదిని నెఱవేర్పఁబడినది. ఉరి మాను చుట్టును సిపాయీలు నిలిచియుండిరి. కడపటి నిమిషమందుఁ గూడ రాజు జనులకు రాజప్రభుత్వమం దెట్టి హక్కును లే దని యూని చెప్పెను. అటు వెనుక నొక దెబ్బతో నతని ప్రాణము పోయినది. చార్లస్సును నురితీయుట యన్యాయమయిన పని యని చెప్పవలసినదిగా నున్నది. అయినను శాంతమార్గము లా కాలమునకుఁ దగినవి కాకుండెను. ఏల యనఁగా రాజ్యమే మాఱుపాటులతో నిండియుండెను. రాజు కాలపు స్థితిగతులకుఁ దగినట్లు నడచుకొనలేకపోయెను.

పార్లమెంటువారు రాజప్రభుత్వమును దమ చేతిలోనికిఁ దీసికొని ప్రజాప్రభుత్వము నేర్పాటుచేసిరి. ఆ ప్రభుత్వముం పదునొకండు సంవత్సరములు జరిగినది. ఆ కాలము రెండు భాగములుగా విభజింపఁబడవచ్చును.

1. చార్లస్సు చనిపోయినది మొదలు క్రామ్వెల్ ప్రొటెక్టరు (రక్షకుఁడు) గా నియమింపఁబడువఱకు. 2. క్రామ్వెల్ ప్రభుత్వము.

మొదటి కాములనందు రాజప్రభుత్వము నెఱవేర్చు నధికారము నలువదియొక్క సభికులచేత నుండెను. ఈ యేర్పాటునందుఁ గూడ క్రామ్వెల్ ముఖ్యుఁడుగా నుండెను. అతఁడు మిక్కిలి తెంపుతోఁ

బనిచేసెను. అతఁ డొక సైన్యము నైర్లాండు దేశముమీఁదికిఁ బంపి యా దేశమును జయించెను. స్కాట్లండు దేశపు జనులు రెండవ చార్లస్సును రాజుగా నియమింపఁ జాటింపఁగా, క్రామ్వెల్ ఆ దేశము మీఁద దండెత్తి దానిని లోఁబఱచుకొనెను. రెండవ చార్లస్సు దిక స్కాట్లుల సైన్యమును దీసికొని యింగ్లండు దేశము మీఁదికి రాఁగా, నచ్చటఁ జక్కఁగా నోడఁగొట్టఁబడెను. ఇంగ్లిషువారికి లోఁబడుమని బలవంతపఱిచెను.

ఇంగ్లండు దేశమునందుఁ గూడ క్రామ్వెల్ బహుకష్టములు పడవలసి వచ్చెను. వానిలో ముఖ్యకష్టములు పార్లమెంటు మెంబర్లయిన ప్యూరిటనులవలనఁ గలిగినవి. కాఁబట్టి వారినందఱిని పార్లమెంటు నుండి బలవంతముగాఁ దఱుమఁగొట్టెను.

అటు వెనుక క్రామ్వెల్ మఱియొక పార్లమెంటు నేర్పాటు చేసెను. వారు కొంతకాల ముండి తమ యధికారము నంతయు క్రామ్వెల్ చేతిలోనికి నొప్పగించి, వానిని సర్వాధికారినిగాఁ జేసిరి.

ఇంగ్లండు దేశమును బాలించుటయందు క్రామ్వెల్ నిరంకుశప్రభువై యుండెను. తన యధికారమును జెల్లించుటకు దేశము నంతటిని బదునొకండు జిల్లాలుగాఁ జేసి వానిని బాలించుటకుఁ బదునొకండు సేనాధిపతులను నియమించెను. వారు చెప్పినదే చట్టమయి యుండెను వారిష్టము వచ్చినట్లు జనులకు నపరాధములు వేయుచును, వారి నన్యాయముగాఁ జెఱపట్టుచు నుండిరి.

క్రామ్వెల్ అన్ని దేశములవారితోడను సంబంధమునందు బిగువుగా నుండెను. అన్యదేశస్థు లింగ్లండును జూచి గౌరవించునట్లును, భయపడునట్లును జేసెను. సముద్రయుద్ధమునందును, భూయుద్ధమునందును. నతఁడు స్పెయిన్ దేశస్థుల నోడించి జమైకా దీవిని దీసికొనెను. అతఁడు చెప్పినట్లు హాలెండువారు సమాధానపడిరి. అతఁడు ప్రొటెస్టెంటు దేశముల నన్నిటి నొకటిగాఁ జేర్చి, పోపును బెదరులో నుంచెను.

క్రామ్వెల్ కడపటికాలము చాలకష్టములతో నిండియుండినది. రాజ్యములో నున్నవారందఱు నతనిని జూచి ద్వేషించిరి. అతఁ డెప్పుడును దన్నెవరైనను జంపివేయుదురేమో యని భయపడుచుండెను.

ఈ కష్టములచేతను, చింతలచేతను నతని బల ముడిగి, యతఁడు 1658 సంవత్సరమున నఱువది యేండ్ల వయస్సు గల వాఁడయి చనిపోయెను.

క్రామ్వెల్‌నకు వెనుక నతని కుమారుఁడు రిచ్చర్డు క్రామ్‌వెల్, ప్రొటెక్టరు (రక్షకుఁడు) ఆయెను. అయిన నతఁడు తండ్రివలె గొప్ప వాఁడు కాఁడు గనుక నంత చక్కఁగా రాజ్యమును బరిపాలింపలేకపోయెను. తన కొఱఁతల నతఁ డెఱిఁగిన వాఁడయి యతఁడు తన యుద్యోగము నైదు నెలలలో మానుకొనెను. అటు వెనుక తాఱుమాఱులు కలిగిన తరువాత జనులు రెండవ చార్లస్సును రాజునుగా నుంచుకొనఁ బ్రయత్నించిరి. వా రటు వెనుక నతనిని బిలిపించి రాజునుగాఁ (1660) జేసిరి.

ఇట్లు రాజప్రభుత్వము మరల గలిగినందుకు జనులు మిగుల సంతసించిరి. క్రొత్తగా నియమింపఁబడిన రాజు నొద్ద ఖండితమయిన యేర్పాటులు చేసికొనక వానిని రాజునుగాఁ జేసిరి. రెండవ చార్లస్సు తన నిజమయిన గుణమును ద్వరలోఁ జూపెను. కరుణారసము గల వాఁడును, స్నేహస్వభావము గల వాఁడును నై యుండినను, అతఁడు సోమరియు, వ్యర్థముగా వ్యయము చేయువాఁడును, వ్యభిచారియు, రాజ్య గౌరవమునందుఁ గొంచెమయినను శ్రద్ధలేనివాఁడును, జనులయొద్దనుండి గౌరవమును బొందలేని వాఁడునై యుండెను.

అతఁడు రాజ్యము చేసినకాలము నం దధికభాగము చట్టమును మించి నడువలేదు. అతఁడు లేనిపోని మిషలు పెట్టి కొంతమట్టునకు ద్రవ్యము సంపాదించినదియు న్యాయముగా నడుచుకొనుచుండు వారిని పనిలో నుండి తీసివేసినదియు, కొందఱి నన్యాయముగా శిక్షించినదియు, తన యాజ్ఞమీఁదఁ గొన్ని యుత్తరువులను జేసినదియు, నిశ్చయమే కాని యతని తండ్రివలె నధికముగా నన్యాయములయిన పనులలోఁ బ్రవేశింపలేదు. మఱియు నతనికాలమునందు మంచి యేర్పాటులు కొన్ని జరిగినందున నతని చెడ్డతన మంతగా బయటఁ బడలేదు. వెనుకటి కాలమునందు రాజునందుఁగలిగిన ద్వేషము పైనిఁ జెప్పిన యతని యన్యాయమయిన పనుల మూలమునఁ గలిగినది కాదు. అతనియొక్క యధికవ్యభిచారము వలనను, మఱికొన్ని మిక్కిలి నీచకార్యములవలనను, జనుల కతనియం దసహ్యత పుట్టెను.

అతఁడు తన కడపటి కాలమందు పార్లమెంటు వారి సాహాయ్యము లేకయే తన తమ్ముని మాటలను విని రాజ్యమును బరిపాలింప సాగెను. అతఁడు తన తండ్రివలెనే కొన్ని యన్యాయమయిన కార్యములను జేసెను. ఈ కాలమునం దతని నడత యతని తండ్రి నడతవలెఁ జెడ్డదై యుండెను. క్రామ్‌వెల్ యొక్క వైరాగ్యసంబంధమయిన ప్యూరిటను ప్రభుత్వమునందు శిల్పశాస్త్రమును వర్ణము వేయు విద్యయు, విగ్రహారాధనకు సంబంధపడినవను నుద్దేశముతో నదిరాజ్యమునుండి తఱిమి వేయఁబడినది. మఱియు నన్నివిధములయిన వేడుకలును, నాటకములును నీతివిరుద్ధములుగా నెంచఁబడి నిలిపివేయఁబడినవి.

ఆ ప్రభుత్వము నడచిన తర్వాత రాజ్యములోని వారు చిక్కులలో నుండి తప్పించుకొనిన వారివలె మఱింత దుర్నీతిలోనికి దిగిరి. రాజును జూచి యందఱును నీతి విదూరులైరి. పార్లమెంటులోని మెంబర్లు తమ యంగీకారములను లంచము పుచ్చుకొని యిచ్చుచుండిరి. ఆ కాలమందు వ్రాయఁబడిన నాటకములు చదువ నర్హములు గావు. నాటకములలో స్త్రీవేషములను స్త్రీలే వేయుచుండిరి. క్రైస్తవ సంఘముయొక్క యధికారము గూడ దుర్మార్గము నాపుటకు బలము చాలనిదయి యుండెను.

ఇట్లుండినను జనులు ధనధాన్యములందు మిక్కిలి వృద్ధినొందిరి. నౌకాయాత్రయు, వ్యాపారమును, మిక్కిలి పూనికతో వృద్ధిపొందింపఁబడినవి. ఇత్తడి సామానులును, అద్దపు సామానులును, పట్టు వస్త్రములును, టోపీలును, కాగితములును, మొదటఁ జేయ నారంభింపఁబడినవి. క్రామ్‌వెల కాలమునం దేర్పఱుపఁబడిన తపాలు పద్ధతి యీ కాలమునందు వృద్ధిచెందినది. బాట లధికముగా వేసిరి. ఈ ప్రభుత్వమునందే కాఫీ, తేయాకు మొదలగునవి మొదట నేర్పడినవి. 1660వ సంవత్సరమునందు వస్తుశాస్త్రము (Science), గణితము (Mathematics) మొదలగు విద్యలను, వృద్ధిపఱచుటకు రాజకీయసభ (University) అని యొక సభ యేర్పడినది.

1685వ సంవత్సరమునందు రెండవ చార్లస్సు మరణము పొందెను. అతని వెనుకను యార్కు ప్రభువుగా నుండు వాఁడగు రెండవ చార్లస్సు తమ్ముఁడు రెండవ జేమ్సు అని పేరు పెట్టుకొని సింహాసన మెక్కెను.

అతని ప్రభుత్వము కొంతకాలమే జరిగినను బహునీచమయినదిగా నుండెను. రెండవ జేమ్సు రాజ్యములోని వారినందఱిని కాతొలిక్కులను జేయవలయు నని ముఖ్యోద్దేశము గల వాఁడై యుండెను. ఈ కాలమునందు కాతొలిక్కులు రాజ్యమందుఁ బదింట నొక పా లయినను లేరు. అట్లుండియు రాజు కాతొలిక్కు మతమును రాజ్యమునందంతటను వ్యాపింపఁజేయవచ్చు నను నంత బుద్ధిహీనుఁడై యుండెను. ఈ యుద్దేశముతో నతఁడు మిక్కిలి యన్యాయముగా నడుచుకొనెను. జేమ్సుయొక్క ప్రయత్నములు కొంతకాలమువఱకు జయము పొందినవి గాని కడపట రాజ్యములోని వారందఱును నతనియెడల నసహ్యత గలిగిన వా రయి యతనిని రాజ్యభ్రష్టునిఁ జేసి యతని యల్లుఁడైన మూఁడవ విల్లియమును రాజునుగాఁ జేయుటకుఁ బ్రయత్నించిరి.

అతఁడు రాజుగా నుండ నొప్పుకొనెను. అతఁడు పెద్ద సైన్యమును జేర్చుకొని 1688వ సంవత్సరమున నింగ్లండునకు వచ్చెను. జేమ్సు రాజు తనకు విరోధముగాఁ దన రాజ్యములోని వారు చేయుచుండిన ప్రయత్నముల నెఱుఁగలేకపోయెను. అతఁడు తన సైన్యమును, ప్రజలను దనకు సాహాయ్యము చేయు మని కోరెను గాని, వా రెవరును సహాయపడరైరి. అంతట నతఁ డింగ్లండు దేశమును వదలి పెట్టి ఫ్రాన్సు దేశమునకు వెళ్లిపోయెను.

జేమ్సు వెళ్లిపోయిన తర్వాత పార్లమెంటు సభవారు స్టూవర్టు వంశమునకుఁ జేరిన కాతొలిక్కులు సింహాసన మెక్కఁగూడ దని యేర్పాటు చేసి మూఁడవ విల్లియమును రాజునుగాఁ జేసిరి.

ఈ రాజ్యసంబంధమయిన దిద్దుపాటును ఇంగ్లీషువారు ఘనమైన దిద్దుపా టని చెప్పుకొందురు. ఇట్లు చెప్పుట యెట్లు చూచినను తప్పు కాదు. ఏలయనిన, అది యా రాజ్యము వారియొక్క జ్ఞానమునకును, బుద్ధిసూక్ష్మతకును నొక్క నిదర్శనమై యున్నది. ఆ సమయమున బిల్ ఆఫ్ రైట్సు (Bill of Rights) అను నొక చట్ట మేర్పడినది. దాని మూలమున నింగ్లండు దేశపుఁ బ్రభుత్వరీతి స్థిరపడినది. ఈ చట్టమువలనఁ బూర్వ మింగ్లీషు వారి కున్న స్వాతంత్ర్యములన్నియు మఱలఁ గలిగినవి. దానివలన నింగ్లండు దేశమునకు స్థిరత్వమును వృద్ధియుఁ గలిగినవి. ఇట్టి దిద్దుపాటు

త్వరలోఁ గలిగినను జేమ్సురాజు మాత్రము లోఁబడిన వాఁడు కాఁడు. దీనికి నైర్లాండు దేశము కారణమయినది. అతఁడు లండన్‌డర్రీని ముట్టడించి బాయన్ అను నూరియొద్దఁ జక్కఁగా నోడఁగొట్టఁబడెను. కనుక వాఁడధైర్యము నొంది ఫ్రాన్సుదేశమునకుఁ బాఱిపోయెను. 1694వ సంవత్సరమున విల్లియము రాజు భార్య చనిపోవుటచేత నతఁ డొంటరిగా రాజ్యమును బాలింపవలసివచ్చెను. ఇట్లు పాలించుటయం దతఁడు పార్లమెంటువారి యనుమతి ప్రకారము చక్కఁగా రాజ్యమును బాలించెను. అతఁడు 1702వ సంవత్సరమునందు గుఱ్ఱముమీఁదనుండి పడి చచ్చెను.

విల్లియము గొప్ప సామర్థ్యము గల రాజు. యుద్ధవిషయములందు గొప్ప సామర్థ్యము గల వాఁడు. అతఁడు ముఖ్యముగా ఫ్రాన్సు దేశపు ముఖ్య బలమును దగ్గింప నుద్దేశించి తన పూనికను నెఱవేర్చెను. వాఁడు బక్క పలచనివాఁడు, బలహీనుఁడునునై యుండెను. సాధారణముగా నెప్పుడును విశేషముగా మాటలాడువాఁడు కాఁడు. యుద్ధసమయములందు మాత్రమే యతని నిజమయిన స్వభావమును జూపు వాఁడు. మఱియుఁ దన పని నక్కఱతో మనస్ఫూర్తిగాఁ జేయు వాఁడు. మతవిషయమునందు నిర్బంధము చేయ నిష్టము లేని వాఁడై యుండు వాఁడు.

Thirty Years, War. 1618—1648.

ముప్పది సంవత్సరముల యుద్ధము.

160. పదునేడవ శతాబ్దముయొక్క మొదటి భాగమునందు ముఖ్యమయిన విషయము ముప్పది సంవత్సరముల యుద్ధము జరిగిన విధము. యుద్ధమయి యున్నది. అది 1618వ సం॥న నారంభింపఁబడి 1648వ సం॥ వఱకు జరిగినది. ఈ యుద్ధమునకు జెర్మని దేశము మధ్యస్థానమయి యున్నది. మఱియు నా యుద్ధము ప్రాటెస్టెంటు కాతొలిక్కు రాజులకు జరిగినది. తుద కన్ని దేశముల వారును సంబంధపడిరి.

161. ఈ యుద్ధము యొక్క స్వభావము నెఱుంగుటకు ఐదవ ఛార్లెసు రాజ్య ప్రభుత్వమును విడిచి పెట్టినది మొదలు ఐదవ ఛార్లీసు చనిపోయిన జర్మని దేశపు స్థితిగతుల నెఱుఁగవలయును. ఆ కాల

వెనుక జరిగిన విషయములు. మునందు జర్మని దేశము కాతోలిక్కులకును, లూథరన్ ప్రొటెస్టెంటు వారికిని, కాల్విన్ సంబంధమయిన ప్రొటెస్టెంటు వారికిని జరిగిన కలహములతో నిండినది. ఐదవ చార్లిస్ తమ్ముఁడును అతని వెనుక రాజైన మొదటి ఫర్డినాండు ఈ కలహముల నాపుటకు చూచెను. గాని వ్యర్థుఁ డయ్యెను. ఇట్టి స్థితిగతులు మత్తయను చక్రవర్తి కాలమువఱకును జక్కఁబడినవి కావు.

162 బొహీమియాకును, హంగెరీకిని, రాజుగా నుండిన మత్తయను చక్రవర్తిగా నియమింపఁబడిన తరువాత నతఁడు తిరుగుపాట్ల మొదలు. తన వరుస తమ్ముఁడయిన ఫర్డినాండును బొహీమియాకు రాజునుగా నియమించునట్లు చేసెను. ఫర్డినాండు రాజు బొహీమియలోని ప్రొటెస్టెంటు వారిని పీడింప వారల్లరిచేసిరి. ఆ యుద్ధము జరుగుచుండఁగా మత్తయి చక్రవర్తి చనిపోయెను. రెండవ ఫర్డినాండు చక్రవర్తిగా నియమింపఁబడెను. అతఁడు రెండవ ఫర్డినాండని పిలువఁబడెను. అయినను ఫర్డినాండు చక్రవర్తిగా నియమింపఁబడినప్పుడే బొహీమియా దేశస్థులు పాలెటైన్ జిల్లా ప్రభువయిన ఫ్రెడరిక్కును తమ రాజుగా నియమించిరి. అతఁడు ప్రొటెస్టెంటు శాఖకుఁ జేరిన వాఁడు.

163. ఈ ఫ్రెడరిక్కు రాజు ఇంగ్లాండు దేశపు రాజైన మొదటి జేమ్సున కల్లుఁడు. బొహీమియా వారు ఫ్రెడరిక్కు ఓడిపోవుట. వీనిని రాజునుగా నియమించుటవలన నింగ్లండు దేశపు రాజయిన జేమ్సు తమకు సాహాయ్యము చేయు నను కొనిరి. గాని వారి యాశ నెఱవేఱక పోయెను. అందువలన ఫ్రెడరిక్కు రాజు బొహీమియానుండి తఱుమఁబడి తన స్వరాజ్యమయిన పాలెటైన్ను కూడఁ బోగొట్టుకొనెను.

164. రెండవ ఫర్డినాండు చక్రవర్తి జయము గలిగిన దని గర్వించి జర్మనీ దేశమునందు ప్రొటెస్టెంటు మతమును యుద్ధవివరము. నశింపఁజేయఁబూనుకొనెను. వాలెన్‌స్టైన్ అను గొప్ప సేనానాయకుఁడు ప్రొటెస్టెంటు దేశములయందుఁ బ్రవేశించి వారిని చాల తొందరపెట్ట నారంభించెను. జర్మనీ దేశ

మంతయుఁ జక్రవర్తికి లోఁబడున ట్లుండెను. గాని యా సమయమున నితరు లడ్డపడిరి. ప్రొటెస్టెంటు వారికి డెన్మార్కు దేశపు రాజయిన నాల్గవ క్రిస్టియను ముఖ్యుఁ డాయెను. అయిన నతఁ డేమియు సాధింపలేకపోయెను. అతఁడు త్వరగాఁ దన దేశమునకు వెళ్లిపోయెను. అప్పు డుత్తరదేశమునందుండి స్వీడను దేశపు రాజయిన గస్టవసు అడాల్ఫసు అను గొప్ప శూరుఁ డడ్డపడెను.

వ్యవహారవిషయములయందును, రాజ్యవిషయములయందును, యుద్ధవిషయములయందును గస్టవసు ఎక్కువ తెలివి కల వాఁడు, మఱియు నతఁడు ఘనమయిన బుద్ధి గల వాఁడునై యుండెను. అతఁడు మిక్కిలి భక్తి గల ప్రొటెస్టెంటు మతములోని వాఁడు కావున నతనిని ప్రొటెస్టెంటు ప్రభువులందఱు నమ్మి యతనిచుట్టును జేరిరి. 1630 సం॥ మే నెల 20వ తేదియం దతఁడు తన నాలుగేండ్ల కూఁతురయిన క్రిస్టీనాను స్వీడను దేశపు రాణినిగా నా దేశపు పార్లమెంటు వారి కప్పగించి, ఆ దేశమును విడిచి బయలుదేఱెను. అట్టి సమయమున నతఁడు తన సభ్యులతో "ఉపేక్షగాఁ గాని పరిహాసముకొఱకుఁ గాని నేను ఈ యుద్ధమందుఁ బ్రవేశించుటలేదు; నాయొక్క యాశలను నెఱవేర్చుకొనుటకీ యుద్ధమందుఁ బ్రవేశింపలే దనుటకు దేవుఁడే సాక్షి; అయినను చక్రవర్తి నాకుఁ గీడుచేసెను; మఱియు నతఁడు నా శత్రువులకు సాహాయ్యముచేసెను; నా స్నేహితులను హింసించెను; నా మతమును మంటఁ గలిపెను; నా రాజ్యము తట్టు కన్నువేసెను; జర్మనీదేశమం దతనిచేత హింసింపఁబడిన రాజులు నా సాహాయ్యమును గోరుచున్నారు; దానిని నేను వారి" కిచ్చుచున్నాను అని చెప్పి బయలుదేఱెను.

165 బలవంతమయిన కొంత సైన్యముతో గస్టవసు రాజు జర్మనీదేశమందు దిగి జయమును బొందసాగెను. గస్టవసు ప్రవేశించుట అదే సమయమున నితరులును సాహాయ్యమునకు వచ్చిరి. ఫ్రాంసు దేశమునకు ముఖ్యమంత్రియయిన రిచ్చలియో అను వాఁడు గస్టవసు రాజుతో నొడంబడిక చేసికొని యతనికి ద్రవ్యసాహాయ్యముచేసెను. దీనివలన నతనికి ప్రొటెస్టెంటు

మతమునం దాశ యుండిన దని యెంచుకొనఁగూడదు. ఏలనిన నతఁడు తన దేశమందలి ప్రొటెస్టెంటు వారి బలము నణఁచుటకుఁ దన శక్తి యంతయు నుపయోగించుచుండెను. చక్రవర్తియొక్క బలము నణఁచుట యతని ముఖ్యోద్దేశముగా నుండెను. ఇంగ్లీషువారు క్రమమయిన సాహాయ్యమును జేయకుండినను వారును స్కాటులును మఱియు నసేకులు గస్టవసు రాజు తట్టు చేరిరి.

అతనికి జయము గలిగిన విధము, మరణము.

166. జర్మనీదేశమునందు గస్టవసు రాజు రెండు సంవత్సరములు పని చేసెను. ఆ కాలమునందు నతఁడు టిల్లి, వాలెన్‌స్టిన్ అను జర్మను సేనానాయకులను నోడఁగొట్టి ప్రొటెస్టెంటు వారిదివఱకుఁ బోఁగొట్టుకొనిన దాని నంతయు మరల సంపాదించెను. అతని కడపటి యుద్ధము లట్సెన్ అను గ్రామము నొద్ద 1632వ సంవత్సరమున జరిగినది. దానియందు గస్టవసు సైన్యములకు జయము గలిగినను తాను హతుఁడయ్యెను.

అతఁడు చచ్చిన వెనుక స్థితిగతులు.

167. స్వీడను దేశస్థులు వ్యసనమందు మునిఁగిన వారయి యధైర్యపడ నారంభించిరి. ఏలనిన:— గస్టవసునకు వెనుక నేడేండ్ల చిన్నది రాణిగా నుండెను. అదృష్టవశమున నామెకు మంత్రులయినవారు అక్సెన్‌స్టెన్ అను గొప్ప వానిని సేనానాయకునిగా నియమించిరి. అతఁడు యుద్ధమును తెలివితోను, చాతుర్యముతోను జరిపెను. ప్రొటెస్టెంటుసైన్యము మరల నొక్కసారి సరిపెట్టఁబడి దానికి సాక్సనీమారు ప్రభువు సేనానాయకుఁడుగాఁ జేయఁబడెను.

వాలెన్‌స్టీన్‌యొక్క చావు.

168. ఇంతలో ప్రొటెస్టెంటు వారికి పక్షమయిన మరియొక సంగతి జరగెను. వాలెన్‌స్టీన్ అను సేనానాయకుఁడు తానే చక్రవర్తి కావలయు నని ప్రయత్నము చేయుచున్నట్లు రాజునకు సందేహము కలిగెను. అతని యొక్క యపరాధము స్పష్టమయినను సేన గుడారమువద్ద నతనిని బట్టుట కష్టముగా నుండెను. గనుక ఫర్దినాండు అతనిని రహస్యముగా నతని భటులచేతనే చంపించెను.

యుద్ధముయొక్క క్రొత్త ఘట్టము.

169 ఇదివఱకు యుద్ధమునం దధికముగాఁ జేరకుండిన ఫ్రెంచివా రిప్పు డిప్పుడు చేరుటచేతను చక్రవర్తికిని ఫ్రాంసు దేశస్థులకును, యుద్ధము జరుగ నారంభించెను. ఫ్రాంసు దేశపు మంత్రియైన రిచ్చిలియో తన దేశముయొక్క బలమును హెచ్చించుటకుఁ బ్రయత్నించెను. ప్రొటెస్టెంటు రాజులందఱును జక్రవర్తులతో నొడంబడిక చేసికొనినందున యుద్ధ మిప్పుడు ఫ్రాంసు వారికిని జర్మనీ చక్రవర్తికిని మాత్రము జరుగుచుండెను.

రిచ్చిలియో చనిపోయిన వెనుకటి స్థితి, ఫ్రెంచి వారి జయములు.

170 రిచ్చిలియో 1642 సం॥న జనిపోయిన వెనుక నతని వెనుకటి మంత్రియైన మాజరీను యుద్ధమును సాగించెను. ఫర్దినాండు చక్రవర్తి యంత కయిదేండ్లకు ముందే చనిపోయినందున యుద్ధము వేఱు వేఱు రాజులక్రింద జరుగుచుండెను. యుద్ధము యొక్క కడపటి కాలమునందు ఫ్రెంచి సేనానాయకులైన కాండి, ట్యూరేన్ అను వారు చక్రవర్తి సైన్యమును జక్కఁగా నోడించి చక్రవర్తి నొడంబడిక చేసికొనునట్లు చేసిరి. ఆ యొడంబడికకు వెస్టుఫేలియాయొక్క యొడంబడిక యని పేరు. (1648న సం॥).

ఒడంబడికయొక్క విధము.

171. ఈ యొడంబడిక యూరపు ఖండచరిత్రయందు మిక్కిలి ముఖ్యమయినదిగా నెంచవలయును. ఏలయనిన:— దానివలన ప్రొటెస్టెంటు రాజ్యములయందు మత సంబంధమయిన స్వాతంత్ర్యము గలిగినది. ఇదియుఁగాక, స్విట్జర్‌లాండు, హాలెండు, దేశములకు స్వాతంత్ర్యమును ఫ్రాన్స్, స్వీడను దేశములకు లాభమును గలిగినవి.

యుద్ధమువలన జర్మనీకి ఫలము.

172. ఈ ముప్పది సంవత్సరముల యుద్ధము జర్మనీదేశమునకు మిక్కిలి నాశనకారిగా నుండెను. దేశముయొక్క మంచి చెడుగులకుఁ బాటుపడక జనులందఱు చిన్న చిన్న పట్టుదల లేని నిరంకుశప్రభుత్వములుగల చీలికలుగా చీలిపోయిరి.

ప్రభువుయొక్క యధికారమునకును జనులయొక్క రాజ్య స్వతంత్రతకును సంబంధించిన గుఱుతులు కూడ నశించెను. రెండు శతాబ్దములవఱకు జర్మనీదేశ మిట్టి క్షీణదశలో నుండెను. ట్యూటానికు జన్మభూమి మన దినములయందు మరల మంచిదశకు వచ్చినది.

Age of Louis XIV.

పదునాలుగవ లూయి రాజ్యము.

రిచ్చిలియోవఱకు జరిగిన సంగతులు మరలఁజూచుట.

173. ఈ రాజు కాలముయొక్క చరిత్ర చెప్పుటకు ముందు నాలుగవ హెన్రీ చనిపోయిన వెనుక ఫ్రాంసు దేశమునందు జరిగిన విషయములను గ్రహింపవలయును. నాలవ హెన్రీ 1616 సం॥న రావియ్యల్లక్కు అను వానిచేతఁ జంపఁబడెను. అతని కొడుకు పదుమూడవలూయి తొమ్మిది యేండ్లవాఁడు రాజుగాను, అతని తల్లి మేరిడిమేడసి అను నామె యతనికి బదులుగా పని చూచునదిగాను, నియమింపఁబడిరి. అట్టి కాలమునందు రాజ్యమునందు నధికారము పనికిరాని వారి చేత నుండెను. పదుమూడవ లూయికి వయసు వచ్చినతోడనే యతఁడు తన రాజ్యాధికారమును వహించెను. అయినను అతఁడు దృఢచిత్తము గల వాఁడు కాఁడు. తనయొక్క స్నేహితుల మాటలు విని యతఁడు తల్లిని రాజ్యమునుండి వెళ్లఁదోలెను. ఆమె బ్లాయి అను గ్రామమునందుఁ జేరి తన చుట్టు జనులను జేర్చుకొని రాజ్యమునకు విశేషము తొందర కలిగించుచుండెను. ఈ కష్టస్థితియం దొకా నొకఁడు ముందునకు వచ్చి రాజ్యమున కంతయు నిజమయిన రాజయ్యెను. అతని ప్రభుత్వము యూరపుఖండపు చరిత్రయం దొక గొప్పకాలమున కారంభమయి యున్నది. ఇతఁడె కార్డినల్ రిచ్చిలియో అను నతఁడు.

రిచ్చిలియోయొక్క వృత్తి.

174. ఈ రిచ్చిలియో ల్యూకాను అను పట్టణమునందు అధ్యక్షుఁడయి యుండి అటువెనుక రాణిగారి ప్రభుత్వమునందు మతవిషయములయందు ఆమెకు మంత్రి యాయెను. తల్లికిని కొడుకునకును గలిగిన వాదమును అతఁడు తీర్చినందున రాణిగారు పోపుతోఁ జెప్పి యతనికి కార్డినల్ గౌరవము నిప్పించి కొడుకుతోఁ జెప్పి మంత్రులలో నొకనిగా నియమించునట్లు చేసెను. మొదట నతఁడు తన యభిప్రాయమును

మాత్రము నీయవలసిన దనియు ఏ విషయమునందును డంబము కూడ దనియు అన్ని విషయములయందు విధేయుఁడయి నడుచుకొనవలయుననియు ఏర్పాటు చేయఁబడెను. అయినను నతఁడు మంత్రుల సభలోఁ జేరిన తోడనే యతని నిజమయిన గుణము బయలు వెడలెను (1624 మొదలు 1642 వఱకును) ఈ యిరువది సంవత్సరముల కాలము అతఁడు రాజును తనకు లోఁబఱచుకొని యతనిని యూరపుఖండమునందలి రాజ్యములలో మొదటి రాజునుగాఁ జేసెను.

వుల్సితో రిచ్చిలియోను సరిపోల్చుట.

175. అతఁడు రాజ్యతంత్రమందును గుట్రయుక్తులు చేయుటయందును గొప్పవాఁడు. అతఁడు తన శక్తిసామర్థ్యాదులను రాజ్యముకొఱకు నుపయోగించెను. మఱియు కొంచెము డంబము గల వాఁడు. గనుక సేనకుఁ గూడ సేనాధిపతి యనియు మతవిషయములయం దగ్రుఁ డనియు బిరుదులు పెట్టుకొనెను.

రిచ్చిలియోయొక్క దేశ సంబంధమయిన యేర్పాటులు.

176. ఫ్రాంసు దేశమందు హ్యూగోనాటులను నశింపఁజేయుటయే రిచ్చిలియో చేసిన ముఖ్యోద్దేశముగా నున్నది. వారు రిచ్చిలియోవలనఁ దమకుఁ గలిగిన హింసల నోర్వ జాలక ఫ్రాంసు దేశముయొక్క ప్రభుత్వమును త్రోసి రోషెలు అను పట్నమును ముఖ్యపట్టణముగాఁ జేసికొని స్వతంత్రరాజ్యము నేర్పాటు చేసికొనఁజూచిరి. అయినను రిచ్చిలియో ఆ పట్టణము నొక సంవత్సరకాలము ముట్టడించి పట్టుకొని వారి గర్వమును వణఁచివేసెను. దీనితో రాజ్యమునందుఁ గలహములన్నియు ముగిసెను. ప్రాటస్టెంటుల యధికారము ఫ్రాన్సులో ముగిసిపోయెను.

అతనియొక్క యితర దేశములతోఁగల యేర్పాటు.

177. యూరపుఖండమునందు ఆస్ట్రియా రాజ్యముయొక్క బలము నణఁచుట యతనియొక్క మఱియొక ముఖ్యోద్దేశమయి యుండెను. అతఁడు స్వీడను దేశపు రాజయిన గస్టవసు అడాల్ఫసునకు ముప్పది సంవత్సరముల యుద్ధమునందు సాహాయ్యము చేయుటవలనను అతఁడు చనిపోయిన వెనుక యుద్ధమును తానుగా జరుపుటవలనను మీఁదఁ జెప్పిన యుద్దేశమును నెఱవేర్చెను.

178. ఫ్రాంసు దేశమునందు ఘనులయొక్క యధికారమును రిచ్చిలియో చూచి యోర్వలేక దృఢమయిన నిశ్చయముచేతను కుట్రయుక్తులచేతను వారి నణఁచెను. తన చేతికి దొరకిన వారిలో నొకనినిఁ గూడ మిగులఁ బెట్టిన వాఁడు కాఁడు.

అతని వ్యవహారములు జరుపుట.

179. 1642సం॥న అతఁడు చనిపోయెను. అతఁడు ఫ్రాంసు దేశముయొక్క గొప్పతనమును, దూర దేశములకుఁ గూడ తెలియఁబడునట్లు చేసెను. మఱియు నతఁడు యూరపుఖండపు రాజులందఱివలనను గౌరవింపఁబడెను. విద్యను వృద్ధిపొందించెను.

అతనియొక్క మరణము.

180. 13వ. లూయి తన మంత్రి చనిపోయిన యయిదు నెలలకుఁ జనిపోయెను. అతని వెనుక అయిదేండ్లు వయసు గల వాఁడయిన యతని కొడుకు పదునాల్గవ లూయి అని పేరు పెట్టుకొని సింహాసన మెక్కెను. అతఁడు 1543సం॥ మొదలు 1615వఱకు అనఁగా 72 సంవత్సరములు రాజ్యము చేసెను. ఆ కాలము ఫ్రెంచి దేశపు చరిత్రయందుఁ జాల ముఖ్యకాలముగా నెంచఁబడుచున్నది. ఏల యనిన: నా కాలమునందు ఫ్రాంసు దేశము యూరపుఖండమం దన్ని దేశములకంటె గొప్ప దయినది.

పదునాల్గవ లూయి యొక్క ప్రభుత్వము.

181. పదునాలుగవ లూయియొక్క దీర్ఘమయిన ప్రభుత్వమును (1) మాజరయిన్ మంత్రియొక్క ప్రభుత్వము (2) రాజుయొక్క దురాశాయుక్తములైన కార్యములు (3) వాని ఫలములు నని మూఁడు భాగములుగా విభజింపవచ్చును.

రాజ్య కాలముయొక్క మూఁడు భాగములు.

182. పదునాలుగవ లూయి పసివాఁడుగా నున్నపు డతని తల్లి రాజ్యప్రభుత్వమును జేయుచుండెను. ఆమె మాజరీన్ అను కార్డినలును మంత్రినిగా నియమించుకొని యతని మూలమున రాజ్యపరిపాలనము నిర్వహించుచుండెను.

రాజ ప్రతినిధి సభ.

183. ఈ కాలమునందు స్పెయిను దేశముతోడను, జర్మనీ రాజ్యముతోడను, రిచ్చిలియోవలన నారంభింపఁబడిన యుద్ధము జరుగుచుండెను. ఆ యుద్ధముయొక్క ముగింపు ఫ్రాన్సు దేశమునకు లాభకరమయియుండెను. కాంన్డే యను ప్రసిద్ధిఁ జెందిన సేనానాయకుఁడు స్పెయిను దేశముతోడను జక్రవర్తితోడను యుద్ధముచేసి యనేక జయములను బొందెను. అందువలన 1648సం॥ న వెస్టుఫేలియా యొడంబడిక జరిగినది. అంతటితో ముప్పది సంవత్సరముల యుద్ధము ముగిసినది.

ముప్పది సంవత్సరముల యుద్ధమునందు భాగము.

184. అన్యదేశములతోడి యుద్ధములయందు జయము కలిగినను రాజ్యములోపలఁ గలఁతలు నిండియుండెను. ఈ కలహములు విశేషముగా మాజరీను మంత్రివలనఁ గలిగినవి. రాజ్యముయొక్క బొక్కసమునందు పైకము లేమిచేత మంత్రి పన్నులు వేయఁజూడఁగా జనులకుఁ గోపము వచ్చినది. అందువలన రాజ్యమునందు రెండు కక్షు లేర్పడినవి. వారిలో ఫ్రాంన్డీలను రాజున కెదుటి కక్షు వారు 1648 మొదలు 1653 వఱకు రాజు కక్షు వారితో యుద్ధముచేసిరి. ఈ ఫ్రాంన్డీలకు మాత్రము స్థిరబుద్ధి యుండిన వారి మూలమునఁ జాలమేలు కలిగియుండును.

ఫ్రాంన్డెయొక్క యుత్పత్తి.

185. మాజరీను మంత్రి చనిపోయిన తరువాత పదునాల్గవ లూయి తన యిరువదిమూఁడవ యేట రాజ్య ప్రభుత్వమును వహించెను. అతఁడు చనిపోవువఱకు ఫ్రాంసు రాజ్యపు విషయములను తానుగాఁ జూచుకొనెను.

పదునాల్గవ లూయి రాజగుట.

186. పదునాల్గవ లూయి గొప్పవారిని మంత్రులనుగా నియమించెను. కాల్బర్టు అను వాఁడును లొవే యను వాఁడును ముఖ్యమంత్రులయి యుండి రాజ్యముయొక్క ద్రవ్యమును, వ్యాపారమును, సైన్యమును, యుద్ధనావలను, సరియైన స్థితికిఁ దెచ్చిరి.

అతనియొక్క మంత్రులు.

187. రాజు తన రాజ్యమును విస్తారపఱచి యుద్ధములయందు జయమును సంపాదించి ప్రఖ్యాతిపొందవలయు నని ప్రయత్నించెను, కావున నతఁడు స్పెయిను దేశపు

స్పెయిను దేశముతో

యుద్ధము. రాజైన ఐదవ ఫిలిప్పు చనిపోయినతోడనే తా నాయన కూఁతురయిన మేరియా తెరీసాకు మగఁ డనియు అందువలన రాజ్యము తనకు రావలయు ననియు, వాదించి స్పెయిను దేశమునకుఁ జేరిన నెదర్లండునకు (ఇప్పటి బెల్జియం) ఒక సైన్యమును బంపెను. (1667) అయినను ఇంగ్లీషువారియొక్కయు డచ్చివారియొక్కయు స్వీడను దేశస్థులయొక్కయు నిర్బంధముమీఁద నతఁడు ఎలీషాపేలు వద్ద 1668సం॥న నొక యొడంబడికకు నొప్పుకొనవలసివచ్చెను. అందువలన నతఁ డా యుద్ధమునందు సంపాదించిన ప్రదేశముల మరల నిచ్చివేయవలసివచ్చెను. ఫ్రాంసు దేశపు పొలిమేరయం దుండిన ఫ్లాండర్సు దేశమునకుఁ జేరిన పట్టణము లనేకములు ఫ్రాంసుదేశమునకుఁ జేరిపోయినవి. ఆ పట్టణములయందుఁ బెద్ద పెద్ద కోటలు కట్టఁబడినవి.

డచ్చివారి యుద్ధమునకు మొదలు. 188. పదునాల్గవ లూయి చేసిన ప్రయత్నము నాటంకపఱచిన వారిలో డచ్చివారు ముఖ్యులయి యుండినందున నతఁడు వారిమీఁదఁ బగఁదీర్చుకొనఁ జూచెను. అతఁడు స్వీడను దేశపు రాజును ఒడంబడిక మూలమునను ఇంగ్లండు దేశపు రాజును లంచము మూలమునను తన ప్రక్కకుఁ జేర్చుకొని 1672వ సం॥న డచ్చివారిమీఁదికి యుద్ధమునకు వెడలెను. మొదట నా యుద్ధము ఫ్రెంచివారికిని డచ్చివారికిని మాత్రము జరిగినది. కొంత కాలమునకుఁ బిమ్మట యూరపు ఖండములోని దేశముల రాజులందఱు నా యుద్ధములోఁ జేరిరి.

డచ్చివారియొక్క శూరుఁడు. 189 ఇట్టి యుద్ధము గలుగఁబోవుట నెఱిఁగి డచ్చివారు తమ్ము స్పెయిను వారి స్వాధీనమునుండి తప్పించిన ఆరంజి దేశపు ప్రభువైన విల్లియం రాజును తమ సాహాయ్యమునకుఁ బిలిచిరి. అతఁ డింగ్లండు దేశమునకు రాజయ్యె నని తెలిసియున్నది.

ఫ్రాంసువారికిఁ గలిగిన జయములు. 190. ఫ్రాంసు దేశపు సైన్యము రైనునదిని దాఁటి డచ్చివారిమీఁద అనేకజయములఁ బొందెను. 40 దినములలో హాలండంతయు గెలువఁబడెను. ఫ్రెంచివారు ముఖ్యపట్టణమయిన అమస్టరుడామును బట్టుకొన

వచ్చుచుండిరి. డచ్చివారి ముఖ్యాధిపతియైన డీవిటు అను వాఁడు సమాధానము చేసికొనఁగోరెను గాని ఫ్రెంచి వారు ఒప్పుకొన రయిరి. అందు మీఁదట డచ్చివారికి డీవిట్టుమీఁదఁ గోపము వచ్చుటచేతను వానిని వాని తమ్మునిని బట్టుకొని చంపిరి.

విల్లియం రాజుయొక్క పనులు. 191. హాలండు రాజ్యము తుదముట్ట గెలువఁబడున ట్లుండెను. అప్పుడు ఆరెంజ్ ప్రభువయిన విల్లియం ఒక సాహసకరమయిన యుక్తిని బన్నెను. అతఁడు తన దేశము ఫ్రెంచివారిచేతఁ బడుటకంటె సముద్రములో మునిఁగి పోయినను పోని మ్మని తలఁచి సముద్రము భూమిమీఁదికి రాకుండఁ గట్టినటువంటి యనకట్టలను తెంచివేసెను. జన్మను సముద్రము రైను నదియు పార్లివచ్చి రాజ్యమంతయు నీటితో నిండిపోయెను. ఫ్రెంచివారి సైన్యములన్నియు నిలుచుటకు స్థలము లేక మిట్టలమీఁద గట్టియుండు కోటలోఁ జేరుకొనెను. ఆ సమయమున విల్లియం రాజు కొన్ని యుద్ధనావలను, సైన్యములను, సిద్ధము చేసి వానిని, శత్రువుల సముద్రములో నెదిరింపఁబంపెను. ఆ సైన్యముయొక్క నాయకుఁడైన డీరూట రను వాఁడు మూడు యుద్ధములలో ఫ్రెంచివారిని ఇంగ్లీషువారిని సంధించెను. ఆ యుద్ధములయందు నెవరికిని జయములు కలుగకున్నను, డచ్చివారికి మొత్తములో లాభకరముగా నుండెను.

డచ్చివారికి కల్గినటువంటి సాయములు. 192. ఈ సమయమున అన్ని దిక్కులనుండి డచ్చివారికి సాహాయ్యము వచ్చినది. ఇంగ్లీషు పార్లమెంటువారు ఒక ప్రాటెస్టెంటు రాజునకు (విల్లియం) విరోధముగా ఫ్రాంసు రాజుతోడి సఖ్యమును జూచి సిగ్గుపడి తమ రాజైన రెండవ చార్లెస్సును అతని మేనల్లుఁడయిన విల్లియంతోడఁ జేరునట్లు చేసిరి. దానిని జూచి స్పెయిను దేశపు రాజును బ్రాండెన్బర్గు (ఇప్పటి ప్రష్యా) ప్రభువును డచ్చివారితట్టు చేరిరి.

193. అందు మీఁదట ఫ్రాంసుదేశపు రాజునకును యూరపు ఖండములోని సగము దేశముల రాజులకును పెద్ద

ఘోరయుద్ధము.

యుద్ధము కలిగినది. నాలు గేండ్లు (1674—1678) వఱకును, రమారమి 12 సైన్యముల రాపిడి రైన్ నది చుట్టు దేశములయందును ఫ్లాండర్సు దేశమునందును, అల్సాసు దేశమునందును ఫ్రెంచికాంటి దేశమునందును, నిండి యుండినది. మఱియు ట్యూరేను, కాండి, మాంటెకు, క్యూల, విల్లియంరాజు మొదలగు గొప్ప సేనానాయకులు చేరియుండిరి. జయాపజయములు రెండు కక్షుల వారికిని గలుగుచుండెను. కడపట నందఱు యుద్ధముతో విసిగి సమాధానముచేసికొనఁగోరిరి. లూయి రాజు కూడ యుద్ధమునందు విసుగు కలవాఁడాయెను. ఏలయనిన నీ యుద్ధముచేత రాజ్యములోని డబ్బంతయు వ్యయమయిపోయెను. అందుమీఁదట నిరుకక్షులవారును, 1678వ సం॥ న న్యూమింజనువద్ద నొడంబడిక చేసికొని యుద్ధమును నిలిపిరి.

ఒడంబడికవలన ఫలములు.

194. ఈ యొడంబడిక ఫ్రెంచిరాజునకు లాభకరముగానుండెను. దానివలన నతనికి ఫ్రెంచికాంటి అల్సాసు, మఱియుఁ గొన్ని కోటలు నియ్యఁబడినవి. డచ్చివారికిని వారు కోరునట్లు కోరిక నెఱవేఱినది. స్పెయిను రాజు ముఖ్యముగా నష్టపడెను.

లూయియొక్క యున్నత స్థితి.

195. పదునాల్గవ లూయి మిక్కిలి యున్నతమయిన స్థితిని బొందెను. అందువలన నాదేశములోని వారతనికి ఘనుఁడను బిరుదు నిచ్చిరి. అయినను గొప్పతనమంతయు రాజునందు కనఁబడెనే కాని, రాజ్యమునం దేమియు కనఁబడదయ్యెను. ఏలయనిన పైని జెప్పిన యుద్ధములును, రాజుయొక్క నిరంకుశ ప్రభుత్వములును, రాజ్యమును బలహీనపఱచినవి.

నాంటీసుయొక్క రాజాజ్ఞ తిరుగుబాటు.

196. అట్టి నిరంకుశ ప్రభుత్వపుఁ గార్యములలో నాంటీసువద్ద నాల్గవ హెన్రీరాజు అందఱును వారి వారి మత ప్రకారము దేవుని నారాధింపవచ్చునని యిచ్చిన యుత్తరవును రద్దుచేయుట ముఖ్యమయియున్నది. ప్రాటెస్టెంటు వారియొక్క యారాధనములు నిలిపి వేయఁబడినవి. వారి గుడులు పడఁగొట్టఁబడినవి. వారి యాజకులు

తఱుమఁగొట్టఁబడిరి. ఫ్రాంసు దేశపు గవర్నమెంటు వారు కూడ ప్రాటెస్టెంటులను తమ మతములోఁ జేయునంత వఱకు మిక్కిలి బాధపెట్టిరి. వారుద్యోగములలోఁ జేర్చుకొనఁబడక పోయిరి. మఱియు వారు రాజ్యమునుండి తఱుమఁబడిరి. ఇట్టి తొందరలవలన రాజ్యమునకుఁ బ్రయోజనపరులయిన 5,00,000 ప్రాటెస్టెంటు వారు రాజ్యమును వదలి పెట్టి వెళ్లి పోయిరి.

గొప్ప సంబంధము.

197. 1688 సం॥న ఇంగ్లండు దేశమునందు రాజ్యసంబంధపుఁ గలహములవలన ఆరెంజి ప్రభువైన విల్లియం ఇంగ్లండునకు రాజయ్యెను. అతఁడు లూయి రాజుతోడ బద్ధద్వేషుఁడై యుండెను గాని యిప్పుడు తా నింగ్లండు దేశపు రాజగుటచేతఁ దనకు నూతనబలము గలుగుటవలన నతఁ డన్యదేశపు రాజులతో లూయి రాజును గర్వభంగము చేయవలయునని యొక యొడంబడిక చేసికొని మరల వానితో యుద్ధ మారంభించెను.

సంబంధమువలని ఫలము.

198. అన్ని దేశములయందును యుద్ధములు జరిగినవి. పెక్కుపట్టణములు పట్టుకొనఁబడినవి. కడపట నా యుద్ధము రిస్విక్కునద్ద జరిగిన యొడంబడికవలన (1697) నిలిచినది. దానివలన పదునాల్గవ లూయి అన్యాయముగఁ బట్టుకొనిన రాజ్యముల నిచ్చివేయవలసివచ్చెను. విల్లియం యింగ్లండునకు రాజుగా నొప్పుకొనఁబడెను.

స్పెయిను దేశముయొక్క యుత్తరాధికారమునకు జరిగిన యుద్ధము.

199. 1701 సం॥న మఱియొక యుద్ధము పుట్టెను. ఆ యుద్ధమునకు స్పెయిన్ దేశపు రాజ్య సంబంధమయిన యుద్ధమని పేరు. స్పెయిన్ దేశపు రాజయిన రెండవ చార్లెస్సు చనిపోవునపు డతఁడు తనకు బిడ్డలుగాని దాయాదులుగాని లేనందున పదునాలుగవ లూయి మనమఁడును అంజో దేశమునకుఁ బ్రభువునైన లూయిని తన వెనుక రాజునుగా నియమించి చచ్చెను. అట్లతఁడు నియమింపఁబడుటవలన పదునాల్గవ లూయికి ఫ్రాంసు, స్పెయిను రెండు రాజ్యములును లోఁబడుననియు, అట్లు రెండు రాజ్యములకు బలము తగ్గుననియు భయపడి విల్లియం రాజును జర్మనీ దేశపుఁ జక్రవర్తియు డచ్చివారు నొకటిగాఁ జేరి ఫ్రాంసు రాజు నెదిరింపఁ బూనుకొనిరి.

అన్ని సంగతులు జరిగిన విధము.

200. వారు జర్మనీ చక్రవర్తి కొడుకయిన చారల్సును స్పెయిను దేశపు రాజుగా నియమింపఁగోరిరి. ఇట్టి ప్రయత్నముల మధ్యను విల్లియం రాజు చనిపోయెను. అయినను ఈ యుద్ధమును జరుపుటకొఱకు ఇద్దఱు గొప్ప శూరు లేర్పడిరి. వారిలో నొకఁడయిన మార్ల్బరో ప్రభువు గొప్ప యింగ్లీషు సేనానాయకుఁడు. మఱి యొకఁడు సేవాయి ప్రభువైన యూజీను. ఇతఁడు జర్మను సేనానాయకుఁడు.

యుద్ధముయొక్క ఫలము.

201. ఈ యుద్ధము 1701సం॥ మొదలు 1714 వఱకు జరుగుటచేఁ బదునాల్గవ లూయి గర్వమణఁగిపోయెను. అతఁడు తన ప్రయత్నముల నన్నిటియందు నోడిపోయెను. మార్ల్బరో అతని సైన్యమును బ్లెనీం, రామిలీసు, ఔడెనార్డి, మాల్ప్లాక్వెట్ అను నాలుగు చోట్ల నోడించెను. జిబ్రాల్టరు పట్టణము ఇంగ్లీషువారి స్వాధీనమయ్యెను. ఫ్రాంసు దేశపు యుద్ధనావలు వైగో పట్టణమువద్దఁ గాల్చివేయఁబడినవి. టూలన్ పట్టణము ముట్టడింపఁబడెను. మఱియు యూజీన్ ప్రభువు యిటలీయందు ఫ్రెంచి బలమును బడఁగొట్టెను. ఇదియును గాక లూయి రాజునకు గృహసంబంధమయిన కష్టములు కలిగెను. అతని కుండిన యొక్కఁడే కొడుకు చనిపోయెను. అతని వెనుక రాజగువారు మఱెవరును లేరు. ఒక మునిమనుమఁడు మాత్ర ముండెను. అతని వెనుకనే యిద్దఱు మనుమలు చనిపోయిరి.

పదునాల్గవ లూయికి హఠాత్తుగా గలిగిన జయము.

202. యుద్ధమునం దింత యపజయము కలిగినను, అతని కోరిక నెఱవేఱెను. ఎట్లన, అంజో దేశపుఁ ప్రభువైన పిలిప్పు స్పెయినురాజుగా నొప్పుకొనఁబడెను. ఇట్టి ముగింపు వింతగా జరిగెను. 1713వ సం॥న జర్మను చక్రవర్తి చనిపోయెను. స్పెయిన్ దేశమునకు రాజుగా నియమింపఁబడుట కుండిన యతని కొడుకును ఆస్ట్రియా ప్రభువునైన చారల్సు జర్మను చక్రవర్తి యాయెను. ఈ యుద్ధముయొక్క మొదటి యుద్దేశ ప్రకార మతఁడు స్పెయిను దేశపు రాజుగా నియమింపఁబడియుండి నట్లయిన అతఁ డందఱు రాజుల

కంటె బలవంతుఁడై యందఱికిఁ గొడవుగాఁ జేయును. కాఁబట్టి యూరోపు ఖండపు రాజు లిట్టి యేర్పాటున కొప్పుకొనక లూయి మనుమఁడయిన ఫిలిప్పును (అంజో ప్రభువును) స్పెయిన్ రాజుగా నియమించిరి. 1713వ సం॥న జరిగిన యూట్రెక్టు ఒడంబడికవలన యుద్ధము ముగిసినది. ఫ్రాంసు దేశమునకు సంబంధించిన వారు ఆస్ట్రియా ప్రభువైన ఆర్చిడ్యూకు చార్లెసు అను వానిని స్పెయిను దేశమునకు రాజునుగా నేర్పఱచిన యెడల ఫ్రాంసు దేశమునకును స్పెయిను దేశమునకును కూడిక పూర్ణముగా నుండదని పోరాడుచుండిరి. 1715వ సం॥నఁ బదునాల్గవ లూయి చనిపోయెను.

ఫ్రాంసుదేశముయొక్క స్థితి.

203. పదునాల్గవ లూయి పాలించిన కడపటి ముప్పది సంవత్సరములయందు ఫ్రాంసు దేశము మిక్కిలి యున్నతమయిన స్థితియం దుండెను. కవులా కాలమును మంచి కాలమని చెప్పిరి. కాల్బర్టు మంత్రియొక్క బలముచేత వ్యాపారము చక్కఁగా వృద్ధి నొందినది. దక్షిణఫ్రాంసునం దదివఱకు క్షీణదశయం దుండిన పట్టు వస్త్రముల నేఁతయు కంబళ్ళ నేతయు నభివృద్ధిపొందినది. నావల సంఖ్యయు నభివృద్ధియైనది. నవీనస్థలము లేర్పఱచఁబడినవి. ఫ్రాంసుదేశపు వ్యాపారస్థులు ఆ దేశపు సరకుల నితర దేశములకుఁ దీసికొని వెళ్ళి యమ్ముచుండిరి.

రాజపరిజనమువారి యొక్క నడవడికలు.

204. మఱియు నీ కాలమునందు ఫ్రాంసుదేశపు దొరతనమువారు పూర్వ మెన్నఁడు నెఱుగనట్టి చాతుర్యమును గనఁబఱచిరి. విశాలమయిన కట్టడములును, వెలగల పుస్తక భాండాగారములును, శ్రేష్ఠమయిన కావ్యములును వస్తుశాస్త్రములును, వస్తు పరిశీలన విషయమయిన యేర్పాటులును, పాఠశాలలును ఎక్కడఁ జూచినను ఈ రాజ్యముయొక్క గొప్పతనమును జూపినవి. మఱియు సామాన్య జనులు నాగరికతయు నాజూకును గలవా రయిరి. మఱియు వారి నడవడులు యూరోపు ఖండమంతటిచేత నవలంబింపఁబడినవి. ఇప్పటినుండి ఫ్రెంచివారి నడవడులు, వారి వాడుకలును గొప్పగా నెంచఁబడి

నవి. మనుష్యులయొక్క మంచి నడవడిక, గౌరవముగా మాటాడుట, గొప్ప వారు డంబముగా నుండకుండుట యూరోపు ఖండమును శాశ్వతముగా లోఁబఱుచుకొనెను. శాశ్వతముగా నిట్టి మంచి గుణములు దేశమందు వ్యాపించినవి. మఱియు ఫ్రెంచి భాషయు ఫ్రెంచి నాగరికతయు. యూరోపు ఖండము కడవఱకును వ్యాపించినవి.

ఆ కాలముయొక్క నిజమయిన స్థితి.

205. బాహ్యవిషయములయం దింత గొప్పగా నభివృద్ధి కలిగినను ఫ్రెంచి దేశస్థులు రాజ్య తంత్ర విషయమునందుఁ గాని నీతివిషయమునందుఁగాని యంత యభివృద్ధిని జూపరయిరి. బాహ్యవిషయములయందు మాత్రము గొప్పతనమును జూపుటచేత లూయి చక్రవర్తి కాలము మంచి కాల మని యెంచుట తప్పు. ఆ కాలము మేడి పండువలె పైకిఁ జూచుటకు మనోహరముగా నుండెనే కాని లోపల నంతయుఁ గుళ్ళియుండెను. రాజ్యప్రభుత్వము పైకిఁ జూచుటకు మాత్రము నాజూకుగాఁ గనఁబడినను, అది పట్టి తూర్పు దేశపు నిరంకుశ ప్రభుత్వమును బోలియుండెను. లూయిరాజు ,,తానే రాజ్యము'' అని చెప్పుకొనిన వాక్యమునుండి ఆ కాలపు రాజ్యనీతి తెలియఁగనగును. మనము ఆ రాజు చేసిన గొప్పయుద్ధములను, గెలుపులను జూచి యతనిని గొప్పగాఁ దలంతుము. అట్లు కాదు; ఆ యుద్ధములును, గెలుపులును జనులను పీడించి పుచ్చుకొనిన యధికమయిన పన్నుల మూలమునను బొందఁబడినవి. ఆ పన్నులను జెల్లింపలేక కాపువారందఱును రైతులును పాఱిపోయిరి. నాజూకయిన తరహాలు పైకిఁ గనఁబడినను జనులు నీతి లేని వారయి యుండిరి. ఆ కాలపు గ్రంథములు చక్కగానే వ్రాయఁబడినవి. గాని నీతిబాహ్యము లయినవిగను, ముఖస్తోత్రములుగను నుండెను. కవులును, చిత్రపటములు వ్రాయువారును లూయి రాజువద్ద జీతమును బుచ్చుకొని భట్రాజులవలెనే పొగడుచుండిరి.

ఆ కాలముయొక్క మనుష్యకృత్యములు.

206. ఆ కాలమునందు కవనమునందును, మాటలయందును నడవడులందును, మఱియు నన్ని విషయములయందును కపట మధికముగా నుండెను. ఏదియు నైజరూపమునందుఁ గనఁబడదయ్యెను. ఆ రాజు కాలమంతయు నొక నాటకమై యుండెను.

నాగరికతయొక్క వృద్ధి.

ఆ శతాబ్దముయొక్క స్వభావము.

207. యూరోపుఖండముయొక్క నాగరికతాచరిత్రయందుఁ బదునేడవ శతాబ్దము మిక్కిలి ప్రసిద్ధమయినది. ముందటి శతాబ్దమునందు గొప్ప మార్పు ఆరంభమయి యీ శతాబ్దమునందు మఱియు నధికమయినది. గొప్ప వస్తుశాస్త్ర సంబంధమయిన విషయములు కనిపట్టఁబడినవి. తత్వశాస్త్రవిషయమునందు గొప్ప యభివృద్ధి కనఁబడినది. గొప్ప గొప్ప గ్రంథములు వ్రాయఁబడినవి. అన్ని విషయములును వృద్ధి పొందినవి.

బేకను శాస్త్రియు అతని తత్వశాస్త్రము.

208. ఈ కాలమునందు మొదట ననుమానసంబంధమయిన (Inductive) వాద మేర్పడినది. తత్వశాస్త్రము నందు నొక గొప్ప మార్పు కలిగెను. అరిస్టాటల్ అను వాఁడు పాతకాల వారికి మిక్కిలి యుపయోగము లేనట్టు వాదమునకు బదులుగాను నున్న స్వభావమును జూచి యనుభవమును బట్టి తెలిసికొనకుండనే యన్ని కారణములను నూహించుకొనుటకు బదులుగాను, నవీనమైన యనుమానసంబంధమయిన వాద మేర్పడెను. (అనగా కారణము లేనిదే యే సంగతి నమ్మకుండుట). ఇంతకు ముందు వాదములు వట్టి యోచనలతో సంబంధ పడి యుండెను. నిజమయిన లోకమునకు సంబంధము లేక యుండెను. ఇట్టి యనుమాన సంబంధమయిన వాదము నేర్పాటు చేసిన వాఁడు బేకన్ శాస్త్రి

డెస్కార్టీసు.

209. ఈ క్రొత్త వాదము ముఖ్యముగా ఫ్రెంచి తత్వశాస్త్రజ్ఞుఁడైన డెస్కార్టీసువలన నేర్పడినది. అతఁ డన్ని విషయములయందును సందేహము కల వాఁడయి యన్ని వస్తువులను చేసికొని పరిశీలించి వాదించుచుండెను. అయిన నిట్టి క్రొత్త యేర్పాటులు గల తత్వశాస్త్రమును గనిపెట్టిన వాఁడు ముఖ్యముగా డెస్కార్టీసు అను ఫ్రెంచి తత్వశాస్త్రి: అతఁ డీ ప్రకారము వాదించెను. నేను బ్రతికి యున్నా నని తలఁచెదను. అయిన నే నిట్లు బ్రతికి యుండుట నావలనఁ గాదు; నాకు సం

బంధించిన మఱియొక శక్తివలనఁ గాఁబట్టి వాయొక్క యుత్పత్తికిఁ గారణభూతములయినవి అనుమానమున గుఱించిన నాతలంపులకంటె మిక్కిలి లోపరహితముగా నుండవలయును.

210. ఇతని కంటె తెగువతో హాలండు దేశమునకుఁ జేరిన స్పైనోజా యను యూదుఁడు పని చేసెను. అతఁ
స్పైనోజా. డొక విధమయిన వాదము మూలమున లోకమునం దుండెడి ప్రతి వస్తువును, అంతము లేని యొక యాదివస్తువు నుండి కలిగిన దని చెప్పెను. అట్లు చెప్పుటవలన నతఁడు నాస్తికుఁ డని యనేకులు చెప్పిరి గాని యతఁడు నిశ్చయముగా మంచి వాఁడును సత్యవంతుఁడునయి యుండెను. అతని వాదము చక్కగా నెఱిఁగిన వారికిఁ గ్రొత్తగాను రసవంతముగను నుండెను.

211. జ్యోతిష విషయమునందుఁ గలిలియో మొదటి వాఁడు. అతఁడు పదునేడవ శతాబ్దారంభమునందు గ్రహ
కెప్లరు న్యూటన్. గతులను వానిచుట్టు నుండు నుపగ్రహములను గనిపట్టెను. అతనికి వెనుక కెప్లరు జ్యోతిషశాస్త్రజ్ఞుఁడు గ్రహగతులనుగూర్చిన మూఁడు ముఖ్యసూత్రములను గనిపట్టెను. ఆయనకు వెనుక న్యూటన్ అను జ్యోతిషశాస్త్రజ్ఞుఁడు, ఆయన మొదటఁ గని పెట్టిన సూత్రములను సమగ్రము చేసెను. అతఁడు లోకము కడవఱకు నుండినట్టి యాకర్షణ శక్తిని గనుఁగొనెను. ఆ విషయము తెలియుటవలన లోకమునుగూర్చి యనేకవిషయములు తెలిసినవి. వెలుతురును గూర్చియు రంగులనుగూర్చియు నతఁడు చెప్పిన విషయములు దృగ్శాస్త్రమునకు మూలసూత్రము లయినవి. మఱియు నతఁ డొక వస్తుశాస్త్రము నేర్పాటు చేసెను. మఱియు నతఁడు మహాగణితమునకు సంబంధమయిన మఱియొక మూల సూత్రమును గనిపెట్టెను. అదే కాలమున లెబ్నిట్సు అను జర్మన్ గణితశాస్త్రి అదే సూత్రమును మఱియొక మార్గమునఁ గని పట్టెను.

212. జ్యోతిషవిషయమునందుఁ గనిపట్టఁబడిన మూల సూత్రములను బట్టి నాఁల నడుపు శాస్త్రమునం దభివృద్ధి
ఇతరములైన గొప్పవారి కనఁబడెను. నేపియరు అను నాయన సంవర్గమాన
పేర్లు. మను (Lograthims) గణితవిశేషము నేర్పాటు

చేసి గణించు మార్గమును సంగ్రహముగాఁ జేసెను. ఫ్లారన్సు పట్టణమునకుఁ జేరిన టారిసెల్లి యను వస్తుశాస్త్రజ్ఞుఁడు జలయంత్రశాస్త్రమును (Hydraulics) వాయుభారశాస్త్రమును (Barometer) గనిపట్టెను. మఱియు 1628వ సంవత్సరమున హార్వి యను నాయన యిరువది సంవత్సరముల పరిశీలనముమీఁద రక్తము దేహమునందుఁ బాఱుచున్న దను విషయమును గనిపట్టెను.

వస్తుశాస్త్రసంఘములు.

213. 1662వ సం॥న రెండవ చార్లెస్సు ఇంగ్లండునందు వస్తుశాస్త్రసంఘము నొక దానిని నేర్పాటు చేసెను.
వస్తుశాస్త్రసంఘములు. అట్టి యేర్పాటు లన్ని రాజ్యములయందును జేయఁబడినవి. ఖాంద్రు అను రసవాదశాస్త్రి 1677వ సం॥న భాస్వర మను వస్తువును గనిపట్టెను.

ఫ్రాంసుదేశపు నాటకము.

214. పదునేడవ శతాబ్దమునందు కావ్యగ్రంథములు కూడ విశేషప్రసిద్ధముగ వ్రాయఁబడినవి. ఫ్రెంచివారు
ఫ్రాంసువారియొక్క అందఱికంటె నభివృద్ధిని జూపిరి. పదునాల్గవ
నాటకములు. లూయి కాలమున ఫ్రెంచి నాటక ముత్పన్న మందినది. అట్లు వ్రాసిన వారిలో కార్నెలి, రాసీను ప్రసిద్ధులు. మొలేరి యను మఱొక నాటకకారుఁడు కామెడీ యను నాటకమును వ్రాసి ప్రసిద్ధి చెందెను.

215. ఈ కాలమునందు, ఫ్రాంసు దేశములోఁ బ్రసంగము చేయు వారిలో గొప్ప వా రుండిరి. బాస్వెట్టు,
ఇతరగ్రంథకర్తలు. మాసిలన్, బోర్డులో అను వారు గొప్పవారు. టలిమాకు అను గ్రంథమును వ్రాసిన ఫెనిలన్ అను వాఁడు గొప్ప మతగురువయి యుండెను. పాస్కల్ అను నాయన బిడ్డగా నుండు నప్పుడే గణితమునందు ననేకవిషయముల నెఱిఁగిన వాఁడయి పెద్ద వాఁ డయినపుడు గొప్ప గణితశాస్త్రి యాయెను.

రాఫ్‌ఫ్యూఖో, బాయిలో, లాఫాంటేన్, అను వారు మిగిలిన ప్రసిద్ధు లయిన గ్రంథకర్తలు.

చిత్రవిద్యలు.

216. చిత్రవిద్యలు 17వ శతాబ్దమునందుఁ బదునాఱవ శతాబ్దమునకంటెఁ దక్కువగా నుండినను గొందఱు గొప్పవారు మాత్ర ముండిరి. రూబెన్సు అనునాయన మిషజ్ శాఖకుఁ జేరిన చిత్రకారకులలో శ్రేష్ఠుఁడు. అతని శిష్యుఁడయిన వాండైక్ ఇంగ్లండునం దుండి గొప్ప పేరు పొందెను. అదే శాఖకుఁ జేరిన వారిలో రాంబ్రాంటు మఱియొక గొప్ప వాఁడు.

చిత్తరువులు వ్రాయు మఱికొందఱు.

217. స్పెయిన్ దేశపు చిత్రలేఖకులయందు మూరిల్లో మిక్కిలి గొప్పవాఁడు. ఇటలీయందు సాల్వేటర్ అను చిత్రకారకుఁ డుండెను. ఈ కాలమునం దింగ్లండులో గొప్ప చిత్రలేఖకు లెవరును లేరు

పదునేడవ శతాబ్దమునందు యూరోపు జనుల స్థితి.

218. ఈ శతాబ్దమునందు జనులయొక్క స్థితులను చెప్పుటకుఁ జాల స్థలము పట్టును కాఁబట్టి, మనకు ముఖ్యముగా సంబంధపడిన యింగ్లీషు వారి స్థితినిగూర్చి యిక్కడఁ జెప్పఁబడును.

ఇంగ్లీషు ఘనులును, మత గురువులును.

219. ఇంగ్లీషు ఘనులును మత గురువులును:—పల్లెటూళ్లలో నుండు వా రిప్పటి వారివలెఁ జదివిన వారయి యుండక మోటువా రయి యుండిరి. వారు తమ యూరిని సాధారణముగ విడిచి ప్రయాణము చేయుట లేదు. వా రెల్లప్పుడును దమ పొలములను జూచుకొనుచు, తీరిక యున్నప్పు డాడుకొనుచు, చుట్టు పట్ల వ్యాపారస్థలములకు నక్కఱ గలిగినపుడు పోవుచు, సాయంకాలములయందుఁ జక్కగా మత్తుగొను చుండిరి. ఆఁడు వారికి వంట తప్ప మ ఱే పనియుఁ దెలియదు. పల్లెటూరి మతగురువులు చాలఁ దక్కువ స్థితియం దుండిరి.

వ్యవసాయము.

220. పంటకాపులు: వీరు అనేకులును బలము గల వారు నయి యుండిరి. స్టూవర్టు పాలించిన కాలమున నేఁడింట నొక పాలు వ్యవసాయజీవనము గల వా రుండిరి.

వీరు స్వతంత్రతాబుద్ధి గల వారును, ప్యూరిటను సిద్ధాంతము నవలంబించు వారునై యుండిరి. స్వదేశకలహముల కాలమున వారు ముఖ్యమయిన సైనికులయి యుండిరి.

కూలి పనివారు.

221. కూలి పనులు చేసి జీవనము చేయు వారినిగూర్చి మన కేమియుఁ దెలియదు. వారిలో ముప్పాతిక మంది కొక పాలు వ్యవసాయమునందుఁ బూనియుండిరి. వారి కూలి వారమునకు రెండు లేక మూడు రూపాయలయి యుండెను. వారు ముఖ్యముగా రై, బార్లి, ఓట్సు వీనిని దిను చుండిరి.

జనులయొక్క మొరటు తనము:

222. ఇంగ్లీషు వారు మోటు తరహా వారయి యుండిరి. వారియొక్క దినచర్యలను గమనించిన వారి క దేమియు వింతగాఁ గనఁబడదు. యజమానులు సేవకులను గొట్టుచుండిరి. భర్తలు భార్యలను బ్రతిదినము కొట్టుచుండిరి. ఉపాధ్యాయులు పిల్లవారికిఁ జదువు చెప్పుటకు బెత్తమును ముఖ్యసాధనముగా నెంచిరి. జనులు అన్ని విధములయిన వెఱ్ఱి జగడములయందుఁ బూని యుండిరి. ఎవరికయినఁ గండ్లు దీసినట్టయిన లేక వేళ్ళు తెగఁగొట్టినట్టయిన దానిని జూచి సంతోషించిరి. శిరశ్ఛేదము చేయునపుడు అందఱును సంతోషముతోఁ జూడ వెళ్లిరి. చెఱసాల లెప్పుడును నిండియుండినవి.

దారి ప్రయాణములు.

223. ఆ కాలమునందుఁ బ్రయాణమునకు వీలులు చాలఁ దక్కువయి యుండెను. బాటలు మిగులఁ జెడిన స్థితియం దుండెను. ప్రయాణపుఁ గాలువ లను మాట లేదు. ఆ కాలమం దే విధమయిన బండియం దైనను బ్రయాణము చేయుట యసాధ్యమయి యుండెను. భాగ్యవంతులు సొంతమయిన కోచి బండ్లలోఁ బ్రయాణము చేయుచుండిరి. బండికి ఆఱు గుఱ్ఱములనయిన గట్టినఁ గాని బండ్లు పోవుట కష్టమయి యుండెను. తపాల సంచులు గుఱ్ఱములమీఁదఁ దీసికొని పోఁబడుచుండినవి. గ్రామములయందు వారమున కొక తూరి మాత్రము జాబుల నిచ్చుచుండిరి. 1663వ సం॥న టోలు గేట్లు కట్టుటచేఁ బాటలు కొంత చక్కఁ

బడినవి. బాటలు చెడ్డవయి యుండుటయే గాక దొంగలు గూడ నధికముగా నుండిరి.

224. జను లా కాలమునందు విశేషవిద్య నభ్యసింపలేదు.
ఇప్పటివలె వార్తాపత్రికలును లేవు. ముద్రాక్షరశా
విద్యావిషయము, కృషి. లలు లండన్ పట్టణమందును, ఆక్సుఫోర్డు, కేంబ్రిడ్జి
పట్టణములయందును మాత్ర ముండినవి. ఆఁడువారికిఁ
జదువు చెప్పింపలేదు.

225. ఇప్పుడు ప్రసిద్ధముగా నింగ్లండునందు జరుగుచుండు చేతి
పను లప్పు డారంభస్థితియం దుండెను. రోమ
పరిశ్రమలు. వస్త్రముల నేఁత ముఖ్యముగా నుండెను. ప్రత్తి వస్త్ర
ములు గాని నార వస్త్రములు గాని విశేషము చేయఁ
బడలేదు. గనులలో లోహములు నెత్తుట యను మాట గనఁబడదు.

Chapter V.

పదునెనిమిదవ శతాబ్దముయొక్క చరిత్ర.

Section I.

England under the Georges.

226. ఆన్ రాణి —1702వ సం॥న మూడవ విల్లియం చనిపోవుటకును, ఇంగ్లండు దేశచరిత్రను జెప్పి యయినది. అతనికి వెనుక రెండవ జేమ్సురాజు కూఁతురైన ఆన్ రాణి సింహాసన మెక్కినది. ఆమె 1702 మొదలు 1714వఱకు రాజ్యమును బాలించినది.

మూఁడు ముఖ్యవిషయములు:—ఆమె కాలమునందు మూఁడు విషయములు ముఖ్యములయినవి. 1. స్కాట్లండు, ఇంగ్లండు దేశముల చేరిక. 2. మార్ల్బరో చేసిన గెలుపులు. 3. విగ్గులకును టోరీలకును జరిగిన కలహములు.

227. ఇంగ్లండునకును స్కాట్లండునకును నుండిన వైరము:—మొదటి జేమ్సు ఇంగ్లండు దేశపు రా జగుటచేతను రెండు రాజ్యము లొక్కటిగాఁ జేరినను ఆ రెండు దేశములును నిశ్చయముగ రెండు రాజ్యములయి యుండి రెండు పార్లమెంటులను గలిగియుండినవి. మఱియు

నప్పటి నుండి స్కాట్లండు దేశస్థులకు ఇంగ్లండు దేశము నెడల నొక విధమయిన యతృప్తియు, చూపోపమియుఁ బెరుఁగుచుండెను. ఇట్టి యతృప్తి యధికమగుటవలన 18వ శతాబ్దారంభమున రెండు రాజ్యములును వేఱుపడున ట్లుండెను. స్కాట్లండు దేశస్థులు యుద్ధమునకు సన్నద్ధులు కూడ నయిరి.

228. ఇరు కక్షులయందును గొందఱు బుద్ధిమంతులు చేరి 1707వ
సం॥న నొక యొడంబడిక నేర్పాటుచేసిరి. దాని
రెండు దేశముల చేరిక ప్రకారమే రెండు రాజ్యములును గ్రేటు బ్రిటను
1707. అను నామముతో నొక్క రాజ్యముగాఁ జేయఁబడి
నవి. ఆ యొడంబడిక జరుగుటయే స్కాట్లండు
దేశముయొక్క మంచి కాలమున కారంభ మని చెప్పవలయును.

229. ఆన్ రాణి రాజ్యము చేసిన కాలమునందు స్పెయిన్
దేశముయొక్క ప్రభుత్వమునుగూర్చిన యుద్ధము జరు
యుట్రెక్ట్ యొడంబడిక గుచుండినది. దీనినిగూర్చి ముందే చెప్పఁబడి
1713. యున్నది. ఈ యుద్ధమునందు మార్ల్బరో ప్రభువు
ఫ్రాంసు దేశపు గర్వము నణఁచెను. ఆ యుద్ధమును
యుట్రెక్ట్ ఒడంబడిక 1713వ సంవత్సరమునందు ముగించినది.

230. ఆన్ రాణి రాజ్యము చేసిన కాలమంతయు రాజ్యము
నందలి యధికారమునుగూర్చి విగ్గులకును, టోరీల
విగ్గుల టోరీల కును, గొప్ప వాదము జరుగుచుండినది. ఆన్
కలహములు. రాణి టోరీల యభిప్రాయము కలదయి యుండినను,
చాల కాలము విగ్గులలోఁ జేరిన మంత్రులకు లోఁ
బడి యుండెను. ఈ రెండు కక్షుల వారికిని యుద్ధమునుగూర్చియు క్రైస్తవ సంఘమునుగూర్చియు జగడములు జరిగినవి. మార్ల్బరో ప్రభువుయొక్క యజమానత్వము క్రింద నుండిన విగ్గులు యుద్ధములు కావలయు నని చెప్పిరి. టోరీలు సమాధానము కోరిరి. విగ్గులు లోచర్చి సంఘము వారుగను టోరీలు హైచర్చి సంఘపు వారుగను నుండిరి. కడపట విగ్గులు ఓడిపోఁగా టోరీలు అధికారమును బొంది వారి యిష్టప్రకారము యుట్రెక్టు ఒడంబడికను జేసికొనిరి.

231. ఆన్ రాణి 1714వ సం॥నఁ జనిపోయినది. ఆమె తన మగని నాఁ శ్రేండ్లకు ముందే పోఁగొట్టుకొనినది. ఆమెకుఁ బదునేడుగురు బిడ్డలు పుట్టిరి గాని, ఒకఁడు కూడ బ్రతుక లేదు. ఆమె యంత బుద్ధి కలదియుఁ జదువుకొనినదియుఁ గాదు. ఆమెకు డంబ మను మాట లేకుండెను. ఆమె యెప్పుడును చింతతో నుండెను. ఆమె మంచి స్వభావము మంచి యంతఃకరణము కలదియు సత్యవంతురాలునయి యుండెను. గాన, ఆమె మంచి రాణి యని జనులచేత నెన్నఁబడెను. ఆమె కాలమునందు గొప్ప గొప్ప కావ్యములు వ్రాయఁబడినవి. ఈమెతో స్టూవర్టుల వంశము ముగింపునకు వచ్చినది.

ఆన్ రాణియొక్క నడవడిక.

232. ఆన్ రాణికి బిడ్డలు లేనందున మొదటి జేమ్సు రాజునకు సంబంధపడియుండిన హనోవరు ప్రభువైన జార్జి యను నాయన పార్లమెంటు వారిచే రాజుగా నియమింపఁబడెను. ఇతఁడు బ్రన్స్విక్కు వంశపు రాజులలో మొదటి వాఁడు. ఈ వంశపు రాజు లిప్పటికిని ఇంగ్లండును బాలించుచున్నారు.

ఆన్ రాణికిఁ దరువాత వచ్చిన ప్రభువులు.

233. మొదటి జార్జి రాజు జెర్మని దేశస్థుఁడు. అందువలన నతఁ డింగ్లీషు మాటలాడ లేక పోయెను. అతఁడు సింహాసన మెక్కినప్పుడు, ఏఁబది నాలు గేండ్ల వాఁడు. అతఁడు చూచుటకు మోటు వాఁడుగా నుండెను. అతనికిఁ జదువు రాదు. అతనికిఁ దుచ్ఛమయిన యాశ లుండినవి. అతని భార్య యేదో యొక చెడ్డనడత నిమిత్తము చెఱలో నుంచఁబడెను.

మొదటి జార్జి రాజ్యమునకు వచ్చుట.

మొదటి జార్జి.	1714—1727
రెండవ జార్జి.	1727—1760
మూడవ జార్జి.	1760—1820
నాల్గవ జార్జి.	1820—1830
నాల్గవ విల్లియం.	1830—1837
విక్టోరియా రాణి.	1837—1901
ఏడవ ఎడ్వర్డు చక్రవర్తి.	1901—

234. మొదటి జార్జి జెర్మను దేశస్థుఁడయి యుండుటఁబట్టి తన స్వరాజ్యమయిన హనోవరునుగూర్చి తలంచెనే కాని యింగ్లండునుగూర్చి కొంచెము కూడ లక్ష్యపెట్టినవాఁడు కాఁడు. ఇందువలన రాజ్యప్రభుత్వమునుగూర్చి చిక్కులు కలిగినవి. అతఁడు విగ్గులవలన రాజుగా నియమింపఁబడెను. గనుక వారిలోనుండి తన మంత్రిని నియమింపవలసి వచ్చెను. టోరీల ముఖ్యులు చెఱలోఁ బెట్టఁబడిరి. అందుమీఁదటఁ బెద్ద కలహములు కలిగినవి. ఏలయనిన జనులు టోరీలను ప్రేమించిరి. అందుమీఁదట రాజ్యములో ననేకులు రెండవ జేమ్సు కొడుకయిన జేమ్సును రాజుగాఁ జేయవలయు నని కక్ష కట్టిరి.

మొదటి జార్జి కాలమునందు రాజకీయ వ్యవహారములు.

235. ప్రిటెండరు—ఇతఁడు మూడవ జేమ్సని పేరు పెట్టుకొనెను. ఇతఁడు ఇంగ్లండు స్కాట్లండు దేశముల రాజగుటకు తనకు హక్కు గలిగి నటుల నటించెను. ఇతని పక్షము వారు యాకోబీయు లని పిలువఁబడిరి. పదునాల్గవ లూయి ఇతనికి సాయముచేయునట్లు వాగ్దానము చేసెను. గాని యతఁ డకస్మాత్తుగాఁ జనిపోయెను. మూడవ జేమ్సు తనయొక్క పక్షమం దున్న వారిని నమ్మి ఇంగ్లండు దేశమునకు వచ్చి రెండు మూడు యుద్ధములలో నోడిపోయి దేశమును విడిచి వెళ్లెను.

ప్రిటెండరు, అతని దండయాత్ర.

236. మొదటి జార్జి కాలమున గొప్ప సంగతు లేవియు లేకుండినను, ఒక నష్టకరమయిన విషయము జరిగినది. లాయను స్కాట్లండు దేశస్థుఁడు ఫ్రాంసుదేశమునందు మంత్రియై యుండి యా దేశమునందుఁ గొన్ని వ్యాపారసంబంధమయిన యేర్పాటులు చేసెను. వానివలన మొదటఁ గొంత లాభము కలిగెను. గాని తుదకుఁ జాల నష్టము గలిగినది. అటువంటి వెఱ్ఱి యింగ్లీషువారికిని గలుగఁగా, వారు సౌత్ సీ స్కీం అను నేర్పాటును జేసిరి. అది కూడ కొంత కాలమువఱకు

దక్షిణ సముద్రపు ఏర్పాటు.

లాభకరముగా నుండినది. గాని యంతకాలములో నష్టములు విశేషముగాఁ గలుగుటచే జనులు దుఃఖములో మునిఁగిరి. రాజ్య ప్రభుత్వము వారు మిక్కిలి కష్టముతో వారి నష్టములను దమపైన వేసికొని జనులను రక్షించిరి.

రెండవ జార్జియొక్క స్వభావము.

237. మొదటి జార్జి కుమారుఁడైన రెండవ జార్జి 1727వ సంవత్సరమునందుఁ దన నలుబదియైదవ యేఁట సింహాసన మెక్కెను. ఇతఁడు కొన్నేండ్లు యింగ్లండునందుండినను ఇంగ్లీషు భాషను బాటిగా మాటలాడ లేకపోయెను.

వాల్పోల్.

238. 1742వ సం॥ వఱకు సర్ రాబర్టు వాల్పోలతని ముఖ్య మంత్రియయి యుండెను. అతఁడు విద్యాహీనుఁడును మోటువాఁడునయి యుండెను. అయిన నతఁడు బలముతో రాజ్యము చేసెను. అతఁడు మంత్రియై యుండినంతవఱకు లంచము లిచ్చుచుఁ బుచ్చుకొనుచునుండెను. అందువలన నతఁడు చెప్పినట్లు పార్లమెంటు వారు వినుచుండిరి.

నాలుగు గొప్ప యుద్ధములు.

239. ఈ రాజు కాలమునందు నాలుగు గొప్ప యుద్ధములు జరిగినవి. అవేవనిన:—(1) స్పెయిన్ దేశముతోడి యుద్ధము (2) ఆస్ట్రియా దేశపుఁ బ్రభుత్వమునుగూర్చిన యుద్ధము. (3) మూడవ జేమ్సు కుమారుఁడైన చార్లెసుతోడి యుద్ధము. (4) ఫ్రాన్సు దేశముతోడి యుద్ధము.

1. స్పెయిన్ దేశముతోడి యుద్ధము 1739వ సం॥న నారంభమయినది. అమెరికా దేశమందుండిన ఇంగ్లీషువారి నక్కడి స్పెయిన్ దేశస్థులు తొందర పెట్టినందున నింగ్లీషువారు స్పెయిన్ దేశముమీఁద యుద్ధమునకు లేచిరి. ఈ యుద్ధమువలనఁ గలిగిన లాభము లేమియుఁ గానరావు.

2. ఆస్ట్రియా రాజ్య ప్రభుత్వమునుగూర్చిన యుద్ధము 1741వ సం॥న ఆరంభమయినది. జెర్మను చక్రవర్తి యాఱవ చార్లెసు చనిపోయినప్పుడు తన రాజ్యమును దన కూఁతురయిన మరియ తెరీసా పేరిటఁ

జేసి యీ విషయమునుగూర్చి యందఱియొద్ద ననుమతిని బొంది చనిపోయెను. అట్లు చనిపోయినతోడనే జెర్మన్ రాజ్య ప్రభుత్వమునుగూర్చి యామెకును బవేరియా ప్రభువైన చార్లెసుకును తగవులుపడెను. ఆమెను చక్రవర్తినిగా నొప్పుకొనునట్లు చెప్పిన ప్రష్యా ప్రభువును, ఫ్రాన్సు దేశపు రాజునైన పదునయిదవ లూయియు చార్లెసు ప్రక్కన చేరిరి. ఇంగ్లీషువారు మరియ తెరీసా తట్టుచేరిరి. ఈ యుద్ధమందుఁగూడ నింగ్లీషువారి కేమియు లాభము లేక పోయెను. ఈ యుద్ధము 1748వ సం॥న అలిషపేలు ఒడంబడిక ప్రకారము ముగిసినది.

3. 1745వ సం॥న మూడవ జేమ్సు కుమారుఁడయిన చార్లెసు ఎడ్వర్డు ఫ్రెంచివారి సాహాయ్యమును పొంది యింగ్లండు దేశముతో యుద్ధమునకుఁ బూనుకొనెను. అయిన నతఁడు కుల్లోడన్ అను నూరియొద్ద జరిగిన యుద్ధమునం దోడిపోయెను.

4. ఫ్రాన్సు దేశముతోడి యుద్ధము. ఇది యమిరికా ఖండమునందుండునట్టి యింగ్లీషువారికిని ఫ్రెంచివారికిని ఉండిన స్థలములను గూర్చిన వాదము మీఁద జరిగినది. అది 1755 సంవత్సరమున నారంభమయి మూడవ జార్జి కాలమునందుగూడ జరుగుచుండెను. కడపట నా యుద్ధము 1760వ సం॥ పారీసు ఒడంబడిక ప్రకార మాగినది. ఈ యొడంబడికవలన కనడా దేశము యింగ్లీషువారికిఁ జేరినది.

పిట్టు అను మంత్రి.

240. రెండవ జార్జి రాజ్యము చేసిన కడపటి కాలమునందు విల్లియం పిట్టు అను నొక గొప్పరాజ్య తంత్రజ్ఞుఁడుండెను. అతఁడు 1708వ సం॥న బుట్టి యాక్సుఫోర్డు సర్వకళాశాలయందుఁ జదివి కొంత కాలము యుద్ధములో రౌతైయుండి యటు వెనుక పార్లమెంటు మెంబరాయెను. ఆ కాలమునందు తనయొక్క బుద్ధి చాతుర్యములచేత రాజ్య ప్రభుత్వ కాలములను నడపెను. అతఁడు తన బుద్ధినంతయు నుపయోగించి యమిరికాయందును ఇండియాయందును, ఇంగ్లండు బలమును హెచ్చించెను. అతనియొక్క శ్రేష్ఠమయిన బుద్ధివలనను రాజ్యమును బాలించుటయందుఁ గనుపఱచిన గొప్పదనమువలనను ఇంగ్లండు యూరోపునందు మొదటి రాజ్యమాయెను.

మూడవ జార్జి కాలము నందు యింగ్లండు యొక్క స్థితి.

241. మూడవ జార్జి 1760వ సం॥న సింహాసన మెక్కెను. విలియం పిట్టుయొక్క బుద్ధి బలములవలన నింగ్లండు లోకములో మొదటి రాజ్యమాయెను. వానిని నిశ్చయముగ నింగ్లీషు రాజని చెప్పవచ్చును.

మూడవ జార్జియొక్క స్వభావము.

242. అతఁడు ముగ్గుర జార్జిలలో శ్రేష్ఠుఁడని చెప్పవలయును. అతఁడు సత్యవంతుఁడును రాజ్య ప్రభుత్వమునందక్కర గలవాఁడును, రాజ్యముయొక్క మేలును గోరిన వాఁడునై యుండెను. అయిన నతఁడింత బుద్ధి గలవాఁడు కాఁడు. చాలాకాలము వెఱ్ఱితనము గలవాఁడయి కడపట 1710 సం॥న వెఱ్ఱిపట్టి 1820 సం॥న మృతుఁడయ్యెను.

అమెరికా దేశమందు జరిగిన సంగతులు.

243. ఈ కాలమునందు అమెరికాఖండమునందు ముఖ్యమయిన విషయములు జరిగినవి. రాజు సింహాసన మెక్కిన 5 యేండ్లకు అమెరికా ఖండపు స్వతంత్రతా యుద్ధము ఆరంభమయ్యెను. ఇది గ్రెన్విలు మంత్రిగా నుండు కాలమునందు స్టాంపు ఆక్టు అను చట్టమును 1765వ సం॥న నేర్పాటు చేసెను. అటు వెనుక నీ పన్నును రద్దు చేసిరిగాని, ఇతర పన్నుల విధించిరి. అందువలన నమెరికనులకుఁ గోపము వచ్చి యుద్ధమునకుఁ బూనుకొని యింగ్లీషువారిని చక్కఁగా నోడించి తమ రాజ్యమును స్వతంత్ర రాజ్యముగాఁ జేసిరి.

హిందూదేశము జయించుట.

244. ఈ రాజు కాలమునందే యింగ్లీషు వారికిని ఫ్రెంచి వారికిని హిందూదేశమునుగూర్చి గొప్ప కలహము జరిగి కడపట నింగ్లీషువారు గెలిచిరి. హిందూదేశమునందు ఇంగ్లీషువారి బలము క్లైవువలనను నటు వెనుక వారన్ హేస్టింగ్సువలనను స్థిరముగా నేర్పడినది. ఫ్రెంచివారోడ గొట్టఁబడుటగాక స్వదేశ రాజులందరు జయింపఁబడిరి. వారి రాజ్యములును స్వాధీనపఱచుకొనఁబడినవి.

మఱి కొన్ని యితర విషయములు.

245. మఱియు నీ రాజు కాలమున పైని చెప్పిన విషయములు గాక ఫ్రాంసు రాజ్య సంబంధమయిన మారుబాట్లు

(French Resolution) జరిగినవి. అవి వేఱుగా చెప్పబడును.

SCETION 2.

246. ప్రష్యా దేశమును ఘనుఁడయిన ఫ్రెడరిక్కు రాజును. మధ్య కాలమునందు బ్రాండెన్‌బర్గు రాజ్యము జెర్మన్ రాజ్యములలో నొకటిగా నుండెను.

ప్రష్యాదేశముయొక్క ప్రారంభదశ.

247. దీనికి ప్రక్కన ప్రష్యాయను చిన్న రాజ్యముండెను. ఎలిజబెత్ రాణి యింగ్లండు రాజ్యమును పాలించినపుడీ చిన్న ప్రష్యా రాజ్యమును బ్రాండెన్‌బర్గు రాజులు తమ రాజ్యముతోఁగూడఁ గలుపుకొనిరి. ఆ దేశపు రాజులయొక్క గొప్పఁదనముచేతను, బుద్ధి చాతుర్యములచేతను, ఆ రాజ్యము త్వరలో వృద్ధిపొందెను. పదునేడవ శతాబ్దము కడపట బ్రాండెన్‌బర్గు రాజయిన మూడవ ఫ్రెడరిక్కు, స్పెయిను దేశపు ప్రభుత్వసంబంధమయిన కలహము జరిగినపుడు తాను జర్మన్ చక్రవర్తికి సైన్యసాహాయ్యము చేయునట్లు దానికి బదులుగాఁ దనకుఁ బ్రష్యాదేశము నిచ్చివేయుమని యడిగెను. 1701వ సం॥న నా ప్రకారమయి మూడవ ఫ్రెడరిక్కు ప్రష్యాదేశమునకు మొదటి రాజయి ప్రష్యాదేశపు మొదటి ఫ్రెడరిక్కని పేరు పెట్టుకొనెను. అతఁడు 1713వ సం॥ వఱకు రాజ్యము చేసి చనిపోయెను.

248. అతని వెనుక ఫ్రెడరిక్కు విల్లియం సింహాసన మెక్కెను. అతఁడు మిగుల దుర్మార్గుఁడును కఠినుఁడునునయి యుండెను. అయిన నతఁడు రాజ్యపు ధనమును నక్కరతోఁ జూచుకొనెను. అతఁడు శ్రేష్ఠమయిన సైన్యము నేర్పాటుచేసెను. ఆ సైన్య మతని కొడుకునకు బహు చక్కఁగా బనికి వచ్చెను.

ఫ్రెడరిక్కుయొక్క బాల్యము.

249. ఈ కొడుకే ఘనుఁడయిన ఫ్రెడరిక్కు. అతఁడు 1712వ సం॥నఁ బుట్టెను. దుర్మార్గుఁడైన యతని తండ్రివలన నతఁడు బహు క్రూరముగా శిక్షింపఁబడి రాజ్యమును విడిచి పారిపోయెను. మంచి రాజగుటకు నిది గురుతుకాక పోయినను అతనియందు నిజమయిన బలముండెను. కాఁబట్టి యతఁడు దన కాలమును వేచియుండెను. ఈ

మధ్య కాలమునందు నతఁడు గ్రంథములు వ్రాయు వాల్టేరు మొదలగు విద్వాంసులతో స్నేహము చేయుచుండెను.

అతఁడు సింహాసన మెక్కుట.

250. 1740వ సం॥న ఫ్రెడరిక్కు విల్లియం చనిపోవ రెండవ లేక ఘనుఁడయిన విల్లియం సింహాసన మెక్కెను. చిన్నప్పటినుండి అతనికి యుద్ధము చేయవలయునని యధిక ప్రీతియుండెను. తండ్రి యధికమయిన ధనమును మంచి సైన్యమును సిద్ధముచేసి చనిపోవుటచే నతఁడు యుద్ధమునకు వేచి యుండెను.

251. ఇతఁడు ప్రష్యాదేశపు రాజయిన సంవత్సరమునందే జెర్మనీ చక్రవర్తి యారవ చారల్సు చనిపోయెను. ఆయన కూఁతురు మరియ తెరీస్సా యను నామె ప్రెగ్మాటిక్ సాంక్షన్ అను చట్ట ప్రకారము చారల్సునకు వంశపరంపరగాఁ జేరిన రాజ్యమునకు అనగా బొహిమియ, హంగేరియ, ఆస్ట్రియ దేశములకు రాణియయ్యెను. జెర్మని దేశపు చిల్లర ప్రభువులు ఆమెను జర్మను చక్రవర్తినిగా నొప్పుకొనరయిరి. మరియు వారు రాజ్యము కొంత కొంత భాగము తమకుఁ జేరవలయునని చెప్పుకొన మొదలు పెట్టిరి.

ఫ్రెడరిక్కుయొక్క హక్కును అతనియొక్క నడవడి.

252. ఈ చిల్లర ప్రభువులలో ఫ్రెడరిక్కు రా జొకఁడుగదా? అతఁడు మరియా తెరీస్సా రాణియొద్దనుండి యొక భాగమును దీసుకొనవలయునని కోరెను. అతఁడు సిలిషియా దేశము తన పూర్వికులకుఁ జేరినదని చెప్పి దాని నాక్రమించుకొనఁ జూచెను. ఆ మాటయందు గొంతకూడా న్యాయములేదు. అయిన నతఁ డొక సైన్యమును దీసికొని సిలిషియాలో ప్రవేశించి మరియ తెరీస్సా రాణి సైన్యమును రెండు యుద్ధములలో నోడించెను. అందు మీఁదట మరియ తెరీస్సా రాణి సిలిషియా దేశము నతనికి నిచ్చివేసెను. దీనికి మొదటి సిలిషియ యుద్ధమని పేరు.

రెండవ సంవత్సరపు యుద్ధము. దానియొక్క ఫలము.

253. 1744వ సం॥న మరల యుద్ధ మారంభమాయెను. ఈ రెండవ సిలిషియన్ యుద్ధమునందు విశేష మేమియు జరుగలేదు. అటు వెనుక ఎనిమిది సంవత్సరముల వర

కిరుకక్షులవారును సమాధానముతోనుండిరి. ఈ ఎనిమిది సంవత్సరములయందు ఫ్రెడరిక్కు రాజు ప్రష్యాదేశమును బలముగల దానినిగాఁ జేసెను.

ఏడు సంవత్సరముల యుద్ధముయొక్క స్వభావము.

254. (a) 1756వ సం॥న ఏడు సంవత్సరముల యుద్ధ మారంభమాయెను. ఈ తూరి తప్పు ఫ్రెడరిక్కుది గాదు. మరియ తెరీస్సా రాణి ఫ్రాంసు దేశముతోడను, రుష్యాతోడను, సాక్సనీ, స్వీడన్ దేశములతోడను, ప్రష్యా దేశమును జయించి తమలో తాము పంచుకోవలయునని రహస్యముగా నొడంబడిక చేసికొనినది. ఇంగ్లీషువారు ప్రష్యా రాజుతట్టుఁ జేరిరి. ఇంగ్లీషువారి సహాయ్యము కూడి నంత బలము గలదిగా నుండలేదు. కాఁబట్టి ఫ్రెడరిక్కు నొంటరిగా నందరు శత్రువులతోఁ బోరాడవలసి వచ్చెను.

(b). ఫ్రెడరిక్కు యిట్టి కష్ట సముద్రము నే విధముగా నీదెనో యది లోక చరిత్రయందు యుద్ధ భాగమున మిక్కిలి ప్రసిద్ధమయినది. ఈ యుద్ధమునుగూర్చి సవిస్తారముగాఁ గ్రిందఁ జెప్పఁబడును. ఈ యుద్ధము జరిగిన వెనుక రెండు విషయములు తెలియబడినవి. (1) ఫ్రెడరిక్కురాజు గొప్ప సిపాయి యనియు లోకచరిత్రయందు ముఖ్యుఁడనియు నేర్పడినది. (2) ప్రష్యారాజ్యము క్రొత్త బలమాయెను. ఇది మొదలు ప్రష్యా రాజ్యము యూరపు ఖండమునందు నయిదు బలిష్ఠమయిన రాజ్యములలో నొకటిగా నొప్పుకొనఁబడెను. పూర్వీకపు రోమను రాజ్యము, ప్రష్యా రాజ్యము, ఆస్ట్రియా రాజ్యమని రెండు రాజ్యములాయెను.

ప్రష్యాదేశమునకు కలిగిన నష్టం మరల పూర్వీకపు స్థితికి వచ్చుట.

255. ఈ జరిగిన యుద్ధములయందును ఇరుకక్షులయందు 10 లక్షుల జనులు చచ్చి యుందురని తోచుచున్నది. ప్రష్యా రాజుకూడా చాలా నష్టపడెను. ఈ యుద్ధ మువలనఁ దన రాజ్యస్థులకుఁ గలిగిన నష్టమును సరి పెట్టుటకు నతఁడు మొదలు పెట్టెను. కూటికి లేని వారికి నతఁడు ధాన్యమును గింజలును యిచ్చెను. కాలిపోయిన యిండ్లన్నియు మరల గట్టఁబడినవి. సిలిషియా దేశమునం దారు సంవత్సరములవరకు పన్నులు చెల్లింప నక్కరలేదని మన్నించెను.

ఇతర భాగములయందు నదే విధమయిన యేర్పాటు చేసెను. తనతో కూడ యుద్ధము చేసిన సిపాయిలకు బహుమానములును చనిపోయిన సిపాయిల భార్యలకు బిడ్డలకు మంచి భరణములును ధాటిగా నిచ్చెను. వ్యాపారమును వృద్ధిపొందించునట్టి క్రొత్త యేర్పాటులు జరిగించెను. మొత్తములో ప్రష్యా రాజ్యము నతనిచే చక్కఁగా బాలింపబడి వృద్ధిపొందెను. దీనికి గొప్ప గురుతు యేమనగా రెండు లక్షల జన సంఖ్య గలిగినట్టు వంటిన్ని 6 లక్షల నాణెములుగల రాజ్యమును పుచ్చుకొని, జనిపోవు నప్పుడు 72 లక్షల నాణెములు పలువిధముల తృప్తి జెందిన 6 లక్షల జనమును విడిచి పోయెను.

ఫ్రెడరిక్కుయొక్క స్వభావము.

256. ఈ గొప్ప రాజు 1786వ సం॥న జనిపోయెను. ఇతఁడు చనిపోకముందు అమెరికాఖండమునందు సంఘీభవించిన రాజ్యములతో (United States) వ్యాపార సంబంధమయిన యొడంబడిక నొక దానిని జేసెను. అతడు నలువదేడు సంవత్సరములు రాజ్యము చేసి తన డెబ్బదైదవ సం॥న జనిపోయెను

అతఁడు గొప్ప సిపాయును, ధైర్యవంతుఁడును, మంచి బుద్ధి చాతుర్యములు గలవాఁడును, కష్టము లెన్ని వచ్చినను వెనుకఁ దీయని వాఁడునైయుండెను. అతఁడు తాను చేయు పని న్యాయమని, యన్యాయమని యాలోచించిన వాఁడు కాఁడు. అయిన నతఁడు తన లాభమును మాత్రము చూడక రాజ్యముయొక్క మేలు నెంచిన వాఁడు నిశ్చయముగ ఆ కాలపు రాజులందరిలో నతఁడన్ని విధముల శ్రేష్ఠుఁడని చెప్పుట తప్పుకాదు.

SECTION 3.

రుష్యాదేశపు చరిత్ర.

రుష్యాదేశమునుగూర్చి చెప్పుట.

257. పదునెనిమిదవ శతాబ్దారంభమువఱకు రుష్యాదేశపు చరిత్ర సున్న. ఇది యేల? రుష్యాదేశ వాసులయిన స్లవోనిక్కు జాతివారు ఆర్యులకంటె నే విధముగను దక్కువైన వారు కారు. మఱియు రుష్యాదేశము మొదటి కాలమునందే నాగరీకతగలదై యుండెను.

9వ శతాబ్దమునందే రుష్యారాజ్యము రూరిక్కు రాజువలన రాజ్యముగా జేయఁబడినది. 11వ శతాబ్దమునందు రుష్యా వారు క్రైస్తవులయిరి.

రుష్యాదేశముయొక్క నీచతనమునకు కారణము.

258. ఇంత యుండియు వారు యెందుకు వృద్ధిపొంద లేదనిన వారి దేశమును పలుమారు తూర్పునుండి మంగోలియ తార్తారు కొల్లఁబెట్టుచుండిరి కడపట నా మంగోలులలో ముఖ్యుఁడైన చెంగిస్‌ఖాను 13వ శతాబ్దమున నా రాజ్యమును బట్టుకొనెను రుష్యాదేశము మంగోలుల చేత రెండు మూడు శతాబ్దములవఱ కుండినది. మఱియు పోలు దేశస్థులును, లితూనియా దేశస్థులును దానిని పడమటి తట్టున ఆక్రమించుచుండిరి.

రష్యాదేశముయొక్క అభివృద్ధి.

259. కడపట ఇవాన్ వాసిలోవిట్సు అను చక్రవర్తి రష్యాను మంగోలుల స్వాధీనమునుండి తప్పించెను. ఆయన యెలిజబెత్ యింగ్లండు దేశమును బాలించిన కాలము నందుండిన వాఁడు. అప్పటికి రష్యా బలవంతమయిన రాజ్యముగా నైనది. అయినను దానికిఁ బడమర బాల్టిక్కు సముద్రముతో సంబంధము లేక పోలులు స్వీడను దేశస్థులుండిరి. దక్షిణమున నల్ల సముద్రమునకు నడ్డముగా క్రిమియా, టార్టారులు స్వాధీనత యందుండెను. అయినను బదునేడవ శతాబ్దాంతమున నొక గొప్పరాజు పుట్టి రష్యాను యూరోపుఖండమందు మొదటి రాజ్యములలో నొకటిగా జేసెను. అతఁడే ఘనుఁడయిన పీటరు.

260. పీటరు 1645వ సంవత్సరము మొదలు 1676వ సం॥ వఱకుఁ బాలించిన అలెగ్సిసుయొక్క కుమారుఁడు.

పీటరుయొక్క చరిత్రము. అతఁడు 1613వ సంవత్సరమున రష్యాకు జారుగా నియమింపబడిన రోమానాఫ్‌యొక్క కొడుకు. అతని వంశమునకే యిప్పటి రష్యా చక్రవర్తి చేరినవాఁడు. పీటరు రాజు 1672వ సంవత్సరమున బుట్టి 1682వ సం॥న దన యన్న యయిన యివాను అను నాయనతోఁగూడ రాజయ్యెను. ఇవాను మూఢుఁడయినందునఁ బీటరు వాని నతిక్రమించి 1689వ సం॥న రష్యాదేశమునకు ముఖ్య చక్రవర్తి యాయెను.

అతనియొక్క స్వభావము, ఉద్దేశము.

261. అతఁడీ కాలమునందు పొడుగుగను, పనివాఁడుగను, లోలుఁడును, వ్యభిచారియునై యుండినను, స్వభావముగ బుద్ధి బలములు గల వాఁడయి యుండెను. ఇట్టి బుద్ధి బలముల నతఁడు తనయొక్క లాభము కొఱకుఁగాని యుద్ధములయందుగాని యుపయోగింపక రాజ్యముయొక్క క్షేమముకొఱకును, మేలుకొఱకును నుపయోగింపఁ దలఁచెను. అతఁడు యుద్ధములఁ జేసెను గాని పదునాల్గవ లూయివలె యుద్ధముకొఱకు చేసిన వాఁడు కాఁడు. అతఁడు తన రాజ్యముయొక్క క్షేమమునుగూర్చి యట్టి యుద్ధములఁ జేయవలసివచ్చెను.

అతనియొక్క మొదటి యుద్దేశము.

262. తన రాజ్యమునకు సముద్రపు రేవు ఏ వయిపునను లేకుండుట గొప్ప కొరత యని తలంచి యా విషయమునందుఁ దన గమనమునుఁ బూన్చెను. 1696వ సం॥న తురుష్కులయొద్దనుండి ఆజాఫ్ యను పట్టణమును బట్టుకొని నల్ల సముద్రపు రేవునందు స్థలమును సంపాదించెను. ఇట్లు చేసి తురుష్కులఁ నోడించుటకుఁ బడవలను గట్టుటకుఁ దీర్మానించుకొనెను.

అతఁడు పడమర దేశము నకు పోవుట.

263. ఈ యుద్దేశముతో నతఁడు పడవలు కట్టు పనిని నేర్చుకొనుటకొఱకు ఇంగ్లండు దేశమునకును హాలండు దేశమునకును బ్రయాణము చేసెను. హాలండు దేశమునందు సార్దాము అను నూరి యందతఁడు సాధారణమయిన పడవలు కట్టు కంసాలిగానుండి దిన బత్యము తీసికొని యాయాదినము వంటచేసికొని భుజించుచుఁ బని నేర్చుకొనెను. ఈ పని మాత్రముగాక యతఁడినుప పని త్రాళ్లు పేను పని చాపలల్లుట మొదలగు పనులను నేర్చుకొనెను. అటు వెనుక నతఁడింగ్లండు దేశమునందుగూడఁ గొంతి కాలముండి యటు వెనుక దేశమునకు మరల వచ్చెను.

ఇతఁడు యింగ్లాండునకు 1698వ సంవత్సరమున పోయెను. విల్లియం యతని రాకడకు చాలా సంతోషించెను. అతఁడు రాజులవలె మర్యాదలు సలుపుకొనక యోడలుండు చోటులకు పోవుచు యోడలను సంబంధించిన ప్రతి విషయమును బాగుగ తెలిసికొనెను.

అతను సంఘ విషయమున చేసిన యేర్పాటులు.

264. అతఁడు తన రాజ్యమునకు మరలి వచ్చుటతో రాజ్యమును జక్కపెట్టుట కారంభించెను. వారు పూర్వము తొడిగికొని యుండిన యాసియాఖండపు పొడుగు చొక్కాయలను ధరించునట్లు చేసెను. మఱియు దాడీలుంచుకొను వారికిఁ బన్నులువేసి యా వికారమును గూడ నిలిపెను. అతఁడు ఖానుల బిరుదులను బలమును దగ్గించెను. అన్ని మతముల వారును నిర్బంధము లేకయుండిరి.

పీటరుయొక్క యేర్పాటు.

265. బాల్టిక్ సముద్రపు రేవు నొక దానిని సంపాదించుటకు నతఁడు ప్రయత్నించెను. ఈ సమయ మట్టి పనికి మంచి దయి యుండెను. దీనికి మూఁడేండ్లకు ముందు 1697వ సం॥న స్వీడెన్ దేశపు రాజు చనిపోయెను. అతనికి వెనుక నతని కొడుకు పదునేను సం॥ల వాఁడు సింహాసన మెక్కెను. అతఁడీ సమయమున నసహాయ్యుఁడయి యుండెను. కాబట్టి డెన్మార్కు, పోలెండు, రష్యాదేశపు రాజులు దానిని బంచుకొనఁ దలచిరి అయిన నీ పని వారెంచినంత సులభముగా నగునట్లు లేకుండెను. ఏల యనిన ఆ పిల్లవాఁడు మూఢుఁడు కాఁడు. యూరోపుఖండమునంతటిని జక్రములాగున వాడించిన పండ్రెండవ చార్లెస్ రాజు.

పండ్రెండవ చార్లెస్ చేసిన దండయాత్ర.

266. చార్లెస్ రాజు తన శత్రువులకుఁ గొంచెముగూడ సమయమిచ్చిన వాఁడు కాఁడు. మొదట డెన్మార్కు సైన్యము మీఁదను, అటు వెనుక పోలెండు దేశపు సైన్యము మీఁదను బడి యా రెంటిని జక్కఁగా నోడించెను. అటు వెనుక 8,000 రష్యన్ సైన్యము మీఁదఁబడి వారి సైన్యము తన సైన్యమునకంటె నెనిమిదంతలయి యుండినను దానిని నార్వాయను నూతి దగ్గఱ బొత్తిగా నోడించెను.

రష్యాదేశము మీఁదికి దండయాత్రచేయుట కుద్దేశపడుట.

267. అటు వెనుక నాలుగు సంవత్సరములవరకుఁ బండ్రెండవ చార్లెస్‌నకు సాక్సనీయందును పోలెండునందును జయములు గలిగినవి. అతఁడు తన జయములచేఁ దన కొలఁదెఱుఁగ లేక రుష్యాదేశము మీఁదికి దండెత్తజూచెను. ఆ సమయమున పీటరు రాజు సమాధానము వేఁడినను చార్లెస్ ఒప్పుకొన

లేదు. అందునకు పీటరురాజు "చారల్సురాజు తాను అలెగ్జాండరు అనుకొనినాఁడేమో నేను డేరయసును గానని" చెప్పెనఁట.

పీటరుయొక్క నిపుణత.

268. పీటరు తన శత్రు సైన్యము ముఖ్యపట్టణమయిన మస్కో పట్టణమునకు రానియ్యఁగూడదని యా పట్టణమునకును శత్రు సైన్యమునకును బాటలను వంతెనలను బాడు చేసి నడిమార్గమునందు భోజన పదార్థములేవియు దొరకక యుండునట్లు రాజ్యమునంతయు బీడుచేసెను. చారల్స నేక కష్టములు పడి కడపట యాకరాక్ పట్టణపు రాజు మాజెప్పా తన్ను పీటరు రాజు పైకి సాహాయ్యముకొఱకు రమ్మని పిలువఁగా నక్కడికిఁ బోయిచేరెను. లితూనియా దేశమునుండి చారల్సు రాజునకు వచ్చు సైన్యమును పీటరు అడ్డగించి నిలిపివేసెను. ఎన్ని కష్టములు వచ్చినను చారల్సు తన తీర్మానమును వదలక మిక్కిలి చలిదేశమునందుఁ దన సైనికులు 2000గురు చనిపోయినను యుద్ధమునకు వెళ్లెను.

పుల్టోవ.

269. కడపట చారల్సు రష్యారాజుయొక్క పిరంగులుంచి యుండిన పుల్టోవపట్టణమును ముట్టడించెను. రష్యనులా పట్టణమును మూర్ఖత్వముతో రక్షించిరి. దానిని ముట్టడించునపుడు చారల్సు రాజునకు గాయము తగిలెను. ఇంతలో దన్నెదిరించుటకు పీటరు రాజు వచ్చుచుండెనని విని పుల్టోవా ముట్టడికొఱకు 7000 సైన్యమును వదలి చారల్సు రష్యా వారి నెదిరించుటకు నవసరముగాఁ బల్లకీలోఁ బ్రయాణము చేసెను. రష్యా వారు గెలిచిరి. చారల్సు రాజోడిపోయి టర్కీదేశమునకుఁ బారిపోయెను. (1709)

పంద్రెండవ చార్లెసు యొక్క అంత్యము.

270. ఈ యద్భుతమయిన రాజుయొక్క యవతలి చర్యలను గూర్చి సవిస్తారముగాఁ జెప్ప వీలులేదు. అటు వెనుక తొమ్మిది సంవత్సరములు క్రిందపడుచును లేచుచును గాలముఁ గడిపి కడపట 1718వ సంవత్సరమున ఫ్రెడిరిక్సాలు అను నూరిని ముట్టడింపఁబోయి యా ముట్టడిలో గుండు దెబ్బ తగిలి చచ్చెను.

271. ఈ జయమువలన రష్యా దేశమునకు లివోనియ దేశమును బాల్టిక సముద్రమునకుఁ దూర్పున నుండు స్వీడనులకుఁ

రష్యాదేశమునకు గలిగిన లాభములు.

జేరియుండిన ప్రదేశములును జేరిపోయినవి. ఈ విధముగ నతనికి బాల్టిక్కు రేవునందు విశేషస్థలము దొరకినది. మఱికొంత కాలము గడచిన వెనుక నతఁడు పరిషియా దేశమునకు సంబంధించిన కొంత భూమిని కాస్పియన్ సముద్రపు రేవునందు సంపాదించెను.

అతని సమాధానకరమయిన విషయములు.

272. ఈ యుద్ధములయొక్క మధ్యకాలమున పీటరురాజు తన రాజ్యముయొక్క లోపల సమాధానమునుగూర్చి యక్కఱతోఁ బనిచేసెను. అతఁడు 1704సం॥మున నీవా నది ముఖద్వారమునందు సెంట్ పీటర్సుబర్గు అను పట్టణమును గట్టించి దానిని ముఖ్యపట్టణముగాఁ జేసికొనెను. అతఁడు తన సైన్యమును చక్కబెట్టెను. యుద్ధనావల నేర్పాటుచేసెను. రాజ్యమునందుఁ దప్పులు చక్కఁగా విచారించునట్లు ఉద్యోగస్థుల నియమించెను. వ్యాపారమునకు వృద్ధిపొందించెను. చేతి పనులను జేసికొను వారికి నధికమయిన వీలులిచ్చెను. కాలువలఁ ద్రవ్వించెను. బాటలను వేయించెను. ముద్రాక్షరశాలల నేర్పాటుచేసెను. మోటు జాతి వారయిన రష్యావారిని, నాగరికతగల వారినిగాఁ జేయుట సులభమయిన పని కాకున్నను నతఁడా పనిని జేసి ముగించెను.

అతని చావు స్వభావమును గూర్చి.

273. రష్యాదేశపుఁ జక్రవర్తులలో మిక్కిలి శ్రేష్ఠుఁడైన పీటరు రాజు 1725వ సం॥న లడోగా చెరువునందొక పడవ దొరకు కొనఁగా దానిని వదిలింప నా చెరువునందు మోఁకాటిలోఁతు నీటియందు నడచిపోవుటవలన చలి జ్వరము వచ్చుటచే మృతుఁడయ్యెను. వాల్టేరు అను ఫ్రాంసు దేశపు కవి యతనిని గూర్చి "తాను మోటువాఁడై యున్నను తన జనులను నాగరికతకుఁ దెచ్చెను. తనకు యుద్ధముచేయ తెలియకుండినను దన జనులకా విద్యను జక్కఁగా నేర్పెను. మస్కోవానది మీఁదనుండిన చిన్న దోనెను జూచి బలమయిన నావలను గట్టెను. అతఁడు పడవలు కట్టుటకును నడుపుటకును యుద్ధములయందు సైన్యమును నడుపుటకును జక్కగా నేర్చుకొనెను. అతఁడు రష్యావారియొక్క చట్టములను, నడవడులను, వాడుకలను, వారి జీవితమును, అన్నిటిని దిద్దెను" అని చెప్పియున్నాఁడు.

పీటరునకు వెనుకవచ్చిన రాజుల విషయము.

274. పీటరు ఘనుఁడు చనిపోయినది మొదలు 18వ శతాబ్దము కడపటివఱకు రష్యాదేశపుఁ జరిత్రను ద్వరలోఁ జెప్పవచ్చును. ఈ కాలమునందు ముఖ్యముగా నాఁడు వారు రాజ్యముచేసిరి. మొదట పీటరు భార్యయయిన కాతరీను రాణి మగనివలెనే రాజ్యముచేసెను. ఆమె రెండు సంవత్సరములు రాజ్యముచేసిన తరువాత పీటరు మనుమఁడు రెండవ పీటరు సింహాసనమెక్కెను. అతఁడు మూఁడేండ్లు రాజ్యముచేసిన వెనుక చనిపోఁగా పీటరు ఘనుని మేనకోడలయిన అన్నా రాణి సింహాసనమెక్కెను. ఆమె 1740సం॥ వఱకుఁ బాలించినది.

అటు వెనుక నాల్గవ ఇవానను పసివాఁడు రాజుగాఁజేయఁబడి కొన్ని నెలలు పాలించిన వెనుక పీటరు ఘనుని కూఁతురయిన యెలిజబెత్తు అతనిని ఓడించి తాను రాణియై 1762వ సం॥ము వఱకుఁ బాలించెను. ఆమె చనిపోయిన వెనుక ఆమె సహోదరి కొడుకయిన మూఁడవ పీటరు రాజయ్యెను. గాని యతఁడు కొన్ని నెలలయిన తరువాతఁ జంపఁబడగా నతని భార్య రెండవ కాతరీను (Catherine the Great) అను నామె సింహాసన మెక్కెను.

కాతరీన్‌చేసిన పనులు.

275. పీటరు ఘనునికి వెనుక రాజ్యముచేసిన వారిలో కాతరీనురాణి రష్యాదేశమును బాలించిన వారిలో శ్రేష్ఠురాలు. ఆమె తన సేనాపతులయిన పోటెంకిన్ సువారో యను వారి మూలమునఁ దురుష్కులనుండి క్రిమియా రాజ్యమును సంపాదించెను.

పోలండును విభజించుట.

276. మఱియు రెండవ కాతరీనురాణి పోలండుదేశపు విభాగమను గొప్ప మోసపు కార్యమువలన పోలండు దేశమునందు గొప్ప భాగమును సంపాదించెను. ఆ రాజ్యమును పంచుకొను విషయమునందు ప్రష్యాదేశపు రాజయిన ఫ్రెడరిక్కు రాజును రెండవ కాతరీనురాణియు, ఆస్ట్రియా రాణియయిన మరియా తర్సాయు ఒకటిగాఁ జేరి పోలండు దేశమును, 1772వ సం॥న బంచుకొనిరి.

277. 1792వ సం॥న ప్రష్యా రాజును కాతరైన్ రాణియు, మఱియొకసారి పోలండును దమలోఁ బంచుకొనిరి.

పోలండుయొక్క యంత్యము.

1795వ సం॥మున పోలండు రాజ్యమను పేరు లేక పోయెను.

కాతరీను వెనుకవచ్చిన రాజులు.

278. రెండవ కాతరీనురాణి 1796వ సం॥నఁ జనిపోయెను. ఆమె వెనుక నామె కొడుకు పాలు సింహాసనమెక్కెను. అతఁడు వెఱ్ఱివాఁడయి యుండెను. అతఁడు 1801సం॥నఁ జంపఁబడగా నతని కుమారుఁడు మొదటి యలెగ్జాండరు చక్రవర్తి యాయెను. అతనికి వెనుక రెండవ యలగ్జాండరు రాజయి 1881సం॥న నతఁడును జంపఁబడఁగా నతని కొడుకు మూఁడవ యలెగ్జాండరు సింహాసనమెక్కెను. అతఁడు 1895వ సం॥నఁ జనిపోయెను. అటువెనుక నికోలాసు చక్రవర్తి యాయెను. ఆయన యిప్పుడు పాలించుచున్నాడు

SECTION 4.

ఫ్రాంసుదేశముయొక్క తాఱుమాఱులు.

పదునేనవ లూయియొక్క విషయము.

279. “నా వెనుక ప్రళయము రాఁబోవుచున్నది” అని పదునైదవ లూయి చనిపోయి నప్పుడు (1774) చెప్పెను. అతఁడు చెప్పినట్టు అగ్నిప్రళయమును, రక్తప్రళయమును వచ్చినవి. దీనిని గూర్చి మన మిప్పుడు చదువఁబోవుచున్నారము.

ఫ్రాంసుదేశమును పదునేనవ లూయి ప్రభుత్వము.

280. 1715వ సం॥న పదునాల్గవ లూయి చనిపోయినప్పుడు, రాజ్యములోనివారు చాల నీతి చెడినవారుగ నుండిరనియు రాజ్యము మిక్కిలి పేద స్థితియందుండినదని చదివియున్నాముగదా! అతని వెనుక పదునైదవ లూయి కాలమునందు రాజ్యము మఱింత చెడ్డ స్థితికి వచ్చినది. రాజు వ్యభిచారమునందు మునిఁగిన వాఁడయి యుండెను. జనులు పన్నులకొఱకుఁ బీడింపబడి వారియొద్ద నొక చిల్లిగవ్వయయిన లేక పేదవారయి యుండిరి. దీనికిఁ దోడు నిరంతరముగ యుద్ధములు చేయఁబడినందున నా మూలముగ రాజ్యములోని మిగిలిన డబ్బంతయు వెచ్చింపఁబడెను. ఈ యుద్ధములు ముఖ్యముగా రాజ్యములోని ఘనులను దృప్తిపెట్టుటకొఱకుఁ జేయఁబడినవి. ఏలనిన వారికి మఱేపనియు లేకుండెను.

281. రాజ్యమిట్టి దురవస్థలోనుండ 1774వ సం॥నఁ బదునైదవ లూయి చనిపోయెను. అతని వెనుక పదునాఱవ

పదునాఱవ లూయి రాజ్యమునకు వచ్చుట.

లూయి రాజయి యనిష్టమునకుఁ బాత్రుఁడయ్యెను. అతఁడు స్వభావికముగ మంచివాఁడును కరుణావంతుఁడునైయుండియు రాచ కార్యములకుఁ గావలసిన దిటవుగాని ధైర్యముగాని లేకుండెను. అతఁ డిప్పటికి నిరువదేండ్ల ప్రాయము గలవాఁడయి యుండియు, మరియా తెర్సారాణి కూతురయిన మరియా అంతొయినెట్టు అను నామెను పెండ్లాడి నాలుగేండ్లాయెను. అతఁడు సింహాసన మెక్కుటకు ముందుఁ దమ మోకాళ్లమీఁదబడి ,,స్వామీ, మాకు దయ చూపి రక్షింపుము మేము పాలించుటకుఁ జాల పసివారమని'' వారిరువురును ప్రార్థించిరట.

282. వారిద్దఱు నిశ్చయముగఁ బసివారును, క్రాంవెలు, నెపోలియను వంటి గొప్ప వారికే కష్టసాధ్యమయిన పనిని

ఫ్రాంసుయొక్క చెడ్డ స్థితి.

జూచుకొనుటకుఁ జాలినంత యనుభవము లేనివారయి యుండిరి. ఏలయన రాజ్యమునం దెక్కడఁ జూచినను కలహములును, చెడుపును, నిండి యుండెను. ఆ దేశమునందింత కాలమువఱకు జరిగిన పాపకార్యములకు దండనము రానుండెను. గత శతాబ్దమందలి దీర్ఘ యుద్ధములవలనను, దుర్వ్యయమువలనను రాజ్యపు బొక్కసమునం దేమియు లేకుండెను. రాజ్యమునం దెవరికిని నమ్మకము లేనందున నప్పు పుట్టదాయెను. జనులధికమయిన పన్నులకొఱకుఁ బీడింపఁబడి యధిక కోపముచేత మోటువారయిరి. అనేకులు వ్యవసాయమును జాలించుకొని, దొంగతనమునందును మోసమునందును దిగిరి.

283. సాధారణజనులకు రాజ్య సంబంధమయినట్టియు, మత సంబంధమయినట్టియు నవిశ్వాసము పుట్టెను. దొర

యింకఁ గొన్ని విషయములు.

తనమువారు, చాల కాలముగ వ్యభిచారముచేతను, దుర్నీతిచేతను జెడియుండినందున వారి యెడల జనులకుఁ గొంచెముగూడ భక్తి విశ్వాసములు లేక పోయెను. ఘనులు గౌరవింపఁబడుటకు మాఱుగాఁ దిరస్కారముతోఁ జూడఁబడిరి. క్రైస్తవ గురువులు వారి క్రూర క్రియలవలనను, వారి

మూఢత్వమువలనను, వ్యభిచారమువలనను జనులను విరోధపఱచుకొనిరి. కవులు, వారినిగూర్చి పరిహాస కావ్యములు వ్రాసిరి. వాల్టేరు, రూసో, హెల్వెషియను, కాండియకు మొదలగు వారు నవీనమయిన యభిప్రాయములను దమ వ్రాఁత మూలమున వెల్లడి చేసిరి. వారి వాదముల ముందఱ క్రైస్తవ మత విశ్వాసము వంశపరంపర మొదలగునవి యుపయోగము లేక పోయెను. వారి కట్టిపనియందా కాలములోని గొప్ప వారందఱు తోడుపడిరి. ప్రసిద్ధు లనేకులు వారితట్టు చేర వారిష్ట ప్రకారము జరిగినది. ఈ నవీనాభిప్రాయపరులు చెడ్డదానితో మంచి విషయములను నాశనము చేసిరి. వారొక తట్టు అబద్ధమును, నిరంకుశ ప్రభుత్వమును, మోసమును, దుర్మార్గమును, నిర్మూలము చేసిరి. మఱొక తట్టు సత్యమును, కరుణను, ఘనతను గొట్టివేసిరి.

284. ఇట్లుండగా రాజ్యమునందు మొదటి కష్టము ద్రవ్య విషయమైనదై యుండెను. పదునాఱవ లూయియొక్క

ద్రవ్య విషయమయిన యేర్పాటులు.

మొదటి కోశాధ్యక్షుఁడు టుర్గో యను వాఁడు. అతఁడు సమర్థుఁడు. ధారాళమయిన యభిప్రాయములు గలవాఁడు. అతఁడు రాజ్యమునందు ద్రవ్య సంబంధమయిన కష్టములను క్రమముగాఁ దొలగించుటకుఁ బూనుకొనెను. గాని యతని యేర్పాటులు సభికులకు భయమును గలుగఁజేసినవి. వారు రాజుతో నతఁడు చేయు నేర్పాటు లపాయకరములని చెప్పి వానిని దీసివేయించిరి. అటువెనుక జెనీవాకుఁజేరిన నెక్కారను వాఁడు కోశాధ్యక్షుఁడుగా నియమింపఁబడెను. అతఁడు రాజ్యముయొక్క కర్చులను దగ్గించుటకును, రాజ్యమందు జనులకు నమ్మకమును గలుగఁజేయుటకును, అప్పులు తీయకుండుటకును నేర్పాటు చేసెను. ఇతఁ డైదు సంవత్సరములు కోశాధ్యక్షుఁడైయుండి 1781వ సం॥న రాజ్యము కర్చులు పోగ మిగత సూడఁ జూపెను, అయినను, నతని లెక్కలవలన ఘనులు పన్నులు చెల్లించుట లేదని వెల్లడికాగా వారు వానిని పని వదలునట్లు చేసిరి.

285. నెక్కారు కోశాధ్యక్షుఁడై యుండు కాలమున ఇంగ్లీషు వారికిని, అమెరికనులకును, అమెరికాదేశపు స్వతం

అమెరికా దేశము, యుద్ధమువలని ఫలము.

క్రమముకొలకు జరిగిన యుద్ధమునందు అమెరికనులకు ఫ్రెంచివారు సాహాయ్యము చేసినందున ఇంగ్లీషువారు ఫ్రెంచివారిపై యుద్ధమునకు వచ్చిరి. అట్లాంటిక సముద్రమున కావలఁ దమ మూలమున నొక జనపాలన రాజ్యమేర్పడిన దని ఫ్రెంచివారు గర్వముతో నుండిరి. ఐన నట్టి ప్రభుత్వము దమ రాజ్యమునందు లేదు గదా యని వారికిఁ బెద్దకొఱఁతగా నుండెను. అమెరికా ఖండమునుండి జనపాలన తత్వములు ఫ్రెంచి రైతులు తెలిసికొని ఘనులు రాజ్యములలో రెండు భాగముల నేలను పుచ్చుకొని కప్పము చెల్లింపక యుండుటయు మిగిలిన యొక భాగము నేలను దమ రెండు కోట్ల యేఁబదిలక్షుల జనుల కిచ్చుటయుఁ దమయొద్దనుండి మాత్రము కప్పము తీసికొనుటయు నన్యాయమని తలఁపసాగిరి.

కొలోను అనువారియొక్క పరిపాలనము.

286. ఇట్టి కష్టమం దింగ్లండు దేశముతోడి యుద్ధము మఱియు నెక్కువగా నుండెను. నెక్కారు తీసివేయఁబడిన తరువాత కొలోను అను నతండు కోశాధ్యక్షుఁడాయెను అతఁడు మటుమాయగాఁడు. రాజ్యమందంతటియొద్దను జెల్లింపవలెనను నుద్దేశములేక యప్పులు దీసి కర్చులు పెట్టుచువచ్చెను. ఇట్టి పనికి కొంత కాలము జరిగినది కాని కడపట నెవరును కొలోనును నమ్మువారు లేకపోయిరి. ఇట్టి కష్టము నందొక యుక్తిని వెతకవలసివచ్చెను. ఈ యుక్తివలననే ఘనుల సభయొకటి యేర్పడెను.

ఘనులయొక్క సభ.

287. ఈ ఘనుల సభ యప్పుడప్పుడు రాజ్య కార్యముల నాలోచించి చేర్పఁబడుచుండెను. కష్ట సమయములయందు నట్టి సభ పూర్వ రాజుల చేతఁ బిలువఁబడుచుండెను. యిప్పుడట్టి సభవారివలన మేలు కెలుగునని రాజ్యములోని వారంద ఱెదురు చూచిరి. ఆ సభ 1787వ సం॥న ఫిబ్రువరి నెలయందుఁ గూడెను. 187గురు సభ్యులు వచ్చియుండిరి. కొలోను నేల పన్ను వేసి కష్టమును దీర్చుకొనవచ్చునని జెప్పెను. అతని మాటలను ఘనులొప్పుకొనలేదు. ఆ సభ మే నెలయందుఁ జెదరిపోయెను. అటువెనుక కొలోను ఉద్యోగమునుండి తీసివేయఁబడెను.

అతని వెనుక బ్రియ ననువాఁడు కోశాధ్యక్షుఁడుగా నియమింపఁబడెను. అతఁ డేమియు చేయలేక 1788సం॥న పనిని మానుకొనెను. తురల నెక్కారు కోశాధ్యక్షుఁడుగా నియమింపఁబడెను.

నెక్కారుయొక్క యాలోచన.

288. నెక్కారు మొదట స్టేట్సు జనరలను జనుల సభను జేర్పవలయు నని యేర్పాటుచేసెను. 1614వ సం॥ మొదలు అట్టి సభ కూడినదిలేదు. ముందటి రాజులు ముగ్గురు సభను మాటఁ ద్రోసియుంచిరి. అట్టి సభ యేర్పడు నని తెలిసినతోడనే జనులందఱును చాల సంతోషించిరి.

ప్రతినిధుల నేర్పాటు చేయుట.

289. ఆ సభయందు రాజ్యముయొక్క పలుపట్టణములకుఁ బ్రతినిధులుగా 1200గురు సభ్యులు చేరిరి. ఈ సభయందు సామాన్యజనులును, ఘనులును, మత గురువులును జేరి యుండిరి, సంఖ్య ప్రకారము చూచిన సామాన్య జనులకు బల మధికముగా నుండెను. వీరు ముగ్గురు నొక చోటఁ జేరవలెనా? లేక మొదటి వారు (సామాన్య జనులు) మాత్రము వేఱుగను మిగిలిన యిరువురు నొకటిగాను జేరవలయునా? యను విషయమునుగూర్చి వాదము జరిగినది. ఘనులును మత గురువులును దామొకటిగాఁ జేరవలయుననియు సామాన్యజనులు వేఱొక సభగానుండవలెననియు మూర్ఖపు పట్టు పట్టి ఘనులను గురువులను, దమతోఁగూర్చుండఁడని పిలిచి వారు రామని చెప్పఁగాఁ గడపటవారు నేషనల్ అసెంబ్లీ యని పేరుఁ బెట్టుకొని తామే సభచేసిరి.

సామాన్యమయిన వారు తమయొక్క స్థితిని ఒప్పుకొనుట.

290. ఘనులును, మతాధ్యక్షులును వా రీ విధముగా నడుచుకొనుట తప్పని చెప్పిరి రాజున కేమియుఁ దోఁచలేదు. మఱియు నతని కీ సమయమున సైన్య బలమేమియు లేక పోయెను. ఇట్టి స్థితియం దతఁడొక నీతి లేని పనిని చేసెను. ఏమన నతఁడు నేషనల్ అసెంబ్లీ వా రొక మాసము సభకూడఁ గూడ దని యుత్తరువుచేసి వారు చేరునట్టి స్థలముల బయట కావలి మనుష్యులనుంచి యెవరిని లోపలికిఁ బోనీయఁగూడదని వారికిఁ జెప్పెను. నేషనల

అసెంబ్లీయొక్క ముఖ్యాధ్యక్షుఁ డక్కడికి రాఁగా వానిని గావలివారు లోపలికి బోనిచ్చినవారు కారు. అప్పుడు నేషనల్ అసెంబ్లీవారు ప్రక్కననుండిన చెండాడు స్థలమునందు (Tennis Court) తాము ఫ్రాన్సు రాజ్య ప్రభుత్వవిషయమై సరియైన యేర్పాటులు చేయువఱకును చెదరిపోవుట లేదని ప్రమాణము చేసిరి. వారియొక్క సాహసము వారికి జయము నిచ్చినది. అట్లగుటవలన ఘనులు కొందఱును మతాధ్యక్షులు కొందఱును వారి ప్రక్కను వచ్చి చేరిరి. వారి కందఱికిని ఆర్లీన్సు ప్రభువు ముఖ్యుఁడాయెను

దానిలోనుండిన ముగ్గురు ఘనులు.

292. వారిలో లాఫియట్ అను దేశాభిమాని యొకఁ డుండెను. అతని కంత సామర్థ్యము చాలదు. మఱియు వారిలో ఫ్రాన్సుదేశములో మిక్కిలి చెడ్డవాడును, మిక్కిలి వ్యభిచారియు, మిక్కిలి సమర్థుఁడునైన మిరాబో యను నతఁడు యుండెను. వీనిని నిందఁబోలిన వాఁడును, దూష్యుఁడును, లోకము నంతటిని జూచి పరిహసించు వాఁడునైన రూసో యుండెను.

సభవారియొక్కయు రాజుయొక్కయు పని.

293. రాజీ విధముగ నోటమి పొందిన వాఁడయి మరల మఱియొక నీతిలేని పనిని జేసెను. నెక్కారును బనినుండి త్రోసివేసి తన నగరుచుట్టు సైన్యము నుంచెను. అయినను, నేషనల్ అసెంబ్లివారు తమ పనిని మిక్కిలి తెగువతోఁ జేసిరి. ఘనులు సామాన్యులను భేదమును రద్దుచేసిరి. అందఱును పన్నులు చెల్లింపవలయు నని యేర్పాటు చేసిరి. సర్కారు వారి యప్పు తగ్గింపఁబడినది. సమాచార పత్రికలు స్వేచ్ఛగాఁ బ్రకటింపఁబడవచ్చు నని యేర్పఱచిరి. మత సంబంధమయిన స్వేచ్ఛయు రాజ్య సంబంధమయిన స్వేచ్ఛయు నందఱికి నీయఁబడినది. ఇవి గొప్ప యేర్పాటులే.

పారీస దేశమునందు జనులకుగల వెఱ్ఱితనము.

294. ఈ మధ్య పారీసు పట్టణస్థులు వెఱ్ఱిపట్టినట్టు లాడిరి. ఎక్కడఁ జూచినను ప్రసంగములు, చర్చలు, వాదములు, జరుగుచుండినవి. ఒక్కొక్క క్రొత్త పని యందును జనుల కుత్సాహ మధికమయినది. పట్టణములోని మోటు వారికి రక్తము కార్చవలయు నను

నాశ యధికమయినది. ఈ యాశకు నొక మార్గమునఁ ద్రోవ గలిగినది. నేషనల్ అసెంబ్లీని చెదరఁ గొట్టుటకు సిపాయీలు వచ్చుచున్నారను వదంతి పుట్టినది. జనులా సభను రక్షింపఁ బూనుకొని పిరంగులను, తుపాకులను సంపాదించుకొని యెక్కడఁ జూచినను దమ బావుటాలను గట్టిరి. కలహములును, కొల్లలును మూల మూల నారంభమయినవి. సిపాయీల నట్లుంచ్చపెట్టు జనులను గాల్పుఁడని రాజు చెప్పఁగా వారు కాల్పరయిరి. అందుమీఁదట జనులు నిండఁ దెగువ కలిగిన వారయి రాజ్య కారాగృహమును దెఱచి ఖైదీలను విడిచి పెట్టునట్లు తీర్మానించుకొనిరి.

కారాగృహమును పట్టుకొనుట.

295. ఆ కారాగృహమునం దా సమయమున 82 యుద్ధాంగహీనులును 86 స్విస్సులును కాఁచి యుండిరి. వారికి మార్క్విస్ లానే యను ప్రభువు నాయకుఁడైయుండెను. దానిని తెఱవవచ్చిన మోటు జనులా చెఱసాలను జుట్టుకొనిరి. కారాగృహ నాయకుఁడయిన లానే ప్రభువు కొంచెములో వారికి లోఁబడలేదు. అప్పుడు వారు నాలుగు గంటలసేపు కారాగృహమును ముట్టడివేసిరి. ఇంతలో వారికి ఫ్రెంచి సైన్యము తోడుపడినది. లానే ప్రభువు పట్టుకొనఁబడెను. చెఱసాల వారి స్వాధీనమాయెను. వారు కొంచెముకూడఁ గృప లేనివారయి కారాగృహ నాయకుని నతని సహోద్యోగాధికారిని గొందఱు ముసలి కావలివారిని బట్టుకొని చంపి చెఱసాలలో నున్న వారిని వదలివేసిరి. అటు వెనుక కారాగృహమును నిప్పుపెట్టి కాల్చివేసి దానిని నిర్మూలము చేసిరి. ఇన్ని పనులు చేసిన వెనుక వారు పారీసు పట్టణపు వీధులలో నుల్లాసముతోఁ దిరుగసాగిరి.

అందువలని ఫలము.

296. ఇప్పటినుండి జనులే రాజ్యమునందు ముఖ్యులయిరి. రాచ నగరుమండిన వార్సైల్సును కాపుదలచేయుచుండిన సైనికులను నిలిపివేసిరి. నెక్కారు మరల నుద్యోగమునకు నియమింపఁబడెను. రాజు పారిసు నగరమును జూచిపోను రాఁగా నతనికి ముందు జనుల పాలనాధ్వజమును నిలిపిరి. అప్పుడు ఫ్రాన్సు దేశమందుండిన ఘనులును ప్రభువులును

రాజానంతుఁ గొంచెమయినను ప్రీతి లేక రాజద్రోహులై రాజ్యమును విడిచి పరదేశమునకు వెళ్ళిపోయిరి. రాజును అతని భార్యయు, బిడ్డలును వార్సెలీసునం దొంటరిగా మిక్కిలి భయముతోనుండిరి.

రాజ్యమునందు తాఱుమాఱులు పుట్టుట.

297. ఇట్లుండఁగా రాజ్యము కడవఱకును దాఱుమాఱై యుండెను. జిల్లాలయందలి జనులల్లరి చేయుచుఁ గొంపలను గాల్చుచు నుద్యోగస్థులను జంపుచు మిక్కిలి మోటుతనముతో నడుచుకొనుచుండిరి. ఇట్టి స్థితియందు ఘనులును, ప్రభువులును దామణఁగిపోయినఁ గాని గుణములే దని తెలిసికొనిరి.

మిక్కిలి నాశకరమయిన మార్పులు.

298. ఆగష్టునెల నాల్గవ తేదిని నోవాయి ప్రభువు సామాన్యులు, ఘనులు, అను భేదము లేక రాజ్యమునందుండెడి వారందఱును తాముంచుకొన్న నేలలకుఁ దగినట్టు పన్ను చెల్లింపవలసినదనియు, రాజ్యమునందందఱు సమానులనియు నేర్పాటు చేయఁజూచెను. సభలోని వారందఱును మిక్కిలి యుత్సాహము పొందిరి. ఘనులందఱును లేచి తామిదివఱకుఁ జెల్లింపవలసిన పన్నులు చెల్లించెదమనియుఁ దమ యధికారములను మానుకొనెదమనియు ముందునకు వచ్చి చెప్పిరి. గురువులు తమకు వచ్చుచుండిన వచ్చుబడులను వదలి పెట్టినట్లు చెప్పిరి. ఈ మాటలేమియు నుపయోగము లేక పోయెను. ఈ మాటలు కొన్ని నెలలకు ముందే జరిగి యుండినట్లయిన జనులసభవారు వినియుందురు. ఇప్పుడు వారికి జరుగుఁబాటు లేనందున నట్టి మాటలు చెప్పుచున్నారని జనులు తలఁచిరి.

మఱియొక పొరపాటైన పద్ధతి.

299. మఱియు రాజింకొక చెడ్డ పనిని చేసెను. జనుల యల్లకల్లోలముచే రాజుయొక్క స్నేహితులు బెదరి రాజు సైన్యమును సాహాయ్య పెట్టుకొనుట యావశ్యకమని రాజునకుఁ జెప్పిరి. వారి మాట విని రాజు ఫ్లాండర్సునకుఁ జేరిన పటాళము దెప్పించి సిద్ధముగానుంచుకొనియుండెను. అట్లు క్రొత్తగావచ్చిన యుద్యోగస్థులం దఱుముందు రాజరక్షకులుగా నుండిన సైనికులచేత భోజనమునకుఁ బిలు

వఁబడిరి. భోజనమయిన తరువాత రాణియు నామె కొడుకును చేతఁ బట్టుకొని మగనితోఁగూడ వచ్చెను. వారట్లు రాఁగాఁ జూచి యా యుద్యోగస్థులందఱు మిక్కిలి సంతోషముతో రాజునకు జయ సౌఖ్యములు కలుగవలయునని యఱచుచు జనపాలన సభవారుంచిన మూడు రంగుల ధ్వజమును క్రిందబడవేసి త్రొక్కి బోర్బోను వంశస్థులదైన తెల్ల ధ్వజమును నాటిరి.

అల్లరిమూక వర్సెలిసునకు వెళ్లి.

300. ఈ నడచిన సమాచారము పారిసు పట్టణమునకుఁ ద్వరలోఁ దెలిసెను. రాజుగారికి సాహాయ్యముగా పటాలమువచ్చుట నెఱిగి తమ ధ్వజము నవమానించినందులకు మండిపడి పారీసుపట్టణవాసులు మిక్కిలి కోపముతో లేచి పారిసు పట్టణమును వదలి వార్సెలీసు తట్టు బయలుదేఱిరి. అట్లు పరుగెత్తివచ్చిన వారిలో నొక్కఁడయినను మంచివాఁడు లేఁడు. అందఱు మూర్ఖులును, తెలివిలేని యాఁడువారును, ఎంతకయినను వెనుకదీయని క్రూరులునై యుండిరి. వార్సెలీసు చేరి రాజునకును నేషనల్ అసెంబ్లీ వారికిని బెదరింపుతోఁగూడిన వర్తమానమును బంపిరి. రాజును అసెంబ్లీవారును వారికి సరియైన జవాబును బంపినను వినక రాత్రియంతయు రాచనగరుచుట్టుఁ దిరుగుచుండిరి.

నగరును ముట్టడించుట.

301. తెల్లవాఱఁబోవు సమయమున నగరుయొక్క దిడ్డివాకిలి తెఱచియుండుటను జూచి యందఱును లోపలికి వేగముతోఁ బ్రవేశించిరి. వీరు వచ్చుటను జూచి రాజుయొక్క రక్షకులు హెచ్చరిక చేసిరి. రాణిగారు సగముడుపులతో రాజుగారి గదికి వెళ్లినది. ఇంతలో నా మోటు గుంపంతఃపురమును దాఁటి వచ్చి మూసియుండిన గదుల తలుపులను బ్రద్దలుగాఁ గొట్ట నారంభింపఁగా నీ శబ్దమును విని రాజును రాణియు మిక్కిలి భయపడిరి. ఈ సమయమునకు లాఫియట్టు అను దేశాభిమాని తగు సైన్యముతోవచ్చి యా గుంపునంతయుఁ దఱిమి రాజును రాణిని గాచెను.

పారిసుపట్టణమునకుఁ దిరిగి వచ్చుట.

302. ఆ వచ్చిన గుంపును రాజును రాణియు బయలుదేఱి పారిసు పట్టణమునకు రావలయు నని కోరిరి. వారి యిష్టప్రకారము రాజు అందువార సేకులుకూడ రాఁగా మగవారు పుఱ్ఱెలను బల్లెములమీఁద బెట్టుకొనికూడ నడువఁగా పారిసుపట్టణమునకు వచ్చెను.

దేశమును విడిచి వెళ్లు వారియొక్క నడవడిక.

303. ఈ మధ్య ఘనులును, ప్రభువులును రాజ్యమును విడిచి జెర్మనీ రాజ్యపుఁ బొలిమేరను జేరి యచ్చట రాజు కొఱకు జయించుటకుఁగాని చచ్చుటకుఁగాని సిద్ధముగా నుండునట్లు నటించిరి అయినను వారు జయింపను లేదు చావను లేదు. వారు తమయొక్క యధిక ప్రసంగమువలన రాజునకు ముప్పువచ్చు నని భయపడి యేమియుఁ జేయ లేక యూరకుండిరి.

రాజు పారిపోవుట.

304. ఈ వేళకు రాజుగారి యునికి బహుకొఱఁతగను అపాయకరముగను నై పోయెను. ఏలయనఁగా రాచవంశమునకుఁ జేరిన వారందరు నొకఁడు తప్పక రాజ్యమును విడిచిపోయిరి రాజును రాణియు మాత్రమే యుండిరి. రాజ్యమును విడిచి పారిపోవుటకు వారుకూడ ప్రయత్నించిరి. కొంచెములో సరిపడినది కాదు. కడపట నంతయు సిద్ధము చేసికొని 1791వ సం॥న జూన్ నెల 20తేది నాఁడు పారావారిని నాలుగు గుఱ్ఱముల బండి నెక్కి ఫలాయితుఁడయ్యెను

రాజును పట్టుకొనుట.

305. ఆ ప్రకారము పదునాఱవ లూయి వారెన్సు పట్టణము వరకు కష్టము లేక వెళ్లెను. అక్కడ గుఱ్ఱముల మార్చవలయు నని నిలువఁగా రాజు వూరివారిచేతఁ దెలిసికొనఁబడెను. త్వరలో గొప్ప సైన్యమువచ్చినది. ఇంతలో పారీసుపట్టణమునుండి రాజును కనుఁగొని పట్టుకొనిపోవ సైన్యము వచ్చినది. అట్లువచ్చినవారు రాజును ఆయన వచ్చిన బండిలో గూర్చుండఁబెట్టి పారీసునకుఁ దీసికొని పోయిరి. ఎనిమిది దినములు ప్రయాణము చేసి రాజును రాణియు మఱల పారీసుపట్టణము చేరిరి. అక్కడ నేషనల్ అసెంబ్లీవారు వానిని రాజు పనినుండి తీసివేసి యాతనిని జాగ్రత్తలోఁ గాచియుండునట్లు చేసిరి.

రాజ్యముయొక్క క్రొత్త యేర్పాటులు.

306. 1791 సం॥ సెప్టంబరు 14వ తేదీని రాజ్య ప్రభుత్వమును గూర్చి క్రొత్త యేర్పాటులు చేయఁబడినవి. నేషనల్ అసెంబ్లీవారు మూఁడేండ్లు రాజ్యమును పాలించినందున వారు తమ ప్రభుత్వమును చాలించుకొని క్రొత్త సభ నొకదాని నేర్పాటుచేసిరి. దానికి లిజిస్లేటివ్ అసెంబ్లీ యని పేరు.

మూఁడు కక్షులు.

308. ఈ వేళకు మూఁడు కక్షులు యేర్పడినవి. వారి ముగ్గురికిని మరణ కలహము జరుగనుండెను. వారిలో మొదటి ఫ్యూయిలెంట్లువారు చట్టప్రకారము పాలింపవలయు నని చెప్పిరి వారు మొదటి నేషనల్ యసెంబ్లీకిఁజేరినవారు గిరాండీలు రెండవ కక్షివారు. వారు రాజ్య ప్రభుత్వ రీతులందు మార్పులు కొంచెముగా జరుగవలయు నని చెప్పిరి. మిరాబో బ్రతికియుండిన వారికి ముఖ్యుఁడైయుండి యుండెను. అతఁడు కొన్ని నెలలకు ముందే చచ్చెను. మూఁడవ కక్షు వారందఱిలోఁ జెడ్డవారు. వారు రాజక్కఱలేదని చెప్పిరి. వారిలో రాబస్పియర్ మారట్ డాంటన్ మొదలగు నరహంతకులు ముఖ్యులయి యుండిరి.

దూరదేశమును జయించుట దానివలన ఫలము.

309. ఫ్రాంసునందుఁ గలిగిన తొందరలవలన యూరోపుఖండపు రాజులందఱికి భయము పుట్టెను. వారు స్వరక్షణార్థమై యక్కఱ పడ నారంభించిరి. ఫ్రాంసు దేశపు రాజునకు సాహాయ్యము చేయుటకు ప్రష్యా ఆస్ట్రియా దేశపు రాజులు సైన్యముల సిద్ధముచేసిరి మఱియు వారిరువురును ఫ్రాంసు దేశపు లిజిస్లేటివ్ అసెంబ్లీవారిని యుద్ధమునకుఁ బిలిచిరి. లిజిస్లేటివ్ అసెంబ్లీవారు 1792సం॥ ఏప్రిలు 20వ తారీఖున యుద్ధమును చాటించిరి. కొంతకాలము లోపల 70,000 ప్రష్యావారును 68,000 ఆస్ట్రియనులును రాజ్యమును విడిచి పారిపోయి యుండిన ఘనులును, ఫ్రాంసు దేశము పొలిమేరను దాఁటిరి. దీనివలన లూయి రాజు స్థితి మఱియు చెడినది. లెజిస్లేటివ్ అసెంబ్లీవారిరువది వేల వాలంటియరు సైన్యమును సిద్ధముచేసి డుమూరి యను సేనానాయకుని

వశమున యుద్ధమునకుఁ బంప వారు ప్రష్యా వారిని ఆస్ట్రియా వారిని పలుమా రోడించిరి.

310. అన్య దేశస్థులు తమ రాజ్య విషయమునందుఁ బ్రవేశించుట చూచి మిక్కిలి సందేహము కలవారయి

ఇతర దేశస్థులకు లూయి యందుగల యపేక్ష.

పారీసుపట్టణమునకుఁ జేరిన మూఢ జనులును రిపబ్లికన్ కక్షికిచేరినవారును రాజును గొప్ప శత్రువుగా నెంచిరి. లిజిస్లేటివ్ అసెంబ్లీయందు నతనినిగూర్చి బహుదూషణగా మాట్లాడిరి. మూర్ఖులయిన పారీసుపట్టణస్థులు రాబస్పియరు దుష్టులమాట విని లూయి రాజును రాజ్య పదవినుండి తీసివేయ వలయునని కోరిరి.

311. ఆగష్టు పదవ తారీఖునాఁడు ట్వీలురీజునందుండిన రాజనగరు ముట్టడి వేయఁబడెను. ఆ నగరు గాపాడ

ట్వీలురీసును పట్టుట.

నియమింపఁబడిన సిపాయీలు ముట్టడింప వచ్చిన వారితోఁజేరి ఫిరంగులతో గోడలను పగులఁగొట్ట సాగిరి. 800గురు స్విస్సులు మాత్రము రాజు తట్టుండిరి. వారందఱును ధైర్యముతోఁ బోరాడి చచ్చిరి. రాజును అతని భార్యయు బిడ్డలును లిజిస్లేటివ్ అసెంబ్లీ వారియొద్దకు తప్పించుకొని పోగా నక్కడనుండి ఆగష్టు పదునాఱవ తారీఖునాఁడు చెరసాలకుఁ దీసుకొని పోఁబడిరి.

312. ఇప్పటినుండి ఫ్రాంసునందు భయంకర ప్రభుత్వమని (Reign of Terror) పిలువఁబడు చెడ్డకాల మారం

భయంకరమైన ప్రభుత్వము.

భమాయెను. దాంటన్ అను పోకిరి రాజు పక్షము వారిని తుదముట్టఁ జంపుట మంచి దని చెప్పెను. ఈ మాట మీఁద రాజు పక్షము చేరిన వారను సందేహ గలవారి నందరిని చెరసాలలో నుంచిరి. ప్రష్యావారు వర్డన్ అను పట్టణమును బట్టుకొనఁగాఁ జెరయందుంచఁబడిన వారందఱును చంపఁబడవలయు నని తీర్మానించిరి. వర్డన్ పట్టణము పట్టుకొనఁబడెనని వర్తమానము వచ్చిన మరునాఁడే యాఖైదులందఱును జంపఁబడిరి. అట్లు జంపఁబడిన వారు యా దినము మిక్కిలి శౌర్యమయినట్టియు యోర్పయినట్టియు గుర్తులను జూపిరి, మూడు దినములవరకు పారీసుపట్టణము నెత్తుటి ప్రవాహమయ్యె

మయి యుండెను. ఈ హత్య సెప్టంబరు హత్య యని చెప్పఁబడుచున్నది.

313. 1792 సెప్టంబరు 21వ తారీకునాఁడు లిజిస్లేటివ్ అసెంబ్లీ వారొక సంవత్సరపు యేర్పాటు మేరకు పాలించిన

క్రొత్త పరిపాలన.

తరువాతఁ దమ ప్రభుత్వమును చాలించుకొనఁగా నేషనల్ కన్వెన్షన్ అను సభ యేర్పాటుచేయఁబడి వారు పాలింపసాగిరి.

314 లిజిస్లేటివ్ అసెంబ్లీయందు చట్టప్రకారము పాలింపవలయునని, కోరిన ఫ్యూయిలంట్లీ తారుమారునందు పొడఁ

అనేక కక్షులు వారి అధ్యక్షులు.

గానకపోయిరి. కావున నేషనల్ కన్వెన్షనునందు గిరాండీలు, రిపబ్లికనులను వీరు మాత్రముండిరి. సభయందు గిరాండీలు అధిక సంఖ్యగలవారుండిరి. అయినను రిపబ్లికనులకు పారీసుపట్టణస్థుల ప్రజా ప్రభుత్వము నేర్పాటు చేయవలయునని యుండిరి.

315. నేషనల్ కన్వెన్షను వారు మొదట ప్రజా ప్రభుత్వమును చాటించిరి. అటు వెనుక రాజును విచారింపఁ

రాజుయొక్క తప్పును విచారించుట.

బూనుకొనిరి. 1792 డిసంబరు 11వ తారీకునాఁడు విచారణ యారంభమాయెను. రాజుమీఁద ముఖ్యముగా నొక నేరమును దెచ్చిరి. అతఁడు నేషనల్ కన్వెన్షన్ సభ వారికి విరోధముగాఁ గొన్ని రహస్యాలోచనలు చేసినట్లు కొన్ని కాగితములు దొరికినవి. మఱియు నన్య దేశస్థు లతని సాహాయ్యము చేయుటయే యతని తప్పుగా భావించిరి. కొందఱు చరిత్ర కారకులు రాజును రాజ్య పదవినుండి తీసివేయుచున్నట్టి నేరములు రాజుమీఁదఁ బెట్టుట తప్పని చెప్పిరి అయిన నిది యట్టి న్యాయ వాదములకు కాలముగా నుండలేదు.

316. లూయి రాజు న్యాయాధిపతులయిన శత్రువుల యెదుట ధైర్యముతో నిలుచుండెను. అతని ప్రక్క వాదిం

రాజుగారియొక్క విచారణ జరుగుట.

చుట కతఁడు పలువురను, ప్రార్థించెను గాని యొకఁడును నొప్పక పోయెను. కడపటి నతని మంచి కాలమున నతని మంత్రియైయుండిన మాల్జెర్బ అను

వాఁడు ముందటవచ్చి యతని కొఱకు వాదింపసాగెను. దండన ముందే తీర్మానించి యుండు నపుడు విచారణ లెందుకు? వాదింపు లెందుకు? కాఁబట్టి న్యాయాధిపతులు రాజు మీఁద మరణ దండనను విధించిరి. 1793వ సం॥న జనవరి 21వ తారీకునాఁడతని*తలను తీసివేసిరి.

యితర దేశములయొక్క విషయములు.

317. ఈ రాజు హత్యవలన యూరోపు ఖండ రాజు లందఱికిని కోపమువచ్చెను. ఇంగ్లండు, హాలెండు, స్పెయిను, జెర్మని, స్వీడన్, రష్యా దేశాధిపతులు యుద్ధమునకుఁ బూనుకొనిరి. అదే సమయమున లాలెండి రాష్ట్రము వారు కూడ నల్లరి జేసిరి. కావున ప్రజాప్రభుత్వపు ఘనులు రాజ్యములోని కలహముల నణఁచి బయటి శత్రువులతోఁ బోరాడవలసి వచ్చినది. బయటి శత్రువులు 3,50000 సైన్యము గలిగి యుండిరి. అందువలన ఫ్రాంసు దేశపు రిపబ్లికనులు 3,00000 సైన్యమును సిద్ధపఱచి డూమూరియను వానిని సేనాధిపతిగాఁ జేసి శత్రులపైకిఁ బంపిరి. అతఁడు హాలండు దేశమునకు వెళ్ళి యనేక జయములను బొందెను గాని యతఁడుకూడ తన దేశస్థుల కార్యములను జూచి అసహ్యతగలవాఁడై శత్రువుల తట్టు చేరెను. అతని పని కితరులు నియమింపఁబడిన వెనుక యుద్ధము ఇటలీయందును, ఆస్ట్రియాయందును జరిగెను. మొత్తములో ఫ్రెంచివారికి జయములు కలిగెను.

తారుమారుచేయువారి యొక్క అతిశయము.

318. ఈ బయటి జయములవలన మఱుగుపడుచుండెను. రాజ్య పాలనమును బూనుకొనిన ముఖ్యులు మతములను కొట్టివేసిరి. సబ్బాతు దినము నాచరించుట మానుకొనిరి ఎక్కడఁ జూచినను హత్యలు జరుగుచుండెను. రాణియు ఆమె చెల్లెలును గొప్ప వారనేకులును రాజుపోయిన మార్గముననే పోయిరి. దినమునకు డెబ్బది లేక ఎనుబది మంది చంపఁబడిరి. గిరాండీయు లందరును జంపఁబడిరి. 2000గురు అవమానము మీఁదఁ జంపఁబడిరి.

అధ్యక్షులును వారిలో పోరాడు వారును.

319. ఇట్టి భయంకర కాలమునందు రాజ్య ప్రభుత్వమంతయు జాకోబనులను కొందరి చేతనుండెను. వారిలో రాబస్పియర్ మారెట్ డాంటను మొదలగు వారుండిరి. మారెట్టను వానిని చార్లోట్టు కార్లె అను నాఁడుది

పగబెట్టి చంపెను. డాంటన్ కార్యములు జరిగినంత మట్టునకు చాలునని రాజ్యము ప్రభుత్వమును క్రమముగా జరుపఁ జూచెను. రాబస్పియర్ తలంపు వేఱైయుండెను. అతఁడు తన స్నేహితుల నందరిని జంపించి తాను ముఖ్యుండు కావలయునని కోరెను. అతఁడు తన పూనికను నెరవేర్చెను గాని, వారినిపోలిన గోతిలో దానును త్వరలో బడవలసి వచ్చెను.

రాబస్పియర్ రాజగుట.

320. 1794వ సంవత్సరమున రాబస్పియర్ నేషనల్ కన్వెన్షన్ సభకు నధిపతి యాయెను. సభయందు తనకు విరుద్ధమయిన కక్షిలోఁ జేరినవారి నందఱిని తుదముట్టఁ జంపివేయఁ దీర్మానించుకొనెను. వారిలో నరాజకులు (Anarchists) అను వారిని రాజ్య క్షేమమునకు శత్రువు లని చెప్పి వారి నందరిని జంపించెను. డాంటన్ను ముఖ్యునిగాఁ గలిగిన మాడరేట్లను వారు పిరికివారని చెప్పి డాంటన్ మొదలు అందరిని జంపించెను. అతఁడు జూన్ 10వ తారీకు మొదలు జూలై 17వ తారీకు లోపల 1286గురిని జంపించెను.

ప్రతిఘాతముచేయుట.

321. ఇట్టి కృత్యములను జూచి యతని తెగవారు అసహ్యించుకొని యీ దుర్మార్గు నింక నుండ నీయఁగూడదని తీర్మానించుకొనిరి. అతఁ డున్నంతమట్టుకు నెవరికేమి గతి కలుగునోయని భయముగానుండెను. కావున 1794వ సం॥ జూలై నెల 27వ తారీఖునాఁడు రాబస్పియరును, అతని సహోదరుఁడును, అతని స్నేహితులు మఱి కొందఱును బట్టుకొనఁబడిరి. అతని పక్షము వారికిని ఇతరులకును పారీసు వీధులందు యుద్ధము జరిగినది. కడపట నతని పక్షము వారోడి పోయిరి.

రాబస్పియరుయొక్క మరణము.

322. రాబస్పియరును అతని పక్షము వారు కొందఱును, హోటలుడీవిల్లియను స్థలమున దాఁగియుండిరి. ఇచ్చట రాబస్పియరు స్వహత్య చేయఁదలఁచెను గాని, యా ప్రయత్నమును నెఱవేర్చుకొన లేక పోయెను. ఆ ప్రయత్నమునందుఁ దన చేతిని నిలుపుకొనెను. వానిని యతని శత్రువులు వచ్చి పట్టుకొని బండిలో వేసుకొనిపోయి శిరశ్ఛేదము చేయించిరి.

323. ఇంతటితో నీ భయంకరమయిన ప్రభుత్వము ముగిసెను. అయినను రాబస్పియరు పక్షము వారు కొందరూరి

మంచి దినములు.

వారును కొంత తొందరలను కలుగఁజేసిరి. గాని వారివలన నేమియు కాలేదు. జనులు భయంకరమయిన కలనుండి లేచినట్టు తెలివొందిరి. చెరసాల లన్నియు తెరవఁబడినవి గిరాండీలు మరల పిలువఁబడిరి. రాబస్పియరు చేసిన చట్టములు రద్దు చేయఁబడినవి. గుడులయం దారాధనలు మరల నారంభింపఁబడినవి.

324. పారీసుపట్టణ మిట్టి స్థితిలోనుండ ఫ్రెంచి సైన్యము వారన్య దేశపు సైన్యములఁ జక్కఁగా నోడించిరి. ఫ్లాం

ఇతర దేశములయందు గలిగిన జయములు.

డర్సు, హోలండు దేశపు పొలిమేర ప్రదేశము రైన్ నది మీఁద ననేక పట్టణములు, స్పెయిను దేశమునం దనేక పట్టణములు, ఫ్రాంసు దేశమునకు స్వాధీనమయినవి (1794). 1795వ సం॥న పిశ్రూ అను ఫ్రెంచి సేనానాయకుఁడు హోలండు దేశమునకు వెళ్ళి ముఖ్య పట్టణమయిన యంస్టరుడామునుఁ బట్టుకొనెను. ఆ దేశపు రాజు ఇంగ్లండు దేశమునకు పారిపోయెను. ఈ యుద్ధములు ముగియునవరకు (1815) హోలండు ఫ్రెంచివారి స్వాధీనమందుండెను. ఈ జయములఁ జూచి స్పెయిను ప్రష్యా రాజ్యముల రాజులు ఫ్రెంచి వారితో సమాధానము చేసికొనిరి.

325. 1795వ సం॥న ఫ్రాంసు దేశమునందు రాజ్య ప్రభుత్వ సంబంధమయిన యేర్పాటులు క్రొత్తగా జరిగినవి.

క్రొత్త ప్రభుత్వము.

పురాతన సభ యని యొక సభయు, యేనూరిగురి సభయని మరియొక సభయు నేర్పడినవి. రాజ్యమును బాలించుటకు నయిదుగురు సర్వాధికారులు (Directors) నియమింపఁబడిరి. పై రెండు సభలవలన సర్వాధికారులు నియమింపఁబడవలయును.

326. ఈ సర్వాధికారులు మిక్కిలి కష్టముతో నియమింపఁబడిరి. పారీసు పట్టణస్థులు చూచి యతృప్తిపడిరి.

అధికారమునకు గాను జరిగిన యుద్ధము.

కాఁబట్టి వారు కన్వెన్షన్ వారితోఁ దగవులకు మొదలు పెట్టిరి. పారీసు పట్టణస్థులు 40000గురిని చేర్చుకొని యుద్ధ సన్నద్ధులయిరి. కన్వెన్షన్ సభ

వారు బారాసు అను సేనాధిపతి క్రింద సైన్యమును బంపిరి. అతనికి నెపోలియన్ బోనపార్టు అను నతఁడు సహాయుఁడై యుండెను.

327. నెపోలియ నా సమయమున పారీసు పట్టణమందు టూయిలరీసు భాగమునకుఁ బోవునట్టి వీధులలో ఫిరంగు

డైరెక్టరు ప్రభుత్వము యొక్క జయము.

లను వరుసగానుంచెను. శత్రువులు పైకి రాఁ బ్రయత్నింపఁగా వారిని ఫిరంగులతోఁ గాల్చెను. దీనితో వారి పని ముగిసెను. కన్వెన్షన్ వారు జయమును పొందిరి. రాజ్య సంబంధముగా జరిగిన క్రొత్త యేర్పాటును సర్వాధికారుల ప్రభుత్వమును స్థిరపడెను. దీనితో ఫ్రాంసు దేశపు తారుమారులు ముగిసెను ఇక్కడనుండి నెపోలియను చరిత్ర యారంభించుచున్నది.

328. నెపోలియను ఇటలీ దేశస్థుఁడు. అతఁడు కార్సికాకు చేరిన వాఁడు. నెపోలియన్ పుట్టుటకు రెండు నెల

నెపోలియనుయొక్క పసితనము.

లకు ముందు కార్సికా ఫ్రాంసు దేశముతోఁ జేరిపోయెను. కావున, నతఁడు ఫ్రెంచి దేశముతోఁ జేరిన వాఁడాయెను. అతఁడు చారల్సు బోనపార్టు యొక్క రెండవ కొడుకు అతని తండ్రి యొక న్యాయవాదియైయుండెను. పదేండ్ల వాఁడై యుండు నప్పుడే యతని తండ్రి యతనిని యుద్ధ విద్య నేర్చుకొనుటకు ఫ్రాంసుదేశములో బ్రయను నందు నేర్పాటు చేయఁబడియుండిన యుద్ధ పాఠశాలకుఁ బంపెను. ఇక్కడ నతఁడైదేండ్లు విద్య నేర్చెను. ఆ కాలమయిన తరువాత అతని యజమానులతనిని గూర్చి „గణిత శాస్త్రమందుఁ జక్కఁగా నెఱింగిన వాఁడు. చరిత్రయందును భూగోళముయందును సాధారణ జ్ఞానము గలవాఁడనియు లాటిన్ భాషయందు మందత్వము గలవాఁడనియు, క్రమమయిన నడవడిక కలవాడనియు, పనియందుఁ బూనిక కలవాఁడనియు మంచి నడవడి గలవాఁడనియు ఆరోగ్యవంతుఁడనియు" యోగ్యతా పత్రిక నిచ్చిరి. 1785వ సంవత్సరమునం దతఁడు సైన్యమందొక చిన్న యుద్యోగమునందు జేరెను.

329. ఫ్రాంసు దేశపుఁ దారుమారు లారంభమయి నప్పుడు నెపోలియన్ జనులతట్టు చేరెను. టూలన్ పట్టణ

నెపోలియను యుద్ధకీర్తి ముగా మొదట వచ్చుట.

ఫ్రు ముట్టడి యందతఁడు మొదట ముందుకు వచ్చిన వాఁడు. ఆ పట్టణస్థులు 1798వ సం॥న రాజు పక్షముగ లేచిరి. వారింగ్లీషువారి చేతను స్పెయిను దేశస్థుల చేతను సాహాయ్యము చేయఁబడిరి. రిపబ్లికన్ సైన్యమునకు బారాసు సేనానాయకుఁడై యుండెను. నెపోలియన్ తనతో వచ్చి పనిచేయు వరకు నతఁడేమియుఁ జేయలేకపోయెను. నెపోలియన్ తన సామర్థ్యముచేత శత్రువుల నోడించి యా పట్టణమును బట్టుకొనెను. బారాసు అతని సామర్థ్యమునకు మెచ్చి ఫ్రాంసు పట్టణస్థుల నోడించుటకు నెపోలియనును కూడఁదీసుకొని వెళ్ళెను. అక్కడఁతఁ డేమి చేసినది ముందే చెప్పియున్నాము.

అతనియొక్క అభివృద్ధి.

330. సర్వాధికారులుగా 1796వ సం॥న నియమింపఁబడిన వారిలో బారసాకఁడు 1796వ సం॥న రిపబ్లికువారు ఫ్రాంసు దేశపు శత్రువుల నెదిరించుటకు మూడు సైన్యముల నేర్పాటుచేసిరి. ఒక సైన్యమునకు మోరో సేనానాయకుఁడుగా నియమింపబడెను. మఱొక సైన్యమునకు జార్డన్ సేనానాయకుఁడుగా నియమింపఁబడెను. మూఁడవ సైన్య మిటలీమీఁద బోవనుండెను. దానికి బారాసు మూలమున నెపోలియను నియమింపఁబడెను. ఇప్పు డతనికి 26 సంవత్సరముల వయస్సైయుండెను. అప్పుడే యతఁడు జోసఫైన్ అను నామెను పెండ్లాడెను.

నెపోలియనుకును ఫ్రాంసు దేశమునకుగల సంబంధము.

331. ఇప్పటినుండి నెపోలియను చరిత్ర మఱొక యధ్యాయమునందు జెప్పఁబడును. 1795సం॥నందు పారీసు పట్టణస్థులను నెపోలియను ఫిరంగి గుండ్ల దెబ్బతో నిలిపి ఫ్రాంసు దేశపుఁ దాఱుమాఱులను మాన్పెను. ఇదియే ముఖ్యమయిన విషయము. కాబట్టి పదినెనిమిదవ శతాబ్దపుఁ జరిత్ర యింతటితో నిలుపఁబడును. ఫ్రాంసు దేశము తాఱుమాఱులనుండి తప్పినను ఆ దేశపు రాజులలో మిక్కిలి నిరంకుశ ప్రభువు చేతి క్రిందఁబడెను.

SECTION V.

నాగరికతా వృద్ధి.

ఈ శతాబ్దమునందలి విశేష లక్షణములు.

332. మన మీ యధ్యాయమునందుఁ జదివిన విషయములను బట్టి పదునెనిమిదవ శతాబ్దమునందు గొప్ప మార్పులు జరిగినవని తెలియుచున్నది. ఆ మార్పులవలన పురాతన భావములును పురాతనపు నేర్పాటులును నిర్మూలము లయి పోయినవి.

ఫ్రాంసు గ్రంథకర్తల ప్రోత్సాహము.

333. ఈ కాలమునందు ముఖ్యముగ జనపాలనా సంబంధమయిన భావములు వృద్ధిపొందినవి. ఈ భావములు మొదట ఫ్రాంసు దేశమునం దేర్పడినవి. ఆ దేశమునందుఁ బదునెనిమిదవ శతాబ్దమునందు గొప్ప గ్రంథకర్తలా విషయమునుగూర్చి వ్రాసిరి. వీరిలో మంచి జ్ఞానవంతులును, తత్వశాస్త్రజ్ఞులును, రాజ్యతంత్రజ్ఞులును నుండిరి. వారిలో వాల్టేరు, రూసో, మాంటెస్క్యూడైడిరట్టు, కండోర్సెటు మొదలగు ముఖ్యులుండిరి. వారు రాజ్యమును మత సంఘమును క్రమమయిన కారణములతో నెదిరించిరి. వారు చెప్పిన వన్నియు మంచివిగాకున్నను, వారి యుద్దేశములు దొడ్డవి గాకపోయినను వారి గ్రంథములా కాలమునం దగత్యముగా జరుగవలసిన పనికి సహాయపడినవి. జనులందఱు కోరిన విషయములను బయటఁ బ్రచురపఱచిరి.

అమెరికాయందలి ప్రజాప్రభుత్వము.

334. ఈ భావములు మొదట ఫ్రాంసునందుఁ బుట్టినను అవి యమెరికా ఖండమునందు వాడుకలో నుండినవి. ఇంగ్లండు దేశమునందుఁ గ్రొత్త భావములు వ్యాపించినవి. లోకమునందన్ని రాజ్యములకంటె ముందు ప్రజాప్రభుత్వము యునైటెడ్ స్టేట్సునం దేర్పడియుండెను. నిశ్చయముగ యునైటెడ్ స్టేట్సునందుఁ ప్రజాప్రభుత్వ భావములు గలుగుటకు రూసో వ్రాసిన సోషల్ కంట్రాక్టు (Social Contract) అను పుస్తకమొక కారణము. ఫ్రాంసు దేశస్థులు తమ భావములను యునైటెడ్ స్టేట్సు వారికియ్యఁగా యునైటెడ్ స్టేట్సు

నివాసులు వారి కో భావములయందుఁ జెప్పియుండు విషయము చేసి చూపిరి.

ఫ్రాంసుదేశముమీద అమెరికాయొక్క ప్రోత్సాహము.

335. ఫ్రాంసు దేశము తనయొక్క ప్రాబల్యమునుఁ జూపఁగా నమెరికా దేశము తనయొక్క ప్రాబల్యమును ఫ్రాన్సు మీఁద ఘనతరముగా జూపెను. అచ్చట ప్రభుత్వము జనులచేతను జనులకొఱకును నేర్పడియుండెను. యునైటెడ్ స్టేట్సునందు ప్రజాప్రభుత్వము చక్కఁగా జరుగుచుండెను. అది చాలా ముఖ్యమయినది యునైయుండెను. ఈ ప్రభుత్వము నేర్పాటుచేయుటయందు ఫ్రెంచివారు వారికి విశేషముగా సైన్యములను సాహాయ్యముచేసిరి. అక్కడి సమాచారములు యుద్ధమునకు వెళ్ళిన ఫ్రెంచి సైనికులు ఫ్రాంసు దేశమునకుఁ దెచ్చిరి. ఫ్రెంచి వారియొక్క సేనలును, యుద్ధనావలును, ప్రజాప్రభుత్వము నేర్పాటు చేయుటకుఁ బోరాడినవి. అట్టి ప్రయత్న మితర దేశములయం దున్నదని తెలియుటవలనను అట్టి యుద్ధములలోఁ బోరాడిన వారియొక్క బలనంత్రమువలనను ప్రతి ఫ్రెంచి పని వాఁడున్ను యుద్ధ సన్నద్ధుఁడాయెను. అక్కడి ప్రజాప్రభుత్వ విషయములు ఫ్రాన్సు దేశమునం దందఱికిని దెలిసినవి.

ఫ్రాంసుదేశపు తాఱుమాఱులవలని ఫలితములు.

336. ఇట్లు తెలియుటవలన నా దేశమున రాజ్యసంబంధపుఁ దాఱుమాఱులు జరిగినవి. ఆ తాఱుమాఱులవలన నూఱుల కొలఁది సంవత్సరములనుండి యే విధమయిన స్వాధీనత నెఱుఁగని ప్రజలు ఘనులమీఁదికిని ప్రభువులమీఁదికిని దిగిరి. ఈ గలభావలన మంచి విషయము లనేకములు నిజముగా నష్టమయిపోయినవి. అయిన నా కాలమున నెంత కౄరకృత్యములు జరిగినను మొత్తముమీఁద నా తాఱుమాఱులవలన మేలే కలిగినది.

337. ఫ్రాన్సుదేశపు తాఱుమాఱులవలన యూరోపు ఖండపు రాజు లందఱు బుద్ధిదెచ్చుకొనిరి. రాజ్యసంబంధ

ఈ తాఱుమాఱులు చూపిన సాధారణ ప్రోత్సాహము.

మయిన మాఱుపాటులు జరిగినవని రాజ్యములయందుఁ గూడ జనులలోఁ జాల వృద్ధికనఁబడెను. జనులట్లు పైకి లేచినది మొదలు యూరోపుఖండమం దంతట జనులకు రాజులవలని సంకటములు తగ్గినవి. జనులకు ఫ్రెంచివారు కోరినంత స్వేచ్ఛయు, రాజ్యప్రభుత్వమునందు భాగమును రాకుండినను నిజమయిన యధికార మున్నదని యందఱు నొప్పుకొనిరి. అప్పటినుండి రాజ్యస్థు లందఱు జనులకుఁ గ్రమముగాఁ గొంచెము కొంచెముగా నధికారము నిచ్చుచు వచ్చిరి.

పాండిత్యము.

338. పదునెనిమిదవ శతాబ్దపు గ్రంథము లన్నియు హాస్యరసముకలవైయున్నవి. అవి జాబులుగను, పత్రికలుగను, ప్రసంగములుగను, ఉపన్యాసములుగను పద్య రూపముగను కథలుగను నాటకములుగ నున్నవి. ప్రతి గ్రంథకర్తయుఁ దన గ్రంథమునందు హాస్యరసము చక్కఁగాఁ జూపెను. భక్తిపరులయిన అడ్డిసన్, కూపర్లును, ముంగోపియైన జాన్సనును, సత్యభావముగలిగిన గోల్డుస్మిత్తును పరిహాసకుఁడయిన వాల్టేరును, మోటుగాఁడయిన బరన్సును మిగుల హాస్యరసము గలవారే. చరిత్రయం దిట్టికాల మిది వఱకును రాలేదు. ఇకమీఁదట రానురాదు. ఐన నా కాలమున [illegible] హాస్యము కావలసివచ్చెను. సభ సంబంధమయిన యేర్పాటులును, నడవడులును, వాడుకలును హాస్యాస్పదములుగను దుష్టములుగను నాయెను. కాఁబట్టి వానిని హాస్యముచేసిననేగాని వానిని జనులు విడుచునట్లు కనఁబడలేదు.

తత్వము.

339. నిజమయిన తత్వమునం దంత వృద్ధికానము. ఇంగ్లండునందు లాక్కను గ్రంథకర్త వ్రాసిన మనుష్య జ్ఞానమును గూర్చిన ప్రసంగము (Essay on the Human understanding) ఆ కాలమునందు ప్రసిద్ధముగా నుండెనుగాని వెనుకటి కాలమునం దణఁగిపోయెను. బర్క్లీయను గ్రంథకర్త శూన్య భావమునుగూర్చి (Idealism; నాస్తికత్వము) యొక గ్రంథము వ్రాసెను. రీదు అను నాయన యుచిత జ్ఞానమును లేక వివేకమును గూర్చి (Common sense) వ్రాసెను. ఫ్రెంచివారియందు గొప్ప తత్వ

శాస్త్రజ్ఞులెవరును* గనఁబడరు. జర్మనులందుఁ గొందఱుండిరి. వారిలో ముఖ్యుఁడయిన కాంటు (Kant) అను వాఁడు అన్వీక్షకీ సంబంధమయిన తత్త్వమును వ్రాసెను.

చిత్ర విద్యలు.

340. జనులు చిత్ర విద్య లీ కాలమున నక్కఱతో నభ్యసించిరి. ఈ కాలమునం దింగ్లండునందు గొప్ప చిత్రకారు లుండిరి. వారిలో గెయిన్సుబర్లో, సర్ జోషువా రైనాల్డ్సు, బెన్జమిన్ వెస్ట్ అను వారు ముఖ్యులు. అయిన నీ కాలమునందు సంగీత శాస్త్రమన్నిటికంటే బాగుగ వర్ధిల్లినది. వారిలో హాండల్, హైడెన్, మోజార్టును ముఖ్యులు. నవీన సంగీత శాస్త్రమునకు వారే యాది పురుషులు.

రసవాద శాస్త్రము.

341. వస్తు శాస్త్రములు మిక్కిలి చక్కఁగా వృద్ధిపొందినవి. ఈ కాలమునందు రసవాదము ప్రత్యేకశాస్త్రముగా నేర్పడినది. బ్లాక్కు అనువాఁడు బొగ్గుపులుసువాయువును గని పెట్టెను. కావెండిషు అను నాయన నీటియందు వాయువులు చేరియున్నవని తెలిసికొనెను. ప్రీస్ట్లీ అను నాయన ప్రాణవాయువు మొదలగు క్రొత్త వాయువులను గనిపట్టెను.

విద్యుచ్ఛక్తి.

342. ఈ కాలమునందే మెరుపు తత్వము (విద్యుచ్ఛక్తి) (Electricity) కూడ కనుఁగొనఁబడినది. బెంజమిన్ ఫ్రాంక్లిను నాయన నీ విషయమునందుఁ జాల పనిచేసెను. అతఁడు స్వాభావికమయిన విద్యుచ్ఛక్తియు మనము గలుగఁజేయు విద్యుచ్ఛక్తియు నొకటేయని రూపించెను. దీని మూలముననే తంతితపాలు (Telegraph) తంతి రైలు (Tramway) మొదలగునవి యేర్పడినవి.

ఇతర నూతనాంశములు.

343. ప్రస్తుత భూగోళశాస్త్రము 18వ శతాబ్దమునం దేర్పడినది వృక్షశాస్త్రములు లినియస్ అను శాస్త్రజ్ఞునిచే జాల వృద్ధిపొందింపఁబడెను. అంగవిన్యాసశాస్త్రము వృద్ధిపొందెను. భూమియొక్క బరువు, రూపము, పరిమాణము గనుగొనఁబడినవి. లాప్లెసు అను నాయన జ్యోతిషమును వృద్ధిపొందించెను హర్షెల్ అను నాయన యూరెనసుగ్రహమును గనిపెట్టెను. ఆడం స్మిత్తు అను నాయన రాజ్యముల ధనము (Wealth of Nations) అను గ్రంథమును వ్రాసి రాజ్య ధన శాస్త్రమును గల్పించి లోకమునకు గొప్పమేలు చేసెను.

నూతన కల్పనలు.

344. చేతి పనులుకూడ వృద్ధిపొందినవి. ఇంతవఱకు నేఁతపని మొదలుగాఁగల యన్ని పనులును చేతితోఁ జేయఁబడు చుండినవి. అట్టిపను లాకాలమునకు జాలనివై యుండినవి. బ్రిండ్లీ, వాట్టు, ఆర్క్రైట్టు మొదలగు విద్వాంసులు కొన్ని యంత్రములను చేసి యా మూలమున నా పనుల వృద్ధినొందించిరి. పడవలు పోవుటకుఁ గాలువలు త్రవ్వఁబడినవి. జేమ్సు బ్రిండ్లి యను నాయన యట్టి కాలువలు త్రవ్వి కట్టుటకు నవీన మార్గముల నేర్పాటుచేసెను. అంతకుముం దినుమును బొగ్గు మూలమునఁ గరుగుచుండిరి. రోబెక్కు అను నాయన నేల బొగ్గుమూలమునఁ గరగునట్టి యేర్పాటునుచేసెను. దానివలన ఇనుప పనులకుఁ జాల త్వరగలిగి సామాను లధికముగాఁ జేయఁబడుచుండెను. ప్రత్తివడకుటకును, నేయుటకును యంత్రము లేర్పాటు చేయబడినవి. అందఱికంటె నధికముగా జేమ్సువాట్టు అను నాయన యావిరి యంత్రమును గనిపెట్టి లోకమున నధికమయిన మేలుచేసిన వాఁడాయెను. దానివలనఁ బ్రతి పనియు వేగముతోఁ జేయఁబడఁసాగినది. దాని వలననే పొగబండి, పొగయోడ మొదలగు నుపయోగమయిన యంత్రము లేర్పడినవి.

ప్రజల స్థితియొక్క వృద్ధి.

345. వీరందఱుచేసిన యేర్పాటులు లోకమున కంతటికి నుపయోగమయిన యేర్పాటులయి యుండినవి. అవి మహారాజులకే గాక పేదలకును నుపయుక్తములైయుండెను. అందువలనఁ బదునెనిమిదవ శతాబ్దమునందు జనుల స్థితికూడ వృద్ధిపొందినది. ఇప్పటివలె నప్పుడును దరిద్రులుండిరి గాని యంతకు ముందువలె లేరు. పేదవారి యెడ నధిక గౌరవము గలిగియుండిరి. వారు నందఱివలె సౌఖ్యములను లాభములను బొందిరి. బహిరంగమయిన పుస్తక భాండాగారములును, కార్యశాలలును, సంఘములును, నేర్పాటుచేయఁబడినవి. మఱియు వారి స్థితిని జక్కబెట్టుటకు

వసేతులు ఘనులు పూనుకొనిరి. ఇంగ్లండునందు ఖైదీల యునికిని చక్కపెట్టుటకు జాన్ హోవర్డు అను నాయన ననేక పనులుచేసెను. విల్బరు ఫోర్సు అను నాయన ఇంగ్లీషువారి దేశములయందు బానిసల వ్యాపారమును మాన్పించెను. సర్ సామియేలు రోమిల్లి యను నాయన యింగ్లండునందుఁ దప్పుచేసిన వారికదివఱకును క్రూరముగా నుండిన దండనలను కొంచెము తగ్గించెను.

ఊనుపులయందు గలిగిన మార్పులు.

346. ఈ శతాబ్దాంతమునందు మనుష్యులు డంబమయిన యుడుపుల ధరించుట మానిరి. వారు ముందటివలె త్రాగుటయు, ఆడుటయు, అల్లరిచేయుటయు, వ్యభిచరించుటయు మానిరి. వ్యాపారస్థులును చేతిపనులు చేయువారును గౌరవింపఁబడిరి. అందఱును నీతిమంతులయిరి.

Chapter VI.

పందొమ్మిదవ శతాబ్దముయొక్క చరిత్ర.

SECTION I.

ఫ్రాన్సు రాజ్యము.

ఈ కాలమును దాని లక్షణములును.

347. మన మింక నిప్పటికాలపుఁ జరిత్రను జదువఁబోవుచున్నారము. ఈ శతాబ్ద మన్ని శతాబ్దములకంటె గొప్ప విషయములతో నిండినది.

ప్రాముఖ్య విషయములు.

348. ఈ శతాబ్ద మనేక విషయములను బట్టి ముఖ్యమయియున్నది. (1) ఈ కాలమునందు యుద్ధములు రాజులలో నొకరి కొకరికి గాక జనులకును రాజులకును జరిగినవి. దీనివలననే యూరపు ఖండపు రాజ్యతంత్రముల యొక్క రీతి మారినది. (2) ప్రజాప్రభుత్వము, ప్రతినిధులు కలిగిన ప్రభుత్వము రాజ్యముయొక్క యేకత్వము మొదలగు గొప్ప విషయములు పుట్టినవి. (3) చరిత్ర ప్రదేశము యూరపు ఖండముతో నిలువక లోకమంతటికిని వ్యాపించినది. మఱియు ఆసియా ఆఫ్రికా ఖండములలోని

దేశము లదివఱకు మోటుతనమం దుండినవి నాగరికతను పొంద నారంభించినవి.

గత విషయముల పునర్విమర్శ.

349. మనము నెపోలియన్ చరిత్రను జదువవలయును. అతఁడు 15 సంవత్సరములవఱకు యూరపుఖండమును బొంగరములాగున నాడించెను. గడచిన యధ్యాయమునందు ఫ్రాంసు దేశమందు 1795వ సం॥న సర్వాధికారులును (Directors) నియమింపఁబడువఱకుఁ జదివియుంటిమి. ఇది మూడవ సంవత్సరపు యేర్పాటని చెప్పఁబడుచున్నది. ఫ్రాంసు దేశపు తొఱుమాఱు లారంభమయిన తరువాత నది రాజ్య సంబంధమయిన మూడవ యేర్పాటయి యున్నది. వానిలో మొదటిది 1789వ సం॥నను, రెండవది 1792వ సం॥నను, మూడవది 1795వ సం॥నను జరిగినది. సర్వాధికారుల క్రింద ప్రజాప్రభుత్వము ఫ్రాన్సుదేశపు తొఱుమాఱులకు ముగిం పని చెప్పవచ్చును. అటువెనుక నెన్నిమార్పులు కలిగినను నవి జనులవలన కలిగినవి కావు.

యుద్ధమునందు ఫ్రాన్సు దేశపు స్థితి.

350. ఫ్రాన్సుదేశపు తొఱుమాఱులు మొదట లోపల యేర్పాటులను బట్టి జరుగుచుండినవనియు, వెనుక బయటి విషయములతోను, బయటి రాజ్యములతోను యుద్ధము చేయుటతో సంబంధపడియుండెనని యెఱుఁగుదుముగదా. 1792సం॥న యూరపుఖండపు రాజులందఱుగూడి ఫ్రాన్సుతోడి యుద్ధమునకుఁ బూనుకొనిరి. వెనుక 1795వ సంవత్సరమున వారిలోఁ గొందఱు (ప్రష్యా, స్పెయిను) ఫ్రెంచి వారితో సమాధానముచేసికొనిరి. 1795వ సం॥న ఈ యుద్ధములు జరుగుచుండు నపుడు సర్వాధికారుల ప్రభుత్వ మేర్పడెను. వారు మూడు సైన్యముల నేర్పాటుచేసి యిటలీ దేశము మీఁది సైన్యమునకు నెపోలియనును సేనాధిపతిగా నియమించిరి.

సర్వాధికారుల యుద్ధపు టేర్పాటులు.

351. సర్వాధికారులచేత నేర్పాటు చేయఁబడిన సైన్యములలో రెండు సైన్యముల సేనాధిపతులయిన మోరో జార్డను అనువారు జెర్మనీ దేశమునకు వెళ్ళి యాస్ట్రియా దేశపు రాజయిన చార్లసును సంధించి యతనిని డాన్యూ

ను నది కావలకుఁ దఱిమివేసిరి. అయిన నతఁడు వారి నిరువురను మఱల సంధించి బొత్తిగా నోడించి తఱుమఁగొట్టెను. ఇదే సమయమున సర్వాధికారులు ఐర్లండు మీఁద దండెత్త హోష్కు అను వానిని బంపిరి. వాఁడేమియుఁ జేయలేక మఱలివచ్చెను.

నెపోలియను ఇటలీమీఁద దండెత్తుట.

352. ఈ సమయమున నెపోలియన్ ఇటలీదేశమునకు వెళ్ళి ఆస్ట్రియా వారిని లోడి వంతెనయొద్ద నోడించి మిలన్ పట్టణమును స్వాధీనపఱచుకొనెను. మఱల వారినే కాస్టిలియోన్, రోవెరీడో, బస్సానో యను చోట్ల నోడించెను. మఱల వారిని అల్విన్జి అను సేనానాయకునితో నెదిరింపవలసివచ్చెను. గాని కడపటి వారిని జక్కగా ఆర్కోలాయను చోట నోడించి యాస్ట్రియనుల నిటలీనుండి తఱుమఁగొట్టెను.

నెపోలియనుయొక్క ఇతర జయములు.

353. ఆస్ట్రియనుల సేనానాయకుఁడయిన ఊర్మ్సర్ అను వాఁడు పై యోటములను పొందిన తరువాత మాంటువా పట్టణముచేరను. దానిని నెపోలియను ముట్టడించి యాస్ట్రియనులను మఱల రివోలియొద్ద నోడించి మాంటువాను బట్టుకొనెను. అటువెనుక నతఁడు వెనిసు పట్టణమును బట్టుకొని, దాని రాజ్యమును బడఁగొట్టెను. అటువెనుక ఆల్ప్సుకొండను దాటి వియన్నాకుఁ జేరఁ బ్రయత్నించెను. అయిన నింతలో జెర్మనీయందు మోరో జోర్డను ఓడిపోయినారనియు చార్లసురాజు తనపైకి వచ్చుచున్నాఁడనియు విని వియన్నాపట్టణముమీఁదికిఁ బోవుట నిలిపెను. ఆస్ట్రియా దేశపు చక్రవర్తి సమాధానము కోరఁగా రెండు పక్షములవారును సమాధానము చేసికొనిరి. కావున ఫ్రెంచివారికి మిలన్, మాంటువా, ఫెర్రారా, బొలోనా, కార్ప్యు, జాంటి, ఆస్ట్రియావారుఁ జేరిన నెదర్లండు చేరిపోయినవి.

నెపోలియను ఐగుప్తుమీఁద దండయాత్రవెడలుట.

354. 1797సం॥పు కడపట నెపోలియను ఫ్రాన్సునకు మఱల వచ్చి కొంతకాల మూరకుండెను. అతని జయముల నిమిత్త మతఁడు దండతిచేతను బ్రేమింపఁబడెను. దానిని జూచి సర్వాధికారు లోర్వలేక యుండిరి.

అతఁ డింగ్లీషు వారి వ్యాపారమును దూర్పుదేశములందు నశింపఁజేయ వలయునని ఐగుప్తు దేశము మీఁద దండెత్తునట్లు చెప్పఁగా అతఁడు రాజ్యమును విడిచిపోయినఁ జాలునని యెంచి యతని మాటల కొప్పుకొనిరి. అందుమీఁదట నతఁడు 40,000 సైన్యముతో ఐగుప్తునకు వెడలెను (1798).

ఇంతలో ఆస్ట్రియనులును రష్యావారు నొకటిగాఁజేరి యిటలీయందు ఫ్రెంచివారు నెపోలియను మూలమున సంపాదించిన దానినంతయు మఱల సంపాదించిరి.

ఐగుప్తునందు నెపోలియను కలిగిన జయాపజయములు.

355. నెపోలియ నా ప్రకారము బయలుదేఱిన వాఁడయి అలెగ్జాండ్రియాయందు దిగి దానిని బట్టుకొని యటువెనుక ఐగుప్తునందు మెమ్ల్యూకు రాజులను పిరమిడ్లయొద్ద జరిగిన యుద్ధమం దోడించి వారిని రాజ్యభ్రష్టులను జేసి ఐగుప్తును తన వశము చేసికొనెను. ఇంతలో నతని నావల సైన్యమంతయు నైలునదియొద్ద నెల్సనను నింగ్లీషు సేనానాయకునిచే బొత్తిగా నోడింపఁబడెను. అతని నావలన్నియు నాశనముచేయఁబడినవి. ఇట్లు నావలన్నియు నశింపఁగా నేమియుఁ జేయఁదోఁచక యతఁడు తూర్పుదేశముల తట్టు తిరిగి యరేబియాను దాఁటి పాలస్తీనాలో బ్రవేశించి గాజాయను పట్టణమును బట్టుకొని తురుష్కుల నోడించెను (1799). అటువెనుక నతఁడు ఏకరు పట్టణము ముట్టడింపఁగా నింగ్లీషువారును తురుష్కులును నొకటిగాఁజేరి దానిని రక్షించి వాని ప్రయత్నమును జెఱిచిరి. ఇంగ్లీషువారికి సిడ్నిస్మిత్తు అను నాయన ముఖ్యుఁడయి యుండెను. ఇట్లు వ్యర్థప్రయత్నుఁడయి నెపోలియను మఱల ఐగుప్తునకువచ్చి అబుకీరు అను నూరియొద్ద తురుష్కుల నోడించెను.

నెపోలియను ఫ్రాన్సునకు మఱలుట.

356. ఇంతలో సర్వాధికారుల ప్రభుత్వము జనులకు విసుగుఁ బుట్టించెను. శత్రువులు ఫ్రాన్సుదేశమును జుట్టుకొనిరి. ఇట్టి సమయమున రాజ్యమును రక్షింపఁగలిగిన నెపోలియనును సర్వాధికారులు దూరదేశములకుఁ బంపివేసిరని జనులు వారిని దూరిరి. ఈ విష

యములను నెఱింగిన వాఁడయిన నెపోలియ నిదే సమయమున తలంచి యే కాకియై ఫ్రాన్సుదేశమునకు వచ్చెను.

నెపోలియను వచ్చినపుడు ఫ్రాన్సుదేశపు స్థితి.

357. 1799వ సం॥న నెపోలియన్ ఫ్రాంసుదేశమునకు వచ్చినపుడు అది చాలచెడ్డ స్థితియందుండెను. దేశము రాజులేనిరాజ్యముండు స్థితియందుండెను. సర్వాధికారులు దేశస్థుల యభిమానమును బోఁగొట్టుకొనిరి. దేశమునందలి యధికారమునంతయు నెపోలియన్ తాను వహింపవలయునని తలఁచెను.

358. ఏనూఱుగురి సభయు, పూర్వుల సభయు, సెంటు క్లూయను కట్టడమునం దొకటిగాఁ జేర్పఁబడినవి (1799). నవంబరు నెల 10తేది. ఆ దినమందు సైన్యముల కన్నిటికి సేనాధిపతిగా నియమింపఁబడిన నెపోలియను పూర్వుల సభకువచ్చి వారు సభికులుగ నియమింపఁబడిన యేర్పాటు తప్పని చెప్పెను. అటు వెనుక నతఁడే నూఱుగుర సభకుఁ గొందఱు సిపాయిలతోఁగూడ వెళ్ళి వారు వారికొఱకు రాజ్యమును జక్కఁగా బరిపాలింప లేదనియు, తాను వారికిగాను పనిచేయుట లేదనియు సర్వాధికారులు పనికి రాని వారనియుఁ జెప్పెను. అంతటితో సభవారతనిని జూచి బయటికిఁ ద్రోయుఁడనియు, కొట్టుఁడనియు, చంపుడనియు, నఱచిరి. వారి మాటలు విని సిగ్గుపడిన వాఁడయి నెపోలియన్ వెళ్ళిపోయెను. అటువెనుక నతఁడు తన సైనికులను జూచి వారితో పై సంగతులనుగూర్చి మాటలాడెను. వారు వానికిఁ దోడుపడుటచేత మరల సభకువచ్చి సభవారిని బయటికిఁ ద్రోయించెను.

నూతన రాజ్యపు టేర్పాటులు.

359. మూడవ సంవత్సరపు రాజ్య సంబంధమయిన యేర్పాటంతటితో ముగిసెను. ఫ్రాన్సునెట్లు పాలింపవచ్చునని ప్రశ్నకలిగెను. ఆ సమయమున పారీసునందు అబీసైసను రాజ్య తంత్రజ్ఞుఁడుండెను. అతఁడు త్వరలో నొక యేర్పాటును జేసెను. అతనిచేఁ జేయఁబడిన ప్రభుత్వము కన్సోలుల ప్రభుత్వమయ్యియుండెను. ముగ్గురు

కన్సోలు లేర్పాటుచేయఁబడిరి. వారిలో మొదటి వాఁడు ముఖ్యుఁడుగను మిగిలిన యిద్దఱు నతనికి సాహాయ్యులుగ నుండవలయునని యేర్పడెను. నెపోలియను మొదటి కన్సోలుఁగను, అబీసైసును డూకాసను వాఁడును, సహాయ కన్సోలులుగను నియమింపఁబడిరి. కడపటి యిద్దఱును మొదటి వానికి వట్టి గుమాస్తాలయి యతఁడు చెప్పినట్లు నడచుకొనిరి. మొదటి కన్సోలు రాజ్యములోని యుద్యోగము లన్నిటిని చేయవలసియుండెను. మఱియు జనుల సభయొకటి యేర్పఱచఁబడెను గాని వాని ప్రాణ మేదియు నెపోలియనుముందు సాగలేదు.

నెపోలియను చేసిన పనులు.

360. నెపోలియన్ వెంటనే తన యధికారమును జూపసాగెను. అతఁడు వార్తా పత్రికలను ప్రభుత్వ సంబంధమయిన సభలను నొక దెబ్బతో నిలిపివేసెను. తనకు విరోధముగా నెవరయిన నడచుకొందురేమోయని రహస్యమయిన దూతలను రాజ్యము కడవఱకు నియమించెను. అట్లు చేసినను నతఁడు రాజ్యములోని ధనమును హెచ్చించెను. వ్యాపారమును వృద్ధిపఱచెను. జనులు తన దుష్క్రియల నెఱుగకుండునట్లు వారికొఱకు వినోదములను, నాటకములను, నేర్పాటుచేసెను. ఇదియేకాక తన సైన్యమునుగూడ గొప్పగా నేర్పాటుచేసెను.

అన్యరాష్ట్రముల వైరము.

361. నెపోలియన్ రుష్యా రాజుతో స్నేహము చేసికొనినను ఇంగ్లీషువారతనితో సమాధానము చేసికొన నొప్పుకొనలేదు. యూరపుఖండపు రాజులందఱుఁ బదునెనిమిదవ లూయిని ఫ్రాన్సుదేశపు నిజమయిన రాజునుగా నెంచిరి.

ఇటలీమీద దండెత్తుట.

362. 1800వ సం॥న నెపోలియన్ ఆస్ట్రియావారి గర్వమణపవలయునని యిటలీకి బయలుదేఱెను. అతఁడు రహస్యముగ నాస్ట్రియా వారికిఁ దెలియక యిటలీలోఁ బ్రవేశించి వారిని మేరింగో యను చోట సంధించి వారిని బొత్తిగా నోడించి పారీసు పట్టణమునకు మఱలివచ్చెను. ఇతని సేనానాయకుఁడగు మోరో ఆస్ట్రియా వారిని హోహన్లిండను యొద్ద నోడించెను. ఈ యపజయములవలన నాస్ట్రియా వారు 1801వ

సంవత్సరమున ల్యూన వెల్లియను చోట సమాధానము చేసికొని, నెపోలి యనకు బెల్జియము దేశము నిచ్చివేసిరి.

సంధివరకు జరిగిన విషయములు.

363. అటు వెనుక నెపోలియను యూరపుఖండపు రాజులందఱితో సఖ్యము చేసికొని యింగ్లండు దేశపు బలమును నడిగించవలయునని చూచెను. అయినను నెల్సనను నింగ్లీషు సేనానాయకుఁడు వారి సైన్యమును డెన్మార్కు దేశమునందు కోపనుహేగన్ యొద్దఁ జక్కఁగా నోడించెను. ఇంతలో రుష్యా చక్రవర్తి పాలను వాఁడు చంపఁబడఁగా యూరపుఖండపు రాజులందఱు నెపోలియను స్నేహమును జాలించుకొనిరి. అందు మీఁదట నతఁడు 1802వ సంవత్సరమున అమీన్సుయొద్ద ఇంగ్లీషువారితో సమాధానము చేసికొనెను.

నెపోలియను చేసిన దిద్దుబాటులు.

364. 1802వ సం॥న ఫ్రాన్సుదేశస్థులు నెపోలియను జయములఁ జూచి యతనిని యతని జీవితకాలమువఱకు కన్సోలునుగా నియమించిరి. అతఁడుకూడ జనుల కొప్పిదముగా నడుచుకొనెను. గొప్ప ధర్మశాస్త్రులను బిలిపించి యతఁడు దేశపు ధర్మశాస్త్రమును జక్కఁగాఁ గాపాడెను. ఆ ధర్మశాస్త్ర మిప్పటికిని నున్నది. రాజ్య ప్రభుత్వమం దన్నివిషయములును జక్కఁబెట్టఁబడినవి. విద్యావిషయము, న్యాయ పరిశీలనా విషయము, వ్యాపారములు, చేతిపనులు, బాటలు, కట్టడములు, మందుగిడ్డంగులు నన్నియు సందిద్దఁబడినవి.

వైరము తిరిగి యారంభించుట.

365. 1803వ సం॥న నింగ్లీషువా రింగ్లీషు రేవులందుండు ఫ్రెంచి పడవలను బట్టుకొను నట్లేర్పాటు చేసి యుద్ధమునకు మఱలఁ బ్రారంభించిరి. నెపోలియన్ ఇంగ్లీషువారి పడవలను బట్టుకొనున ట్లుత్తరువుచేసెను. మఱియు ఫ్రెంచివారు హనోవరును బట్టుకొని యింగ్లండు దేశముపై దండెత్తఁబూనిరి. రుష్యావారును, ఆస్ట్రియావారును నింగ్లీషు వారితోఁ జేరిరి.

366. ఇట్టి సమయమున నెపోలియను దన్ను ఫ్రాన్సుదేశమునకుఁ జక్రవర్తిగా నియమించునట్లు చేసెను, 1804వ సం॥న నతఁడు

ఫ్రెంచివారి చేతఁ జక్రవర్తిగా నియమింపఁబడెను. పోపు యిటలీ నుండివచ్చి యతనికిఁ బట్టాభిషేకము చేసెను. అదే సంవత్సరమున నిటలీకి వెళ్లి యిటలీరాజుగా దన్ను నియమించునట్లుచేసి మిలన్ పట్టణమందుఁ బట్టాభిషేకము చేసికొనెను.

నెపోలియను చక్రవర్తి యగుట.

నెపోలియనుచేసిన యుద్ధసన్నాహమును, జర్మనిలో జరిగిన యుద్ధములును.

367. 1805వ సంవత్సరమున, నతఁడు ఇంగ్లీషువారి బలమును, రుష్యావారి బలమును, ఆస్ట్రియా వారి బలమును నడిగించుటకు గొప్ప యేర్పాటుచేసెను. మొదట నింగ్లండు దేశముమీఁద దండెత్తుటకు బొలోనుపట్టణమువద్ద సిద్ధపడ నారంభించెను. ఈ యేర్పాటులు జరుగుచుండగా ఆస్ట్రియావారును, రుష్యావారును తన మీఁదికి వచ్చుచున్నారని నెపోలియను విన్నవాఁడయ్యెను. తత్క్షణమే యతఁడు బొలోను పట్టణమును విడిచి రైన్ నదిని దాటి ఆస్ట్రియా వారిని నిల్మ్ అను నూరియొద్ద సంధించి వారి సేనానాయకుఁడయిన మాక్కు అను వానిని ముప్పది వేల సైన్యముతో గూడ లోఁబఱచుకొనెను. మరల రష్యావారిని ఆస్ట్రియావారిని నొకటిగా ఆస్ట్రిలిట్సు అను నూరియొద్ద సంధించి వారియిరువుర సైన్యముల నోడించెను. అంతటితో ఆస్ట్రియా రాజు రెండవ ఫ్రాన్సు నెపోలియనుతో సంధిచేసికొనెను.

ట్రఫాల్గరు యుద్ధము.

368. ఇంతలో నొక గొప్ప సమాచారము జరిగి నెపోలియన్ ఏర్పాటుల కడ్డపడెను. నెపోలియన్ ఇంగ్లండు దేశముమీఁద దండెత్త నమ్ముకొనియుండిన నావలు ఇంగ్లీషువారివలన తఱుమఁబడి ఫ్రెంచివారికి సహాయులై యుండిన స్పెయిను దేశస్థుల పడవలతోఁగూడ కాడిస్ పట్టణపు రేవునందు దాగునట్లు చేయఁబడినవి. నెల్సను ప్రభువు ఫ్రెంచివారి సైన్యము నెదిరింప సమయము చూచియుంచెను. మూడు వారముల కావల నెపోలియను రైనునదిని దాఁటివచ్చెనాఁడని విని కాడిజు పట్టణపు రేవునందుండిన నావలసైన్యము బయట రాఁగా నెల్సను ప్రభు వా సైన్యమును ట్రఫాల్గరు అగ్రమునొద్ద సంధించి యోడించెను. ఆయుద్ధము

నందు నెల్సను ప్రభువు మరణము నొందెను. నెపోలియ నీ దెబ్బతో నింగ్లీషువారిని మరల సముద్రము మీఁద నెదిరింపఁ బ్రయత్నింపలేదు.

జర్మనియందు జరిగిన మార్పులు.

369. ఇది నెపోలియన్ చక్రవర్తికిఁ గష్టమయిన దెబ్బయయినను అతని జెర్మనీదేశమందలి బలము మాత్రము నిలిచినది. నెపోలియన్ బవేరియా వర్టెంబర్గు ప్రభువులను రాజులనుగా జేసెను. 1806వ సం॥న బవేరియా, వర్టెంబర్గు, బేడను, హెస్సి రాజ్యముల ప్రభువు లొకటిగాఁ గూడి జెర్మనురాజ్యమునుండి వేరుపడి తాము రైను నది కూటమను పేర కూటముగాఁజేరి నెపోలియను దమ రక్షకునిగా నుంచుకొని యతనికి 60,000 సైన్యమును సాహాయ్యముగాఁ బంపుటకు నొప్పుకొనిరి. అదే సంవత్సరమున రెండవ ఫ్రాన్సు చక్రవర్తి జెర్మను చక్రవర్తి యను బిరుదును మానుకొని యాస్ట్రియా చక్రవర్తి యని పేరు పెట్టుకొనెను. ఈ విధమున పవిత్రమయిన పడమటి రాజ్యము ముగిసెను.

నెపోలియను రాజుల నేర్పఱచుట.

370. ఈ సమయమున నెపోలియన్ చక్రవర్తి రాజ్యములకు రాజుల నియమింపసాగెను. 1806వ సం॥న నేపిల్సు రాజ్యమును బట్టుకొని దానికిఁ దన తమ్ముఁడయిన యోసేపును రాజుగా నియమించెను.

ఈ యిరువురును జనులచేత నియమింపఁబడిన వారు. నెపోలియనుచేసిన యేర్పాటువలన వారివెనుక వారి కొడుకులు పాలింపఁ గలిగిరి. అటువెనుక హాలందు దేశమునకు, దన మఱియొక తమ్ముఁడయిన లూయిని నియమించెను.

నెపోలియను ప్రష్యా మీద దండెత్తుటయును, టిల్సిట్ సంధియును.

371. నెపోలియన్ జెర్మనీతోఁజేసిన యుద్ధములయందు ప్రష్యా దేశపు రాజు ప్రవేశింపకయుండెను. ఇప్పు డతని వంతువచ్చెను. నిష్కారణముగ నెపోలియన్ చక్రవర్తి యతనిని యుద్ధమునకు లాగి యతనిని జీనా, అవర్స్టాట్టు అను రెండు చోట్ల నోడించెను. అంతటితో ప్రష్యాబల ముడిగిపోయెను. ప్రష్యాదేశపు సైన్యమందు హతశేషులయిన వారు రుష్యావారితోఁ జేరుకొనిరి. మఱల నెపోలియ నా రెండు సైన్యములను ఈలో యను చోటను ఫ్రీడ్లండు అను చోటను సంధించి పూర్తిగా నోడించెను. (1807) అంతటితో

రుష్యావారును, ప్రష్యావారును నెపోలియనుతో టిల్సిట్టుయొద్ద నొడంబడికఁ జేసికొనిరి. దానివలన ప్రష్యారాజయిన మూడవ ఫ్రెడరిక్కు విల్లియం, సాక్సనీ, వెస్టుఫేలియా, పోలండు దేశములను పోఁగొట్టుకొనెను. నెపోలియన్ తన మూడవ తమ్ముఁడయిన జెరోమును వెస్టుఫేలియా రాజుగాఁజేసెను.

ప్రతీకారారంభము

372. అటు వెనుక నెపోలియన్ పోర్చుగలు రాజ్యమును బాలించుచుండిన బ్రాగోంజా వంశస్థులను బ్రెజీలు దేశమునకుఁ దఱిమివేసి స్పెయిన్ దేశమును బాలించుచుండిన బోర్బోను వంశస్థులను రాజ్యభ్రష్టులను జేసి యారెండు రాజ్యములకుఁ దన తమ్ముఁడయిన యోసేపును రాజుగా నియమించెను. స్పెయిన్ దేశ మీ విధముగ నాక్రమించుట చేత నింగ్లీషువారికిఁ గోపమువచ్చి వెల్లింగ్టన్ ప్రభువును యుద్ధమునకుఁ బంపిరి. అతఁడు వచ్చినతోడనే యోసేపును మాడ్రిడునుండి తఱుమఁ గొట్టి ఫ్రెంచి వారిని పోర్చుగలు దేశమును విడిచి పోవునట్లుచేసెను. ఈ యపజయమువలన నెపోలియన్ తానుగా సేనాధిపత్యమును వహింపవలసివచ్చెను. అతనిబుద్ధి చాతుర్యములచేతఁ బోఁగొట్టిన దానినంతయు మరల సంపాదించెను. (1808) అయిన నతనికి యూరపుఖండపు రాజులందఱు శత్రువులుగానుండిరి గాన వారందఱును నతని మీఁదికిఁ దిరిగిరి.

వాగ్రాముమీది దండయాత్ర. వియెన్నా యొడంబడిక.

373. ఆస్ట్రియను రాజు ఆస్ట్రిలిట్సునొద్ద తన యోటమిని దలఁచి నెపోలియన్ స్పెయినులోనుండునపుడు యుద్ధమునకు సన్నద్ధుఁడయి తన కొడుకయిన చార్లసును సేనానాయకునిగా నియమించెను. ఈ విషయము తెలిసినతోడనే నెపోలియన్ స్పెయిన్ దేశమును విడిచివచ్చి శత్రువుల సంధించెను. మొదటఁ గొంతమట్టునకు నాస్ట్రియా వారికి జయములు కలిగెను. గాని కడపట నెపోలియన్ వారిని వాగ్రాము నొద్ద బూర్తిగా నోడింపఁగా వారు వియన్నాయొద్ద నెపోలియనుతో సంధిచేసికొనిరి. ఆ సంధివలన ఆస్ట్రియా వారికిఁ జాల రాజ్య భాగము నష్టమయినది. మఱియు నీసంధివలన నెపోలి

యను ఆస్ట్రియా చక్రవర్తి కూఁతురిని పెండ్లిచేసికొనెను. మొదటి భార్యయయిన జోసెఫైన్‌కు బిడ్డలు లేకపోయినందున నామెను వెలివేసెను.

నెపోలియను తనయున్నత స్థితిని చేరుట.

874. 1811వ సం॥మున నెపోలియన్ తన యున్నత స్థితిని పొందెను. అతని రాజ్యము డెన్మార్కు మొదలు నేపిల్సువఱకు వ్యాపించి యుండెను. హాలండు, నేపిల్సు, వెస్టుఫేలియా రాజ్యములను అతని సహోదరులు పాలించుచుండిరి. అతని తమ్ముఁడు యోసేపు స్పెయిను రాజ్యమును పాలించుచుండెను. అతని సేనానాయకులలో నొకఁడయిన బార్నడెట్టూ స్వీడను రాజ్యమునకు రాజయియుండెను. మఱియు నతనికి జెర్మను రాజ్యము లన్నియు లోఁబడియుండెను. మఱియు స్విట్సర్లండు అతని రక్షణ క్రిందనుండెను. ఆస్ట్రియా ప్రష్యా రాజు లతని పాదసేవకు లయియుండిరి. రుష్యా రాజతనికి నిశ్చయము యిన స్నేహితుఁడయి యుండెను. కొండపై నెక్కిన వాఁడు—— —— క్రిందికి దిగవలెను. నెపోలియనుకు క్షీణదశ కలుగుట కారంభించెను.

రష్యామీద దండెత్తుట.

875. ఈ క్షీణదశకు నెపోలియన్ రుష్యాతో 1812వ సం॥న చేసిన యుద్ధమారంభమయి యున్నది. రష్యా చక్రవర్తి తన దేశపు రేవులలో నింగ్లీషువారి సరకుల వ్యాపారమునకు స్థలమిచ్చెను. అందువలన నతనికిఁ గోపము వచ్చినది. నెపోలియను చక్రవర్తి గొప్ప సైన్యమును జేర్చుకొని నీమనును దాటి మాస్కోకట్టువెళ్ళెను. రుష్యావా రతనిని బొరోడినో యొద్ద సంధించి యోడిపోయి వారు మాస్కోకట్టువెళ్ళిరి. వారిని దఱుముచు నెపోలియను మాస్కోకట్టువెళ్ళెను.

మాస్కోయందు ఫ్రెంచివారు ప్రవేశించుట.

876. 1812వ సం॥ సెప్టంబరు 14తా॥ నాఁడు ఫ్రెంచివారు మాస్కోపట్టణమునందుఁ బ్రవేశించిరి. వారు ప్రవేశించినపుడు దానియందు జనులు లేకుండిరి. పట్టణమంతయు తమ స్వాధీనమాయెనని ఫ్రెంచివారు మిక్కిలి సంతసించిరి. త్వరలో వారి సంతసము దుఃఖమాయెను. ఏలయన వారు సంతోషించుచుండు సమయమున పట్టణమంతయు మండసాగెను రుష్యావారు ఫ్రెంచివారికి భోజనపదార్థములుగాని చలికాలమందుండుటకుఁ దావులేకుండునట్లు చేయువల యునని వారి పట్టణమునకు నిప్పుపెట్టిరి. అది కాలికాలి నాలుగు దినములకవతల బూడిదయైపోయెను. ఫ్రెంచివారికి భోజనపదార్థము లేమియు లేకపోయెను.

ఫ్రెంచివారు మఱలి పోవుట.

877. ఇట్టి సమయమున నెపోలియను మఱలిపోవుటయే మంచిదని తలఁచెను. వారు అక్టోబరు 19వ తేదీని మఱల నారంభించిరి. వారికి మార్గమునందుఁ గలిగిన కష్టములఁ జెప్పతరము గాదు. ఏలయనిన ఆకలిచేతను చలిచేతను నొకప్రక్కఁ గష్టపడుచుండఁగా శత్రువులు వెనుక తొందరపెట్టసాగిరి. ఈ జరిగిన యుద్ధమందు 1,25000 జనులు మడసిరి. 190000 జనులు ఖైదీలుగాఁ బట్టుకొనఁబడిరి.

లైప్సిగ్ యుద్ధము.

878. స్మోలెన్స్కో యొద్ద నెపోలియను హతశేషమయిన సేనను వదలి పారీసుపట్టణమునకు వచ్చెను. యూరపు ఖండపు రాజు లందఱు నతని మీఁదికిఁ దిరిగిరి. స్పెయినునందు వెల్లింగ్టను ప్రభువు ఫ్రెంచి వారి నోడించి దక్షిణ ఫ్రాన్సునందు బ్రవేశించెను. నెపోలియన్ ఇప్పటికి నిరాశజెందిన వాఁడుకాఁడు. ఒక క్రొత్త సైన్యమును జేర్చుకొని యతఁడు జెర్మనీకి వెళ్లెను. అతఁడు రష్యావారినిగూడ లట్జనునొద్ద 1813వ సం॥న నోడించెను. అయిన నీ జయములు పారిసుపట్టణముమీఁదికి వచ్చుచుండిన ఆస్ట్రియులను బవేరియుల నాఁపలేకపోయినవి. అనేక యుద్ధము లొకటి వెంబడి యొకటిగా జరిగినవి. కడపట లీప్సిగ్గునొద్ద జరిగిన యుద్ధమం దతఁడు పూర్తిగా నోడిపోయెను. (1813).

ఎల్బాకు వెళ్ళువఱకు జరిగిన విషయములు.

879. అతని నోడించిన గొప్ప సైన్యము ఫ్రాన్సుదేశము తట్టు తిరిగెను. వారి వెనుకనే వెళ్ళి నెపోలియను వారి నోడింపవచ్చునని వారిని వెంబడింపసాగెను. ఐనను వాని శత్రువులు పారిసుపట్టణమునకుఁ దిన్నగావచ్చి లోఁబఱచుకొనిరి. (1814) నెపోలియ నంతటితో నవమానముఁబొంది ఫాంటిన్‌బ్లోకు వెళ్లెను. రెండుదినముల కవతల ఫ్రాన్సుదేశస్థులు వానిని రాజ్యపదవినుండి తీసివేసిరి. అట్టువెనుక

నతఁడు ప్రభుత్వము నంతయుఁ బాలించుకొని యెల్బా దీవికి వెళ్ళిపోయెను.

380. 1814వ సం॥న పదునెనిమిదవ లూయి (పదునాఱవలూయి తమ్ముఁడు) రాజుగా నియమింపఁబడెను. అయిన [illegible] నతఁడు జనులను తృప్తిపఱచలేకపోయెను. మఱల [illegible] ఫ్రెంచివారు నెపోలియనును రక్షింపఁగోరిరి.

381. నెపోలియను పదినెలలు ఎల్బాదీవియందుండి యచ్చటినుండి తప్పించుకొని కార్ అను నూరియొద్ద పడవ నెపోలియను తప్పించు దిగి పారిసుపట్టణమునకుఁ గొందఱు సిపాయిలతోఁ కొనుట. గూడచేరెను. అప్పుడు పదునెనిమిదవ లూయి భయపడి ఘెంటు పట్టణమునకుఁ బాఱిపోయెను. ఈ సమయమున యూరపు ఖండపు రాజులు వియన్నాయొద్ద సభకూడి (Congress of Vienna) తమ రాజ్యముల యెల్లలను జక్కఁబెట్టుకొనుచుండిరి. నెపోలియను మఱల వచ్చినాఁడని వారు విని కోపమును, తత్తరపాటును గలవారైరి.

382. నెపోలియను పారిసుపట్టణమునందు సైన్యములను చేర్చుకొనుచుండెను. శత్రు రాజులందఱును నెపోలి వాటర్లూ యుద్ధము. యను రాజ్యభ్రష్టుఁడని చాటించి ఫ్రాన్సుమీఁదికి యుద్ధమునకు బయలుదేఱిరి. నెపోలియను దగ్గఱనుండి శత్రువులు ముందుగా నోడింపవలయునని యెంచి బెల్జియం దేశమునందు విడిసియుండిన యింగ్లీషు వారిని ప్రష్యావారి నెదిరింపఁబోయెను. ఇంగ్లీషువారి సైన్యమునకు వెల్లింగ్టన్ ప్రభువును ప్రష్యావారి సైన్యమునకు బ్లూచరును సేనానాయకులుగా నుండిరి.

ఇరుకక్షులకు వాటర్లూయొద్ద 1815 సంవత్సరమున యుద్ధము జరిగెను. నెపోలియను భోర్తిగా నోడిపోయెను.

383. అట్లు తాను ఓడిపోయి పారిసుపట్టణమునకు రాఁగా నెవరును వానియందు గమనముంచిన వారుకారు. రాజ్యమునిచ్చివేయుటయు, అతఁడు రెండవసారి ప్రభుత్వము చాలించుకొనవ లోబడిపోవుటయు. చ్చెను. అతఁ డమెరికా ఖండమునకు దప్పించుఁ

కొని పాఱిపోఁజూచెను. గాని ఇంగ్లీషువారు రేవులయందుఁ గాచియుండిరి గాన నట్టి పని సాధ్యము కాక పోయెను. జూలై 15 తేదిని అతఁ డొక యింగ్లీషువారి సహాయం దెక్కికొని యింగ్లండునకుఁ బోయెను.

384 ఇంగ్లీషువారు వానిని స్వేచ్ఛగానుంచుట కిష్టములేకయుండిరి కాన, వారు వానిని సెంటు హెలీనా దీవికి హెలీనా దీవికి పంపుట. ఖైదిగాఁ బంపివేసిరి. అచ్చట నతఁ డారేండ్లు అతని మరణము. జీవించి యుండి 1821లో చచ్చెను.

385. నెపోలియనుయొక్క గుణవిశేషములనుగూర్చి పలువిధములయిన చర్చ జరిగినది. కొందఱు వానిని మంచి అతని గుణ విశేషములు. వానినిగను, మఱి కొందఱు చెడ్డ వానినిగను భావింతురు. బుద్ధి విషయమునందును, యుద్ధ విషయములందును, ప్రభుత్వముచేయు రీతియందును నంతటి వాఁ డిదివఱకుఁ బుట్టలేదు. అయిన నతని గుణ మంత ఘనమయినదికాదు. అతఁ డెన్నఁడును మఱచియైన మేలుచేసిన వాఁడుకాఁడు. వాఁడు చేసిన పని చేయఁబడవలసియుండెను. మిగిలిన విషయములనుగూర్చి మన కక్కఱలేదు. మంచి కాలమున నంత జయములఁ బొందిన వాఁడును చెడుకాలమున నతనివలెఁ జెడినవాఁడును లేఁడు.

SECTION II.

ప్రస్తుత కాలపు ఇంగ్లండు చరిత్ర.

386. యూరపుఖండమునందు యుద్ధము లన్నియుఁ జల్లారిన సమయమున ఇంగ్లండు దేశమునందు మూఁడవజార్జి మూఁడవ జార్జియు బ్రతికియుండెను. అయినను ఆయన పాలింపలేదు. నాల్గవ జార్జియు. అతఁడు చాల కాలము వెఱ్ఱివాఁడుగానుండి కడపట 1810వ సం॥న ప్రభుత్వమును చాలించుకొనఁగా నతని కొడుకు రాజ్యమును జూచుకొనుచుండి తండ్రి 1820వ సం॥న జనిపోఁగా నాలవ జార్జియని పేరు పెట్టుకొని సింహాసన మెక్కెను. అతఁడు మిక్కిలి సమర్థుఁడని చెప్పుదురు. మఱియు నతని యందమయిన

రూపును వాజూకయిన తరహాను జూచి యతని స్నేహితులతని యూరపునందు మొదటి పెద్ద మనుష్యునిగాఁ జెప్పుదురు. ఐన నతనియందు నిజమయిన పెద్దతనము కనఁబడదు.

యింగ్లండును పరిశుద్ధ స్నేహమును.

387. వాటర్లూ యుద్ధము జరిగిన వెనుక రుష్యా, ఆస్ట్రియా, ప్రష్యా అను దేశముల రాజులు పరిశుద్ధ స్నేహమును పరిశుద్ధ సమాధానమును జేసికొని పరిశుద్ధ గ్రంథమందుఁ జెప్పఁబడియుండు నటుల పాలించునట్లు చెప్పుకొనిరి. వారీ డంబపు మిషచేత రాజ్యమునందు జనులయందు స్వేచ్ఛాభావము నణఁగ ద్రొక్కుటకుఁ జూచిరి. ఈ విషయ మింగ్లీషువారు తెలిసికొని వీరితోఁ జేరరయిరి.

అభివృద్ధి.

388. నాల్గవ జార్జి పాలించిన కాలమందు ఇంగ్లండునందు దొరతనపువారిచేత నొప్పుకొనఁబడని క్రైస్తవ సంఘమునకుఁ జేరిన వారిదివఱకు ననుభవించుచుండిన కష్టములు తొలఁగింపఁబడినవి. అట్లు కష్టము లనుభవించుచుండినవారు ముఖ్యముగా కాతోలిక్కులును, ప్రాటెస్టెంటువారిలోఁ గొందఱునైయుండిరి. రాజ్యపువారిచేత నియమింపఁబడిన యాచారముల ప్రకారము దేవుని నారాధింపని వారికి నుద్యోగము లీయఁగూడదనియు వారికే హక్కులును లేవనియు, అదివఱ కేర్పాటుండినది. ఆ కష్టము 1818వ సం॥నఁ గొంత మట్టునకుఁ దొలఁగింపఁబడినది. అయినను ఆ కష్టములు కాతోలిక్కు వారికిఁ దొలగలేదు. వారికి నుద్యోగము లియ్యఁగూడదనియు పార్లమెంటు సభికులుగ నియమింపఁబడఁగూడదనియు నుండెను.

కతోలిక్కుల పక్షమయిన ఏర్పాటు.

389. ఈ చట్టములు రద్దు చేయింపవలయునని ఐర్లండునందు గొప్ప కలహము జరిగినది. ఆ దేశమునందు దానియెల్ ఓకానల్ అను వాఁడు న్యాయవాది కాతోలిక్కు సభ యను నొకదాని నేర్పాటుచేసి పై విషయములఁ జర్చచేసెను. ఈ విషయమునుగూర్చి జనుల సభయందుఁ బలుమాఱు చర్చచేసి కాతోలిక్కుల పక్షముగ నేర్పాటులు జరిగినను, ఘనుల సభవా రొప్పుకొనలేదు. కాతోలిక్కుల యల్లరి మి

క్కిలి యధికమై ఓకానలును దమ ప్రతినిధిగాఁ బార్లమెంటు సభకుఁ బంపిరి. అతఁడు వారి పక్షము చక్కఁగా వాదించి వారి పక్షముగ నొక చట్టము నేర్పాటుచేసెను. ఈ తూరికూడ ఘనుల సభవా రొప్పలేదు గాని, కడపట ముఖ్య మంత్రిగానుండిన వెల్లింగ్టన్ ప్రభువు ఒప్పకుండిన యుద్ధము కలుగునని వారికిఁ జెప్పి యొప్పించెను. (1829) ఆటువెనుక నొక సంవత్సరమునకు నాల్గవజార్జి మృతినొందెను.

నాల్గవ విల్లియం అధికార స్థానమునకు వచ్చుట.

390. జార్జికి వెనుక నతని తమ్ముఁడు విల్లియము సింహాసన మెక్కెను. అతఁ డేడేండ్లు రాజ్యముచేసి 1887వ సం॥నఁ జనిపోయెను.

పార్లమెంటువారి వర్ణన యొక్క దురాచారములు.

391. నాల్గవ విల్లియము రాజయినతోడనే పార్లమెంటుకుఁ బ్రతినిధుల నియమించు విషయమయి సరియైన యేర్పాటులు జరుగవలయునని జనులు కోరిరి. అట్టి యేర్పాటగత్యము జరుగవలసియుండెను. లివర్పూలు, మాంచెస్టరు మొదలగు పెద్ద పట్టణములకుఁ బ్రతినిధులు లేకుండఁగాఁ జిన్న చిన్న గ్రామములకుఁ బ్రతినిధులుండిరి. ఆటువంటి చిన్న గ్రామములయందు వానికిఁ జేరిన భూమి యంతయు నొక భాగ్యవంతుని చేత నుండెను గాన, నతఁడు తన యిచ్చ వచ్చిన వారిని తన రైతులచేత నియమింపించుచుండెను. జనసముదాయముల నధికముగాఁ గలిగిన పెద్ద పట్టణములవా రిట్టి స్థితి యెంతమాత్ర మొప్పలేక పోయిరి.

రిఫార్మ్ బిల్.

392. ఈ విషయమును జక్కఁ బెట్టుటకు 1831వ సంవత్సరమున జాన్ రస్సెల్ ప్రభువు ఒక చట్టము నేర్పాటుచేసి జనుల సభ ముందుంచెను. ఆ సభలో సగము మంది యా చట్టమునకుఁ బక్షముగను మిగిలిన వారు దానికి విరోధముగను నుండిరి. అందువలన పార్లమెంటు జనుల సభకుఁ గ్రొత్తవారు నియమింపఁబడి యా సభవారు ఆ చట్టము నొప్పుకొనిరి. ఐనను దానిని ఘనుల సభవా రొప్పలేదు. అందుమీఁదట రాజ్యము కడవఱకును గలహములు జరిగినవి. 1882వ సం॥న మరల పార్లమెంటు జనులసభచేత నది యొప్పుకొనఁబడి ఘనులసభవారిచేత నొప్పుకొనఁ

బడక యుండెను గాని, రాజును జనులును దాని నొప్పుకొని తా మొప్పుకొనకుండుట తప్పని యెంచి కడపట నొప్పుకొనిరి.

దానివలని మార్పులు.

393. ఈ చట్టమువలనఁ (1) ప్రతినిధుల నియమింప నధికారము కలిగిన 56 చిన్న గ్రామములకు నట్టి యధికారము తీసివేయఁబడినది. (2) అనేకమయిన క్రొత్త పట్టణముల కా యధికార మీయఁబడినది. నియమించు నధికారము గొప్పవారికే గాక నడిమి తరము వారికిఁగూడ నీయఁబడినది. పట్టణములయందు సంవత్సరమునకు 10 పౌనులు ఇంటి పన్ను చెల్లించువారును, గ్రామములయందు సంవత్సరమునకు 10 పౌనుల వచ్చుబడి గలిగిన నేలలు కలవారును లేక సంవత్సరమునకు నేఁబది పౌనుల బాడుగ నిచ్చువారును ప్రతినిధుల నియమింప వచ్చునని యేర్పడెను.

అన్య గ్రామదాస్యత్వము తీసివేయుట.

394. ఈ ప్రకారము సరిపెట్టఁబడిన పార్లమెంటు సభవారు 1833వ సం॥న గూడి మంచి కార్యముల ననేకములఁ జేసిరి. వారు ముఖ్యముగ బానిసల వ్యాపారమును బ్రిటిషు రాజ్య మందెక్కడను లేకుండ నిలిపివేసిరి. వీనికి ముఖ్యముగ విల్బరు ఫోర్సు అను పరోపకారి పూనుకొనెను.

విక్టోరియా రాణి అధికారస్థానమునకువచ్చుట.

395. నాల్గవ విల్లియము 1837వ సం॥నఁ జనిపోగా విక్టోరియా రాణి రాజ్యమునకు నియమింపఁబడెను. ఆమె విల్లియము రాజు తమ్ముఁడయిన కెంటు ప్రభువు కూఁతురు. ఆమె కప్పుడు పదునెనిమి దేండ్ల ప్రాయము. అటువెనుక మూఁడేండ్ల కామె సేక్సుకోబర్గు గోతా దేశములకుఁ బ్రభువయిన అల్బర్టు రాజును బెండ్లాడెను.

ధాన్యపు విషయమైన చట్టములను రద్దుచేయుట.

396. ఈమె రాజ్యముచేసిన కాలములో ముందు ధాన్యపు దిగుమతినిగూర్చిన చట్టములు రద్దుచేయఁబడినవి. ఈ చట్టముల ప్రకారము పరదేశములనుండి దిగుమతి చేయఁబడు ధాన్యముమీఁద పన్నులు వేయఁబడినవి. వ్యవసాయమువలన జీవించువా రందఱును— అనఁగా భూస్థితి కలవారు, కాపువారు, వ్యవసాయపుకూలివారు పరదేశపు

ధాన్యమును దమ దేశములోనికి రానిచ్చినఁ దమ ధాన్యము వెల తగ్గునని పరదేశపు ధాన్యమును రానియ్యకుండ చేయుటకు దాని మీఁదఁ బన్ను వేసి నిలుపుట మంచిదని కోరిరి. ఇతరులు వ్యాపారము నా విధముగ నాపుట తప్పనియు నటువంటి పన్నులు వేయుట కూడదనియుఁ జెప్పిరి. 1839వ సం॥న నిట్లు పన్నులు వేయఁగూడదని చెప్పిన గొప్పవారు కొందఱొక సభగాఁగూడి తమ యభిప్రాయములను వెల్లడి పుచ్చ నారంభించిరి. వారు మిక్కిలి యోపికతోఁ బనిచేసి యట్టి పన్నులు వేయవలయునని యుండిన చట్టములను రద్దుచేయించిరి.

చార్టిస్టులు.

397. అదే సమయమునం దింగ్లండునందు చార్టిస్టు లను నొక తెగవా రల్లరులుచేసిరి. (1) వా రందఱికిని రాజ్య ప్రభుత్వమునందు భాగము కలిగి యుండవలయుననియు (2) చీట్లు వేయుటవలన నియమింపఁబడవలయుననియు (3) సంవత్సరమున కొక తూరి పార్లమెంటు సభకుఁ గ్రొత్తవారు నియమింపఁబడవలయుననియు (4) ప్రతినిధుల నియమించు విషయమయి రాజ్యము జిల్లాలుగ భాగింపఁబడవలయుననియు (5) డబ్బుండువారు మాత్రము ప్రతినిధులుగా నియమింపఁబడవలయునను నిర్బంధము కూడ దనియు (6) పార్లమెంటు మెంబర్లకు జీత మీయవలయు ననియుఁ గోరిరి. 1839వ సం॥న చార్టిస్టులు కొంత యల్లరిచేసి యటువెనుక నణగిపోయిరి. ఐన 1848వ సం॥న ఫ్రాన్సుదేశమునందుఁ గలిగిన తొలుమాలులను జూచి వారు మరల రేఁగిరి.

వారెట్లు జయింపబడిరి.

398. కెన్నింగుటను పాలనమునందు వారిలో 20,000 మంది ఒక గుంపుగా లండన్ వీధులలోనుండి జనుల సభవారికి (House of Commons) మనవి చేసికొనను బయలుదేఱి పోయిరి. వారిని జూచి దొరతనపువారు మిక్కిలి భయపడి జనులతోఁ దమ కున్న భయమును జెప్పిరి. అందుమీఁదట 250,000 లండన్ పట్టణస్థులు చార్టిస్టులను అల్లరిచేయనీయక వారి బలము నడఁగించిరి. ఈ విధమున చార్టిస్టుల పని ముగిసినది. వా రడిగిన దేదియు నన్యాయము కాదు. వారు కోరిన విషయములలో ననేకము లిటీవల చట్టము లాయినవి.

క్రిమియా యుద్ధము.

399. వాటర్లూ యుద్ధము జరిగిన వెనుక యూరోపునందు గొప్ప యుద్ధము లేవియు జరుగలేదు. 1854వ సం॥న క్రిమియా యుద్ధ మారంభమయినది. ఇది రుష్యా చక్రవర్తి, టర్కీ రాజ్యమునకు మాల్డావియా, వలెషియ రాజ్యములను అన్యాయముగ నాక్రమించుకొనుటవలనఁ గలిగినది. మొదట యుద్ధము టర్కీవారికిని రుష్యావారికిని గలిగినది. అటువెనుక ఇంగ్లీషువారును ఫ్రెంచివారును టర్కీవారితోఁ జేరిరి. యుద్ధము ముఖ్యముగా క్రిమియాయందు జరిగినది. రుష్యావారు ఆల్మా ఇంకర్మను అను చోట్ల నోడింపఁబడిరి. అటువెనుక సందఱునుజేరి సెబాసపూలును ముట్టడించిరి. అది యొక సంవత్సరము ముట్టడిలో నుండగా రుష్యావారు దానిని విడిచిపెట్టి వెళ్ళిపోయిరి. అటువెనుకటి సంవత్సరమునందు (1856) సమాధానము చేసికొనిరి.

గతించిన యింగ్లీషు రాజ్యరీతి శాస్త్రము.

400. అప్పటినుండి యింగ్లండే యుద్ధమునకుఁబోలేదు. రాజ్యము క్రమముగా వృద్ధిపొందుచువచ్చెను. రాజ్యతంత్రమందుఁగూడ వృద్ధి క్రమముగాఁ గలుగుచుండెను. 1867సం॥ నందు పార్లమెంటు ప్రతినిధులను బంపు విషయమయి జనులకోరికమీఁద మఱికొన్ని యేర్పాటులు జరిగినవి. 1869, 1879 సంవత్సరములలో ఐర్లండునందు క్రొత్త మార్పులు చేయఁబడినవి. వానిలో నొకటి యేదన, నిదివఱకు ఐర్లండునం దింగ్లీషువారి ప్రొటెస్టెంటు ఆలయము లుండినవి. వానిని సర్కారువారు పోషించుచుండిరి. అవి యుండుట కాతోలిక్కులకుఁ బక్షపాతముగాఁ గనఁబడెను. దానివలన నా గుడుల యేర్పాటును నిలిపివేసిరి. 1872వ సం॥న పార్లమెంటు ప్రతినిధులు చీట్లువేయుటవలన నియమింపఁబడవలయునని యేర్పడెను.

SECTION III.

ఫ్రాన్సుదేశపు చరిత్ర.

401. ఫ్రాన్సుదేశపు స్థితి యింగ్లీషుదేశపు స్థితికి విరుద్ధమయి నది. వృద్ధి యింగ్లండునందు ముఖ్య విషయమయి

ప్రస్తుతపు రాజ్యనీతి శాస్త్ర విషయములున్ను పదునెనిమిదవ లూయి యొక్క ప్రభుత్వమున్ను.

యున్నది. తాఱు మాఱులు ఫ్రాన్సునందు ముఖ్య విషయమయియున్నవి. పదునెనిమిదవ లూయి రాజుగ నియమింపఁబడినపుడేఁబదితొమ్మిది యేండ్లవాఁడయి యుండెను. ఫ్రాన్సు దేశస్థులు యుద్ధములయందు విసిగి చేత డబ్బులేక యప్పుడు నిమ్మళముగా నుండిరి. వారియొక్క ప్రకృతపు రాజును నిమ్మళమయిన వాఁడుగా నుండెను. అతఁడు తన ప్రజల మేలును నిశ్చయముగాఁ గోరి చక్కఁగాఁ బాలింపఁ జూచెను. అయిన నతని దుర్మార్గుఁడయిన తమ్ముఁడు ఆర్టాసు ప్రభువు పదునాల్గన లూయి పాలించిన విధమునఁ బాలింపఁగోరెను. రాజు 1824సం॥నఁ జనిపోఁగా నతఁడు రాజాయెను.

పదవ చార్లెసుయొక్క నిరంకుశమైన కార్యములు.

402. అతఁడు బహు దుష్టముగఁ బాలింపసాగెను. అతఁడు తన ముందటి రాజులు పడిన పాట్లు మఱచిపోయి, నిరంకుశ ప్రభువుగఁ బ్రజలకు విరోధముగ నడుచుకొనెను. 1827సం॥న నతఁడు రాజ్య రక్షకులుగా నేర్పడియుండిన సిపాయీలను నిలిపివేసెను. 1830 సం॥ న నతఁడు మూడు చెడ్డ పనులుచేసి జనులు కోపమును రేగించి మఱలఁ దాఱు మాఱులు కలుగఁజేసెను. అవేవనిన:—(1) సమాచార పత్రికలు వేయఁగూడదని చెప్పెను. (2) ఘనుల సభను రద్దుచేసెను. (3) ప్రతి నిధులు తన యుద్యోగస్థులవలన నియమింపఁబడవలయునని యుత్తరవుచేసెను.

అల్లరి.

403. జను లంతట నేకముగా నల్లరిచేసి పారిసు పట్టణమును దమ స్వాధీనముచేసికొనిరి. కొన్ని రోజుల కవతల లూయి ఫిలిప్పు రాజుగా నియమింపఁబడెను. ఇతఁడు పదవ చార్లసుకు దగ్గఱ బంధువు. చార్లసురాజు దూర దేశములకు వెళ్లి యాస్ట్రియా యందుండి ఆఱేండ్లకు వెనుక జనిపోయెను.

404. లూయి ఫిలిప్పు రాజునకు 57 ఏండ్లు. అతఁడు కష్టపడినవాఁడు. స్విట్జర్లండు దేశమునందు బడిచెప్ప

లూయి ఫిలిప్పుయొక్క వృత్తాంతము.

కొనుచుఁ గొంత కాల ముండి, యటువెనుక యునైటెడ్ స్టేట్సునందుఁ గొంతకాలముండి, కడపట నింగ్లండునకువచ్చి చేరి యచ్చట నెపోలియను చెఱలోఁ బడువఱకుండెను.

405. ఇట్టి యనుభవములు కలవాఁడు చక్కఁగాఁ బాలించువని యెంచి ఫ్రెంచివా రాయనను రాజుగాఁజేసిరి.

ఆతనియొక్క తొందరలు.

ఆయిన నతని యునికి మిక్కిలి కష్టమయి యుండెను. ఏలయన నప్పుడు రాజ్యమందు రెండు కక్షుల వారుండిరి. ఒక కక్షువారు ప్రజా ప్రభుత్వము కావలయునని యుండిరి. మఱియొక కక్షువారు రాజు కావలయునని యుండిరి. ఎట్టివాని కయినను నీ రెండు కక్షుల వారినిఁ దృప్తిపఱచుట సులభమయిన పని కాదు. కావున త్వరలో రాజ్యమునందుఁ గష్టములు పుట్టినవి. పలుమాఱు రాజును జంపఁజూచిరి. ఇట్టి పనులవలన నతఁడు తెలివిమాలిన పనుల ననేకములు చేయవలసివచ్చెను. సమాచార పత్రికలు వేయఁగూడదని యుత్తరవుచేసెను. పలువురను బట్టి చెఱలోఁ బెట్టెను. అతనియందు మాట నమ్మకము లేక పోయెను. అతఁడు దురాశకలవాఁ డాయెను. రాజ్య ధనమును లెక్క లేక ఖర్చుపెట్టెను.

406 లూయి ఫిలిప్పుయొక్క చెడ్డ ప్రభుత్వమును జూచి జను లనేక విధములుగఁ జెప్పుకొన మొదలు పెట్టిరి. రాజు అందఱిచేత ద్వేషింపఁబడెను.

లూయి నెపోలియను యొక్క మొదటి సాహస కార్యములు.

జను లక్కడక్కడ కూటములు చేరి రహస్యాలోచనలు చేసిరి. కూలి పనిచేసి జీవించువారుకూడ స్వాతంత్ర్యమును, అందఱితో సమానత్వమును, కోరిరి. కడపట 1848వ సం॥ న గష్టము కలిగెను. పైఁ జెప్పిన కూటములకుఁ జేరిన యొక కూటమువారు వాషింగ్టన్ పుట్టుక దినము నాచరించుటకు నేర్పాటు చేసికొని యుండిరి. అట్టి పండుగ నాచరింపఁగూడ దని రా జుత్తరవుచేసెను. మఱల పారిసుపట్టణస్థులు ముందటి లాగుగా నల్లరి చేయ రాజు స్మిత్తు అను మాఱు పేరు పెట్టుకొని యింగ్లండునకుఁ బాఱిపోయి యక్కడ కొన్నేండ్లకు వెనుకఁ జనిపోయెను.

ఫ్రాన్సు మఱల ప్రజా ప్రభుత్వము కలదాయెను. క్రొత్త ప్రజల సభ యొక టేర్పఱుపఁబడెను. అయినను అవతలఁ గొన్ని నెలలవఱకుఁ బారిసు పట్టణమునం దల్లరులు జరుగుచుండినవి. జూన్ నెలయందా యల్లరులు మఱియు నధికమయి పారిసుపట్టణస్థులకును సైనికులకును పెద్ద కలహము జరిగినది. పారిసుపట్టణము ముట్టడింపఁబడి కావిన్యాక్ అను వాఁడు సర్వాధికారిగ నియమింపఁబడెను.

407. ఇట్టి తరుణమందొక పసివాఁడు రాజ్యమునం దధికారము నాక్రమించుకొనఁ జూచెను. అతఁడు రెండు మాఱులు ప్రయత్నముచేసి తప్పిపోయెను.

లూయి నెపోలియను యొక్క సాహస కార్యములు.

ఇతఁడు నెపోలియన్ యొక్క తమ్ముని కొడుకయిన లూయి నెపోలియన్. అతఁడు తన పెద్ద తండ్రివలె రాజ్యము చేయవలయునని కోరెను. అతఁడు తన పసితనమును స్విట్జర్లండునందు క్షేమముగాఁ గడపెను. 1886వ సం॥న నతఁ డల్లరి చేసి విఫలుఁడయి యమెరికాకు వెళ్ళి యచ్చట గొంతకాలముండి యూరపుఖండమునకు వచ్చి బొలోనునందుఁ గొందఱు స్నేహితులతో దిగి యల్లరిచేయఁ జూచెను. అక్కడగూడ విఫలుడయి చెఱలోఁబడి ఆఱేండ్లుండి యక్కడనుండి తప్పించుకొని యింగ్లండు పోయిచేరెను.

408. పారిసునందు పైని గనిన యల్లరులు జరిగిన తరువాత 1848వ సం॥న రాజ్యసంబంధమైన యేర్పాటులు జరిగినవి.

1848సం॥ యొక్క అల్లరి.

దాని ప్రకారము రాజ్యమును బాలించుటకు నాలుగేండ్లకు నొకసారి ప్రెసిడెంటు నియమింపఁబడవలయునని యేర్పడెను. ఈ సమయమున లూయి నెపోలియను ఫ్రాన్సుపట్టణమునకు మఱల వచ్చి సేను జిల్లాకు ప్రభువుగా నియమింపఁబడెను. అతఁడు ప్రెసిడెంటు పనికిఁ బ్రయత్నముచేసి దానిని మఱుసటి నెలలోనే సంపాదించెను.

409. అతఁడు ప్రజల సభతో నొప్పిపోలేదు. అతఁడో వారో యెవరో యొకరు అణఁగిపోవలయు ననుట యావశ్యకమయి యుండెను.

కూప్, డీ ఎటాట్.

దానికి నతఁ డొక నీచపుఁ బని చేసెను. తనకు విరోధమయిన వారి నందఱి ని

నొక పట్టీలో వ్రాసి వారిని 1851వ సం॥ డిసంబరు 2వ నాఁటి రాత్రి రహస్యముగాఁ జంపించెను. మఱునాఁటి యుదయముననే ప్రజలసభ నిలిపివేయఁబడిన దని ప్రకటన చేసెను. నాల్గవనాఁడు పారిసుపట్టణస్థు లెప్పటివలె యల్లరి చేసిరి గాని, యా యల్లరు లన్నియు నిలిపివేయఁబడినవి. పదునాల్గవ నాఁడు రాజ్య సంబంధమయిన క్రొత్త యేర్పాటులు జరిగినవి. అతఁడు ఫ్రాన్సుదేశమును పది సంవత్సరములు పాలించునట్లు నియమింపఁబడెను.

లూయి నెపోలియను యొక్క జయమునకు కారణము.

410. ఇట్టి జయ మతనికిఁ గలిగినది వింతగాఁదోఁచును. ఐనను ఫ్రాన్సుదేశ మంతయుఁ జెడియుండినది. ఆ దేశము మఱియు నెంత చెడియుండినదో యను సంగతి లూయి నెపోలియన్ ఆ జనులచేతనే ఫ్రాన్సుదేశపు చక్రవర్తిగా నియమింపఁబడవలయు నను విషయముచేఁ దెలియనగును.

చక్రవర్తి యగుట.

411. 1852 డిసంబరు రెండవ తేదినాఁడు అతఁడు చక్రవర్తిగా నియమింపఁబడి మూఁడవ నెపోలియ నని పేరు పెట్టుకొనెను. 1853 జనవరి 30వ నాఁడు అతఁ డొక స్పానిష్ స్త్రీని బెండ్లాడెను.

అతని మొదటి యుద్ధము.

412. వాఁడు సింహాసన మెక్కిన మఱు సంవత్సరము క్రిమియా యుద్ధ మారంభమయ్యెను. అతఁడు రుష్యావారి శత్రువులయిన తురుష్కుల తట్టునఁ జేరెను. ఫ్రాన్సు దేశస్థు లతని కీ ప్రయత్నమునందు మిక్కిలి సహాయపడిరి. ఈ యుద్ధమునం దింగ్లీషువారికంటె నధికముగా ఫ్రెంచివారు పని చేసిరి.

అతని రెండవ యుద్ధము.

413. 1859వ సం॥న సార్డినియా రాజునకును ఆస్ట్రియా రాజునకును యుద్ధము పొసఁగెను. ఫ్రెంచి చక్రవర్తి సార్డినియా రాజుతట్టు చేరి యుత్తరపు ఇటలీకిఁ బోయెను. ఇటలీని ఆస్ట్రియా రాజ్యపాలనమునుండి విడఁదీయుట కతఁడు పూనె నని చెప్పుదురుగాని, యతఁడు ఆస్ట్రియా వారిని మాజెంటా, సాల్ఫరీనో యను చోట్ల నోడించి వారితో విల్లా ఫ్రాంకా యను

చోట్ల సమాధానము చేసికొనెను. కాఁబట్టి యతఁ డిటలీ దేశమునకు స్వాతంత్ర్య మిప్పింపఁబోయెనను మాట యుక్తది. మఱియు నతఁ డది వఱకు నాస్ట్రియా వారి స్వాధీనమం దుండిన లంబార్డి దేశము సార్డినియాకుఁ జేర్పించినను సార్డినియా రాజైన విక్టరు ఇమ్మానుయేలు అతనికి నీసు, సేవాయి జిల్లాల నిచ్చివేయనలసివచ్చెను.

జర్మను యుద్ధము.

414. నెపోలియన్ చక్రవర్తియొక్క కడపటి యుద్ధము ప్రష్యా రాజుతోఁజేసిన యుద్ధమే. దీనికిఁ జూడ సరియయిన కారణములేదు. ఆ కాలమునందు స్పెయిను దేశమునకు రాజు లేకుండెను. ప్రష్యా రాజు ఆ రాజ్యమును తన బంధువయిన లియోపాల్డునకు నీయవలయు నని యను కొనెనఁట. నెపోలియన్ ప్రష్యాదేశపు వృద్ధిని జూచి యోర్వలేక పోయెను. అదియునుగాక తన దేశమునం దీ యుద్ధమునందు జయము పొంది మంచి పేరు పొందఁ జూచెను. ఇంతలో లియోపాల్డు స్పెయిను రాజ్య ప్రభుత్వము తన కక్కఱ లేదని విడుచుకొనెను. ఇంతటితో నెపోలియన్ తృప్తిపడక లియోపాల్డు ముం దెన్నఁడును స్పెయిను రాజగుటకుఁ గోర కుండునట్లు ప్రష్యా రాజు నడుగఁగా నతఁ డొప్పనందున యుద్ధ మారంభమాయెను.

సంగతుల సంగ్రహము.

415. ఈ యుద్ధమునందు నెపోలియన్ ఓడింపఁబడి ఖైదిగాఁ బట్టుకొనఁబడెను. అక్కడనుండి తప్పించుకొని యింగ్లండునకుఁ బాఱిపోయి యక్కడ రెండేండ్లుండి చచ్చెను. ఫ్రెంచివారు మరల ప్రజా ప్రభుత్వమేర్పఱచిరి.

ఫ్రాన్సుదేశముయొక్క ముఖ్యమైన అభివృద్ధి.

416. ఈ నెపోలియన్ పాలించిన పదునెనిమిది సంవత్సరముల యందును, ఫ్రాన్సుదేశము చక్కగా వృద్ధిపొందినది. లూయి నెపోలియను పాలించు రీతిని చక్కగా నెఱిఁగినవాఁడు. అతఁడు రాజ్యముయొక్క వ్యాపారమును వృద్ధిపఱచెను. ఇనుపదారులు వేయించెను. చేతి పనుల నభివృద్ధిచేసెను. పట్టణముల నందముగాఁ గట్టించెను. ఫ్రెంచివారు 20 సంవత్సరముల కాలమున నే తాఱుమాఱును లేక బాగుగ

వృద్ధిపొందిరి. ఆయిన నితని ప్రభుత్వము తూర్పు రాజ్యముల నిరంకుశ ప్రభుత్వమును బోలినదయియుండెను. దానియందలి కొఱత ప్రష్యా రాజుతో నెపోలియన్ చేసిన యుద్ధమునందు తెలియుచున్నది.

SECTION IV.

ఇటలీ యొక రాజు క్రిందఁ జేరుట.

417. వియన్నా సభ జరిగిన తరువాత (1815) ఇటలీయంతయు నాస్ట్రియాకు లోఁబడియుండెను. కావున దానికి

ఇటలీ 1815-1848. 1815 మొదలు 1848 వఱకుఁ జరిత్ర యేదియులేదు. లంబార్డి, టస్కనీ, మోడీనా, పార్మా అను రాష్ట్రములను ఆస్ట్రియా రాజుచేత నియమింపఁబడిన వారు పాలించుచుండిరి.

418. 1846వ సం॥న తొమ్మిదవ పయసు పోపయినతోడనే యాయన తనకు లోఁబడిన ప్రదేశములయందు జనుల

1848సం॥ యొక్క అల్లరి. కుపయోగమయిన యేర్పాటులు కొన్ని చేసెను. ఆస్ట్రియా వారట్టి మార్పులను జూచి భయపడి యిటలీమీఁదికి గొప్ప సైన్యముతో వచ్చి 1847వ సం॥న ఫెఱ్ఱాలోఁ బ్రవేశించిరి. వారి మీఁదికి నిటలీ దేశస్థులందఱును లేచిరి. నూఱు సంవత్సరములు లంబార్డిలో వారల్లరిచేసిరి. ఆస్ట్రియా సైన్యములు మిలన్నుండి తఱుమఁబడినవి. సార్డినియా రాజయిన చార్లస్ ఆల్బర్టు వారిపైకి లేచెను. అయినను ఇటాలియనుల జయము స్థిరమయి యుండలేదు. ఆస్ట్రియులు లంబార్డిని త్వరలో మరల సంపాదించి సార్డినియా మీఁద దండెత్తిరి. అందు మీఁదట చార్లస్ ఆల్బర్టు నోవారాయొద్ద 1849వ సం॥న నోడింపఁబడినవాఁడయి తన ప్రభుత్వమును జాలించుకొనఁ నతని కొడుకు విక్టరు ఇమ్మానుయేలు సింహాసన మెక్కెను. ఇంతలో వెన్సు పట్టణము ఆస్ట్రియా వారిచేతఁ బట్టుకొనఁబడెను. రోమునందు ప్రజాప్రభుత్వ మేర్పడియుండెను గాని, యదికూడ ఫ్రెంచి వారిచేతఁ బడిపోయెను. మిగిలిన రాజ్యములయందు రాజులు ప్రభుత్వమందు జనుల కధికారము లిచ్చియుండిరి గాని, పై రాజ్యములకుఁ గలిగిన పాట్లు చూచి యట్టి యధికారముల మరలఁ దీసివేసిరి. ఈ విధమున నిటలీదేశము 1849సం॥న ముందుండిన స్థితియందే యుండెను.

419. ఇటువంటి చెడ్డ స్థితియందు సార్డినియా రాజయిన విక్టరు ఇమ్మానుయేలు మాత్రము చక్కఁగాఁ బాలించుచుం

విక్టరు యిమ్మానుయేలు. డెను. అతని ప్రజలు ప్రభుత్వ విషయమందుఁ గొంతపాలు కలిగియుండుట కాక మత విషయమునందును స్వేచ్ఛగల వారయియుండిరి.

420. 1858సం॥న కావర్ ప్రభు వా రాజునకు మంత్రియాయెను. పందొమ్మిదవ శతాబ్దపు రాజ్య తంత్రజ్ఞులలో నతఁ

కావర్ యొక్క ఉపాయములు. డొక గొప్పవాఁడు. అతఁ డిటలీయంతయు నొక రాజు క్రిందఁ జేరి స్వేచ్ఛను బొందవలయు నని యధికముగాఁ గోరెను. ఈ యుద్దేశముతో నతఁడు రష్యావారికిని, ఇంగ్లీషు ఫ్రెంచి వారికిని జరుగుచుండిన క్రిమియా యుద్ధమం దింగ్లీషు వారితోఁ జేరుమని తన రాజునకుఁ జెప్పెను. ఏలయన ఇటాలియనుల సాహాయ్య మా యుద్ధమునఁ బనికివచ్చినట్లయిన, ఇంగ్లీషు వారును, ఫ్రెంచివారును, తమ రాజ్య స్వాతంత్ర్య విషయమయి సాహాయ్యము చేయుదు రని యతఁడు చెప్పెను. ఆ ప్రకారమే పారిసునందా యుద్ధ సమాధాన విషయమయిన సభ జరిగినప్పుడు కావర్ ఇటలీయొక్క చెడ్డ స్థితినిగూర్చి ప్రస్తావించెను. అందుమీఁదట నింగ్లీషు వారును ఫ్రెంచివారును మిక్కిలి క్రూరముగాఁ బాలించుచుండిన నేపిల్సు రాజునకు బుద్ధి చెప్పిరి. కడపట నీ వాదము పెద్ద యుద్ధమాయెను.

421. 1859సం॥న ఫ్రెంచి రాజును (మూడవ నెపోలియన్) సార్డినియా రాజును ఆస్ట్రియా రాజునకు యుద్ధము

ఆస్ట్రియాతో యుద్ధము. విషయమయి ప్రకటించిరి. మూడవ నెపోలియను ఇటలీని స్వతంత్ర రాజ్యముగాఁ జేయుదు నని ప్రకటించెను. ఆస్ట్రియావారు మాజెంటా సాలఫర్నో అను స్థలములలో జరిగిన రెండు గొప్ప యుద్ధములయం దోడింపఁబడిరి గాని, యటువెనుక ఫ్రాన్సు చక్రవర్తి యింక నధికమునకుఁ బోయినట్లయిన ప్రష్యా రాజు ఆస్ట్రియా తట్టు చేరునని బెదరి ఆస్ట్రియా రాజుతో నొడంబడిక చేసికొనెను. ఆస్ట్రియా రాజు సార్డినియా రాజునకు లంబార్డి నిచ్చివేసెను. 1860సం॥న టస్కనీ, మొడీనా, పార్మానా అను దేశస్థుల సమ్మతిమీఁద సార్డినియా రాజునకు లోఁబడిపోయెను.

గరిబాల్డియొక్క క్రియలు.

422. నేపిల్సు, సిసిలీ రాజ్యముల కొకని మూలమున స్వతంత్రత కలిగెను. ఇతఁడు కాప్రీరా దీవికిఁ జేరిన గరిబాల్డియను వాఁడు. అతఁడు తన యూరిని వదలి గొప్ప సైన్యముతో సిసిలీయందు మార్సాలా రేవునందు దిగి తాను విక్టరు ఇమ్మానుయేలు చేత నియమింపఁబడిన యధికారి యని చెప్పుకొనెను. సిసిలీకి ముఖ్యపట్టణమయిన పలర్మోనును బట్టుకొని నేపిల్సు రాజును మెలాజ్జోయను నూరియొద్ద నోడించి రిగ్గియో పట్టణమును బట్టుకొనెను. నేపిల్సు రాజు రాజ్యభ్రష్టుఁడయి గైటా కోటయందు దాఁగుకొనెను. గరిబాల్డి నేపిల్సును ఇటలీకి నొక జిల్లాగఁ జేసెను.

ఇటలీ ఒకరాజ్యము.

423. సార్డినియా రాజు తగు సైన్యములను పోపునకు లోఁబడిన రాజ్యములకుఁ బంపి వాని నోడించి వారి ముఖ్యరేవయిన అయోనాను వశము చేసికొనెను. మఱి కొన్ని జయములమీఁద రెండు సిసిలీల రాజ్యములును సార్డినియా రాజ్యమునకు లోఁబడిపోయెను. మిగిలిన రాజ్యములు పోపునకుఁ జేరిన ప్రదేశములు తప్ప సార్డినియా రాజునకుఁ గ్రమముగ లోఁబడినవి. ఆస్ట్రియాకుఁ జేరిన వెనీషియా మాత్రము లోఁబడలేదు. ఈ పై రాజ్యము లన్నియు నిటలీ రాజ్యముతోఁ జేర్పఁబడి విక్టరు ఇమ్మానుయేలు ఇటలీరాజుగా నియమింపఁబడెను.

ముగింపు సంగతులు.

424. ఇటలీ దేశపు స్వతంత్రతయొక్క మిగిలిన కథ కొంచెమే. 1866వ సం॥న ఆస్ట్రియాకును ప్రష్యాకును యుద్ధము కలిగి నపు డిటలీరాజు ప్రష్యారాజుతట్టు చేరెను. ఆ యుద్ధమునందు ఆస్ట్రియావారు వెనీసును విరోనాను ఇటలీ రాజునకు నిచ్చివేయవలసివచ్చెను. కడపట 1870వ సం॥న ఫ్రాన్సునకును జెర్మనీకిని యుద్ధము కలిగినపుడు రోమునందుండిన ఫ్రెంచి సైన్యము దానిని వదలిపోఁగా నా పట్టణముకూడ నిటలీకిఁ జేర్చఁబడెను. అంతటితో నిటలీ కంతయు విక్టరు ఇమ్మానుయేలు రాజయ్యెను.

SECTION V.

జెర్మను రాజ్యము మరల నేర్పడుట.

జర్మను రాజ్య నీతి శాస్త్రిముయొక్క పునర్విమర్శనము.

425. వెస్టు ఫేలియా యొడంబడిక జరిగినది మొదలు జెర్మను రాజ్యము లన్నియు నేకముగాఁ జేరి యుండకుండినను పేరునకైనను, ఏకముగా నుండెను. అట్టి యేకత్వము నెపోలియన్ కాలమువఱకు జరిగినది. నెపోలియను ఆ యేకత్వమునుగూడఁ జెఱచెను. మొదట నతఁడు బవేరియా వర్టంబర్గు అను రాజ్యములను మఱి కొన్నిఁటిని, జెర్మను రాజ్యమునుండి విడఁదీసెను. అవి యన్నియు రైన్ నది కూట మను పేరఁ గొంతకాల మొకటిగా నుండినవి. 1806వ సం॥న జెర్మన్ చక్రవర్తి రెండవ ఫ్రాన్సిస్ రాజు జెర్మనీ చక్రవర్తి, పట్టమును మానుకొని యాస్ట్రియా చక్రవర్తి యని పేరుపెట్టుకొనెను.

జర్మనుల బందుకట్టు.

426. వియన్నా సభ జరిగిన కాలమందు (1815) ఆస్ట్రియా ప్రష్యా దేశముల ప్రభువుల చూపోపమివలన నట్లు వీడిన రాజ్యముల నొకటిగాఁ జేర్చుటకు వీలులేక పోయెను. అందువలన జెర్మనీ రాజు లందఱును జెర్మను కూటమను కూటము చేరియుండిరి. ఆ కూట మిట్రీవలవఱకుండినది. ఆ కూటమునందు 3900 రాజ్యము లుండినవి. ప్రతిరాజ్యమును తన సొంత విషయములయందు స్వేచ్ఛగా నుండవలసినట్లును, ఆయా రాజ్యముల ప్రతినిధులు ఫ్రాంకుఫోర్టు పట్టణమున సభ చేయవలసిన దనియు, అందఱి సమ్మతి లేక యుద్ధము చేయఁగూడదనియు, అందఱికిని జేరిన సైన్య మొకటి యుండవలయు ననియు, వాదములు కలిగిన యెడల ఫ్రాంకు ఫోర్టు సభయందుఁ దీర్చుకొనవలయుననియు నా సభకు ఆస్ట్రియా రాజు అగ్రుఁడై యుండవలయుననియు నేర్పాటు జరిగినది.

ప్రతిజ్ఞలను తప్పుట.

427. ఈ పై కూటముయొక్క యేర్పాటుల ప్రకార మొక్కొక రాజును దన ప్రజలకు స్వాతంత్ర్యము నిచ్చునట్లు వాగ్దానముచేసెను. ఈ వాగ్దాన మా కాలమునకు దగినదిగా నుండెను గాని దాని ప్రకారము నడుచు

కొనిన వాఁడు లేఁడు. ఇది జెర్మనీ దేశాభిమానుల కొక పెద్ద కొఱఁతగాఁ గనఁబడెను.

ఐక్యతయు దాని మూలమయిన అభివృద్ధియు.

428. మఱియు ముందులాగు రాజ్య మంతయు నొక్క చక్రవర్తి క్రిందనుండిన బాగని వారికిఁ దోఁచినది. ఈ రాజ్యము లన్నియు సామకార్థము చేరియుండుట చాలదనియు, అన్నియు నొకటిగాఁజేరి యొక బలమయిన రాజ్యముగా నుండవలయుననియు దలచిరి. దీనికి ననుగుణముగ 1828 మొదలు ప్రష్యా రాజ్య మన్ని వ్యాపారములకును మధ్య స్థానమయినది. అట్లగుటవలన వారొకరి సరకులమీఁద మఱియొకరు పన్నులు వేయకుండిరి. జెల్వరన్ అని పిలువఁబడిన యీ యేర్పాటు నం దందఱు చేరిరి.

ప్రభుత్వమును జనులును

429. ఇదియును గాక జెర్మను రాజులలో ననేకులు నిరంకుశులయి పాలించిరి. స్వతంత్రత యణఁగఁ ద్రొక్కఁబడినది. సమాచార పత్రికలు నిలిపివేయఁబడినవి. ఈ కార్యములవలన ప్రజలకు స్వతంత్రతయందలి కోరిక యధికమయినది. 1830సం॥ ఫ్రెంచిదేశమున తొందరమాలులు కలిగినప్పుడు ప్రష్యాయందును ఆస్ట్రియాయందును ప్రజలు స్వాతంత్ర్యము కొఱకు కల్లరి చేసిరి. దానివలన ఫలమేమియుఁ గలుగలేదు.

రాజ్య పరిపాలనయందలి మార్పులు.

430. అట్లుండిగాను 1848వ సం॥నఁ గలిగిన తొందరమాలులు జెర్మనీయందు జను లక్కఱతోఁ బనిచేసి వారి కోరికలను దీర్చుకోవలయు నని చూచిరి. చిన్న రాజ్యముల రాజులు భయపడి వారి కోరికలను గొంతమట్టునకుఁ దీర్చిరి. ఆస్ట్రియాయందు ప్రజల కోరికలు కొంతమట్టునకుఁ బొందఁబడినవి. బర్లిన్ పట్టణమం దల్లరులు మఱియు నధికమయినవి. ప్రజలకును సిపాయీలకును జిన్నపోరాటములు కలిగినవి. అందు మీఁదట నాల్గవ ఫ్రెడరిక్కు విల్లియము రాజ్యమును బాలించుటయందుఁ గ్రొత్త యేర్పాటులు చేసెను. ఇట్టి స్థితియందు జెర్మను రాజ్యము లన్నియు నొకటిగాఁ జేయునని నమ్మకముండినది. ఏలయనిన:— ... ఖలు రాజ్యముల ప్రతినిధులు లేక సభికులు నాషనల్ ఆసెంబ్లీయను

సభ నొక దాని నేర్పఱచి (1848) దానికి రాజ్యము లన్నిటిమీఁద నధికార ముండునట్లు చేసిరి. ఇంతలో ఫ్రాంకుఫోర్టునందు మొదట రాజుల సభ నిలిచిపోయెను.

జనులు తప్పిపోవుటకైన కారణము.

431. అయిన నీ ప్రయత్నముకూడ తప్పినది. క్రొత్తగా నేర్పడిన నేషనల్ అసెంబ్లీ వట్టి భ్రమ కలిగిన యనుభవములేని కొందఱి చేతిలో నుండెను. కాఁబట్టి జెర్మనీ నొకటిగాఁ జేర్చుటకు శక్తిలేని వారుగా నుండిరి. మఱియు ఆస్ట్రియాకును హంగేరికిని గలిగిన కలతలవలన రాజ్యము నొకటిగాఁ జేర్చుట మఱియు గష్టమాయెను.

హంగేరియొక్క హెచ్చు తగ్గులు.

432. హంగేరీయులు ఆస్ట్రియా రాజునకు లోఁబడిన వారు. వారు మొదట స్వతంత్రులై యుండిరి గాని, వారిప్పుడు ఆస్ట్రియా ప్రభుత్వమునుండి తప్పించుకొనఁ గోరిరి. కోసూతు అను ఘనునివలన ప్రేరేపింపఁబడి వారు స్వతంత్రత కావలయునని కోరి, ప్రజా ప్రభుత్వము నేర్పాటుఁ జేసికొనిరి. ఇంతలో హంగేరిలో నుండు హంగేరీయులకును మాగ్యరులు అను మఱియొక జాతివారికిని కలఁతలు గలుగుటచే హంగేరి మరల నాస్ట్రియా వారిచేత జయింపఁబడినది.

ప్రజాప్రభుత్వ యుత్సాహము తగ్గిపోవుట.

433. హంగేరీయం దీ విషయములు జరుగుచుండ జెర్మనీయందు ప్రజాప్రభుత్వపు వారి యుత్సాహము తగ్గినది. అందువలన నాస్ట్రియా ప్రష్యా మొదలగు రాజుల బలము హెచ్చినది. అల్లరులు గలుగునని భయపడి వారు మార్పులేవియుఁ జేయలేదు. మఱియు ఫ్రాంకుఫోర్టు నం దేర్పడియుండు నేషనల్ అసంబ్లీ చాల చీలియుండెను. వా రొక విధమయిన యేర్పాటుచేసి ప్రష్యా రాజును చక్రవర్తినిగా నియమించిరి గాని, అతఁడు రాజ్యము నంతటిని కాపాడుటకు నధకారములేక వట్టి చక్రవర్తి పేరుఁబెట్టుకొన నిష్టపడలేదు.

ప్రష్యాయొక్కయు,

434. ఈ మధ్య ప్రష్యా రాజునకును ఆస్ట్రియా చక్రవర్తికిని నెవడు జెర్మనీ చక్రవర్తిగా నుండవలయునను విషయములంబట్టి జెర్మనీ రాజ్య మొకటిగానగుట మిగుల

ఆస్ట్రియాయొక్కయు అవనమ్రకములు.

కష్టముగా నుండెను. ఆస్ట్రియా హంగేరితో యుద్ధము చేయుచుండు కాలమున ఆస్ట్రియాను లెక్కలో విడిచిపెట్టి ప్రష్యా రాజు జెర్మనీ రాజ్యముల నొకటిగాఁ జేయ జూచెను. అనేక రాజ్యము లతనితోఁ జేరినవి. ఆస్ట్రియా చక్రవర్తి ప్రష్యా రాజు ప్రయత్నమును జూచి భయపడి తనతో ననేక రాజ్యములఁ జేర్చుకొని వేఱొక రాజ్యమును జేయఁజూచెను. ఇరుకక్షులవారును యుద్ధములో దిగనుండిరి. ఇంతలో నందరు నొకటిగాఁ జేరి 1848వ సం॥న జరిగిన యేర్పాటు లాగున నొక యేర్పాటును జేసికొనిరి. అయినను జర్మనీ రాజ్యమునకు నాస్ట్రియా చక్రవర్తి చక్రవర్తిగా నుండవలెనా? లేక ప్రష్యా రాజు చక్రవర్తిగా నుండవలెనా? యను విషయము తెగలేదు.

1859 సం॥మున జరిగిన కార్యములు.

435. ఈ తొలుమాలులు జరిగిన వెనుక గొన్నేండ్లవరకు కలహములేవియు లేకుండెను. వ్యాపారము వృద్ధిపొందెను. జనులును కొంత స్వతంత్రత పొందినవారైరి. 1859వ సం॥న ఆస్ట్రియాకును సార్డినియాకును యుద్ధము పొసగెను. ఈ యుద్ధమునందే మూడవ నెపోలియను లంబార్డిని ఆస్ట్రియా వారియొద్దనుండి తీసి సార్డినియా రాజున కిచ్చెను. ఆస్ట్రియా రాజును జెర్మను కూటపు రాజుల నీ యుద్ధమునందు తన ప్రక్క లాగఁజూచెను. అయినను ప్రష్యా రాజు జెర్మను కూటమునకు సంబంధపడని యుద్ధములందు జెర్మన్ కూటము జేరఁగూడదని యొత్తి చెప్పెను. ఈ యుద్ధమువలన జెర్మనీ రాజ్యము ఇటలీవలనే యొక రాజ్యముగానుండుట యావశ్యకమని తెలిసినది.

ప్రష్యా మొదటి విల్లియం క్రింద నుంపుట.

436. 1861వ సం॥న ప్రష్యారాజైన నాల్గవ ఫ్రెడరిక్కు విల్లియం చనిపోయెను. అటువెనుక నతని తమ్ముఁడు రాజై మొదటి విల్లియం అను పేరు పెట్టుకొనెను. అతఁడు వాన్ బిస్మరిక్కు అను గొప్ప రాజ్యతంత్రజ్ఞుని మంత్రినిగా నియమించుకొనెను. రాజుత్సాహముఁగల యుద్ధ వీరుడు గనుక, ప్రష్యా సైన్యమును సరిపెట్టఁ బూనుకొనెను. ఈ విషయమై యతఁడు ప్రయత్నముఁ జేయఁబోఁగా నతనికిని

పార్లమెంటు వారికిని కలతలు కలిగెను. వారంత కర్చున కొప్పలేదు. ఐనను రాజును మంత్రియు వారిష్టము నతిక్రమించి తమ కార్యమును నెఱవేర్చుకొనిరి.

జగడముయొక్క అభివృద్ధి.

437. ఈ కాలమునందు ప్రష్యాకును ఆస్ట్రియాకును కూటము వారికిని ఒకరి కొకరికిఁ బొసఁగలేదు. ఈ యిరువుర కలతలు „షెల్స్విగ్గు హోల్‌స్టక్ విషయమునుగూర్చి" కొంతకాల మణఁగి యుండినవి. ప్రష్యారాజును ఆస్ట్రియా రాజును డెన్మార్కు దేశముమీదికి యుద్ధమునకుఁ బయలుదేరిరి. 1864వ సం॥న నిరుసైన్యము వీడర్ నదిని దాఁటి డేనులను డేన్విర్కు అను కోటనుండి తరుమఁగొట్టిరి. డుప్పెలో కోట గూడ పట్టుకొనఁబడెను. ఇంక ననేక కష్టములఁబడి డెన్మార్కు రాజు షెల్స్విగ్గు హల్‌స్టీన్, లావెన్‌బర్గు రాష్ట్రములను ఆస్ట్రియా ప్రష్యా రాజుల కిచ్చివేసెను.

రాజ్యముల సంబంధము.

438. ఈ రాష్ట్రములను బంచుకొను విషయమై క్రొత్త కలహము పుట్టెను. ప్రష్యారాజు తన రాజ్యముతోఁ జేర్చుకొనఁ జూచెను. ఆస్ట్రియా రాజు తన కక్కర లేకున్నను ప్రష్యా రాజునకుఁ జేరఁగూడదని పట్టుపట్టెను. కడపట నీ వాదము యిద్దఱికిని లాభముగాఁ దీరెను. ఐనను వారిరువురకును నుండిన పెద్ద వాదము తీరలేదు. ఈ వాదములు తీరకుండుటవలన తన రాజునకు బలము హెచ్చునని బిస్మరిక్కు మంత్రి వాదములఁ దీరనియ్యలేదు.

ఒక క్రొత్త అల్లరి.

439. ఒక రాజ్యము యుద్ధము చేయవలెననిన, కారణములేకపోదు. ఆస్ట్రియా రాజును ప్రష్యారాజును కలహమాడ సమయము వేచియుండిరి. దానికిని త్వరలో సమయము కలిగెను. ఈ యుద్ధము చరిత్రయందు ముఖ్యమైనది.

ఆరు వారముల యుద్ధ.

440. 1866వ సం॥న ఆరు వారముల యుద్ధమను యుద్ధమొకటి కలిగినది. ప్రష్యా, ఇటలీ రాజ్యములు ఆస్ట్రియాతో యుద్ధమునకు వెళ్ళిరి. కొంత కాలమువరకు

ముఖుగూర్చిన సంగతులు. ఆస్ట్రియా వారికి జయము కలిగినది. ఇటాలీయులు కుస్టోజావద్ద నోడింపఁబడిరి. ప్రష్యా వారు బోహీమియాను దండెత్తి ఆస్ట్రియులను సరోవాయొద్ద చక్కఁగా నోడించిరి. ఆస్ట్రియావారు కడపట ప్రేగ్ వద్ద నొడంబడిక చేసికొనిరి (1866).

పోరాటముయొక్క ఫలములు.

441. ఈ యొడంబడికవలన ఆస్ట్రియాకును జెర్మనీకిని సంబంధము లేదనియు, ఆస్ట్రియారాజు జర్మనీ విషయములో ప్రవేశింపరాదనియు గొప్ప యపరాధములను జెల్లింపవలయుననియు నేర్పడెను. మఱియు యుద్ధమునకు ముందు ఆస్ట్రియాతోఁ జేరియుండిన బేడన్, బవేరియా, మొదలగు రాజ్యములు ప్రష్యాతో సమాధానము చేసికొని జర్మనీ రాజ్యము రక్షణకొఱకు సైన్యము నిచ్చునట్లు ఒప్పుకొనినది. కడపట 1867వ సం॥న మెయిను నది కుత్తరమున నుండు రాజ్యము లన్నియు నుత్తర జెర్మను కూట మను కూటముగాఁజేరి ప్రష్యాను అన్నిటికి ముఖ్యరాజ్యముగాఁజేసినవి. మఱియు నీ కూటమునకుఁ జేరిన సైన్యము ప్రష్యారాజు వశమున నుంచఁబడినది. ఈ కూటముయొక్క మొదటి సభ 1867వ సం॥ ఫెబ్రువరి నెలయందు బర్లిన్ బట్టణములోఁ గూడినది.

ఉత్తర జెర్మనీ సహా ప్రాంత్యముల నేర్పరచుట.

442. ఈ విధముగ జెర్మని కొంతమట్టునకు మంచిదాయెను. ఐనను కడవరకుఁ జేరిక కాలేదు. దక్షిణమునగూడ ననేకులు రాజ్యము లన్నియు నొకటిగాఁ గూడవలెనని కోరిరి గాని యదికూడ దూరముగాఁ గనఁబడెను.

యుద్ధమునకైన కారణము.

443. ఇంతలో మూడవ నెపోలియనుకును ప్రష్యా రాజునకును కలహము కలిగినది. ఏలయనిన ప్రష్యారాజు బంధువైన లియోపోల్డు స్పెయిన్ రాజ్యమునకు రాజు కాఁగోరెను. అందువలన ప్రష్యారాజునకు బలము హెచ్చునని మూడవ నెపోలియను ప్రష్యా రాజ్యముయొక్క వృద్ధిని జూడలేక యుద్ధమునకుఁ బూనెను. ఈ యుద్ధమునందు జర్మనీయందు దక్షిణ దేశపు రాజులందరు తన తట్టు చేరుదురని తలఁచెను. అయినను వాని యాశ వట్టిదైపోయెను. ఏలయనిన దక్షిణదేశపు రాజు

లందరు తమ పూర్వపు వైరములను మఱచి ప్రష్యా తట్టే చేరిరి. ఆస్ట్రియా వా రెవరి తట్టును చేరలేదు.

యుద్ధము ఆరంభించుట.

444. త్వరలోఁ బది లక్షల సైన్యమును సిద్ధపఱచి, ప్రష్యారాజు యుద్ధమునకుఁ బయలుదేరెను. వానికి జనరల్ వాన్ మోల్ట్కి యను నతఁడు సేనాధిపతియైయుండెను.

సమాధాన యేర్పాటులు.

445. ఈ యుద్ధమునుగూర్చి సవిస్తారముగా వ్రాయ నవకాశములేదు. కడపట ఫ్రెంచిరాజు ఓడింపబడి ఖైదీగాఁ బట్టఁబడెను. ఫ్రెంచివారు ఫ్రాంకుఫోర్టువద్ద 1871 సం॥న సమాధానము చేసికొనిరి. ఇందువలన ఫ్రెంచివారు ఆల్సాసు రాష్ట్రమును జెర్మనీలో రేను రాష్ట్రమును జెర్మనీకిచ్చి యేఁబది కోట్ల ఫ్రాంకుల నపరాధముగా చెల్లింపవలసి వచ్చిరి.

రాజ్య నిర్మాణము.

446. ఈ యుద్ధము ముగియక మునుపే జెర్మనీ రాజ్య మొక్కటి యాయెను. ఈ యుద్ధమువలననే దక్షిణరాజ్యముల రాజులు ఉత్తర రాజ్యముల రాజులతోఁ జేరిపోయిరి. అందరును 1871 సం॥న ఒకటిగా నొడంబడిక చేసికొన జెర్మన్ రాజ్య మేర్పడెను. విల్లియం రాజు చక్రవర్తి యాయెను. అతఁడు 1871 సం॥ జనువరి 18వ నాడు చక్రవర్తి పట్టాభిషేకము చేసికొనెను. మార్చి నెలయందు క్రొత్త జెర్మని రాజ్యముయొక్క మొదటి సభ బర్లిన్ పట్టణమందు జరిగి రాజ్య ప్రభుత్వమును గూర్చిన యేర్పాటులు జరిగెను. రాజ్యమున కంతటికి జనుల సభయొకటి (Diet) యేర్పరుపఁబడెను. ఈ రెండు సభల వారికి చట్ట నిర్మాణాధికార మివ్వఁబడినది. ఆ యా రాజ్యములు వాని వాని విషయములు చూచుకొనవలసినది. మఱియు రాజ్యముల కన్నిఁటికిని సంబంధపడిన విషయములు చక్రవర్తి చూడవలసినది.

ముగింపుయొక్క సంగ్రహము.

447. ఈ విధమున ప్రస్తుత జెర్మన్ రాజ్యమేర్పడెను. ఆస్ట్రియా (దానికి చిల్లర రాజ్యములు ఆస్ట్రోహాంగెరీ) రాజ్యమయినది. ఆస్ట్రియాకును ప్రష్యాకును జరిగిన యుద్ధమువలన ప్రష్యాకు జర్మను రాజ్యముమీద నాధిపత్యము కలిగినది. ప్రష్యాకును ఫ్రాంసుకును జరి

గిన యుద్ధమువలన జర్మనీకి యూరపుఖండము నం దాధిక్యత కలిగినది. మొదటి విల్లియం 1888సం॥న జనిపోఁగా నతని కొడుకు మూడవ ఫ్రెడరిక్కు చక్రవర్తి యాయెను. అతఁడు నాలుగునెలలు పాలించి చనిపోయెను. అతని వెనుక నతని కొడుకు రెండవ విల్లియం చక్రవర్తి యాయెను.

సమాప్తము.

కాలక్రమాను సారమైన సంగ్రహము.

ఐగిప్తు రాజ్యము.

ఐగిప్తుదేశ చరిత్రారంభము.	క్రీ. ము. 2700.
నాల్గవ వంశస్థులకాలము.	2450.
పురాతన రాజ్యపు ముగింపు.	2080.
దక్షిణ ఐగిప్తును హిక్సాలు జయించుట.	2080.
రాజ్యమంతయు లోఁబఱచుకొనబడుట.	1900.
అబ్రాహాము ఐగుప్తుకు వచ్చుట.	1920.
యాకోబును, అతని కుమారులును ఐగుప్తులోఁజేరుట.	1706.
హిక్సాలు రాజ్యమునుండి తరుమబడుట.	1525.
ఐగిప్తు రాజ్యము తీబ్సు రాజులక్రింద స్వాతంత్ర్యమును బొందుట.	1525.
ఐగిప్తుదేశముయొక్క మంచికాలము.	1500–1200.
ఇస్రాయేలీయులు బయలువెడలుట.	1320.
ఐగిప్తు పారసీకరాజైన కంబిససుచేతఁ జయింపబడుట.	525.
ఐగిప్తు మకెదొనియా రాజైన అలక్షాండరుచేతఁ జయింపబడుట.	332.
టోలమీల పాలనారంభము.	323.
క్లియోపాత్రారాణి చనిపోయిన వెనుక ఐగిప్తు రోమీయుల స్వాధీనమగుట.	30.

అష్షూరు, బబులోనియ రాజ్యములు.

కల్దీయుల చరిత్రారంభము.	2234.
కల్దీయుల కోటమియు, అష్షూరీయులకు స్వాతంత్ర్యమును కలుగుట.	1250.
మొదటి తిగ్లప్పిలేసరు కాలము.	1130.
అస్సుర్ నస్సర్పాల్ రాజు పాలనము.	884–859.
రెండవ తిగ్లప్పిలేసరు క్రింద అష్షూరు మరల ముఖ్యతను బొందుట.	745.
సార్గను రాజు పాలనము.	722–705.
సన్హెరీబురాజు పాలనము.	705–681.
అస్సర్ హద్దన్ రాజు పాలనము.	680–667.

అస్సర్ బనిపాల పాలనము.	667–625.
మేదియులరాజైన క్సక్సారీసుచే అష్షూరు రాజ్యము జయింపఁబడుట.	625.
వెనుకటి బాబిలోనియా రాజ్యము స్థాపింపఁబడుట.	625.
లాబోరోసార్కాడు మరణము.	555.
నెబుకద్నెసరు సింహాసన మెక్కుట.	604.
క్యూరసుచేత బాబిలోను పట్టుకొనఁబడుట.	538.

హెబ్రియుల రాజ్యము.

అబ్రహాముయొక్క గమనము.	1920.
యిశ్రాయేలీయులు ఐగిప్తునుండి వెడలుట.	1820.
సౌలు క్రింద రాజ్య మేర్పడుట.	1095.
సొలోమోను సింహాస నాసీనుడగుట.	1015.
రాజ్య విభాగము.	975.
యిశ్రాయేలీయులు చెరలోఁబడుట.	721.
నెబుకద్నెసరుచేత యెరూషలేము పట్టుకొనఁబడుట.	586.
యూదులు మరల వచ్చుట.	536.
యూదా రాజ్యము అలెగ్జండరుచేత జయింపఁబడుట.	332.
రోమనులు యూదా రాజ్యమును బట్టుకొనుట.	63.

పారసీక రాజ్యము.

మేదీయులు అష్షూరును లోఁబఱచుకొని ముఖ్యులగుట.	625.
కీరుసు రాజగుట.	558.
లిడియాను లోఁబఱచుకొనుట.	554.
బాబిలోను పట్టుబడుట.	538.
కంబీసు రాజగుట.	529.
కంబీసు ఐగిప్తును గెలుచుట.	525.
డారియసు రాజగుట.	521.
పారసీకులు గ్రీసుమీద దండెత్తుట.	490.

గ్రీసు రాజ్యము.

డోరీయులయొక్క రాకడ.	1100.
చిన్నాసియాలో నవీన స్థానములు నేర్పఱచుట.	1060.
లికర్గుసుయొక్క కాలము.	850.
మొదటి మెస్సేనియుల యుద్ధము.	743.
రెండవ మెస్సేనియుల యుద్ధము.	685.
సోలోనుయొక్క యేర్పాటులు.	594.
పిసిస్ట్రాటను రాజ్యాధికారియగుట.	560.
పిసిస్ట్రాటను తరిమివేయబడుట.	510.
అయోనియుల అల్లరి.	500.
మారిలోన్ యుద్ధము.	490.
సలమిసు యుద్ధము.	480.
ప్లటయ యుద్ధము.	479.
మికలె యుద్ధము.	479.
పెలోపొన్నేసు యుద్ధము.	431.
నీకియసు ఒడంబడిక.	421.
ఐగోసుపొటేమియా యుద్ధము.	405.
మకెదోనియ రాజైన ఫిలిప్పుయొక్క మరణము.	336.
గ్రానికస్ యుద్ధము.	334.
ఇస్సోసు యుద్ధము.	333.
అర్బేల యుద్ధము.	331.
అలెగ్జాండరుయొక్క మరణము.	323.
గ్రీసు రోముతో చేర్పబడుట.	146.

రోము రాజ్యము.

రోము రాజ్య స్థాపనము.	753.
రాజుల పాలనము ముగియుట.	509.
రోమనుల ప్రజాప్రభుత్వము.	509.
ప్లెబేయులు రోమును విడిచి వెళ్లుట.	493

గల్లు జాతివారు దండయాత్ర.	390
సామ్నియుల యుద్ధము.	343.
లాటినుల యుద్ధారంభము.	340.
సామ్నియుల యుద్ధము ముగియుట.	290.
పండోషియయొద్ద జరిగిన యుద్ధము.	280.
అస్క్యులము యొద్ద జరిగిన యుద్ధము.	279.
బెనివెంటం యొద్ద జరిగిన యుద్ధము.	275.
రోమనులు దక్షిణ యిటలీని లోఁబరచుకొనుట.	266.
ప్యూనిక యుద్ధారంభము.	264.
ప్యూనిక యుద్ధ ముగింపు.	241.
సిసాల్పైన్ గాలును జయించుట.	222.
రెండవ ప్యూనిక యుద్ధము.	218.
కానే యూరి యుద్ధము.	216.
గ్రీసు రోమన్ రాజ్యముగాఁ జేయఁబడుట.	146.
గ్రాకస్ మరణము.	121.
మెరయసు హత్యలుచేయుట.	86.
సల్లా చేసిన హత్యలు.	82.
సల్లాయొక్క మరణము.	78.
కైసరు కంసోలుగా నియమింపఁబడుట.	59.
కైసరు రూబికను నదిని దాటుట.	49.
కైసరు సర్వాధికారియగుట.	48.
పార్సేలియ యుద్ధము.	48.
లార్బసు యుద్ధము.	46.
కైసరు యింపరేటరుగా నియమింపఁబడుట.	44.
ఫిలిప్పీ యుద్ధము.	42.
అక్టియ యుద్ధము.	31.
అంటోని మరణము.	30.
అక్టేవియానసు కడపటి రాజగుట.	27.

క్రీస్తు పుట్టిన వెనుక జరిగిన ముఖ్య సంగతులు.

కైసరు ఔగుస్తుయొక్క మరణము.	క్రీ. వె. 14.
నేరో కాలమందలి హత సాక్షులు (పేతురు, పౌలు).	64.
యెరూషలేము నాశనము.	70.
వెస్పియాన్, తీతు, డొమిత్యాన్, అను వారి పాలనము.	69–96.
త్రయాను, హాద్రియాన్, అంతోనినస్‌పయిసు అను వారి పాలనము.	96–180.
సెప్టిమినిస్ సెవెరసు యేలుబడి.	193.
ఔరేలియన్‌యొక్క యేలుబడి.	270.
డియొక్లేతియన్‌యొక్క నిరంకుశ ప్రభుత్వము.	284–305.
శిలువవలని కొంస్టాంతీనుయొక్క జయము.	312.
నీశియా కూటము.	325.
జనాంగములు దేశాంతరము వెళ్ళ నారంభించుట.	375.
మహా తియొడోసియుస్.	379.
రోమా రాజ్య విభాగము.	395.
పడమటి రాజ్య నాశనము.	476.
ఫ్రెంచి రాజ్య స్థాపన.	486.
తూర్పు రాజ్యముల స్థాపన.	493.
తూర్పు రాజ్యముల నాశనము.	555.
లాంబర్డు రాజ్యముల స్థాపన.	568.
మహమ్మదు.	622.
పిప్పిన్ ఫాన్ హెరిస్టాల్.	687.
అరాబియలోని పడమటి గోతియుల రాజ్య నాశనము.	711.
తూర్పు పాయిటయర్స్ మధ్య అరాబీలో కారల్‌మార్టల్‌కు కలిగిన జయము.	732.
ఫ్రేంచి రాజైన చిన్న పిప్పిన్.	752.
ఫ్రాన్సు ప్రభువైన మహా (కారల్) చారల్సు.	768.
రోమా కైసరైన మహా (కారల్) చారల్సు.	800.
భక్తిపరుడైన (లూడ్విక్) లూయి.	814.
జెర్మనీ స్వతంత్ర్య రాజ్యమగుట.	843.

జర్మనీ దేశ చరిత్ర.

జెర్మనీ రాజ్యము యేర్పఱచబడిన రాజ్యమగుట. 911.

సాక్సోనీ కైసరులు (హెన్రి I. ఒట్టో I. II. III.
హెన్రి II). 919–1029.

లెక్ఫీల్డును ఒట్టో పట్టుకొనుట. 955.

జెర్మనీ రోము రాజ్యములకు కైసరయిన మొదటి ఒట్టో. 962.

తూర్పు పడమరల సంఘముయొక్క విభాగము. 1054.

నాల్గవ హెన్రి కనోస్సను పట్నములోనుండుట. 1077.

శిలువ యుద్ధము. 1092. 1270.

యెరూషలేమును పట్టుకొనుటయు, బొలియోనువాడైన గాట్ఫ్రీడ్. 1099

హోహెన్స్టాఫెన్ వారగు చక్రవర్తులు.
(కోన్రాడ్ III. ఫ్రీడరిక్ I. బార్బరోస్సా, హెన్రి VI.
ఒట్టో IV. ఫ్రీడరిక్ II. కోన్రాడ్ IV.) 1138 1254.

ఫ్రీడరిక్ బార్బరోస్సా. 1152–1190.

సాలడిన్ యెరూషలేమును తిరిగి తీసికొనుట. 1187.

పోపు అధికారము యెక్కువగుట (యిన్నొసెన్సు III.) 1198.

చక్రవర్తియైన రెండవ ఫ్రీడరిక్కు. 1215–1250.

మహమ్మదీయుల రాజ్య స్థాపనము. 1299.

స్విడ్జర్లండులో ప్రమాణ కూటము స్థాపింపఁబడుట. 1308.

లూయి బవరియన్; రూపవంతుడైన ఫ్రీడరిక్కు. 1314.

లుక్సింబర్గు సంతతివారైన చక్రవర్తులు. (చారల్సు IV. వెన్సెల్,
ఫల్స్వాడైన రుప్రెక్టు, సీగస్మండ్.) 1347.

కన్స్టాంన్సువద్ద జరిగిన కూటము. 1414.

హుస్ అనువాని యనుచరులుచేసిన యుద్ధము. 1420–1436.

హాబ్స్బుర్గ్ సంతతినుండివచ్చిన చక్రవర్తులు. 1438–1806.

పుస్తకములు మొదట అచ్చువేయ నేర్పును కనుగొనుట. 1440.

మహమ్మదీయులు కన్స్టాంటునోపిలులోనుండుట. 1453.

అమెరికా ఖండమును కనుగొనుట. 1492.

జెర్మనులో జరిగిన దిద్దుబాటుయొక్క ఆరంభము 1517.

ఆఱువవ చారల్సు. 1520–1556.

వర్మ్సపట్టణములోఁ జరిగిన సభకూటముతో లూథేరుకూడ యుండుట. 1521.

లూథేరుయొక్క అనుచరులు స్పయిర్ అను పట్టణమునందు జరిగిన కూట
ములోఁ నెదరించుట. 1529.

అగుస్టాబురి సింబోలు. 1530

గెన్వ అను పట్టణములో కల్విన్ యుండుట 1536.

యెసూయిడన్ మత స్థాపన. 1540

ఆ కాలమునందు త్రిటండిర్ అను ఆలోచన సభ జరుగుట. 1545–1563.

స్మల్కాల్డువద్ద జరిగిన యుద్ధము. 1546.

లూథేరు శాస్త్రిగారి మరణము. 1546.

అగుస్టాబురియొద్ద జరిగిన మత విషయమైన సమాధానము. 1555.

నెదర్లండువారు చేసిన తిరుగుబాటు. 1566.

ముప్పై సంవత్సరముల యుద్ధారంభము. 1618.

గుస్టాఫ్ ఆడోల్ఫు జర్మనులోఁజేరుట. 1630.

గుస్టాఫ్ ఆడోల్ఫు లైప్సిగ్గువద్ద పొందిన జయము. 1631.

లుట్సన్వద్ద జరిగిన పోరాటమును, గుస్టావ్ ఆడోల్ఫుయొక్క
మరణము. 1632.

వెస్టుఫెలికావద్ద జరిగిన సమాధానమును, 30సం॥ముల యుద్ధపు
ముగింపు. 1648.

ఫ్రెంచి దేశ చరిత్ర.

కారోలింగ్ సంతతివారి అంతమును క్యాపిటింగ్ సంతతివచ్చుటయు. 987.

రెండవ ఫిలిప్పును, అగుస్టును. 1180.

వలోయిస్ సంతతివారు (ఫిలిప్పుVI.) 1328–1589.

ఆర్లియన్స్ అను పట్టణము. 1429.

పదునొకండవవాడైన లూయి. 1461.

పారిసు పట్నములో జరిగిన రక్తపెండ్లి. 1572.

బార్బోను వంశము (హెన్రి IV.) 1589 1830.

నన్టస్ పట్నములోని రాజ శాశన ప్రకటనము. 1598.

రిషెల్లియు.	1625.
పదునాలుగవ లూయియొక్క స్వంతయేలుబడి.	1661.

ఇంగ్లీషు దేశ చరిత్ర.

ఎగ్బర్టు యేడు రాజ్యములను ఒకటిగా చేర్చుట.	827.
మహా ఆల్ఫ్రెడ్డు.	871.
నార్మనుల యధికారారంభము. (విల్లియం I)	1066.
ప్లాంటాజినేటుల వంశము (హెన్రి II.)	1154.
సింహపు హృదయమువంటి హృదయముగల రిచ్చర్డు.	1189.
మాగ్నకార్ట.	1215.
మూడవ యెడ్వర్డు.	1327.
ఎనిమిదవ హెన్రిచేసిన దిద్దుబాటు.	1534.
ఎలిసబెతు రాణి (ఎపిస్కోపల్ చర్చి).	1558–1603.
ఎలిసబెతు స్టువర్టు నరకబడి చంపబడుట.	1587.
యీస్టిండియా కంపెనీ యేర్పడుట.	1600.

రాజ్యము లన్నిటి శేషము.

నిమ్వేగన్ పట్నములో జరిగిన సమాధానము.	1679.
స్ట్రాస్బర్గు అను పట్టణము ఫ్రెంచివారివలన దొంగతనముగా పట్టుబడుట.	1681.
మహమ్మదీయులు వియన్నా పట్నము నెదుటనుండుట.	1683.
మహా పీటరు పన్నెండవ చార్లెస్సును పొల్టవ యను పట్నము నొద్ద జయించుట.	1709.
మొదటి కతెరీను చక్రవర్తిని రష్యాలోనుండుట.	1725.
మహా ఫ్రీడరిక్కు: మరియ తెరేషియ.	1740.
రష్యా దేశపు చక్రవర్తినియైన ఎలిసబెతు.	1741.
ఏడు సంవత్సరముల యుద్ధారంభము.	1756.
రష్యా దేశపు రెండవ చక్రవర్తినియైన యెలీసబెతు; రెండవ యోసేపు చక్రవర్తి.	1765.
ఫ్రెంచి దేశములో జరిగిన తిరుగుబాటుయొక్క ఆరంభము.	1789.

ఫ్రెంచి దేశపు ప్రజాప్రభుత్వము.	1792.
ఫ్రెంచి చక్రవర్తియైన నెపోలియన్.	1804.
రోమన్ జెర్మన్ రాజ్యముల నాశనము.	1806.
నెపోలియన్ రష్యా దేశమును జయించుటకు పోవుట.	1812.
జెర్మన్ రాజ్యము నెపోలియన్ యధికారమునుండి విడుదలను పొందుట.	1813.
లైప్సిగ్లో జరిగిన గొప్ప పోరాటము.	1813.
పారిసులో జరిగిన మొదటి సంధియు, నెపోలియన్ యిల్బాదీవిలో నుండుటయు.	1814.
జర్మనులు ఒకటిగా చేరుటయు, వాటర్లూ యుద్ధము, రెండవ పారిసు సంధియు.	1814.
నెపోలియన్ సెంట్ హెలీనా దీవికి పంపబడుట.	1814.
గ్రీకు దేశముయొక్క విడుదల.	1827.
జూలై నెలలో ఫ్రెంచి దేశములో జరిగిన తిరుగుబాటు.	1830.
జూలై నెలలో యేర్పడిన సింహాసనము పడిపోవుట.	1848.
రెండవసారి ఫ్రెంచి దేశములో జరిగిన ప్రజా ప్రభుత్వము.	1848.
జెర్మన్, హంగెరి, యిటలీ దేశములలో జరిగిన తిరుగుబాటు.	1848.
నెపోలియన్వల్ల తిరిగి యేర్పడిన రాజ్య సంబంధమైన స్థితి.	1852.
జెర్మనులోని యుద్ధమును, దాని యైక్యము నశించుటయు	1866.
ఉత్తర జెర్మని యొకటిగా సంబంధపడుట.	1867.
జెర్మనుకును ఫ్రాంసుకును జరిగిన యుద్ధము.	1870.
జెర్మను రాజ్యము తిరిగి యేర్పడుట.	1871.
విల్లియం ప్రభువును వెసలియం పట్నములో రాజుగా నేర్పరచుట.	1871.
ప్రభువైన విల్లియం I. యొక్క మరణము. (మార్చి 9)	1888.
ఫ్రీడరిక్కు ప్రభువు రాజ్యమునకు వచ్చుట.	1888.
ఫ్రీడరిక్కుయొక్క మరణము. (జూన్ 15)	1888.
విల్లియం II. రాజ్యమునకు వచ్చుట.	1888.

THE BRAUN INDUSTRIAL MISSION PRINTERY,
RAJAHMUNDRY, 1913.

END OF
TITLE